నమస్తే తెలంగాణ
హైదరాబాద్

వాతావరణం
గరిష్ఠం 28°
కనిష్ఠం 16°

గురువారం 4, జనవరి 2018 ntnews.com nthyd.com పేజీలు : 20











ఖైరతాబాద్

ntnews.com nthyd.com

మార్చి 31లోగా టీటీడీ ఆలయం నిర్మాణం పూర్తి



టీటీడీ ఆలయం పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే చింతల

బంజారాహిల్స్: తెలంగాణ రాష్ట్రంలోనే అతి పెద్దదిగా టీటీడీ ఆధ్వర్యంలో జూబ్లీహిల్స్‌లో నిర్మిస్తున్న శ్రీవారి ఆలయం మార్చి నెలాఖరులోగా నిర్మాణం పూర్తవుతుందని ఖైరతాబాద్ ఎమ్మెల్యే,టీటీడీ లోకల్ ఏరియా కమిటీ అధ్యక్షుడు చింతల రాంచంద్రారెడ్డి అన్నారు. ఆలయ నిర్మాణ పనులను బుధవారం ఎమ్మెల్యే చింతల రాంచంద్రారెడ్డి టీటీడీ అధికారులతో కలిసి పరిశీలించారు. ఇప్పటికే సుమారు 75 శాతం పనులు పూర్తయ్యాయని, మార్చి 31లోగా పనులను మొత్తం పూర్తిచేయనున్నారని టీటీడీ డీఈఈ రాధాకృష్ణ తెలిపారు. తొలిదశలో రూ.16.70 కోట్ల వ్యయంతో ప్రధాన ఆలయం, మహాగణపతి ఆలయం పూర్తిచేస్తున్నారని, రూ.2.50కోట్ల వ్యయంతో మాడ వీధుల నిర్మాణం, అప్రోచ్ రోడ్డు, పార్కింగ్ సెల్లార్, పార్కింగ్ తదితర సౌకర్యాలను ఏర్పాటు చేస్తామన్నారు. అనంతరం రూ.2కోట్ల వ్యయంతో ప్రహరీ నిర్మాణం చేపట్టేందుకు త్వరలోనే టెండర్లు పిలవనున్నామని పేర్కొన్నారు. అద్భుతమైన రీతిలో నిర్మిస్తున్న ఆలయం నగరానికే తలమానికంగా నిలవనుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీటీడీ ఏఈఈ చలమా నాయక్, అసిస్టెంట్ స్థపతి వెంకటకృష్ణారావు పాల్గొన్నారు.

స్వచ్ఛతకు కృషి చేయాలి

హిమాయత్‌నగర్,జనవరి3: ప్రతి పౌరుడు సామాజిక బాధ్యతతో సంపూర్ణ స్వచ్ఛత కోసం కృషి చేయాలని అంబర్‌పేట సర్కిల్-16 డీసీ బాలయ్య, ఎఎంహెచ్‌వో డాక్టర్ హేమలత పిలుపు నిచ్చారు. బుధవారం నారాయణ గూడలోని మెల్కోటే పార్కులో పారిశుద్ధ్య విభాగం సిబ్బంది సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తడి, పొడి చెత్త వేర్వేరు సేకరణ, వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు మరింత అవగాహన కల్పించాలని సూచించారు. బస్తీలు,కాలనీలు, మురికివాడల్లో నివాసం ఉండే వారికి సదుపాయం లేకుండా మరుగు దొడ్లు ఉంటే వారు గౌరవ టాయ్ లెట్స్‌లను వినియోగించుకునే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. జీహెచ్ఎంసీ ఎస్ఎస్ ప్రతాప్, కోఆర్డి నేటర్ నవీన్, ఎస్ఎఫ్ఏ ఇన్‌చార్జి లక్ష్మీ నారాయణ,ఎస్ఎఫ్ఏలు సోమయ్య, రమేష్, నరేందర్, శేఖర్, సాల్మన్, భూషణ్, గోపి, యశ్వంత్ పాల్గొన్నారు



మాట్లాడుతున్న డీసీ బాలయ్య

నేడు కరెంట్ ఉండని ప్రాంతాలు

బంజారాహిల్స్,డిసెంబర్ 3(నమస్తే తెలంగాణ): కేబుళ్ల మరమ్మతులు, చెట్ల కొమ్మల తొలగింపు తదితర మెయింటెనెన్స్ పనుల కారణంగా గురువారం ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 5గంటల దాకా మధురానగర్,సిద్ధార్థనగర్,స్టేట్ హోమ్,సాయి రామ్‌కృష్ణ కమ్యూనిటీహాల్, బంజారాహిల్స్ రోడ్ నెం 14, నందినగర్,రోడ్ నెం 10, దుబాయి బిల్డింగ్, దానం నాగేందర్ నివాసం, బంజారాహిల్స్ రోడ్ నెం 2, కృష్ణానగర్,రోడ్ నెం 5, రోడ్ నెం 9,జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్, కేర్ ఆస్పత్రి ఏరియా,రోడ్ నెం 3 మజీదు ,మాజీ మంత్రి విజయరామారావు నివాసం,జూబ్లీహిల్స్ రోడ్ నెం 10లోని గాయత్రీ హిల్స్,ఫైలమ్ కాలనీ,ఎంపీ ఎమ్మెల్యే కాలనీ,వెంకటగిరి వాటర్ వర్క్స్,కోట్ల విజయభాస్కర్‌రెడ్డి స్టేడియం, జూబ్లీహిల్స్ రోడ్ నెం 51, సైలెంట్ లేక్ వ్యాలీ, డీకే నగర్,హుడా ఎన్‌క్లేవ్,విఠల్‌రావ్ నగర్,బీఎన్ఆర్ హిల్స్, రోడ్ నెం 36, 41, రోడ్ నెం 32, రోడ్ నెం 22, 10,10(ఏ), చిరంజీవి నివాసం,రోడ్ నెం 25,రోడ్ నెం 15,పెద్దమ్మ గుడి,రోడ్ నెం 18, జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్, నాదెండ్ల భాస్కర్‌రావు నివాసం తదితర ప్రాంతాల్లో కరెంట్ సరఫరా ఉండదు.



అభివృద్ధి పనులను వేగవంతం చేయడానికి జీహెచ్ఎంసీ అధికారులు కృషి చేయాలని బంజారాహిల్స్ కార్పొరేటర్ గద్వాల్ విజయలక్ష్మి సూచించారు.నూతన సంవత్సరం సందర్భంగా తనను కలిసేందుకు వచ్చిన సర్కిల్ 10(బీ) ఇంజినీరింగ్ విభాగం అధికారులు చెన్నారెడ్డి తదితరులతో కార్పొరేటర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం మంజూరు చేసే నిధులను ఉపయోగించి అభివృద్ధి కార్యక్రమాలను సక్రమంగా చేయించే బాధ్యత అధికారులదే అని పేర్కొన్నారు. -బంజారాహిల్స్,నమస్తే తెలంగాణ

సావిత్రీబాయి పూలేకు ఘన నివాళి



నివాళులర్పిస్తున్న ప్రసాద్ తదితరులు

ఖైరతాబాద్: స్త్రీ విద్యాధికారులు అయితేనే సమాజం, దేశం అభివృద్ధి జరుగుతుందని బోధించిన భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రీ బాయి పూలే జీవితం ప్రతి మహిళకు ఆదర్శనీయమని ఉస్మానియా యూనివర్సిటీ (డెవలప్‌మెంట్ అండ్ యూజీసీ అఫైర్స్) డీన్ ప్రొఫెసర్ టి. పార్థసారథి అన్నారు. సావిత్రీ బాయి పూలే జయంతిని పురస్కరించుకొని మహాత్మా పూలే ఫౌండేషన్ ట్రస్ట్, ఎంబీసీ టైమ్స్ సంయుక్త ఆధ్వర్యంలో 25 మంది విద్యార్థి, యువజన నాయకులకు ఆత్మీయ సత్కార కార్యక్రమం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో బుధవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ప్రొఫెసర్ పార్థసారథి మాట్లాడుతూ ఆకాశంలో సగభాగంగా గుర్తింపు ఉన్నా పూర్తి స్థాయిలో వారికి హక్కులు కల్పించటంలో ఆచరణలో కనిపించటం లేదన్నారు. అందుకు మహిళల్లో చైతన్యం లేకపోవటం కూడా కారణమేని, తమ హక్కుల సాధించుకోవాలని నాడు సావిత్రీ బాయి పూలే సూచించారని, ప్రతి మహిళ చదువుకోవాలన్న ఆమె ఆశయం అన్నారు. 25 మంది విద్యార్థి, యువజన నాయకులకు ఆత్మీయ సత్కారం చేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ వి. రవిశంకర్, వ్యవస్థాపక అధ్యక్షులు సంగెం సూర్యారావు, సాయిగణేశ్, సత్య వంశీరాజ్, అనంతయ్య, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

సావిత్రీ బాయి పూలే 187వ జయంతి సందర్భంగా తెలంగాణ ఎస్సీ, ఎస్టీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఖైరతాబాద్ లైబ్రరీ వద్ద ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు కేవీ ప్రసాద్, నాయకులు యు. కృష్ణ, ఎ. బలరాం, శివప్రసాద్, కిరణ్ యాదవ్, పవన్, సందీప్ రాజ్, గోల్కొండ కుమార్, డి. నర్సింగ్, కె. నరేశ్ పాల్గొన్నారు.

హిమాయత్‌నగర్: బ్రిటీష్ పాలన నాటి ప్రజల స్థితి గతులు,విద్య,సాంఘిక దురాచారాల ను రూపుమాపేందుకు సావిత్రీ బాయి పూలే అందించిన సేవలు అమోఘమని,దేశ చరిత్రలోనే ధృవతారని పలువురు వక్తలు అన్నారు. బుధవారం నారాయణగూడలోని తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కార్యాలయంలో సావిత్రీ బాయి పూలే విగ్రహానికి పలువు రు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు బండా ప్రకాశ్,రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చొప్పరి శంకర్ ముదిరాజ్,రాష్ట్ర నాయకులు ప్రొఫెసర్ నీలం రాములు, అంజనేయులు, కె.రాములు,కోల వనిత,అల్లుడు జగన్,బొక్క శ్రీనివాస్ యాదగిరి,వరలక్ష్మి,సదనందం పాల్గొన్నారు.

సవాళ్లను ఎదుర్కొనేలా తీర్చిదిద్దాలి



ప్రతినిధులకు జ్ఞాపికలు అందిస్తున్న ఖాన్ లతీఫ్‌ఖాన్

బంజారాహిల్స్,జనవరి 3(నమస్తే తెలంగాణ): ఐటీ పరిశ్రమలో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కొనేందుకు కావాల్సిన నైపుణ్యతలను ఇంజినీరింగ్ స్థాయిలోనే విద్యార్థులకు అందించేలా అధ్యాపకులు, విద్యాసంస్థలు కృషి చేయాలని కంప్యూటర్ సొసైటీ ఆఫ్ ఇండియా హైదరాబాద్ చాప్టర్ చైర్మన్ డా.కె.మోహన్ రాయుడు సూచించారు. బంజారాహిల్స్ రోడ్ నెం 3లోని ముఫకంజా ఇంజినీరింగ్ కళాశాలలో 'బిగ్ డాటా అనలిటిక్స్, డీప్ లెర్నింగ్' అనే అంశంపై వారం రోజులపాటు కొనసాగే శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డా.మోహన్ రాయుడు బిగ్ డాటా ,డీప్ లెర్నింగ్‌లో వస్తున్న నూతన ఆవిష్కరణల గురించి వివరించారు. అధునాతన శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని ఎప్పటికప్పుడు ఒడిసిపట్టుకునేందుకు ప్రయత్నించినప్పుడే పరిశ్రమలో ఉద్యోగాలు పొందగలరన్నారు. ఈ సందర్భంగా ఐ ట్రిపుల్ ఈ హైదరాబాద్ చైర్మన్ డా.బాలప్రసాద్ తదితరులు ఈ అంశంపై ప్రసంగించారు. కార్యక్రమంలో సుల్తాన్ ఉల్ ఉలూమ్ ఎడ్యుకేషన్ సొసైటీ చైర్మన్ ఖాన్ లతీఫ్‌ఖాన్,కార్యదర్శి జాఫర్ జావెద్,ముఫకంజా కళాశాల డైరెక్టర్ డా.బషీర్ అహ్మద్ ,డా. అహ్మద్ అబ్దుల్ మోయిజ్ ఖైసర్ తదితరులతో పాటు దేశంలోని పలు ప్రాంతాలకు చెందిన 100 మంది ప్రతినిధులు పాల్గొన్నారు.

సేవలకు గుర్తింపుగా పూలే అవార్డు



లక్ష్మిని సత్కారిస్తున్న అధ్యాపకులు

హిమాయత్‌నగర్,జనవరి3: జాహ్నవి గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్,ఐద్వా మహిళా సంఘం ఆధ్వర్యంలో బుధవారం నారాయణగూడలోని జాహ్నవి వి ద్యా సంస్థల ఆవరణం లో సావిత్రీ బాయి పూలే 187 జయంతి వేడుకలు జరిగాయి. మహిళా విద్యాభివృద్ధికి కోసం ఆ విద్యాసంస్థ చైర్మన్ ఎ.లక్ష్మి చేస్తున్న సేవలకు గుర్తింపుగా అధ్యాపకులు,మహిళా సంఘం నాయకులు పూలే అవార్డును అందజేసి శాలువాతో సత్కరించారు. ఐద్వా రాష్ట్ర కార్యదర్శి మల్లు లక్ష్మి,గేటెర్ అధ్యక్షురాలు శారద,జాహ్నవి విద్యాసంస్థల చైర్మన్ ఎ.పరమేశ్వర్,అడిన్ ఆఫీసర్ ఎన్.రవితో పాటు అధ్యాపకులు,విద్యార్థినులు పాల్గొన్నారు.

ముస్లింలకు రిజర్వేషన్లు అమలు చేయండి



మాట్లాడుతున్న సయ్యద్ ముక్తార్‌ఉస్సేన్

హిమాయత్‌నగర్,జనవరి3: రాష్ట్రంలోని ముస్లిం మైనార్టీలు విద్య,ఉద్యోగ,రాజకీయ,సామాజిక రంగాల్లో వెనుకబడి ఉన్నారని వారి అభ్యున్నతి కోసం 12 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని ఆల్ ఇండియా ముస్లిం మైనార్టీ ఆర్గనైజేషన్ చైర్మన్ సయ్యద్ ముక్తార్‌ఉస్సేన్,మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ ఎం.ఎ సిద్దిక్‌లు ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం హైదర్‌గూడలోని ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అన్యాక్రాంతమైన వక్ఫ్‌బోర్డు భూములను పరిరక్షించి బాధ్యులైన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ముస్లింల అభివృద్ధి కోసం గతంలో ఏర్పాటు చేసిన సచార్ కమిషన్,రంగనాథ్ మిశ్రా కమిషన్ల నివేదికను అమలు చేయాలని ప్రభుత్వాలను వారు విజ్ఞప్తి చేశారు. వక్ఫ్ భూముల పరిరక్షణ కోసం రాజకీ యాల కతీతంగా అంకిత భావంతో పనిచేసే నిష్ణాతులైన ప్రతినిధులను బోర్డు సభ్యులుగా నియమించాలని ప్రభుత్వాన్ని వారు విజ్ఞప్తి చేశారు. ఆ సంఘం నాయకులు మహ్మద్ జహీరోద్దీన్ సమ్మర్,రఫియా,ఎస్.కె.రబ్బాని పాల్గొన్నారు.

తీరనున్న సివరేజీ సమస్య



పైప్‌లైను సైటును పరిశీలిస్తున్న విజయారెడ్డి

ఖైరతాబాద్, జనవరి 3 : ఖైరతాబాద్ డివిజన్‌లో అనేక సంవత్సరాలుగా నెలకొన్న సివరేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించనున్న ది. బుధవారం కా ర్పొరేటర్ పి. విజయారెడ్డి హెచ్ఎండీ, జలమండలి అధికారులతో కలిసి లేక్ వ్యూ పార్కు వద్ద రూ.43లక్షలతో ఎస్టీపీ వరకు చేపట్టనున్న పైపులైను సైటును పరిశీలించారు. కార్పొరేటర్ చొరవతో ఇక్కడ పైపులైను మంజూరు కాగా, మరో రెండు రోజుల్లో పనులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామని అధికారులు వివరించారు.

విద్యతోనే సామాజిక మార్పు

హిమాయత్‌నగర్,జనవరి3: విద్యతోనే సామాజిక మార్పు సాధ్యమని, సావిత్రిబాయి పూలేను స్ఫూర్తిగా తీసుకొని మహిళలు నాయకత్వ లక్షణాలు అలవార్చుకోవాలని బీసీ సాధికారత సంస్థ కార్యదర్శి కస్తూరి జయప్రసాద్,ప్రొఫెసర్ తిరుమలి పిలుపు నిచ్చారు. తొలి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే 187వ జయంతి పురస్కరించుకొని రాజ్యాంగం మహిళ సంక్షేమం అనే అంశం పై బుధవారం హిమాయ త్ నగర్‌లోని బీసీ సాధికారత సంస్థ కార్యాల యంలో సదస్సు జరిగింది. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ నిమ్న వర్గాల బాలికలకు విజ్ఞానం అందించాలనే లక్ష్యంతో ముందుకు సాగి కృషి చేశారని మహిళలు చైతన్య వంతులై సామాజిక,ఆర్థిక, రాజకీయ రంగాల్లో రాణిం చాలని పిలుపు నిచ్చారు. ఆ సంస్థ నాయకులు ప్రొఫెసర్ మురళీ మనోహర్,డాక్టర్ చొప్పరిశంకర్, యు.యశ్వంత్ రావు,అల్లాడి రాణి పాల్గొన్నారు.

ల్యాప్‌టాప్ చోరీ

బంజారాహిల్స్: రెస్టారెంట్ ఎదురుగా పార్క్ చేసిన కారు అద్దాలను పగలగొట్టి ల్యాప్‌టాప్ చోరీ చేసిన సంఘటన జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..జూబ్లీహిల్స్ రోడ్ నెం 71లోని నవ నిర్మాణ్‌నగర్‌లో నివాసం ఉంటున్న వేమూరి వంశీకృష్ణ మంగళవారం సాయంత్రం జూబ్లీహిల్స్ రోడ్ నెం 45లోని మెక్సికన్ గ్రిల్‌కు తన కారులో వచ్చాడు. రోడ్డుపక్కన కారు పార్కింగ్ చేసిన వంశీకృష్ణ గంట న్నర సేపటి తర్వాత బయటకు వచ్చి చూడగా కారు ఎడమవైపు అద్దాన్ని పగలగొట్టి ల్యాప్‌టాప్‌ను తస్కరించిన విషయాన్ని గుర్తించాడు. ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

నమస్తే తెలంగాణ

వాతావరణం
గరిష్ఠం 28°
కనిష్ఠం 16°

హైదరాబాద్

గురువారం 4, జనవరి 2018

ntnews.com nthyd.com

నేరరహిత నగరమే లక్ష్యం



టెక్నాలజీ ఫ్యూజన్ ప్రారంభోత్సవంలో డీజీపీ మహేందర్‌రెడ్డి

హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్ భవనంలో అత్యాధునిక టెక్నాలజీతో ఏర్పాటు చేసిన కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్లతో కూడిన టెక్నాలజీ ఫ్యూజన్‌ను బుధవారం డీజీపీ మహేందర్ రెడ్డి ప్రారంభించారు. దీనిని బంజారాహిల్స్‌లో నిర్మిస్తున్న కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానం చేయనున్నట్టు ఆయన తెలిపారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తూ నేరాలను అరికట్టడానికి చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

- సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ

సెంటర్ స్ప్రెడ్ లో..



అయ్యప్ప సొసైటీ అండర్‌పాస్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న మంత్రులు నాయిని నర్సింహారెడ్డి, కేటీఆర్, మహేందర్‌రెడ్డి, మేయర్ బొంతు రామ్మోహన్, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, డిప్యూటీ మేయర్ బాబా ఫసియుద్దీన్, బల్దియా కమిషనర్ జనార్దన్‌రెడ్డి తదితరులు



అటు కామినేని ఇటు మైండ్‌స్పేస్

- జూన్‌లోగా రెండు ఫ్లైఓవర్లను పూర్తి చేస్తాం
- మార్చిలోగా రెండు అండర్‌పాస్‌లు
- సెప్టెంబర్‌లోగా ఎల్బీ నగర్ ఫ్లైఓవర్ కూడా..
- 2019 ఆఖరుకి 22 ప్రాజెక్టులు పూర్తి

అయ్యప్ప అండర్ పాస్ ప్రారంభంలో ఎస్‌ఆర్‌డీపీ ప్రణాళికలు వివరించిన మంత్రి కేటీఆర్

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎస్‌ఆర్‌డీపీ పనుల్లో మొదటి ప్రాజెక్టు అయ్యప్పసొసైటీ అండర్‌పాస్‌ను బుధవారం మంత్రులు నాయిని నర్సింహారెడ్డి, కేటీఆర్, మహేందర్ రెడ్డి తదితరులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈ పథకం లక్ష్యాలను మంత్రి కేటీఆర్ వివరించారు. వచ్చే రెండేళ్లలో 22 చోట్ల ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌లు పూర్తిచేసి ట్రాఫిక్‌సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తామన్నారు. వచ్చే ఆరేడేళ్లలో హైదరాబాద్‌ను విశ్వనగరస్థాయికి తీసుకెళతామని ఆయన ప్రకటించారు.మొదటి దశలో 3200కోట్లతో 19చోట్ల పనులు ప్రారంభించగా, అయ్యప్ప సొసైటీ అండర్‌పాస్ గడువు కంటే ముందే పూర్తి చేశామన్నారు. నగరంలో మరిన్నిచోట్ల స్కైవేలు నిర్మించేందుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. అనంతరం నగరంలో చేపడుతున్న పలు అభివృద్ధి పనులను ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ బొంతు రామ్మోహన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, డిప్యూటీ మేయర్ బాబా ఫసియుద్దీన్, జీహెచ్‌ఎంసీ కమిషనర్ బి. జనార్దన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

- సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ

సెంటర్ స్ప్రెడ్ లో..

సంక్రాంతికి 3262 బస్సులు

- తెలంగాణతోపాటు ఏపీలోని అన్ని ప్రాంతాలకు..
- అడ్వాన్స్ రిజర్వేషన్ సౌకర్యం
- జనవరి10 నుంచి 13 వరకు ఏర్పాట్లు
- శివార్ల నుండి బస్సు సౌకర్యం

మెయిన్ లో..



జేఎన్‌టీయూ ఎన్‌ఎస్‌ఎస్‌కు అవార్డుల పంట

14

తుదిదశలో..

ఎల్‌ఆర్‌ఎస్

84వేల దరఖాస్తులు క్లియర్..

70 వేలు తిరస్కరణ

ఇప్పటికి రూ. 507కోట్ల ఆదాయం


మరో 800కోట్లు రావొచ్చని అంచనా

మెయిన్ లో..



మధ్యాహ్న భోజనంలో

తృణధాన్యాలు




మెయిన్ లో..

'స్వచ్ఛ చార్మినార్'కు

ప్రత్యేక ఏర్పాట్లు

ఎన్‌టీపీసీకి బాధ్యతలు అప్పగింత

వ్యాపారులకు చెత్తబుట్టలు పంపిణీ



6

సైబరాబాద్‌లో.. పదోన్నతి పొందిన సీఐలకు పోస్టింగ్‌లు

సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ: సైబరాబాద్ పోలీసు కమిషనరేట్ పరిధిలో పదోన్నతి పొందిన ఇన్‌స్పెక్టర్లకు పోలీసు కమిషనర్ సందీప్ శాండిల్య బుధవారం పోస్టింగ్‌లు కల్పిస్తూ ఉత్తర్వులను జారీ చేశారు. వీరంతా ఇటీవల ఎస్‌ఐ నుంచి ఇన్‌స్పెక్టర్‌లుగా పదోన్నతులు పొందారు. సైబరాబాద్ పోలీసు కమిషనరేట్‌కు 19 మందిని కేటాయించడంతో వారికి పోస్టింగ్‌లను ఇచ్చారు.

ఇన్‌స్పెక్టర్	ప్రస్తుత స్థానం
కొక్కండ బాలరాజు	సీసీఎస్ శంషాబాద్
దాసరిరాజు అశోక్	అదనపు ఇన్‌స్పెక్టర్, రాజేంద్రనగర్
ఎం.ప్రవీణ్‌రెడ్డి	ఎస్ఓటీ శంషాబాద్
ఎన్.తిరుపతి	డీఐ బాలానగర్, సనత్‌నగర్
కె.నవీన్‌కుమార్	అదనపు ఇన్‌స్పెక్టర్, నార్సింగి
సైదులు పోలే	డీఐ మాదాపూర్
పులూరి నరేష్	పోలీసు కంట్రోల్ రూం
గోపు గోపీనాథ్	అదనపు ఇన్‌స్పెక్టర్ కేపీహెచ్‌బీ
రవి మోగిచర్ల	మాదాపూర్ ట్రాఫిక్-11
జక్కుల హనుమంత్	అదనపు ఇన్‌స్పెక్టర్ మైలార్‌దేవ్‌పల్లి
వీరాజలా సుధీర్‌కుమార్	సీసీఎస్ మాదాపూర్
శివకుమార్ వాల్యులు	సైబర్ క్రైమ్స్
కాటకం శ్రీనివాస్	సైబర్ క్రైమ్స్
ఎం.మహేష్‌గౌడ్	అదనపు ఇన్‌స్పెక్టర్ కూకట్‌పల్లి
ఎం.భూపతి	బాలానగర్ ట్రాఫిక్ పీఎస్
పి.యాదయ్య గౌడ్	అదనపు ఇన్‌స్పెక్టర్ మాదాపూర్
టంగుటూరి శ్రీను	అదనపు ఇన్‌స్పెక్టర్ అల్వాల్
సీహెచ్ రామయ్య	అదనపు ఇన్‌స్పెక్టర్ గచ్చిబౌలి
డి.దాసురు	సైబరాబాద్ పీసీఆర్

ఏడుగురు ఇన్‌స్పెక్టర్లు బదిలీ, పోస్టింగ్‌లు

సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ: సైబరాబాద్ పోలీసు కమిషనరేట్ పరిధిలో ఏడుగురు ఇన్‌స్పెక్టర్లను బదిలీ చేస్తూ వారికి పోస్టింగ్‌లను ఇస్తూ పోలీసు కమిషనర్ సందీప్ శాండిల్య బుధవారం ఉత్తర్వులను జారీ చేశారు. కొన్ని నెలలుగా ఖాళీగా ఉన్న గచ్చిబౌలి పీఎస్‌కు ఇన్‌స్పెక్టర్ స్థానాన్ని భర్తీ చేశారు. ఈ పీఎస్ పోస్టింగ్ కోసం చాలా మంది అధికారులు పోటీపడినట్లు విశ్వసనీయ సమాచారం. బదిలీ పోస్టింగ్‌లు పొందిన అధికారుల వివరాలు.

అధికారి పేరు	ప్రస్తుత స్థానం	బదిలీ స్థానం
ఎం.గంగాధర్	ఎస్‌హెచ్‌ఓ, రాయదుర్గం పీఎస్	ఎస్‌హెచ్‌ఓ, గచ్చిబౌలి పీఎస్
ఎం.రాంబాబు	సీసీఎస్ మాదాపూర్	ఎస్‌హెచ్‌ఓ రాయదుర్గం
ఈ.శ్రీనివాస్‌రెడ్డి	ఎస్ఓటీ శంషాబాద్	మహిళా పీస్ ఐటీ కారిడార్
కె.శశాంక్‌రెడ్డి	డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్, మాదాపూర్	ఎస్‌హెచ్‌ఓ శంకర్‌పల్లి
జి.రాజగోపాల్‌రెడ్డి	మాదాపూర్ ట్రాఫిక్-11	మాదాపూర్ ట్రాఫిక్-1
జె.వేణుగోపాల్	బాలానగర్ ట్రాఫిక్-11	అటాచ్, సైబర్ క్రైం పీఎస్
టి.నర్సింగ్‌రావు	మాదాపూర్ ట్రాఫిక్-1	గచ్చిబౌలి ట్రాఫిక్-1

రెండేళ్లుగా ఇంటి సామగ్రి చోరీ

దొంగల ముఠా అరెస్టు
రూ.70వేల విలువచేసే సొత్తు, బైక్, టాటా ఏసీ ట్రాలీ, ఫోన్లు స్వాధీనం



వివరాలను వెల్లడిస్తున్న ఏసీపీ అశోక్

రాజేంద్రనగర్ : కొత్తగా నిర్మాణం జరిగే ఇండ్లల్లో తలుపులు, కిటికీలను చోరీ చేస్తున్న దొంగల ముఠాను రాజేంద్రనగర్ పోలీసులు అరెస్టు చేశారు. నిందితుల నుంచి రూ.70వేల విలువైన సొత్తుతోపాటు టాటా ఏసీ, ద్విచక్రవాహనాలు, నాలుగు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకొన్నారు. బుధవారం రాజేంద్రనగర్ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏసీపీ పి.అశోక్ వివరాలను వెల్లడించారు. మోహిదీపట్నం ప్రాంతానికి చెందిన మహ్మద్ జహీర్ (24) కారు డ్రైవర్. లంగర్‌హౌస్ మోహిదీకాలనీలో నివాసముండే మహ్మద్ అఫ్రోజ్‌ఖాన్ (22) వెల్డర్. విజయనగర్ కాలనీలో నివాసముండే మహ్మద్ ఫరుదుద్దీన్ అలియాస్ సోహేబ్ (27) బేకరి పదార్థాల సరఫరా దారుడు. లక్ష్మీనగర్‌లో నివాసముండే షేక్ వాహేద్‌పాషా అలియాస్ వాహెద్ (23) వెల్డర్. పసుపుల సాయికుమార్ అలియాస్ కిరణ్ (19) వెల్డర్లు. వీరందరూ స్నేహితులు. జల్సాలకు అలవాటుపడి డబ్బుల కోసం కొత్తగా నిర్మించే ఇండ్లను టార్గెట్ చేసుకుని టేకు చౌకొట్లు, తలుపులు, కిటికీలను చోరీ చేస్తుంటారు. రాత్రి వేళల్లో కాలనీలలో తిరుగుతూ టాటా ఏసీలో సామగ్రిని చోరీచేసి టోలీచౌకి ప్రాంతంలో నివాసముండే నూర్ అనే వ్యక్తికి విక్రయించి సొమ్ము చేసుకొంటున్నారు. గత రెండేళ్లుగా దొంగతనాలకు పాల్పడుతున్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు నిఘా పెట్టారు. మంగళవారం సాయంత్రం అత్తాపూర్ ప్రాంతంలో నిందితులు పోలీసులకు చిక్కారు. నూర్ పరారీలో ఉన్నాడు. విచారణలో రాజేంద్రనగర్ పీఎస్ పరిధిలో-4, గోల్కొండ పీఎస్ పరిధిలో-2, మైలార్‌దేవ్‌పల్లి పీఎస్ పరిధిలో-1, నార్సింగ్‌లో పీఎస్ పరిధిలో-1 ప్రాంతాల్లో దొంగతనాలకు పాల్పడినట్లు తేలింది. కేసును ఛేదించిన డీఐ నాగయ్య, ఎస్సై శేఖర్‌రెడ్డిలను ఏసీపీ అభినందించారు. సమావేశంలో ఇన్‌స్పెక్టర్ ఉమేందర్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

స్నాచర్‌పై పీడీయాక్ట్



నిందితుడు మనోజ్

సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ: ఒడిశాకు చెందిన చైన్‌స్నాచర్ మనోజ్ స్వెన్‌పై బుధవారం రాచకొండ పోలీసు కమిషనర్ మహేష్ భగవత్ పీడీ యాక్ట్‌ను విధించారు. మనోజ్, బీహార్‌కు చెందిన అనిల్, హాకీంలతో కలిసి శివారు ప్రాంతాల్లో చైన్‌స్నాచింగ్‌లకు పాల్పడుతున్నారు. ఇప్పటి వరకు 8 నేరాలకు పాల్పడ్డారు. కీసర పీఎస్-4, కుషాయిగూడ-2, గోపాలపురం, లాలాగూడ పీఎస్‌ల పరిధిలో ఒక్కో కేసుల్లో నిందితులు. వీరు చైన్ స్నాచింగ్‌లతో పాటు బైక్ చోరీలకు కూడా పాల్పడ్డారు. ఇటీవల ఓ చైన్‌స్నాచింగ్‌కు పాల్పడే సమయంలో వృద్ధ దంపతులు తిరగబడి ప్రతిఘటించడంతో మనోజ్‌స్వెన్ పోలీసులకు దొరికిపోయాడు. విచారణలో అతని నేరాల చిట్టా బయటపడింది. దీంతో మనోజ్ స్వెన్ నేరాలను నియంత్రించేందుకు సీపీ మహేష్ భగవత్ పీడీ యాక్ట్ విధించడంతో అతన్ని బుధవారం చంచల్‌గూడ జైలుకు తరలించారు. మనోజ్‌ను ఓ కేసులో గత ఏడాది నవంబర్ 27న రాచకొండ పోలీసులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే.

డిగ్రీ సబ్జెక్ట్‌లో ఫెయిల్

మనస్తాపంతో 'సాగర్'లో దూకి ఆత్మహత్యాయత్నం
యువతిని కాపాడిన లేక్ పోలీసులు



యువతికి కౌన్సెలింగ్ చేస్తున్న ఇన్‌స్పెక్టర్ ధనలక్ష్మి

బేగంపేట : డిగ్రీ సెమిస్టర్ పరీక్షల్లో ఒక సబ్జెక్ట్‌లో ఫెయిల్ అయినందుకు మనస్తాపానికి గురైన ఓ యువతి హుస్సేన్‌సాగర్‌లో దూకి ఆత్మహత్యకు యత్నించింది. గమనించిన లేక్ పోలీసులు ఆమెను కాపాడారు. లేక్ ఇన్‌స్పెక్టర్ ధనలక్ష్మి కథనం ప్రకారం... డిగ్రీ ఫైనల్ ఇయర్ సెమిస్టర్ పరీక్షల్లో నగరానికి చెందిన ఓ యువతి ఒక సబ్జెక్ట్‌లో ఫెయిల్ అయింది. దీంతో మనస్తాపానికి గురై బుధవారం మధ్యాహ్నం ట్యాంక్‌బండ్‌పై నుంచి సాగర్‌లో దూకేందుకు ప్రయత్నిస్తుండగా... పెట్రోలింగ్ చేస్తున్న లేక్ పోలీసులు గమనించి ఆమెను అదుపులోకి తీసుకున్నారు. పోలీస్‌స్టేషన్‌లో ఇన్‌స్పెక్టర్ ధనలక్ష్మి ఆమెకు కౌన్సెలింగ్ చేసి కుటుంబ సభ్యులకు అప్పగించారు.

అనారోగ్యంతో యువకుడి ఆత్మహత్య



సదా కిరణ్ మృతదేహం

హైదర్‌నగర్ : ఆర్థిక ఇబ్బందులతో పాటు తీవ్ర అనారోగ్యంతో ఓ యువకుడు ఆత్మహ త్యకు పాల్పడ్డాడు. ఎస్‌ఐ రాజు యాదవ్ కథనం ప్రకారం... హైదర్‌నగర్‌కు చెందిన సదా కిరణ్ (30) స్థానికంగా ఓ పెట్రోల్ బంక్‌లో పని చేస్తున్నాడు. వారం రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. దీనికితో డు ఆర్థికల ఇబ్బందులు కూడా ఉండడంతో తీవ్ర ఆందోళన చెంది బుధవారం ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి తల్లి సదాలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

నీటి బకెట్‌లో పడి బాలుడు మృతి



యశ్వంత్(ఫైల్)

శంషాబాద్ రూరల్ : నీటి బకెట్‌లో పడి బాలుడు మృతి చెందాడు. ఈ సంఘటన శంషాబాద్ మండలం మల్కారం గ్రామంలో జరిగింది. కుటుంబ సభ్యుల కథనం ప్రకా రం.. మల్కారం గ్రామానికి చెందిన కారుకొండ శ్రీకాంత్, లత దంపతులకు కొడుకు యశ్వంత్(14 నెలల) ఉన్నాడు. బుధవారం ఉద యం శ్రీకాంత్ డ్రైవింగ్ కోసం బయటకు వెళ్లగా.. లత ఇంటి వద్దనే ఉన్నది. ఇంటి ముందు నల్లా వద్ద బకెట్ నిండా నీళ్లు ఉన్నా యి. బాలుడు ఆడుకుంటూ బకెట్ వద్దకు వెళ్లి అందులో పడి మృతి చెందా డు. దీంతో ఆ కుటుంబం శోకసముద్రంలో మునిగిపోయింది.

ఆర్టీసీ బస్సుపై కిరోసిన్‌పోసి నిప్పంటించారు..

ఇద్దరు మాదిగ స్టూడెంట్స్ ఫెడరేషన్ ప్రతినిధులు అరెస్టు



వివరాలను వెల్లడిస్తున్న నార్త్ జోన్ డీసీపీ సుమతి

మారేడ్‌పల్లి : పార్కింగ్ చేసిన ఆర్టీసీ బస్సుపై కిరోసిన్‌పోసి నిప్పంటించిన ఇద్దరు మాదిగ స్టూడెంట్స్ ఫెడరేషన్ ప్రతినిధులను చిలకలగూడ పోలీసులు అరెస్టు చేశారు. బుధవారం నార్త్‌జోన్ డీసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో డీసీపీ బి. సుమతి గోపాలపురం ఏసీపీ శ్రీనివాసరావుతో కలిసి వివరాలను వెల్లడించారు. హన్మకొండ ప్రాంతానికి చెందిన గోవింద నరేష్ ఉస్మానియా యూనివర్సిటీలో పీహెచ్‌డీ చేస్తూ..మాదిగ స్టూడెంట్స్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహిస్తున్నాడు. కరీంనగర్ జిల్లాకు చెందిన బెజ్జంకి అనిల్ ఎల్ఎల్‌బీ ఫైనల్ ఇయర్ చదువుతూ...ఇదే సంఘంలో సభ్యుడిగా పని చేస్తున్నాడు. గత సంవత్సరం డిసెంబర్ 21న ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ అరెస్టును రదిస్తూ వీరు జామై ఉస్మానియా ప్రాంతంలో పార్కింగ్ చేసిన ముషీరాబాద్ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు (నెంబర్ ఏపీ 28 జడ్ 130)పై కిరోసిన్‌పోసి నిప్పంటించారు. అలాగే ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. బస్సు డ్రైవర్ ఆకాంత కృష్ణ చిలకలగూడ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు న మోదు చేసుకుని పోలీసులు సీసీ ఫుటేజీల ఆధారంగా నిందితులను గుర్తించారు. బుధవారం వారిద్దరిని అరెస్టు చేశారు. సమావేశంలో సీఐ కావాటి శ్రీనివాస్, ఎస్‌ఐ రాజేష్ పాల్గొన్నారు.

World Economic Forum invites KTR

- Industries Minister KT Rama Rao has been invited by the World Economic Forum (WEF) to take part in its annual meeting. The meeting is expected to see about 2,000 members participating from across the world. They include researchers working to usher in fourth industrial revolution, policy makers and businessmen. The event will also be attended by science and technology, innovation, electronics and communications and IT Ministers. The forum has asked Rao to speak on the efforts being made to make Hyderabad a startup capital, implementation of water and broadband grid under the Mission Bhagiratha.

For Feedback...
vijetha.nt@gmail.com
విజేత

The new director of SFIO is ?

Current Affairs



Raghunath Pavan Kumar
Kautilya careers,
Hyderabad



1) **In which state, the 171st Araadhanai Music Festival (AMF) has started?**
a. Tamilnadu b. Karnataka
c. Kerala d. Andhra Pradesh

2) **The new Foreign Secretary of India is..?**
a. Priya Purushottam
b. Vijay Keshav Gokhale
c. Anjana Chaturvedi
d. Manohar Mehta

3) **Shiv Kapur has won the Royal Cup at Pattaya recently. He is a … ?**
a. Badminton player b. Cricketer
c. Golfer d. Squash player

4) **Which state has become second state in the North East after Sikkim to achieve the status as Open Defecation Free (ODF) state?**
a. Andhra Pradesh b. Nagaland
c. Tripura d. Arunachal Pradesh

5) **The mini-ministerial meeting of WTO members from both rich and developing nations will be hosted by which country in February 2018 to revitalize the multi-lateral trade body?**
a. India b. Australia
c. Norway d. Bhutan

6) **Name the country that has launched the world's largest human genome research project ?**
a. Japan b. China
c. Bhutan d. India

7) **Uttar Pradesh will be the theme state for which edition of Surajkund International Crafts fair?**
a. 30th b. 31st c. 32nd d. 34th

8) **Jitu Rai , won gold in men's senior 50m pistol event at which edition of National Shooting Championships Competition (NSCC-2017)?**
a. 59th b. 60th c. 63rd d. 61st

9) **Which country has officially confirmed withdrawal from United Nations Educational, Scientific and Cultural Organization (UNESCO) after USA recently?**
a. Israel b. Iran
c. Italy d. India

10) **The new President of the Indian Council of Cultural Relations (ICCR) is ….?**
a. Vijay kumar
b. Vinay Sahasrabuddhe
c. Vinod Kaparti
d. Varun Kambhapati

11) **Which anniversary of First Flag Hoisting Day has celebrated in Andaman and Nicobar Islands on December 30, 2017?**
a. 70th b. 71st c. 74th d. 78th

12) **Among the following, who has been named as the Globe Soccer's Best Player for the year 2017?**
a. Lionel Messi b. Franck Ribéry
c. Micheal missey d. Christiano Ronaldo

13) **Viswanathan Anand, Indian chess Grand Master , has won ……. in the 2017 World Blitz Chess Championship at Riyadh, Saudi Arabia recently?**
a. Bronze b. Silver
c. Gold d. None

14) **Which session of the Indian History Congress (IHC) has started at the Jadavpur University campus in Kolkata, recently?**
a.77th b.78th c.79th d.80th

15) **India's first bitcoin trading app for transacting in virtual currencies will be launched by……?**
a. Mercury exchange
b. Jupiter exchange
c. Pluto exchange
d. Neptune exchange

16) **As per latest report by CARE Ratings, India's rank on a list of countries with highest Non-performing Assets (NPA) levels is ………..?**
a. 2nd b. 3rd c. 4th d. 5th

17) **In which state recently, The 25th edition of National Children Science Congress (NCSC-2017) has started ?**
a. Gujarath b. Kerala
c. Karnataka d. Sikkim

18) **Name the newly appointed joint secretary in Prime Minister's Economic Advisory Council (PMEAC)?**
a. Sudhesh jadhav
b. Sumita Misra
c. Amith pardhiv
d. Ankush goel

19) **The new director of Serious Fraud Investigation Office (SFIO) is …..?**
a. Neeraj chary
b. Sudhesh garg
c. Amardeep Singh Bhatia
d. Naresh shukla

20) **Which Bollywood Actress has been named PETA's Person of the Year 2017 ?**
a. Deepika padukone
b. Kareena Kapoor
c. Kajal Agarwal
d. Anushka Sharma

21) **Who has won women's 25m pistol gold at the 61st National Shooting Championship (NSCC-2017)?**
a. Anisa Sayyed
b. Amisha pardhu
c. Ananya Sharma
d. Ankita arora

22) **Which veteran singer among the following, has been selected for the prestigious 2017 Harivarasanam award, instituted by the Kerala government?**
a. Janaki b. Chitra
c. Susheela d. Shreya Ghoshal

23) **The new Director General of Narcotics Control Bureau (NCB) is ………….?**
a. Mandeep shukla b. Ajay verma
c. Abhay d. Abhuday

24) **According to the report " 2018 World Economic League Table", which country will overtake the United Kingdom and France in 2018 to become the world's fifth-largest economy in terms of the United States dollar.?**
a. China b. Japan
c. Myanmar d. India

25) **Which Smart phone manufacturer has recently launched its 'Bill Payments' on its flagship payments service , in partnership with Axis Bank. ?**
a. Samsung b. Micromax
c. Redmi d. None

26) **The well-known Indian author, an inspirational speaker and storyteller, has been felicitated by the Writers and Publishers of Sri Lanka in Colombo for his contribution to children's literature. Name him/her?**
a. Parthasarathy
b. Ramendra Kumar
c. Rajendra kumar
d. Raghunatha chary

27) **President Ram Nath Kovind has formally inaugurated the 100th annual conference of Indian Economic Association (IEA) at Acharya Nagarjuna University (ANU).In which state the university is?**
a. Andhra Pradesh
b. Tamilnadu
c. Telengana
d. Karnataka

28) **The 2018 ASEAN-India Pravasi Bharatiya Divas was celebrated in … ?**
a. Paris b. Singapore
c. London d. Hongkong

29) **In which country, The world's tallest and longest glass floor bridge has been opened?**
a. Japan b. Bangladesh
c. China d. India

30) **India's first runway on 'Sea Bridge' will come up in which state/UT?**
a. Puducherry
b. Andaman and nicobar
c. Delhi
d. Lakshadweep

Lok Sabha passes triple talaq bill

- Lok Sabha Passed the triple talaq Bill on 28th December. The Muslim Women (Protection of Rights on Marriage) Bill, 2017, which prohibits divorce by pronouncing instant talaq, or talaq-e-biddat, was passed. The bill allows the victim to approach a magistrate to seek "subsistence allowance" for herself and minor children. All kinds of instant triple talaq - spoken, in writing or by electronic means, such email, text message or WhatsApp - would be illegal and void.



ANSWERS

1-a	2-b	3-c	4-d	5-a	6-b
7-c	8-d	9-a	10-b	11-c	12-d
13-a	14-b	15-c	16-d	17-a	18-b
19-c	20-d	21-a	22-b	23-c	24-d
25-a	26-b	27-a	28-b	29-c	30-d

ఎల్ -వ్యాడ్‌తో..గుండెకు శస్త్రచికిత్స

■ అపోలోలో 70ఏళ్ల వృద్ధుడికి అరుదైన ఆపరేషన్ ■ ఎల్ -వ్యాడ్ హార్ట్ మేట్ 3 విధానంలో ఇంప్లాంట్



వివరాలు వెల్లడిస్తున్న అపోలో వైద్యులు

నమస్తే తెలంగాణ-సిటీబ్యూరో: నగరంలోని హైదర్‌గూడ అపోలో దవాఖానలో 70ఏళ్ల వృద్ధుడికి అరుదైన గుండె శస్త్రచికిత్స నిర్వహించినట్లు వైద్యులు తెలిపారు. అత్యంత ఖరీదైన 'లెఫ్ట్ వెంట్రిక్యులర్ అసిస్ట్ డివైస్'(ఎల్-వ్యాడ్) ను అమెరికా నుంచి తెప్పించి, రోగి గుండెకు అమర్చినట్లు వైద్యులు తెలిపారు. బుధవారం దవాఖానలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కార్డియాలజి విభాగం అధిపతి డా.వి.సూర్యప్రకాష్, చీఫ్ కార్డియాక్ సర్జన్ డా. కె.వెంకట్‌రెడ్డిలు కేసు వివరాలను వెల్లడించారు. నగరానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త హసన్(70) హైరిస్క్ హృద్రోగి. గుండె సమస్యలతో పాటు కిడ్నీ, తదితర దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్నాడు. గుండెలోని ట్రిపుల్ వెస్సెల్స్ బ్లాక్ అవడంతో 1995లో హసన్ జర్మనీలో బైపాస్ సర్జరీ చేయించుకున్నాడు. మూసుకుపోయిన సర్జికల్ బ్లాక్స్‌కు జర్మనీ లోనే పలుమార్లు స్టంట్‌లు వేయించుకున్నాడు. 2015లో గుండెపోటు రావడంతో నగరంలోని హైదర్‌గూడ అపోలో దవాఖానలో మరోసారి స్టంట్ వేయించుకున్నాడు. ఇటీవల గుండె పూర్తిగా విఫలమవడంతో చికిత్స కోసం రోగి దేశ, విదేశాల్లోన్ని దవాఖానలను ఆశ్రయించినా ఫలితం లేకుండా పోయింది. దీంతో మరోసారి అపోలో వైద్యులను సంప్రదించారు. వైద్యులు రోగికి వైద్యపరీక్షలు నిర్వహించగా మధుమేహం, కిడ్నీ తదితర దీర్ఘకాలిక సమస్యలతో బాధపడుతుండడంతో పాటు వయసు మీరడంతో గుండె మార్పిడి సాధ్యం కాదని తేల్చిచెప్పారు. ఇతర సాధ్యాసాధ్యాలు పరిశీలించగా గుండెకు కృత్రిమ పంపింగ్ మోటర్ వంటి 'ఎల్-వ్యాడ్ హార్ట్ మేట్ 3' విధానాన్ని అనుసరించి చేసే చికిత్స ఒక్కటే శరణ్యమని నిర్ణయించారు. ఇందుకోసం రూ.17లక్షల విలువైన 'ఎల్-వ్యాడ్' పరికరాన్ని అమెరికా నుంచి తెప్పించారు. ఈ పరికరం గుండెకు ఎడమవైపు అమర్చడం వల్ల ఇది నీళ్ల మోటరు మాదిరిగా రక్తాన్ని పంపింగ్ చేసి, శుద్ధి చేస్తుందని వైద్యులు వివరించారు. అయస్కాంత క్షేత్రం ఆధారంగా పనిచేసే ఈ పరికరానికి బ్యాటరీ ద్వారా అవసరమైన విద్యుత్ సరఫరా ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ బ్యాటరీ బ్యాకప్ బాక్స్ రోగి మెడలో ల్యాప్‌టాప్ మాదిరిగా ఎప్పుడు వెంట ఉంటుందన్నారు. 12గంటల పాటు ఈ శస్త్రచికిత్స నిర్వహించడం జరిగిందని వైద్యులు వివరించారు.

నూతన సంవత్సరం కానుకగా ప్రాణభిక్ష పెట్టారు: హసన్

నేను ఒక వ్యాపారిని. పలు దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్నాను. గతంలో జపాన్‌లో గుండె ఆపరేషన్‌లు చేయించుకున్నా. అయినప్పటికీ గుండెజబ్బు నన్ను వదల్లేదు. వయస్సు మీదపడడంతో మందులు పని చేయడంలేదు. గుండెమార్పిడి కుదరదన్నారు. రోజులు లెక్కపెడుతూ బతుకు వెల్లదీశాను. కాని హైదరాబాద్ వైద్యులపై నాకు నమ్మకం ఉండె. ఆ నమ్మకంతోనే అపోలో వైద్యులను సంప్రదించా. మొత్తానికి వారు నాకు నూతన సంవత్సరం కానుకగా నా ప్రాణాలను నిలబెట్టారు. ఐ రియలీ అప్రిషియేట్ ది హైదరాబాదీ డాక్టర్స్ అండ్ స్పెషలీ అపోలో డాక్టర్స్. నగరానికి చెందిన కొందరు పౌరులు వైద్యం కోసం ఇతర రాష్ర్టాలు, విదేశాలకు వెళ్తుంటారు. కాని అది చాలా తప్పని నా అభిప్రాయం. ఎందుకంటే నగరంలో నిష్ణాతులైన డాక్టర్స్‌తో పాటు కొత్తపుంతలు తొక్కుతున్న అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అన్వయించుకుంటూ హైదరాబాద్ వైద్యులు రోగులకు చికిత్స అందిస్తున్నారు. అందుకే డోంట్ గో అదర్ స్టేట్స్ అండ్ అబ్రాడ్స్. దిస్ ఈజ్ మై బెస్ట్ సజెషన్ టు సిటిజన్స్.

స్వస్థ క్యాన్సర్ కేర్ వెబ్‌సైట్ ఆవిష్కరణ



ఖైరతాబాద్ : సమాజంలో ప్రజలను పట్టి పీడిస్తున్న క్యాన్సర్‌పై అవగాహన కల్పించేందుకు రూపొందించిన www. swasta vacancer care. in వెబ్‌సైట్‌ను శ్రీ పీఠాధిపతి స్వామి పరిపూర్ణానంద బుధవారం సాయంత్రం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్యాన్సర్ వ్యాధి ఆహారపు అలవాట్ల మార్పు వల్ల వస్తుందని, ఎక్కువగా విదేశాల్లో ఈ వ్యాధి బారిన పడుతున్నారని తెలిపారు. అక్కడ అన్నం తినరని, పిజ్జా, బర్గర్, రోజుల తరబడి నిల్వ ఉంచిన మాంసహారాన్ని తీసుకుంటారని, అందుకే ఆ వ్యాధితో అధిక శాతం మంది బాధపడుతున్నారని అన్నారు. కాని మన దేశంలో అన్నం ప్రధానమైన ఆహారమని, అందుకే మన దగ్గర ఈ వ్యాధి ఉండదన్నారు. క్యాన్సర్‌పై అవగాహన కల్పించేందుకు ఈ వెబ్‌సైట్‌ను రూపొందించటం అభినందనీయమని, తన వంతు సహకారంగా ఇందులో భాగస్వామిని అవుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వస్థ క్యాన్సర్ కేర్ సంస్థ అధ్యక్షుడు ఆర్‌సీ సింగ్, ఉపాధ్యక్షులు ఎం. వెంకటేశ్వర్లు, రోటరీ డిస్ట్రిక్ట్ మాజీ గవర్నర్ టీవీఆర్ మూర్తి, కోశాధికారి సోమంచి, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

టెక్నాలజీని మరింత వినియోగంలోకి తీసుకురావాలి

నోబెల్ అవార్డు గ్రహీత హిరోషి అమానో



కొండాపూర్: చిన్న, సమర్థవంతమైన ఎల్‌ఈడీల రూప కల్పనలో సాంకేతిక పరిజ్ఞాన ఆవశ్యకతను నోబెల్ అవార్డు గ్రహీత ప్రొఫెసర్ హిరోషి అమానో వివరించారు. బుధవారం గచ్చిబౌలిలోని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన సదస్సులో ఆయన 'బ్లూ ఎల్ఈడీ, ట్రాన్స్‌ఫర్‌మేటివ్ ఎలక్ట్రానిక్స్ ఫర్ డెవలపింగ్ సస్టైనెబుల్ స్మార్ట్ సొసైటీ' అనే అంశాలపై ప్రసంగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ టెక్నాలజీను మరింత వినియోగంలోకి తీసుకురావడంతో పాటు వాటి వ్యయాన్ని తగ్గించేందుకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో వర్సిటీ వీసీ అప్పారావు, ఓయూ వీసీ ఎస్ రామచంద్రం, ఐఆర్‌డీఏఐ సభ్యులు నీలేష్ సత్తే, ప్రొఫెసర్ బిందు ఏ బాంబహ్, ఎస్ శ్రీనాథ్ పాల్గొన్నారు.

ఎస్‌వోటీ పోలీసులు దాడి

నాసిరకం మందులు స్వాధీనం

మేడిపల్లి: మేడిపల్లిలో నివాసం ఉంటున్న కొడిమల కుమారస్వామి(35) చెంగిచర్ల రంగయ్యనగర్ కాలనీలో మాక్స్ ల్యాబోరేటరీస్ పేరిట మందుల తయారీ కేంద్రాన్ని గత కొన్ని సంవత్సరాల నుంచి నిర్వహిస్తున్నాడు. విశ్వసనీయ సమాచారం అందుకున్న ఎల్బీనగర్ ఎస్‌వోటీ పోలీసులు ఆ స్థావరం పై దాడి చేశారు ఈ దాడి లో నిర్వాహకుడిని అదుపులోకి తీసుకు న్నారు. వివిధ రకాల నాసిరకం, సాధారణ రంగులు కలిపి వివిధ రకాల పేర్లతో తయారు చేస్తున్న ట్యాబ్‌లెట్‌లను, క్యాప్సిల్స్‌ను, సామగ్రిని స్వాధీనం చేసుకుని మేడిపల్లి పోలీసులకు అప్పగించారు.


స్వచ్ఛ చార్మినార్‌కు ప్రత్యేక ఏర్పాట్లు

■ ఎన్‌టీపీసీకి బాధ్యతలు అప్పగింత ■ వ్యాపారులకు చెత్తబుట్టలు పంపిణీ

సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ: దేశంలోనే ప్రముఖ పర్యాటక ప్రాంతమైన చార్మినార్ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచేందుకు జీహెచ్ఎంసీ ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా స్థానిక దుకాణదారులు తడి, పొడి వ్యర్థాలను వేరువేరుగా వేసేందుకు ఒక్కొక్కరికి రెండుచొప్పున చెత్తబుట్టలను పంపిణీచేశారు. చార్మినార్‌ను ప్రత్యేక ఐకానిక్ ప్రాంతంగా కేంద్ర ప్రభుత్వం గుర్తించి కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబులిటీకింద స్వచ్ఛ కార్యక్రమాలు చేపట్టడానికి ప్రత్యేక నిధులు మంజూరుచేయడానికి ఎన్‌టీపీసీకి బాధ్యతలు అప్పగించిన విషయం తెలిసిందే. ఆ నిధులు అందేవరకు వేచివుండకుండా ముందుగానే చార్మినార్‌తోపాటు పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచడానికి అక్కడి వీధి వ్యాపారులతోపాటు దుకాణదారులను జీహెచ్ఎంసీ సిబ్బంది చైతన్యపరుస్తున్నారు. ఇందులో భాగంగా వారికి రెండు చొప్పున నీలం రంగు, ఆకుపచ్చ రంగు చెత్త బుట్టలను పంపిణీచేసింది. ముఖ్యంగా పత్తర్‌గట్టి నుంచి శాలిబండ, ముర్గీచౌక్ నుంచి లాడ్‌బజార్ మార్గంలో ప్రతి 20నుంచి 30మంది వీధి వ్యాపారులకు ఒక పారిశుధ్య కార్మికుడిని ప్రత్యేకంగా నియమించి రోడ్లపై చెత్త వేయకుండా చూసే బాధ్యతను అప్పగించారు. అంతేకాకుండా డబ్బాల్లోని చెత్తను ప్రతి అరగంటకు ఒకసారి తొలగించేలా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. రోడ్లపై చిన్న కాగితం, ప్లాస్టిక్ కవర్ ఉండకుండా నిరంతరం పర్యవేక్షించేందుకు నలుగురు సీనియర్ అధికారులను కూడా నియమించారు. వీటితోపాటు ప్రస్తుతం ఉన్న షీ-టాయిలెట్లు, ఇతర పబ్లిక్ టాయిలెట్లను పరిశుభ్రంగా నిర్వహించడానికి ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. చార్మినార్‌ను సందర్శించే దేశ, విదేశీ పర్యాటకులనుంచి కూడా స్వచ్ఛ కార్యక్రమాలపై ఫీడ్‌బ్యాక్‌ను స్వీకరిస్తున్నారు. చార్మినార్‌ను సందర్శించే పర్యాటకులకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించేందుకు జీహెచ్ఎంసీ అధికారులు ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు.

వ్యాయామంతోనే హిమోఫిలియా బ్లీడింగ్‌కు చెక్

నమస్తే తెలంగాణ-సిటీబ్యూరో: శరీరంపై ఏదేని గాయాలైనప్పుడు రక్తం గడ్డకట్టకుండా కారడాన్ని కొన్ని ప్రత్యేక వ్యాయామాలతో అరికట్టవచ్చని ప్రముఖ స్కెలిటల్ బ్లీడింగ్ వైద్యనిపుణురాలు డా.పమేలా నారాయణ్ తెలిపారు. 'హిమోఫిలియా మస్కులో స్కెలిటల్ బ్లీడింగ్'(రక్తం గడ్డకట్టకపోవడం)అనే వ్యాధి పై బుధవారం హిమోఫిలియా ఫెడరేషన్ ఆఫ్ ఇండియా, హైదరాబాద్ హిమోఫిలియా సొసైటీ, నాలోనార్క్‌డెస్క్ హిమోఫిలియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో హిమాయత్‌నగర్‌లోని లక్ష్మీ దవాఖానలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమానికి డా.పమేలా నారాయణ్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సాధారణంగా ఎవరైన గాయపడినప్పుడు రక్తస్రావం జరిగి కొంత సేపటి తరువాత ఆగిపోవడం సాధారణమని, అయితే కొందరిలో 'ఫ్యాక్టర్ 8, 9' అనే ద్రవ పదార్థాలు తగిన మోతాదులో లేనందున రక్తం గడ్డకట్టకుండా అలాగే కారడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా ఈ వ్యాధిగ్రస్తుల్లో మోకాళ్లు, కీళ్లు, తుంటి వంటి జాయింట్స్‌లోపలి భాగాల్లో రక్తం చిట్లిపోయి, ఆ భాగాల్లో వాపు వస్తుందన్నారు. ఈ సమస్యనే వైద్యపరిభాషలో 'హిమోఫిలియా మస్కులో స్కెలిటల్ బ్లీడింగ్' అంటారని తెలిపారు. చాలా మందికి ఈ వ్యాధిపైన అవగాహన లేకపోవడంతో పలు అనారోగ్య సమస్యలకు గురై వ్యాధి ముదిరిన తరువాత ప్రాణాలమీదకు తెచ్చుకుంటున్నారన్నారు. ఈ వ్యాధిగ్రస్తులు వారానికి ఒకసారి, నెలలో మూడు, నాలుగుసార్లు ప్రత్యేక వ్యాయామం, చికిత్స తీసుకుని సమస్యను అధిగమించవచ్చన్నారు. వ్యాధితో బాధపడుతూ చదువులో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు డా.నారాయణ్ స్కాలర్‌షిప్‌లను అందచేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు చంద్రశేఖర్, రామారావు తదితరులు పాల్గొన్నారు.



వ్యాధితో బాధపడుతూ చదువులో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లను అందచేస్తున్న డా.నారాయణ్

వ్యాన్ దగ్ధం



గోల్నాక: ప్రమాదవశాత్తు మంటలు అంటుకొని ఓ వ్యాన్ పూర్తిగా కాలిపోయిన సంఘటన అంబర్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఇన్‌స్పెక్టర్ ఏపీ.ఆనంద్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం..వి.రాఘవేంద్రచారి(33) కారు మెకానిక్..అంబర్‌పేట అలీకేఫ్ చౌరస్తా దుర్గానగర్ మెయిన్ రోడ్డులో కార్ల మరమ్మతుల షెడ్ నిర్వహిస్తున్నాడు..కాగా బుధవారం షెడ్‌లో తన స్వంత వాహనమైన ఒమినీ వ్యాన్ (ఏపీ22ఎస్ 49 50) కు మరమ్మతుల్లో భాగంగా వెల్డింగ్ చేస్తుండగా ప్రమాదవశాత్తు గ్యాస్ లీకై వ్యానులో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. వెంటనే అప్రమత్తమైన రాఘవేంద్రచారి తన షెడ్డుకు మంటలు అంటుకుంటాయనే భయంతో వ్యాన్‌ను రోడ్డుపైకి తోసుకుంటూ వచ్చి నిలిపాడు. అంతలోనే ఒక్కసారిగా మంటలు వ్యాపించి వ్యాన్ పూర్తిగా కాలిపోయింది..ఈ మేరకు బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేసాడు.

టీఆర్‌టీలో అవకాశం కల్పించాలి

బషీర్‌బాగ్: హిందీ డిగ్రీలైన విద్వాన్, విశారద, ప్రవీణలు పూర్తి చేసి హెచ్‌పీటీ పూర్తి చేసి టెట్ అర్హత పొందిన అభ్యర్థులకు టీఆర్‌టీలో అవకాశం కల్పించాలని రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్తు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు మహ్మద్ అబ్దుల్లా, ప్రధాన కార్యదర్శి గండమల్ల విశ్వరూపంలు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీఓ నెం.25ను రద్దు చేసి టీఆర్‌టీలో అవకాశం కల్పించాలని వారు కోరారు. బుధవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. రాష్ట్రంలో 50 వేల మంది శిక్షణ పూర్తి చేశారని వారు తెలిపారు. 2014 ఎన్‌సీటీఈ నిబంధనల ప్రకారం హిందీ డిగ్రీలైన విద్వాన్, విశారద, ప్రవీణలు చెల్లవంటూ విద్యాశాఖ పేర్కొనడం జరిగిందని, 2014కంటే ముందే డిగ్రీలను పూర్తి చేసి, హెచ్‌పీటీ పూర్తి చేశామని 2014 నుండి కాల పరిమితిని విధించి ముందువారికి అవకాశం ఇవ్వాలని వారు కోరారు. ఈ సమావేశంలో సంఘం కోశాధికారి వెంకటేశ్వర్లు, పలువురు తెలంగాణ హిందీ టీఆర్‌టీ అభ్యర్థులు పాల్గొన్నారు.

11 వరకు మందకృష్ణకు రిమాండ్

మారేడ్‌పల్లి/సీతాఫల్‌మండి: చిలకలగూడ పోలీసు స్టేషన్ పరిధిలోని ఎంఆర్‌పీఎస్ జాతీయ కార్యాలయంలో ఉపవాస దీక్ష చేపట్టి అరెస్టయిన మందకృష్ణ మాదిగను పోలీసులు బుధవారం సికింద్రాబాద్ సివిల్ కోర్టులోని 10వ అదనపు చీఫ్ మెట్రో పొలిటన్ మేజిస్ట్రేట్ ముందు హాజరు పరుచగా న్యాయమూర్తి ఈ నెల 11వరకు రిమాండ్ విధించారు. మందకృష్ణ తరపు న్యాయవాది బెయిల్ పిటీషన్ దాఖలు చేయగా నిరాకరించినట్లు పోలీసులు వెల్లడించారు. అనంతరం మందకృష్ణను చంచల్‌గూడ జైలుకు తరలించారు.

అన్నమాచార్య సంకీర్తనల పోటీ

హైదరాబాద్ సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ: ఈ నెల 6న అన్నమాచార్య సంకీర్తనల పోటీని నిర్వహిస్తున్నామని, ఆసక్తి ఉన్న సంగీత కళాకారులు ముందుగా పేర్లను నమోదు చేసుకోవాలని కన్సర్న్ ఇండియా ఫౌండేషన్ ఒక ప్రకటనలో తెలిపింది. ఈ పోటీల్లో నాలుగు కేటగిరీల్లో నిర్వహిస్తామని, 7 నుంచి 11 సంవత్సరాలు, 12 నుంచి 16 సంవత్సరాలు, 17 నుంచి 25 సంవత్సరాలు, 40 నుంచి 70 సంవత్సరాల వయసు మధ్య వారికి వేర్వేరుగా పోటీలు నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు. వివరాల కోసం 9618015457, 96764 85000 సంప్రదించాలని కోరారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PLOT FOR SALE

★కంపెనీ డైరెక్ట్ సేల్ బీబీనగర్ టౌన్‌కి HMDA అప్రూవల్‌తో 100 ఫీట్ బస్‌రోడ్ ఫేసింగ్ RRR ప్రక్కన AIMS, NIMS, CCMB, METRO రైల్వే స్టేషన్‌కి దగ్గర్లో Open ప్లాట్లు కలవు. EMI సౌ|| Ph: 8985546549
NT-195325

★ప్రపంచంలో అతిపెద్ద ముచ్చర్ల ఫార్మా సిటీ శ్రీశైలం హైవే కడ్తల్ దగ్గర ఇల్లు కట్టుకోవడానికి 150 గ||. 4,80,000/- కే, DTCP అప్రూవ్డ్ లేఅవుట్‌లో ఓపెన్ ప్లాట్స్ కలవు. లోన్స్ 8340806578
NT-195438

★షాద్‌నగర్ టౌన్‌లో 100 గజాలు 1,50,000/- మాత్రమే, (నెలకు 5 వేలు EMI) ఫ్రీ రిజి|| & సైట్ విజిట్ ఫ్రీ. Maathrubhoomi Housing Pvt.Ltd. ఫోన్: 8185936389
NT-7071

★రాజేంద్రనగర్ రింగరోడ్ (హిమాయత్‌సాగర్)కు 24 మినిట్స్ డ్రైవ్‌లో మరియు శంషాబాద్ టౌన్ (బస్టాండ్‌కు) 20 మినిట్స్ డ్రైవ్‌లో లోకల్ బస్సుల సౌకర్యంతో ఇండ్లకు దగ్గరలో రెసిడెన్షియల్ Plots కలవు. 100 గజాలు 1,50,000/- (EMI కలదు). స్పాట్ రిజి||, సైట్ విజిట్ ఫ్రీ, డైరెక్ట్ కంపెనీ ఆఫర్, Maathrubhoomi Housing Pvt Ltd. Ph: 8374445619
NT-7072

★SSR డెవలపర్స్ వారి యాదగిరిగుట్ట పాత లక్ష్మీనరసింహ గుడికి దగ్గరలో DTCP అప్రూవ్డ్ లేఅవుట్ అన్ని డె|| తక్కువ ధరలో ప్లాట్స్ కలవు. స్పా||రి||. Ph: 9948033142, 8885731233.
NT-194280

★శంషాబాద్‌కు దగ్గర 200 చ|| గ|| ప్లాటు 3,00,000 మాత్రమే "EMI, 30 X 7000" RTC BUS రోడ్ ఫేసింగ్ డైరెక్ట్ కంపెనీ ఆఫర్. M.S.ఎస్టేట్. Ph: 9949695027
NT-7064

★Gated Commercial/ Residential DTCP Approved plots for sale @ Pharmacity Kadthal, RR District, For just Rs 4 Lack onwords. Ph: 8885577639/9032005658
NT-197076

★అతివేగంగా అభివృద్ధి చెందుతున్న వరంగల్ హైవే బీబీనగర్‌కు అతి సమీపంలో 150, 200 గజాల HMDA అప్రూవ్డ్ Plots కలవు. Ph: 9885 877 877
NT-195088

★ఆదిభట్ల, శ్రీమిత్ర, శ్రీ అంజలి, శ్రీశ్రీ, శ్రీ గృహ, చక్రధరి, నాదర్‌గుల్, బెంగుళూరు, మన్నెగూడ, మంగళపల్లి, ప్లాట్లు భూములు అమ్మబడును, కొనబడును, SLN Realtors. Ph: 9949165733,
NT-194272

LRS/DTCP ప్లాట్లు

★వేగంగా అభివృద్ధి చెందుతున్న వరంగల్ హైవే ఆలేరు (యాదాద్రి) & కొలన్‌పాకలో DTCP, LRS అప్రూవ్డ్ లే అవుట్‌లో చ||గ||కే|| 1150/- to 3000/-లకే ప్లాట్లు కలవు. డైరెక్ట్ కంపెనీ. Ph: 9866320230, 9182538594.
NT-194141

రియల్ ఎస్టేట్

★JVS ప్యారడైజ్ DTCP అప్రూవ్డ్ ప్లాట్స్ కడ్తాల్ వద్ద, పోలీస్ స్టేషన్ దగ్గర, H/W ఫేసింగ్, అన్ని డెవలప్‌మెంట్స్‌తో అమ్మబడును. Ph: 7032314786.
NT-180178


FARM LAND FOR SALE

★చిన్న పెట్టుబడితో ఫార్మ్‌ల్యాండ్ కొనండి. మలబార్ నీమ్‌చెట్లు + భూమి రేటు పెరుగుదల ద్వారా అధిక ఆదాయం పొందండి. ECIL -కీసర, యాదాద్రి రూట్, RRR చేరువలో గ|| 1499/- మాత్రమే. Ph: 9533599599
NT-4659

FLAT FOR SALE

★HI-Tech city, GHMC Approved, Ready to occupy 3BHK flats for sale in Kakatiya Hills, near Jubilee hills. Contact: 9848612224, 9966688227
NT-1806

HOUSE FOR SALE



★Indp 30L & Duplex Houses in HMDA on Hayathnagar H/W Gated Community. All Dev., Loans. B.Bheem-reddy. Ph: 9700974808/ 8885060741
NT-195105

★మధ్య తరగతి వారికి శుభవార్త: 36 నెలల సులభ వాయిదాల్లో ప్లాటు & ఇళ్ళు యాదాద్రి మున్సిపాలిటీకి, టెంపుల్, Govt Projectsకి అతి దగ్గరలో ఉన్న మా టౌన్‌షిప్‌లో ప్లాటు కొనండి, ప్లాటుతో పాటు లక్షలు విలువ చేసే ఎర్ర చందనం చెట్లను ఫ్రీగా పొందండి. సంక్రాంతి ఆఫర్ ప్రతి బుకింగ్‌పై 2గ్రా|| బంగారం ఫ్రీ & డ్రాలో Activa, Bike, 10గ్రా|| బంగారం పొందండి. ప్రతి రోజు ఫ్రీ విజిట్ & అనుభవం కలిగిన మార్కెటింగ్ మిత్రులు కావలెను. ఫోన్: 9848948919.
NT-194066

★HMDA@నారపల్లి, వరంగల్ హైవేను ఆనుకొని ORRలోపల, Infosysకి అతి దగ్గరలో ఉన్న మా Gated, Comuలో 100% బ్యాంకు లోన్‌తో ప్లాటు & ఇళ్ళుకొనే అవకాశం. 100% Sec, గ్యారంటీ వాస్తు. స్పాట్ రి|| యాదగిరిగుట్టలో కూడా ప్లాట్స్ త్వరపడండి. Ph: 9703939007.
NT-194058

HMDA PLOT FOR SALE

★కొంగర కలాన్ HMDA పర్మిషన్ గే|| కి|| వెంచర్, స్పాట్ రిజి||, బ్యాంక్ లోన్స్, RR Dist కలెక్టరేట్ ఆఫీస్, Indo-uk హాస్పిటల్, ఏరోస్పేస్, వండర్‌లా, T.C.S, C.T.S. VJA హైవే 1st బోర్డింగ్ పంతంగి దగ్గర ఎర్రచందనం మొ|| ప్లాట్లు. స్పాట్ రిజి||. 8801321026.
NT-176889

INDUSTRIAL LAND/SHEDS BUY-SALE-RENT

★Industrial Lands/Sheds Buy-Sale-Rent at Patancheru & Pashamailaram Cont : likitha Consultancy. 9908621324, visit : www.industrialproperties1974.com
NT-194150

WANTED



★ICICI, HDFC, Bank DSAలలో డైరెక్ట్ రిక్రూట్ S/W కా||ని|| & 10th- P.G, M/F తెలుగు, టె||కా||, రి||సిప్ట్, అకౌంట్స్, కౌన్సిలర్స్, డే||ఎంట్రీ, కలెక్షన్, వెరిఫి||, పీక్సిస్, టీమ్ లీడర్స్, సూ|| వైజర్స్ (అన్ని ఏరియాలు) Fresh/Exp., B.Tech/ డిప్లొమా, ITI ఆల్ ట్రేడ్స్. జీ. 16 to 32 వేలు. Cell : 9676880208, 9866687141.
NT-195439

★డైరెక్ట్ జాబ్. ITI డిప్లొమా ఆల్ ట్రేడ్స్, 10th, ఇంటర్, డిగ్రీ, MBA (HR, Finance, Marketing) & డాటాఎంట్రీ, టె||కాలర్స్, రి||సెప్ట్స్, ఆ|| బాయ్స్, కం|| ఆప||. Ph: 9398618816.
NT-195034

★యువతీ, యువకులకు అద్భుత అవకాశం. ప్రముఖ కార్పొరేట్ కం||లో ఫిక్స్‌డ్ జీతం 10 వేలు (నో టార్గెట్) + Incv + రూం+ భోజనం 100 మంది కా||, Q: 10th -డిగ్రీ, P/F, వ: 18-25 సం||. Ph: 9618831719, 8885587619.
NT-195308

★సెక్యూరిటీగార్డ్స్, ఫీల్డ్ ఆఫీసర్స్ and ASO'లు అర్జెంటుగా కావలెను. సింగిల్ పర్సన్స్‌కు రూము మరియు మంచి జీతం కలదు. Adress, కూకట్‌పల్లి (BJP ఆఫీస్). Cell: 040 -23160388/ 9100051847/ 9177212010
NT-180174

★Airtel, IDEA తెలుగు కాల్ సెంటర్లకై Male/Female స్టాఫ్ కావలెను. Full/Part టైం, All Areas, Qly: 10th-PG, జీ: 8K to 18K. Ph: 9100189638.
NT-195224

★స్టార్ హోటల్స్‌లో క్యాటరింగ్ బాయ్స్ P/F 250-500, కంపెనీల్లో హెల్పర్స్, సె||గార్డ్స్ M/F, హౌస్ కీపింగ్ (F). Off. బాయ్స్ కావలెను. Ph: 8639619035, 7659892230.
NT-176493

★Work from Home Part/Full Time Jobs, Earn Daily 500 to 1000, Work for 1hrs, Good Opportunity to all. Ph: 8247440948/ 9502956132
NT-195417

★స్పాట్ జాయినింగ్. సాలరీ -18,000 అర్జెంట్‌గా ICICI, HDFC, SBI. బ్యాంకు ఏజెన్సీలలో తెలుగు మాట్లాడే M/F స్టాఫ్, P/F టైమ్ అన్ని ఏరియాలు. Qual: 10 to PG. age 18 to 35. Ph: 9121030626
NT-197101

★అర్జెంటుగా HDFC, Axis Backend Process కై Ph: Banking కం.ఆపరేటర్స్. PO's కలెక్షన్ ఎగ్జి|| M/F స్టాఫ్ కావలెను. Q: 10th - PG, B.Tech, MBA. All Areas జీ: 10-20K, 100Jobs. Ph: 7036578568
NT-195403

★ఉద్యోగ అవకాశం, ప్రముఖ కంపెనీలో Job చేయుటకు యువకులు కావలెను. ఫిక్స్‌డ్ సాలరీ 12,000/- + ఇన్సెంటివ్స్ (నో టార్గెట్), Qualification: 10th/ఇంటర్/డిగ్రీ పాస్/ఫెయిల్, కన్సల్టెన్సీ కాదు, ఫ్రెషర్స్‌కు 2 నెలలు ట్రైనింగ్ ఇచ్చి ఫిక్స్‌డ్ సాలరీ ఇవ్వబడును. Ph:7893393129
NT-7049

★Wanted Sales and Service Manager for Electric Vehicles Company through telangana, Cont: Mobile No: 9676384848. knoxinfratech@gmail.com
NT-195335

★ఆర్.టి.సి X రోడ్డులో ప్రముఖ మ్యాన్ పవర్ సప్లయ్ కంపెనీలో పనిచేయుటకు అకౌంటెంట్ కావలెను. ESI+EPF Online payment చేయుట వచ్చిన వారికి ప్రాధాన్యత సంప్ర: 9989793605/ 9951200112
NT-194279

★స్పాట్ జాయినింగ్. జీ|| 12,000 - 20,000 అర్జెంటుగా HDFC, ICICI, SBI బ్యాంక్ ఏజెన్సీలకు తెలుగు మాట్లాడే M/F స్టాఫ్, P/F టైం ఆల్ ఏరియాస్. Qly: 10th - P.G. Ph: 9121913974
NT-194241

★రియల్ ఎస్టేట్ కంపెనీలో పని చేయుటకు అనుభవం ఉన్న మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ టీం లీడర్స్ కావలెను. Cell: 9963028612
NT-195120

★ICICI, HDFC బ్యాంక్, బ్యాక్ ఎండ్ Processకి System Admn, clerks, కస్టమర్ కేర్ ఎగ్జిక్యూటివ్స్, MBA, MCA, B.Tech, Degree 10+2, Age 19-28, జీ : 10K - 20K. All Areas, Ph : 9515751219.
NT-197002

GST

ప్రకటనదారులకు గమనిక

01-07-2017 నుండి ప్రతి ప్రకటన పై GST (Goods and Service Tax) అదనం.

★మియాపూర్, బాచుపల్లి, బొల్లారం, లింగంపల్లి, కొండాపూర్ ఏరియాలలో పనిచేయుటకు సెక్యూరిటీ సూపర్‌వైజర్స్, సెక్యూరిటీ గార్డ్స్, లేడి గార్డ్స్ కావలెను. జీతం: 10,000 నుండి 15,000. Ph: 040-23041597/ 9346306827/ 8008663999.
NT-189827

★స్టార్ హెల్త్ Insurance Co.Ltdలో Agentగా పనిచేయుటకు LIC, DSE, FSE, GIC రియల్, MLM, VRS, Rtd, H/W, SSC శ్రీనివాస్ SM. Ph: 8790914795
NT-195229

★Wanted Zomato Food Delivery boys Fixed Salary18-22 వేలు, 4 వీక్ ఆఫ్స్, వీక్లీ పేమెంట్స్ + ఇన్సెంటీవ్స్, నో టార్గెట్స్ స్పాట్ జాయినింగ్. Ph: 7097973489.
NT-197060

★ప్రముఖ సంస్థ నందు నైట్‌షిఫ్ట్ డ్యూటీ చేయుటకు నిరుద్యోగ యువకులు వెంటనే కావలెను. 2 వీలర్ Must, Q: 10th P/F, సాలరీ on కంపెనీ Norms. Ph: 9848115148.
NT-195338

★ప్లంబర్స్, సెక్యూరిటీ గార్డ్స్ హౌస్ కీపింగ్, కొంపల్లి, పరిసర ప్రాంతాలలో పని చేయుటకు కావలెను. Age: 21 to 45 years, ఒరిజినల్ సర్టిఫికెట్స్‌తో రండి. 9010313334, 9010600067.
NT-927

★శ్రీ గణేష్ జెట్ స్ప్రేర్స్‌లో సికింద్రాబాద్‌లో పని చేయుటకు అకౌంటెంట్ కావలెను. Exp in Tally. Q: Inter, డిగ్రీ, B.Com, Sec-bad వాసులకు ప్రాధాన్యత ఇవ్వబడును. ఫోన్: 9848268105.
NT-197105

★Female Telecaller/ Receptionist for National Brand Beauty Salon in Himayathnagar, Must have good English, Walk in interview, PL contact, Lakme, Himayathnagar. Ph:040-40077951
NT-7075

మార్కెటింగ్ సిబ్బంది కావలెను

★Hyd కేంద్రంగా ప్రారంభమైన డైరెక్ట్ మార్కెటింగ్ కంపెనీ కొరకు (FMCG, Textiles, Home Appliances & లక్షకు పైగా ప్రొడక్ట్స్) Team Leaders కావలెను. House Wifes, LIC, ఇన్సూరెన్స్ ఏజెంట్స్, రియల్ ఎస్టేట్ Agents, జీవితంలో ఒక్కసారే వచ్చే అవకాశం స్వయంగా సంప్రదించండి. Ph: 9182642250. www.dipalisuperstores.com.
NT-194055

స్పాట్ జాయినింగ్

★స్పాట్ జాయినింగ్. Sal: 20,000/-, ICICI, HDFC, SBI Bank ఏజెన్సీలలో 300 ఖాళీ పోస్టులకై తెలుగు మాట్లాడే M/F స్టాఫ్, ఆల్ ఏరియాస్ P/F టైం. Q: 10 to PG, Age: 18 to 35. Ph: 9515313987.
NT-194242

రిసెప్షనిస్ట్ కావలెను

★ట్రైనీకేర్ ఆఫీస్‌కి లేడీ రిసెప్షనిస్ట్ (1) టెలికాలర్ తెలుగు & ఇంగ్లీష్, పార్ట్/ఫుల్ టైం, టైమింగ్స్ 11am-5pm జీ: 8 to 12K వాక్-ఇన్. Ph: 7661968861
NT-189819

WANTED TEACHERS

★Urgently Required well Qualified, Experienced Teachers to Teach All Subjects for a School situated at Tolichowki. Cont: 9912700483/ 9700519044.
NT-195154

అర్జెంటుగా కావలెను

★సెక్యూరిటీ గార్డ్స్ (8గం. 11000/- & 12 గం|| 14000/-) హౌస్ కీపింగ్ బాయ్స్, ఆఫీస్ బాయ్స్, 26 Days 9000 Salary, కాల్ సెంటర్స్ M/F కావలెను. Ph: 9908373480,040-48529274.
NT-194963

★స్పాట్ జాయినింగ్. జీ|| 20,000/- ఫిక్స్‌డ్, HDFC, ICICI, SBI బ్యాంక్ ఏజెన్సీలకై 400 పోస్టులకై M/F స్టాఫ్ కావలెను. P/F టైం, Q: 10th to PG, ఆల్ ఏరియాస్. Age: 18 to 35. Ph: 9121035177
NT-195434

మిగతా క్లాసిఫైడ్స్ 8వ పేజీలలో



గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

SVR మ్యారేజ్ బ్యూరో



★అన్ని కులాల వారికి 1వ 2వ లేట్ మ్యారేజెస్ 15 రోజులలో సంబంధం కుదిర్చే ఏకైక సంస్థ. Ph: 9848062522. NT-194062

మ్యారేజ్ బ్యూరో

★శ్రీ దుర్గా భవాని మ్యారేజ్ బ్యూరో గంగపుత్ర, ముదిరాజ్, గౌండ్ల, అగ్నికుల, క్షత్రియ మరియు 1వ, 2వ మరియు లేట్ మ్యారేజ్ వారికి దేశ, విదేశీ MBBS డాక్టర్స్ సంబంధాలు 10 రోజులలో కుదుర్చబడును. Ph: 9441274685, 9963706985 NT-195080


ALCOHOL



★ఆల్కహాల్, సిగరెట్ & గుట్కా మాన్పించుటకు, బరువు తగ్గుటకు, సెక్స్ సమస్యలు, చర్మ & జుట్టు సమస్యలకు. శ్రీ దుర్గ ఆయుర్వేదిక్ హాస్పిటల్. Ph: 9494440166/ 55. NT-194955

★త్రాగుడు (ఆల్కహాల్) & సిగరెట్, గుట్కా, మానండి మాన్పించండి. త్రాగేవారికి తెలియకుండా 15 రోజుల్లో మాన్పించవచ్చు, సైడ్ ఎఫెక్ట్స్ ఉండవు etc కేంద్రీయ ఆయుర్వేద స్టోర్స్ & క్లినిక్. Ph: 9121331666 NT-195331

ASTROLOGY



★ అన్ని విషయాలు ఫోన్‌లో స్వయంగా చెప్పబడును. వ్యాపారం, విద్య, ఉద్యోగం, ప్రేమ, పెళ్లి, భార్యా భర్తల గొడవలు, కుటుంబం లక్ష్మీ నిలకడ, ఆరోగ్యం, రాజకీయం, అన్ని సమస్యలకు పూజ చేసి యంత్రాలు ఇవ్వబడును. Cell : 9959148144. NT-194238

★అదృష్టం తలుపుతట్టేకాలం కలిసివచ్చేవారే నన్ను కలుసుకుంటారు. పరిష్కారంలేని సమస్యలు ఉండవు. సరియైన టైంలో సరియైన వ్యక్తుల్ని పూర్తి నమ్మకంతో కలిసి వారిచ్చే పరిహారం పొందాలి. మీ జీవితం మీ నిర్ణయంపైనే ఉంటుంది. ముఖ్యమైన 50 వివరాలతో మీ జాతకం కేవలం 500/- రూ॥లకే వ్రాసి ఇవ్వబడును. వారికి లైఫ్‌టైం ఫ్రీగా జాతకం చెప్పబడును. ఆర్థిక, ఆరోగ్య, వివాహ, దాంపత్య, విడాకులు, సంతాన, ఉద్యోగ, వ్యాపారం, చదువు, ఆస్తి, సినిమా, కోర్టు, విదేశీయానం వగైరా సమస్యలు పరిష్కరించబడును. 70 సం॥ల వయస్సు 50 సం॥ అనుభవం కలిగి జంటనగరాలలో 1999 నుండి సేవలందిస్తూ ''భవిష్యశాస్త్ర విశారద, జాతక గ్రహదోష నివారణ రత్న, ప్రజాదరణ జ్యోతిష్య సామ్రాట్'' బిరుదులు పొందిన కాకినాడ M.S.R. మూర్తి సిద్ధాంతి గారిని ఉ.9–సా 6వరకు సౌత్ ఎండ్‌పార్క్ కాలనీ, L.B. నగర్, ఫోన్ చేసి రండి. Ph: 9391060189/ 7799496998. NT-194959

బంగారు మైసమ్మ పూజారి

★అన్ని విషయాలు ఫోన్‌లో స్వయంగా చెప్పబడును. లక్కీ నెంబర్ వ్యాపారం, విద్య, ఉద్యోగం, ప్రేమ, పెళ్లి, భార్య భర్తల గొడవలు, కుటుంబం లక్ష్మీ నిలకడ, ఆరోగ్యం, రాజకీయం, అన్ని సమస్యలకు పూజ చేసి యంత్రాలు ఇవ్వబడును. Cell : 9959896622. NT-194235

మగవారి సెక్స్ బలహీనతకు చికిత్స

★పెళ్లి తరువాత స్త్రీ పురుషుల శృంగారం (సెక్స్)లో పాల్గొన్నప్పుడు స్త్రీ పురుషుల ఏ ఒక్కరిలో బలహీనత ఉన్న సుఖప్రాప్తి జరగదు. సెక్స్ బలహీనత/హస్త ప్రయోగం వల్ల జరిగే సెక్స్ బలహీనత/రతిలో పాల్గొనక ముందే వీర్యము బయటపడకుండ/స్త్రీల దగ్గరకు వెళ్ళినప్పుడు వచ్చే గనేరియా, సిఫిలిస్ వ్యాధులకు చికిత్స/సెక్స్‌లో పాల్గొన్నప్పుడు అంగం గట్టిపడకపోవడం/నిద్రలో వీర్యం పోవుట. గట్టియా బయ్ కిట్ల్యానప్పులకు మందు ఇవ్వబడును. మూసాపేట్ X రోడ్, సం.ప్ర. డా.సయ్యద్ అజీమొద్దీన్ 9849082749. NT-197082

సెక్స్ సమస్యలకు చికిత్స

★హస్త ప్రయోగంవల్ల వచ్చే బలహీనత, నిద్రలో వీర్యం పడిపోవడంవంటి సమస్యలకు సెక్స్‌లో బలహీనత ,వీర్యం త్వరగా పడిపోవడం, అంగం గట్టిపడకపోవడం, సెక్స్‌లో ఎక్కువసేపు పాల్గొనలేకపోవడం మరియు మగవారిలో శుక్రకణాలలేమి వలన సంతానం కలుగలేని వారికి శుక్రకణాల వృద్ధికి సంపూర్ణ వైద్యం మాధ్యాన్ని తదితర సమస్యల కొరకు బేగంబజార్, చత్రి, సంప్ర॥ డా॥ ఎం.ఎం. అలీ, Time: 10.00AM to 2.00 PM, 4.00 PM to 8.00PM. సెల్: 8121104800. NT197083

ఓంశక్తి జ్యోతిష్యం

★ఓం శక్తి జ్యోతిష్యం-సమ్మక్క పూజారి: ప్రేమ, పెళ్లి, సంతానం, విద్య, ఉద్యోగం, వ్యాపారం, కుటుంబం, కోర్టు సమస్యలు, చెడు ప్రయోగాలు పరిష్కారం, ముఖం, చేయి చూసి జ్యోతిష్యం చెప్పను. టెంపుల్ బస్టాప్, KPHB. Ph: 9848163144. NT-195026

ఆయుర్వేదం



★సెక్స్ సమస్యా? వివిధ రకమైన మందులు వాడి ఫలితం లేక నిరాశ పడుతున్నారా! అయినచో మా ఆయుర్వేద మందులు వాడి చక్కని ఫలితాన్ని పొందగలరు. డయాబెటిక్ పేషెంట్స్‌కు ప్రత్యేక చికిత్స కలదు. Ph: 8977589988. NT-195428

SEX POWER FULL

★ఆదివాసీ ఆయుర్వేద వన మూలిక నవయవ్వన అద్భుత దివ్య ఔషధం రతిసంభోగంలో అతి శక్తికల్గించును, లింగం ధృడంగా వుండును. వీర్యం గట్టిపడి స్థంభించును, వయస్సుపైబడిన వారు సైతం వాడవచ్చును. Ph: 9030102200, 9989274075. NT-195124

షామా డిస్పెన్సరి

★పెళ్లికిముందు పెళ్లికి తరువాత మీకు రాత్రి కలలో మూత్రములో వీర్యం పోతుందా? మీరు తమ యొక్క హస్త ప్రయోగం చేత చిన్నదిగా, మెత్తగా అయిందా? స్త్రీని కలిసినచో వీర్యం త్వరగా పడిపోతుందా? బలహీనమై పోతున్నారా? భయపడనవసరం లేదు. ఎన్నో సంవత్సరాల అనుభవం గల హకీం దగ్గరకు ఈ రోజే వచ్చి చికిత్స చేయించుకోండి. మీ జీవితాన్ని ఆనందమయం చేసుకోండి. బి.పి., షుగర్‌కు మందులు ఇవ్వబడును. షమా డిస్పెన్సరి Govt. Regd No.: 1215 గౌలిగూడ బస్ డిపో, హైదరాబాద్. 10 గ॥ నుండి 1.00గం., 3.00గం నుండి 6.00గం. Cell: 9347997344. NT-197103

BOREWELLS

★శ్రీ వెంకటేశ్వర బోర్‌వెల్స్ 4 1/2 -800 Fts, 6 1/2 -2000 Fts, రీబోర్ & ఫ్లషింగ్ రీజనబుల్ ప్రైస్ సంప్ర: శ్రీనివాస్ రెడ్డి. ఫోన్: 9000193999/ 9000293999. NT-194961

PACKERS & MOVERS



★ Sri Sai Packers & Movers Local and all Over India Resonable Price Head Office Nacharam: 27176927, Ameerpet: 9866379391, DSNR: 9247033927, KKP: 9949513929, MP: 9848263927, ECIL: 64539391. NT-194130

GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లో గాని, మార్వాడీ షాప్, ఏ ఇతర ఫైనాన్స్‌లో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్ర॥ 9100329739. NT-194134

★ బంగారం విడిపించబడును. అన్ని బ్యాంకులు ముత్తూట్, మణప్పురం, మార్వాడి షాపు ఏ ఇతర ఫైనాన్స్‌లో ఉన్నా మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. ఫోన్: 8106775655. NT-194954

GOLD FINANCE

★మీ గోల్డ్ & సిల్వర్ పెరిగిన ధరకు కొనబడును. బ్యాంక్‌ల నుండి, తాకట్టు షాపుల నుండి మా డబ్బుతో విడిపించి కొనబడును. Ph: 8688972609. NT-194972

★మీ బంగారం తాకట్టు ఉన్నచో మా డబ్బుతో విడిపించి, తిరిగి లోన్ సదుపాయం కలదు & ఈ రోజు ఉన్న ఆన్‌లైన్ ధరకు కొనబడును వెంటనే డబ్బు చెల్లించబడును. Cell: 9133914499/ 9133914455 NT-197059

బంగారం విడిపించబడును

★బ్యాంకుల్లో, మార్వాడి షాపుల్లో తాకట్టులో ఉన్న మీ బంగారం, వెండి విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Missed Call: 9618741767. NT-176492

LIC AGENCY

★మీకు LIC ఏజెన్సీ తీసుకొని అదనపు ఆదాయం సంపాదించవచ్చు ఉత్సాహవంతులైన గృహిణి, రిటైర్డ్ VRS, టీచర్స్, ప్రైవేట్ డిస్ట్రిబ్యూటర్స్, చిట్స్, పోస్టల్ మ్యూచువల్ ఫండ్ ఏజెంట్స్, అదనపు ఆదాయం కొరకు ఆసక్తిగల వారు సంప్ర॥ ఎ.వి. సుబ్బారావు, ఫోన్: 9709806699. NT-062

పట్టుచీరలు కొనబడును



★ పాత కంచి పట్టు, బెనారస్, గద్వాల్, వెంకటగిరి ప్యూర్ జరి చీరలు 500నుండి 15000 వరకు కొనబడును. షాప్ నెం.3, హర్షి కాంప్లెక్స్, వర్మాస్ ఎదురుగా ప్యారడైజ్ దగ్గర సికింద్రాబాద్. సంప్ర:. 9966217222. NT-197104

CHITS & DEPOSITS

★సాయి మారుతి చిట్ ఫండ్స్‌లో 1 లక్ష నుండి 25 లక్షల వరకు న్యూ & వేకెంట్ చిట్స్ ఇప్పించబడును. L.B. నగర్. ఫోన్. 9133152255. NT-195239

★శుభ నందిని చిట్స్ మా వద్ద 1 లక్ష నుండి 25 లక్షల వరకు న్యూ & వెకేంట్ చిట్స్ కలవు. కావలసిన వారు సం॥ప్ర. Ph: 9133345065 NT-192197

PEST CONTROL

★ARG Pest Control White Ants, wood borer, Cockroach & Lizard. All Treatment 5-10 yrs, Guarantee 2BHK 2000/-, 3BHK 2500/-. Ph: 9912808736. NT-195331

AMIT'S PIPE CLEANER

★1) కుళాయిలలో నీరు తక్కువగా వచ్చుట, 2) ఓవర్ హెడ్ ట్యాంక్‌లో నీరు నిండుగా ఉన్నా, కుళాయిలో నీరు తక్కువగా వచ్చుట AMIT's PIPE CLEANER వాడి చూడండి. అన్ని శానిటరీ మరియు హార్డ్‌వేర్ షాపుల్లో లభించును, ఇన్‌స్పెక్షన్ ఫ్రీ. Ph: 9440677972. NT-195318

T.V. REPAIRS



★Sony, L.G., Videocon, Sansui, Onida, Sumsung, All Brands, LCD/LED, Colour T.V.Repairs at ur Home 20 yrs Exp. Sri Sai Electronics. Ph: 9701681303, 9505490602. NT-195416

MICHINERY FOR SALE

★పేపర్ ప్లేట్ మెషిన్స్ కొత్తవి అమ్మకమునకు కలవు. నెలకు 15 వేల నుండి 20 వేల వరకు సంపాదించుకోవచ్చు. సంప్ర- 9299457279/9849222839. NT-176897

OLD AGE HOME



★మీన్స్ వాలంటరీ ఓల్డేజ్ హోమ్స్, మౌలాలీ, ఉప్పల్ 'X' రోడ్స్, చిర్యాల, కీసరరోడ్, మానసిక, శారీరక వికలాంగులకు, దీర్ఘకాలిక వ్యాధులకు, ఆపరేషన్‌కు ముందు, తర్వాత '24' గం॥ వ్యక్తిగత శ్రద్ధ, డాక్టర్, నర్స్ పర్యవేక్షణలో భోజనం, వసతి సౌకర్యం, Ph: 9346029991/ 9346129993/ 95/97/ 9700006699. NT-189814

PASSPORT SERVICE

★Passport- PCC-Birth Certificate GST-Firm-Labour-Trade Licence's within 10days, IT Returns- PAN CARD. Call us:9290518264. NT-195087

WATER PROOFING

★బాలాజీ వాటర్ ప్రూఫింగ్ బిల్డింగ్ స్లాబ్ లీకేజ్, వాల్ కోటింగ్ బాత్ రూమ్ టైల్ జెట్స్, వాటర్ ట్యాంక్ సంప్స్ ఎనీ లీకేజ్ 10సం॥ల గ్యారంటీ కెమికల్స్‌తో చేయబడును. Ph : 9032593331,8639995260. NT-195235

★SV WATER PROOFING SOLNS, Acrylic, Epoxy, Protective Coatings, Exp. Joints, Crack Filling, Building Leakages, Water Proof Paint Etc. Cont: 8978843951. Email: vseshagirirao3951@gmail.com. NT-194983

యాత్రలు

★మార్చి 8 కర్ణాటక యాత్ర -7500/-, ఏప్రిల్ 6 నేపాల్‌టూర్ -12,500/-, మే 24 కేరళయాత్ర -7900/-, జూన్ 11- రామేశ్వరం యాత్ర -6800. వసతి+భోజనం+ప్రయాణం. సంప్ర॥. Cell: 7702108471/ 9440734701. NT-176898

TOURS & TRAVELS

★18/1 గంగాసాగర్ యాత్ర 22 రోజు॥ 15 రోజులు రూ. 21,500/-, 23/2 వైష్ణవ దివ్యదేశాలు 18 రోజు॥ 26/3 అష్టజ్యోతిర్లింగాలు, పంచద్వారకలు 18రోజు॥ 16/5 చార్‌ధామ్ యాత్ర 16రోజు॥ 18 రోజు॥. సంప్ర॥ భాస్కర్‌రావు. 9848486847/9989649141. NT-189823

LIFE COUNSELING

★కాన్ఫిడెన్స్ లేకపోవడం, భయం, భవిష్యత్తు గురించి ఆందోళన, చెడు జ్ఞాపకాలు, ఒత్తిడి, మతిమరుపు, పిల్లల పెంపకం, కెరీర్ కన్ఫ్యూజన్, రిలేషన్‌షిప్, బిజినెస్ సంబంధించిన ఏ సమస్యకైనా వెంటనే సంప్రదించండి. Ph: 8977744855 NT-4356

CHANGE OF NAME

★I, Sriramoju Hanmandlu, S/o. S.Brahmaiah, R/o. H.No. 12-1-468/1, Flat No. 409, Prakrti Nivas, Nagole Bandlaguda, Hyd. T.S, hereby informed that in my old passport my name was wrongly recorded as "Hanumandlu Brahmaiah Sreeramoj my correct name is "Sriramoju Hanmandlu" for all my future purposes. NT-194984

LOST

★I,RAMISETTY RAMA MURTHY S/o. Laxmaiah R/o. Flat No. 201, Srinivasa Residency, Road No.2, Greenhills Colony, Kothapet, Saroor Nagar, RR, Hyd-35 Lost My Original Passport No. A-5897213, and Original Sale deed Doct. No. 4605/2004. If any found Cont: 8179933865. NT-195089

★I, M.Srilakshmi W/o. Vijaya Shanker R/o. 13-C, Jupiter colony, Thirumalgherry, Sec-bad. Lost my Orginal Registered Documents bearing 5646/2013 If found Plz. Cont: 9441211701. NT-51488

PLOT FOR SALE



★న్యూ HMDA LP.No.01 /LO/ PLG/HMDA/2017 లేఅవుట్‌లో ప్లాట్స్@6999/- ఆదిబట్ల, Nr.ORR, మరియు Vij హైవేనందు DTCP అప్రూవ్డ్ గల ప్లాట్స్ కే॥ 3999/-. Ph: 9100245785/ 7702313557 NT-195431

★Kompally - Gowdavally MMTS Railway స్టేషన్ ఆనుకొని HMDA Layoutలో Gated Communityలో Premium Plots & Villas కలవు. All Majors Bank Loans Available. Ph: 8340999918 NT-195414

★శ్రీశైలం హైవేలో కడ్తాల్‌కి దగ్గరలో 100 గజాలు ప్లాట్ కేవలం 1,11,600/- మాత్రమే. ఫ్రీ సైట్ విజిట్, స్పాట్ రిజిస్ట్రేషన్. Ph: 9676987619. NT-195307

★ఆదిబట్ల, శ్రీశైలం హైవే, హైవే ఫేసింగ్ లేఅవుట్ ఆమనగల్ నందు HMDA DTCP Approved Plots LP.No.315 Pharma City RRR దగ్గరలో EMI సౌ॥. Ph: 9440515793. NT-195225

★Bibi Nagar New HMDA LP.No. 12లో Nims, రైల్వే CCMB దగ్గర్లో రింగ్‌రోడ్ లోపల 200 ఇళ్ళకు ఆనుకొని అన్ని సదు॥లతో ఇళ్ళు కట్టుకోవడానికి 180 గ॥ ప్లాట్లు కలవు. క్లి॥టై. స్పాట్ రిజి॥. Ph: 9573015109. NT-1685

★Shadnagar Townలో HMDA Approved LP: 095/ LO /Plg/ HMDA/ 2017, 4-Track Highway facingకి ఆనుకొని అన్ని డెవలప్‌మెంట్స్ Premium Plots & Villas కలవు. Bank Loans. 8340999918. NT-195415

★భువనగిరి కొత్త కలెక్టరేట్‌కు ఆనుకొని 4 Way laneకు ఆనుకొని 350 ఎ॥ల YTDA Layoutలో Plot కొనండి. EMI సౌకర్యం కలదు, గ॥ కే॥ 3825/-. Ph: 8885770055. NT-194057

★సాగర్‌హైవే, ఆదిభట్ల, బొంగులూర్, ఇబ్రహీంపట్నం పరిధిలో HMDA Open Plots@6000/- to 9000/- per Sq.yd. గురుదత్త డెవలపర్స్. Ph: 9490112406, 9100984375. NT-195037

★HMDA, YTDA @యాదాద్రికి వరంగల్ హైవేకి & Govt. Projectsకి దగ్గరలో Approved L.P.No.లో ఉన్న మా Gated Communityలో 100% బ్యాంక్ లోన్‌తో ప్లాట్లు & కాటేజస్, కట్టుకునే అవకాశం ప్రతిరోజు ఫ్రీ Site విజిట్ Closing ఆఫర్ 500/- గ॥ డిస్కౌంట్. Ph: 9703939007. NT-195418

★ఆదిభట్ల @ బొంగ్లూరు విశ్వేశ్వరయ్య Engg.కాలేజ్ ఎదురుగా HMDA LP.No.తో గేటెడ్ కమ్యూనిటీ ప్లాట్లు 80% లోన్‌తో స్పాట్ రిజి॥ అన్ని Devp.తో Ph: 8885937555/8885837555. NT-195238

★యాదగిరిగుట్ట-త్వరలో మున్సిపాలిటీ కాబోతున్న యాదగిరిగుట్ట దేవస్థానానికి మరియు యాదగిరిగుట్ట ఔటర్‌రింగ్ రోడ్‌కి అత్యంత చేరువలో YTDA మరియు DTCP లే అవుట్‌లలో అభివృద్ధి పరచిన ఓపెన్ ప్లాట్లు కలవు. రేట్లు పెరగక ముందే మీ చిన్నారుల భవిష్యత్తుకై సంప్ర: Ph: 9502170318-9948047653. NT-195237

★గృహ నిర్మాణానికి అనుకూలం 99 వేలకే. 100 చ॥గ॥ ప్లాటు Nr.ఎయిర్ పోర్ట్@షాద్‌నగర్ 50% కే.రిజి॥ & 50% వాయిదాలు ఆఫర్ 7 కస్టమర్లకు Ph: 9542967615 NT-195401

★యాదాద్రికి అతి చేరువలో DTCP మరియు YTDA అప్రూవల్స్‌తో గజం: 3200/- నుండి 7500/- ప్లాట్లు అమ్మబడును. EMI సదుపాయం కలదు. Ph: 9000078104/ 9848438104. NT-194968

★యాదాద్రి@వంగపల్లి నేషన్ హైవే ఫేసింగ్ DTCP అప్రూవ్ లేఅవుట్ నందు ప్లాట్లు కలవు. వెంటనే ఇల్లు కట్టుకోవచ్చు. స్పాట్ రిజిస్ట్రేషన్. సంప్ర॥. Ph: 9515438614. NT-195071

★ఇల్లు కట్టుకోవడానికి 60 గ॥ 69 వేలకే. Nr. ఎయిర్‌పోర్ట్ @ షాద్‌నగర్ Nr.సువర్ణభూమి, 70% కే రిజి & మిగితా లోన్. Ph: 9542877779 NT-197004

★గండి మైసమ్మ 'X' రోడ్ వద్ద: ORR లోపల న్యూ HMDA అప్రూవ్డ్ వెంచర్‌లో ప్లాట్స్ LP No.46/HMDA/2017. చ॥గ॥ రూ॥ 13,700/- లకే. బ్యాంక్ లోన్ & స్పాట్ రిజి॥. Ph: 9951381533 NT-1746

★చౌటుప్పల్ హైవే NH9కి 1/2 కి.మీ. దూరంలో ఎర్రచందనం వెంచర్‌లో ప్లాట్లు కలవు. స్పాట్ రిజిస్ట్రేషన్ విత్ లీగల్ అగ్రిమెంట్. Ph: 8801576948 NT-195320

★కొల్లూరు భాష్యం వారి న్యూలెన్స్ & ఓపెన్ ప్లాట్స్, ఔటర్ రింగ్ రోడ్‌కి 1.5 Km 100' రోడ్ ఫేసింగ్, గేటెడ్ కమ్యూనిటీ ప్లాట్స్ LP No. 34 డెవలప్‌మెంట్స్, 15 Mnts డ్రైవ్ ఫ్రమ్ ఫైనాన్షియల్ డిస్ట్రిక్, బ్యాంక్ లోన్ సదుపాయం కలదు. Ph: 9849588299. NT-194281

★యాదాద్రి: మీ పిల్లల బంగారు భవిష్యత్తుకు ఎర్రచందనం చెట్లు ఉన్న 55 ఎకరాల DTCP అప్రూవ్ లే అవుట్‌లో మీ ప్లాట్ బుక్ చేసుకొని వారికి ఆర్థిక భరోసా ఇవ్వండి సంప్ర: 9849851044 NT-195106

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న విషయాలకు నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ఘనంగా సావిత్రిబాయిపూలే జయంతి



సావిత్రిబాయి, పూలే ప్లెక్సీకి నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ కిలారి మనోహర్, రూప తదితరులు

ఎర్రగడ్డ, నమస్తే తెలంగాణ/ షేక్‌పేట : సావిత్రిబాయి పూలె జయంతిని నియోజకవర్గంలోని పలుచోట్ల ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సమాజంలో వివిధ రంగాల్లో సేవలను అందిస్తున్న మహిళలను సావిత్రి బాయి పూలే మహిళా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సన్మానించి ప్రశంసా పత్రాలను అందజేశారు. బోరబండ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన నలుగురు మహిళా బోధకులను తెలంగాణ సామాజిక ప్రజా సంఘాల ఐక్యవేదిక సత్కరించింది.

షేక్‌పేట : తెలంగాణ రాష్ట్ర బీసీ చైతన్య వేదిక మహిళ అధ్యక్షురాలు రూప ఆధ్వర్యంలో జవాహార్‌నగర్‌లో సావిత్రిబాయిపూలె జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయిపూలే చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించి కేక్ కట్‌చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ చైతన్యవేదిక ఫౌండర్ అధ్యక్షుడు వెరవల్లి శ్రీనివాస్, రాష్ట్ర అధ్యక్షుడు యోగేంద్రచారి, వార్డు మెంబర్ శంకర్‌ముదిరాజ్, బుజ్జినాయక్, సాయియాదవ్, సత్యనారాయణ, కుటుంబరావు, వరలక్ష్మి, హేమ భవాని, తదితరులు పాల్గొన్నారు.

- పాల్గొన్న ప్రజాప్రతినిధులు



సావిత్రిబాయి పూలే జయంతిలో పాల్గొన్న నాయకులు తదితరులు

షాదీ ముబారక్ చెక్కులు అందజేత

ఎర్రగడ్డ, జనవరి 3(నమస్తే తెలంగాణ): రహ్మత్‌నగర్ డివిజన్‌కు చెందిన 8 మంది లబ్దిదారులకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల మంజూరు పత్రాలను ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ బుధవారం తన కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మురికివాడల్లో మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనతో పాటు అర్హులైన వాళ్లకు సర్కారు పథకాల ఫలాలు అందేలా సహకరిస్తానన్నారు. నియోజకవర్గాన్ని గ్రేటర్‌లో అగ్రభాగాన ఉండేలా తీర్చిదిద్దుతానని పేర్కొన్నారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ నేతలు సయ్యద్‌బషీర్, సయ్యద్‌షరీఫ్, మన్సూర్, దస్తగిర్‌ఖాన్, మౌలానా, చాంద్, మొయిన్, నర్సింహరజక తదితరులు పాల్గొన్నారు.



చెక్కు మంజూరు పత్రాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే గోపీనాథ్

జవహర్‌నగర్‌లో విద్యార్థులకు వైద్య పరీక్షలు



జవాహర్‌నగర్ ప్రభుత్వ పాఠశాల్లో విద్యార్థులను పరీక్షిస్తున్న వైద్యులు

షేక్‌పేట, జనవరి 3 : విద్యార్థులు ఆరోగ్య వంతంగా ఉండేందుకు వైద్య పరీక్షలు చేసుకోవాలని డాక్టర్లు వెంకటేశ్వర్లు, రాజేశ్వరి అన్నారు. ఈ మేరకు బుధవారం వెంగళ్‌రావునగర్ డివిజన్‌లోని జవాహర్‌నగర్ ప్రభుత్వ పాఠశాల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు కళ్ళు, ముక్కు, గొంతు, దంత, చెవి వంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో పాఠశాల ఉపాధ్యాయులు, శ్రీరాంనగర్ ప్రభుత్వ ఆస్పత్రి వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆంగ్లబాషపై విద్యార్థులకు పోటీలు

షేక్‌పేట, జనవరి 3 : ఆంగ్లబాషలో ప్రావీణ్యం ఉన్నవారు ఎక్కడైనా గౌరవంగా ఉండవచ్చని టోలీచౌక్ రవీంద్రభారతి స్కూల్ ప్రిన్సిపాల్ లుబ్నా అన్నారు. ఈ మేరకు స్కూల్ ప్రాంగణంలో 1వ నుండి 9వ తరగతి విద్యార్థులకు ఇంగ్లిష్‌లో రాణించేందుకు పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు వారి తల్లి తండ్రుల సమక్షంలో ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థుల తల్లి తండ్రులు తదితరులు పాల్గొన్నారు.



గెలుపొందిన విద్యార్థికి పశంసా పత్రాన్ని ఇస్తున్న ప్రిన్సిపల్ లుబ్నా

బల్కాపూర్ నాలాకు ప్రహరీ పనుల ప్రారంభం




పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ రషీద్‌పరాజుద్దీన్, మున్సిపల్ ఏఈ

షేక్‌పేట, జనవరి 3 : బల్కాపూర్ నాలా ప్రహరీ పనుల్లో నాణ్యత పాటించాలని షేక్‌పేట డివిజన్ కార్పొరేటర్ మమ్మద్ రషీద్‌ఫరాజుద్దీన్ అన్నారు. ఈ మేరకు బుధవారం షేక్‌పేట డివిజన్‌లోని విరాట్‌నగర్‌లో నాలా ప్రహరీ, 'చైన్ లింక్ మిష్'లకు రూ. 9.60 లక్షల నిధులతో పనులు ప్రాంభించారు. ఈ సందర్భంగా మమ్మద్ రషీద్‌ఫరాజుద్దీన్ మాట్లాడుతూ...బల్కాపూర్ నాలా ప్రహరీ శిథిలావస్థలో ఉన్నందుకు నూతనంగా ప్రహరీ తో పాటు కాలనీ ప్రజలు చెత్తా చెదారం వేయకుండ 'చైన్‌లింక్ మిష్' ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఐతే స్థానిక ప్రజల సౌకర్యార్థం కోసం నూతనంగా ప్రహరీ నిర్మిస్తున్నామన్నారు. అందుకు ఈ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని కార్పొరేటర్, మున్సిపల్ అధికారులు గుత్తేదారును కోరారు. అనంతరం షేక్‌పేట వైపు నుండి వచ్చే నాలాలో పేరుకుపోయిన చెత్తను అధికారులతో కలసి పరిశీలించారు. ఈ పనుల ప్రారంభోత్సవంలో మున్సిపల్ ఏఈ మోహన్‌రావు, సిబ్బంది, వార్డు మెంబర్లు, కాలనీ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

స్థానిక సమస్యలను అడిగి తెలుసుకుంటున్న కార్పొరేటర్

డివిజన్‌లోని వివిద ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను కార్పొరేటర్ రషీద్‌పరాజుద్దీన్ ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ మేరకు స్థానిక కాలనీలో సీసీ రోడ్డు, కుంగిపోయిన మ్యాన్‌హోల్స్‌కు మరమ్మతులు చేపట్టాని కాలనీ ప్రజలు కార్పొరేటర్‌కు విజ్ఞప్తి చేయడంతో సీసీ రోడ్డు పనులతో పాటు మ్యాన్‌హోల్స్ మరమ్మతులకు ప్రతి పాతిదనలు పంపాలని ఏఈ మోహన్‌రావుకు తెలిపారు.

గవర్నర్ దంపతులకు శుభాకాంక్షలు



గవర్నర్ నరసింహన్ దంపతులతో నాల్గో తరగతి ఉద్యోగుల సంక్షేమ సంఘం ప్రతినిధులు

ఎర్రగడ్డ, జనవరి 3(నమస్తే తెలంగాణ): గవర్నర్ నరసింహన్ దంపతులను తెలంగాణ రాష్ట్ర నాల్గో తరగతి ఉద్యోగుల సంఘం ప్రతినిధులు బుధవారం కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలియజేశారు. సంఘం ఆధ్వర్యంలో ముద్రించిన 2018 క్యాలెండర్‌ను ఆవిష్కరింపజేశారు. సంఘం నగరశాఖ అధ్యక్షుడు పెగడ రాజు(ఎన్ఎస్‌కే రాజు), ప్రతినిధులు గంగాధర్, యాదయ్య, కృష్ణ, సీతమ్మ, దుర్గాప్రసాద్, పి.సాయికిరణ్, నర్సింగ్‌లాల్ తదితరులు పాల్గొన్నారు.

బుధవారం రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి టి. పద్మారావును కలసి శుభాకాంక్షలు తెలిపిన టీఆర్ ఎస్ సీనియర్ నాయకుడు సత్యగౌడ్ -షేక్‌పేట



బోరబండలో డిప్యూటీమేయర్ పర్యటన



భారత్‌నగర్‌లో స్థానికులతో మాట్లాడుతున్న బాబా ఫసియుద్దీన్

ఎర్రగడ్డ, జనవరి 3(నమస్తే తెలంగాణ): డిప్యూటీమేయర్ బాబా ఫసియుద్దీన్ బుధవారం బోరబండలో పర్యటించారు. డివిజన్‌లోని భారత్‌నగర్, ఎస్సార్టీనగర్‌లలో పలు చోట్ల చెత్త, భవననిర్మాణ వ్యర్థాలు పడి ఉండటాన్ని చూసి సంబంధిత సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో అధికారులు సిబ్బందిని భారత్ నగర్‌కు పంపించారు. రోడ్లపైన సామగ్రి కారణంగా వాహనాలు ఎలా వెళ్తాయని అధికారి రవీందర్‌రెడ్డిని ప్రశ్నించారు. ఈ సందర్భంగా స్థానికులతో డిప్యూటీ మేయర్ ముచ్చటించారు. ఎలాంటి సమస్యలున్నా తన దృష్టికి తేవాలని సూచించారు. సమస్యలు లేని బోరబండగా డివిజన్‌ను తీర్చిదిద్దుతానని ఆయన పేర్కొన్నారు. టీఆర్ఎస్ నాయకులు, బస్తీ నేతలు ఆయన వెంట పర్యటించారు.



హైదరాబాద్ కమిషనరేట్ కార్యాలయంలో..

టెక్నాలజీ ఫ్యూజన్

నేరాలు జరగకుండా అరికట్టడమే లక్ష్యం..

ట్రాఫిక్, లా అండ్ ఆర్డర్‌కు ప్రత్యేక కమాండ్ కంట్రోల్ సెంటర్లు (సీసీసీ)

ప్రతి అంశంపై విశ్లేషణ.. క్షేత్రస్థాయికి సూచనలు

నగరంలోని సీసీ కెమెరాలు సీసీసీకి అనుసంధానం

ప్రతి నేరస్తుడి కదలికలపై నిఘా..

సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ: హైదరాబాద్ పోలీసులు టెక్నాలజీలో మరో మైలురాయికి చేరుకున్నారు. నేరం జరిగిన తరువాత దానిని దర్యాప్తు చేసి నిందితులను పట్టుకోవడం ఒక ఎత్తైతే.. అసలు నేరం జరగకుండా చేయడం మరో ఎత్తు. ఇప్పుడు హైదరాబాద్ పోలీసులు టెక్నాలజీని ఉపయోగించి నేరం జరగకుండా చేయాలనే లక్ష్యంతో ముందుకెళ్తున్నారు. ఇప్పుడు నేర నియంత్రణ, నేరాల ఛేదన, ట్రాఫిక్‌లో నిబంధనల ఉల్లంఘనలు, ప్రమాదాల నివారణ, క్షేత్ర స్థాయి పర్యవేక్షణ అంతా కమిషనరేట్ కార్యాలయం నుంచి టెక్నాలజీ పరంగా కొనసాగనుంది. ఇందులో భాగంగానే కమిషనరేట్ కార్యాలయంలో అత్యాధునిక టెక్నాలజీతో కూడిన రెండు కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్లను డీజీపీ మహేందర్‌రెడ్డి చేతుల మీదుగా హైదరాబాద్ పోలీసులు మంగళవారం ప్రారంభించారు. ఇప్పటి వరకు వేర్వేరు విభాగాలుగా కొనసాగిన సాంకేతిక పరమైన అంశాలన్నీ ఒకే చోట నుంచి నిర్వహిస్తూ ఈ కేంద్రాలను టెక్నాలజీ ఫ్యూజన్ సెంటర్లుగా నామకరణం చేశారు. ట్రాఫిక్ విభాగానికి ఒకటి, శాంతి భద్రతల విభాగానికి మరో టెక్నాలజీ ఫ్యూజన్‌ను ఏర్పాటు చేశారు. డాటా ఎనలటిక్స్ అనేది పోలీసులకు ఎంతో ప్రాధాన్యతతో కూడుకున్నది.. అది అన్ని విధాలుగా పోలీసులకు ఉపయోగపడనుంది. ప్రతి అంశంలో డాటాను సమకూర్చుకొని ఎప్పటికప్పుడు విశ్లేషణ చేస్తూ అందుకు తగ్గట్టు నిర్ణయాలు తీసుకోనున్నారు. ఈ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్లలో అత్యాధునిక సాఫ్ట్‌వేర్లతో డాటా ఎనలటిక్స్ చేసే వ్యవస్థను ఏర్పాటు చేశారు. హైదరాబాద్ పోలీసులు బిగ్ డాటా ఎనలటిక్స్ కేంద్రాన్నే నిర్వహిస్తున్నారు. లక్షలాది వీడియోలు, ఫొటోలు ఇప్పటికే హైదరాబాద్ పోలీసుల వద్ద డాటా బేస్‌లో నిక్షిప్తమై ఉంది. హైదరాబాద్‌లో ఇప్పటికే నేను సైతం, కమ్యూనిటి పోలీసింగ్ విధానంలో రెండున్నర లక్షలకుపైగా సీసీ కెమెరాలు ఏర్పాటయ్యాయి. కమ్యూనిటీ సీసీ కెమెరాలను కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్లకు అనుసంధానం చేశారు. పోలీస్‌స్టేషన్, జోన్, మెయిన్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్లను ఏర్పాటు చేశారు. నగరవ్యాప్తంగా ఉండే సీసీ కెమెరాల ద్వారా నిరంతరం పర్యవేక్షిస్తూ క్షేత్రస్థాయిలోని సిబ్బందికి ఎప్పటికప్పుడు ఈ టెక్నాలజీ కేంద్రం నుంచి సీసీసీ సిబ్బంది సూచనలిస్తుంటారు.

అమలుచేయనున్న టెక్నాలజీ ఇదే..

బంజారాహిల్స్ రోడ్డు నెం.12లో 20 అంతస్తుల కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్(సీసీసీ)ను నిర్మిస్తున్నారు. దీనిని ఈ ఏడాది చివరినాటికి ప్రారంభించే లక్ష్యంతో పనులను శరవేగంగా కొనసాగిస్తున్నారు. ఇప్పటికే 12 అంతస్తుల నిర్మాణం కూడా పూర్తయ్యింది. అయితే సీసీసీలో ఏర్పాటు చేసే టెక్నాలజీపై ఇప్పటికే పోలీసులు అధ్యయనం చేశారు. అందుకు తగ్గట్టుగానే హైదరాబాద్‌లో టెక్నాలజీని ఉపయోగిస్తున్నారు. దీనికి మరింత అధునికతను జోడించి ఇప్పుడు కొత్తగా ఏర్పాటు చేసిన టెక్నాలజీ ఫ్యూజన్ సెంటర్లలో వాడుతున్నారు. ప్రస్తుతం హైదరాబాద్ కమిషనరేట్‌లోని టెక్నాలజీ ఫ్యూజన్ సెంటర్లలో ఉపయోగిస్తున్న టెక్నాలజీ మాదిరిగానే కొత్తగా అందుబాటులోకి రానున్న ప్రధాన సీసీసీలోను ఏర్పాటు చేయనున్నారు. దీనిని పైలట్ ప్రాజెక్ట్‌గా హైదరాబాద్‌లో అమలు చేస్తున్నారు. సీసీసీ భవన నిర్మాణం పూర్తయ్యే వరకూ సమాంతరంగా టెక్నాలజీని అభివృద్ధి చేసి టెక్నాలజీతో రాష్ట్ర పోలీసు సేవలన్నీ ఒకే గొడుగు కిందకు తేనున్నారు.



ఫేసియల్ రికగ్నిషన్ వింగ్‌ను ప్రారంభిస్తున్న పోలీసు కమిషనర్ వీవీ శ్రీనివాసరావు

టెక్నాలజీ ఫ్యూజన్‌లో ఏముంటాయంటే..

క్రైమ్ అండ్ క్రిమినల్ డాటా

క్రైమ్ అండ్ క్రిమినల్ డాటాను ఒకే చోటకు తెచ్చారు. ఇందులో నేరాలను నివారించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలకు సంబంధించిన వివరాలను క్రైమ్ డాటాను విశ్లేషిస్తూ తగిన చర్యలు తీసుకుంటారు. దేశ వ్యాప్తంగా ఉన్న నేరస్తుల డాటాను, ఎప్పటికప్పుడు అరెస్టయ్యే వివిధ నేరాలకు సంబంధించిన నేరస్తుల వివరాలను డాటాబేస్‌లో నిక్షిప్తం చేశారు. ఒక నేరం జరిగిందంటే.. అది ఎవరు చేసి ఉంటారు.. అలాంటివి గతంలో ఎక్కడ జరిగాయి అనే అంశాలను విశ్లేషిస్తూ క్షేత్ర స్థాయిలో దర్యాప్తు చేసే అధికారికి పూర్తి సమాచారాన్ని అందిస్తారు.

డయల్ 100, హాక్ ఐ

డయల్ 100 నుంచి వచ్చే ఫిర్యాదులు, హాక్‌ఐ నుంచి వచ్చే ఫిర్యాదులు, మహిళల సురక్షితమైన ప్రయాణం కోసం ఎస్ఓఎస్ బటన్‌ను ఉయోగించుకునే వారు, ప్రజల సూచనలు, సలహాలు ఇవన్నీ ఒకే విభాగం సిబ్బంది పరిశీలిస్తూ వాటిని ఆయా పోలీస్ స్టేషన్లకు చేరవేసి, వాటి పురోగతిని పరిశీలిస్తుంటారు.

ఇన్వెస్టిగేషన్ అనాలసిస్

కేసుల దర్యాప్తుకు సంబంధించిన విశ్లేషణ, నేరస్తులకు ఏ కేసులో శిక్ష పడింది, ఏ కేసులో పడలేదు, అందుకు గల కారణాలు తదితర అంశాలను ఇక్కడ పరిశీలించి డాటాను ఒక చోటకు చేర్చి దర్యాప్తు అధికారులకు అందిస్తారు.

ట్రాఫిక్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్

నగరంలో ట్రాఫిక్ నిబంధనలను పాటించని వారిపై ఇప్పుడు పూర్తి స్థాయి సీసీ కెమెరాల నిఘా ఉంటుంది. నిబంధనలు పాటించని వారికి వెంటనే చలాన్ పడుతుంది. మరో పక్క ట్రాఫిక్ రద్దీ ఎక్కడుంది, రద్దీకి గల కారణాలను ఎప్పటికప్పు సీసీ కెమెరాల ద్వారా పరిశీలిస్తూ క్షేత్ర స్థాయి సిబ్బందికి ఇక్కడి నుంచి సూచనలు సలహాలు ఇస్తారు, దాంతో పాటు ట్రాఫిక్ అలర్ట్స్‌ను సోషల్‌మీడియా ద్వారా వాహనదారులకు చేరవేస్తారు, నగరంలోని అన్ని కూడళ్లలోని సీసీ కెమెరాలు, ప్రధాన రహదారులలోని కమ్యూనిటీ సీసీ కెమెరాలు ఈ కేంద్రానికి అనుసంధానమై ఉంటాయి. ముమ్ముందు రాబోతున్న ఐటీఎంఎస్(ఇంటలిజెన్స్ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ సిస్టమ్), నెంబర్ ప్లేట్ రికగ్నైజేషన్ కెమెరాలు ఈ కేంద్రానికి అనుసంధానమై ఉంటాయి. ప్రతి అంశం ఇక్కడ నిక్షిప్తమై ఉంటుంది. కేసుల దర్యాప్తునకు ఇక్కడి నుంచి ఏదైనా సమాచారం కావాలంటే క్షణాలలో అందుతుంది.

సోషల్ మీడియా మానిటరింగ్ యూనిట్

ఇప్పుడు సోషల్‌మీడియా కీలక భూమిక పోషిస్తున్నది. దీనిపై నిరంతరం పోలీసుల నిఘా ఉంటుంది. ప్రజలను భయభ్రాంతులకు గురిచేయడం, పుకార్లు, అపోహలు ఇలా శాంతిభద్రతలకు విఘాతం కల్గించే అంశాలు దావానంలా సోషల్‌మీడియా ద్వారా వ్యాపిస్తుంటాయి. ఇలాంటి వాటిపై పోలీసుల నిఘా నిరంతరం ఉంటుంది. దాంతో పాటు సోషల్‌మీడియా ద్వారా పోలీసులకు వచ్చే ఫిర్యాదులు, సలహాలు, సూచనలు ఈ విభాగం పరిశీలిస్తుంది.

రోడ్డు ప్రమాదాలు

రోడ్డు ప్రమాదాలు ఎక్కడ జరుగుతున్నాయి, వాటి నివారణకు చర్యలు, ఎందుకు జరుగుతున్నాయి, ప్రమాదాల నివారణకు చర్యలు ప్రతి అంశానికి సంబంధించిన విశ్లేషణ ఇక్కడ జరుగుతుంది.

ఫేషియల్ రికగ్నైజేషన్ యూనిట్

పోలీసుల వద్ద దేశ వ్యాప్తంగా నేరస్తుల డాటా ఉంది. వారి ఫొటోలు డాటాబేస్‌లో నిక్షిప్తమయ్యాయి. ఫేషియల్ రికగ్నైజేషన్ కెమెరాలు ప్రతి ఒక్కరి ముఖాలను గుర్తిస్తాయి, పోలీసుల డాటాబేస్‌లో ఉన్న ఫొటోలతో పోల్చుకొని కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు సమాచారం ఇస్తాయి. నగరంలోకి వచ్చిపోయే ప్రధాన మార్గాలు, రద్దీ ప్రాంతాలలో ఎక్కువగా ఈ కెమెరాలను ఉపయోగిస్తారు. కెమెరాలలో డాటాబేస్‌లో ఉన్న నిందితుల ఫొటోలతో సరిపోలడం, దాదాపు అలాంటి ముఖ కవళికలు ఉన్నట్లు సాఫ్ట్‌వేర్ గుర్తిస్తే స్థానిక పోలీసులు అప్రమత్తమై నిందితులను పట్టుకుంటారు.

పెట్రోల్ వాహనాల ట్రాకింగ్ డాటా

క్షేత్రస్థాయిలో ఆయా పోలీస్‌స్టేషన్ల పరిధిలోని సెక్టార్ల వారీగా తిరిగే పెట్రోలింగ్ వాహనాలకు సంబంధించిన సమగ్ర సమాచారం, అవి ఏ సమయంలో ఎక్కడున్నాయి, ఎక్కడక్కెడ తిరగడంతో నేరాలు నివారణ అవుతున్నాయి.. ఎక్కడ తిరగకపోవడంతో నేరాలు జరుగుతున్నాయనే విషయాలను ఎప్పటికప్పుడు గమనించే సూక్ష్మ పరిశీలన ఇక్కడ ఉంటుంది.

సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ : వచ్చే ఏడాది డిసెంబర్‌నాటికి ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌లు కలిపి మొత్తం 22ప్రాజెక్టులను దశలవారీగా అందుబాటులోకి తేనున్నారు. ఈ మేరకు అధికారులకు లక్ష్యనిర్థారణ చేసిన మంత్రి కేటీఆర్ ఆ వివరాలను బుధవారం ప్రకటించారు. ఇవి అందుబాటులోకి వస్తే నగరంలో చాలా వరకు ట్రాఫిక్ ఇబ్బందులు పరిష్కారమయ్యే అవకాశముంది.ట్రాఫిక్ సమస్యను శాశ్వతంగా పరిష్కరించే క్రమంలో భాగంగా ప్రభుత్వం జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో వ్యూహాత్మక రోడ్ల అభివృద్ధి పథకాన్ని(ఎస్ఆర్‌డీపీ)చేపట్టి నగర రోడ్లను సిగ్నల్ ఫ్రీ కారిడార్లుగా తీర్చిదిద్దుతున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా రూ. 3200కోట్లతో 19ప్రాంతాల్లో పనులు చేపట్టారు. ఇందులో మొట్టమొదటి ప్రాజెక్టైన అయ్యప్ప సొసైటీ జంక్షన్ అండర్‌పాస్ అందుబాటులోకి రాగా బుధవారం మంత్రి కేటీఆర్ ప్రారంభించారు. కాగా,మిగిలిన వాటితోపాటు కొత్తగా ప్రతిపాదిస్తున్న మరికొన్ని ఫ్లైఓవర్లను వచ్చే ఏడాది డిసెంబర్ లోగా అందుబాటులోకి తేనున్నట్లు మంత్రి ప్రకటించారు. ఎటువంటి అవాంతరాలు రాకుండా అన్నీ సవ్యంగా సాగితే కింద పేర్కొన్న విధంగా 22ప్రాజెక్టులు అందుబాటులోకి వస్తాయని చెప్పవచ్చు. ప్రాజెక్టులు, వాటిని పూర్తిచేసేందుకు నిర్థేశించిన లక్ష్యాలు ఇలా ఉన్నాయి.



ప్రారంభోత్సవంలో పాల్గొన్న మంత్రులు నాయిని నర్సింహారెడ్డి, కేటీఆర్, మహేందర్‌రెడ్డి, మేయర్ రామ్మోహన్

రెండేళ్లలో..

22 ఫ్లైఓవర్లు.. అండర్‌పాస్‌లు

ఎస్ఆర్‌డీపీ లక్ష్యాలను ప్రకటించిన మంత్రి కేటీఆర్

వీటితో ట్రాఫిక్ ఇక్కట్లకు స్వస్తి





వెస్ట్‌జోన్ పరిధిలో..

ఫ్లైఓవర్/అండర్‌పాస్	పూర్తి
మైండ్‌స్పేస్ అండర్‌పాస్	మార్చి-2018
మైండ్‌స్పేస్ ఫ్లైఓవర్	జూన్-2018
బయోడైవర్సిటీ ఫ్లైఓవర్	మార్చి-2019
రాజీవ్‌గాంధీ విగ్రహం ఫ్లైఓవర్	డిసెంబర్-2018

ఎల్బీ నగర్ కారిడార్ (రూ. 448కోట్లు)

ప్రాజెక్టు	పూర్తి
చింతలకుంట అండర్‌పాస్	మార్చి-2018
కామినేని ఎల్‌హెచ్ఎస్ ఫ్లైఓవర్	జూన్-2018
ఎల్బీనగర్ ఎల్‌హెచ్ఎస్ ఫ్లైఓవర్	సెప్టెంబర్-2018
ఎల్బీనగర్ ఎల్‌హెచ్ఎస్ అండర్‌పాస్	డిసెంబర్- 2018
బైరామల్‌గూడ ఎల్‌హెచ్ఎస్ ఫ్లైఓవర్	మార్చి-2019
ఎల్బీనగర్ ఆర్‌హెచ్ఎస్ ఫ్లైఓవర్	మార్చి-2019
కామినేని ఆర్‌హెచ్ఎస్ ఫ్లైఓవర్	మార్చి-2019

ప్రాజెక్టు	వ్యయం(కోట్లలో)	పూర్తి
దుర్గంచెరువు కేబుల్ బ్రిడ్జి	184	మార్చి-2019
రోడ్ నెం-45ఎలివేటెడ్ కారిడార్	150	మార్చి-2019
షేక్‌పేట్ ఎలివేటెడ్ కారిడార్	333	జూన్-2019
కొత్తగూడ గ్రేడ్ సెపరేటర్	265	జూన్- 2019
బాలానగర్ గ్రేడ్ సెపరేటర్	387	సెప్టెంబర్-2019
ఒవైసీ హాస్పిటల్-బహదూర్‌పుర	132	జూన్- 2019

మంజూరు కావాల్సిన రూ. 2900కోట్ల ప్రాజెక్టులు

ప్రాజెక్టు	వ్యయం(కోట్ల)	పూర్తి
ఇందిరాపార్కు-వీఎస్‌టీ ఎలివేటెడ్ కారిడార్	426	సెప్టెంబర్-2019
సైబర్‌టవర్స్ ఎలివేటెడ్ రోటరీ	225	సెప్టెంబర్-2019
శిల్పా లేఅవుట్-గచ్చిబౌలి ఫ్లైఓవర్	330	డిసెంబర్-2019
అంబర్‌పేట్ ఛే నెంబర్ ఫ్లైఓవర్	270	సెప్టెంబర్-2019
ఖాజాగూడ టన్నెల్, ఎలివేటెడ్ కారిడార్	1500	డిసెంబర్-2019

ఇంటింటికీ తిరిగి చెక్కులు పంపిణీ

అడ్డగుట్టలో కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన మంత్రి పద్మారావు

అడ్డగుట్ట : అడ్డగుట్ట డివిజన్ పరిధిలో మంజూరైన 13 కళ్యాణలక్ష్మి చెక్కులను, 1 బీమా చెక్కును తిరిగి బుధవారం మంత్రి పద్మారావు లబ్దిదారుల ఇళ్లకు వెళ్లి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రతి పేదవాడి ఇంట్లో జరిగే పెళ్లికి ప్రభుత్వ కానుకగా రూ. 75 వేల రూపాయలను అందించడం జరుగుతుందని, లబ్ధిదారులు ఎక్కడికి తిరగకుండా తామే స్వయంగా వారికి చెక్కులు అందిస్తున్నామన్నారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా కొత్త విధానానికి శ్రీకారం చుట్టిన ఘనత టీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందని ఆయన అన్నారు. ఆరు నెలల క్రితం రోడ్డు ప్రమాదంలో చనిపోయిన టిఆర్ఎస్ కార్యకర్త నాగరాజు కుటుంబానికి 2 లక్షల బీమా చెక్కును ఆయన భార్య పద్మకు అందజేశారు.



మారేడ్‌పల్లి తహశీల్దార్ కార్యాలయం ఎదుట చెక్కు అందజేస్తున్న మంత్రి పద్మారావు



హైదరాబాద్ కమిషనరేట్ కార్యాలయంలో..

టెక్నాలజీ ఫ్యూజన్

- నేరాలు జరగకుండా అరికట్టడమే లక్ష్యం..
- ట్రాఫిక్, లా అండ్ ఆర్డర్‌కు ప్రత్యేక కమాండ్ కంట్రోల్‌సెంటర్లు (సీసీసీ)
- ప్రతి అంశంపై విశ్లేషణ..
- క్షేత్రస్థాయికి సూచనలు
- నగరంలోని సీసీ కెమెరాలు సీసీసీకి అనుసంధానం
- ప్రతి నేరస్తుడి కదలికలపై నిఘా..

సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ: హైదరాబాద్ పోలీసులు టెక్నాలజీలో మరో మైలురాయికి చేరుకున్నారు. నేరం జరిగిన తరువాత దానిని దర్యాప్తు చేసి నిందితులను పట్టుకోవడం ఒక ఎత్తైతే.. అసలు నేరం జరగకుండా చేయడం మరో ఎత్తు. ఇప్పుడు హైదరాబాద్ పోలీసులు టెక్నాలజీని ఉపయోగించి నేరం జరగకుండా చేయాలనే లక్ష్యంతో ముందుకెళ్తున్నారు. ఇప్పుడు నేర నియంత్రణ, నేరాల ఛేదన, ట్రాఫిక్‌లో నిబంధనల ఉల్లంఘనలు, ప్రమాదాల నివారణ, క్షేత్ర స్థాయి పర్యవేక్షణ అంతా కమిషనరేట్ కార్యాలయం నుంచి టెక్నాలజీ పరంగా కొనసాగనుంది. ఇందులో భాగంగానే కమిషనరేట్ కార్యాలయంలో అత్యాధునిక టెక్నాలజీతో కూడిన రెండు కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్లను డీజీపీ మహేందర్‌రెడ్డి చేతుల మీదుగా హైదరాబాద్ పోలీసులు మంగళవారం ప్రారంభించారు. ఇప్పటి వరకు వేర్వేరు విభాగాలుగా కొనసాగిన సాంకేతిక పరమైన అంశాలన్నీ ఒకే చోట నుంచి నిర్వహిస్తూ ఈ కేంద్రాలను టెక్నాలజీ ఫ్యూజన్ సెంటర్లుగా నామకరణం చేశారు. ట్రాఫిక్ విభాగానికి ఒకటి, శాంతి భద్రతల విభాగానికి మరో టెక్నాలజీ ఫ్యూజన్‌ను ఏర్పాటు చేశారు. డాటా ఎనలటిక్స్ అనేది పోలీసులకు ఎంతో ప్రాధాన్యతతో కూడుకున్నది.. అది అన్ని విధాలుగా పోలీసులకు ఉపయోగపడనుంది. ప్రతి అంశంలో డాటాను సమకూర్చుకొని ఎప్పటికప్పుడు విశ్లేషణ చేస్తూ అందుకు తగ్గట్టు నిర్ణయాలు తీసుకోనున్నారు. ఈ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్లలో అత్యాధునిక సాఫ్ట్‌వేర్లతో డాటా ఎనలటిక్స్ చేసే వ్యవస్థను ఏర్పాటు చేశారు. హైదరాబాద్ పోలీసులు బిగ్ డాటా ఎనలటిక్స్ కేంద్రాన్నే నిర్వహిస్తున్నారు. లక్షలాది వీడియోలు, ఫొటోలు ఇప్పటికే హైదరాబాద్ పోలీసుల వద్ద డాటా బేస్‌లో నిక్షిప్తమై ఉంది. హైదరాబాద్‌లో ఇప్పటికే నేను సైతం, కమ్యూనిటి పోలీసింగ్ విధానంలో రెండున్నర లక్షలకుపైగా సీసీ కెమెరాలు ఏర్పాటయ్యాయి. కమ్యూనిటీ సీసీ కెమెరాలను కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్లకు అనుసంధానం చేశారు. పోలీస్‌స్టేషన్, జోన్, మెయిన్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్లను ఏర్పాటు చేశారు. నగరవ్యాప్తంగా ఉండే సీసీ కెమెరాల ద్వారా నిరంతరం పర్యవేక్షిస్తూ క్షేత్రస్థాయిలోని సిబ్బందికి ఎప్పటికప్పుడు ఈ టెక్నాలజీ కేంద్రం నుంచి సీసీసీ సిబ్బంది సూచనలిస్తుంటారు.

అమలుచేయనున్న టెక్నాలజీ ఇదే..

బంజారాహిల్స్ రోడ్డు నెం.12లో 20 అంతస్తుల కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్(సీసీసీ)ను నిర్మిస్తున్నారు. దీనిని ఈ ఏడాది చివరినాటికి ప్రారంభించే లక్ష్యంతో పనులను శరవేగంగా కొనసాగిస్తున్నారు. ఇప్పటికే 12 అంతస్తుల నిర్మాణం కూడా పూర్తయ్యింది. అయితే సీసీసీలో ఏర్పాటు చేసే టెక్నాలజీపై ఇప్పటికే పోలీసులు అధ్యయనం చేశారు. అందుకు తగ్గట్టుగానే హైదరాబాద్‌లో టెక్నాలజీని ఉపయోగిస్తున్నారు. దీనికి మరింత అధునికతను జోడించి ఇప్పుడు కొత్తగా ఏర్పాటు చేసిన టెక్నాలజీ ఫ్యూజన్ సెంటర్లలో వాడుతున్నారు. ప్రస్తుతం హైదరాబాద్ కమిషనరేట్‌లోని టెక్నాలజీ ఫ్యూజన్ సెంటర్లలో ఉపయోగిస్తున్న టెక్నాలజీ మాదిరిగానే కొత్తగా అందుబాటులోకి రానున్న ప్రధాన సీసీసీలోను ఏర్పాటు చేయనున్నారు. దీనిని పైలట్ ప్రాజెక్టుగా హైదరాబాద్‌లో అమలు చేస్తున్నారు. సీసీసీ భవన నిర్మాణం పూర్తయ్యే వరకూ సమాంతరంగా టెక్నాలజీని అభివృద్ధి చేసి టెక్నాలజీతో రాష్ట్ర పోలీసు సేవలన్నీ ఒకే గొడుగు కిందకు తేనున్నారు.



ఫేషియల్ రికగ్నిషన్ వింగ్‌ను ప్రారంభిస్తున్న పోలీసు కమిషనర్ వీవీ శ్రీనివాసరావు

టెక్నాలజీ ఫ్యూజన్‌లో ఏముంటాయంటే..

క్రైమ్ అండ్ క్రిమినల్ డాటా

క్రైమ్ అండ్ క్రిమినల్ డాటాను ఒకే చోటకు తెచ్చారు. ఇందులో నేరాలను నివారించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలకు సంబంధించిన వివరాలను క్రైమ్ డాటాను విశ్లేషిస్తూ తగిన చర్యలు తీసుకుంటారు. దేశ వ్యాప్తంగా ఉన్న నేరస్తుల డాటాను, ఎప్పటికప్పుడు అరెస్టయ్యే వివిధ నేరాలకు సంబంధించిన నేరస్తుల వివరాలను డాటాబేస్‌లో నిక్షిప్తం చేశారు. ఒక నేరం జరిగిందంటే.. అది ఎవరు చేసి ఉంటారు.. అలాంటివి గతంలో ఎక్కడ జరిగాయి అనే అంశాలను విశ్లేషిస్తూ క్షేత్ర స్థాయిలో దర్యాప్తు చేసే అధికారికి పూర్తి సమాచారాన్ని అందిస్తారు.



డయల్ 100, హాక్ ఐ

డయల్ 100 నుంచి వచ్చే ఫిర్యాదులు, హాక్‌ఐ నుంచి వచ్చే ఫిర్యాదులు, మహిళల సురక్షితమైన ప్రయాణం కోసం ఎస్‌ఓఎస్ బటన్‌ను ఉయోగించుకునే వారు, ప్రజల సూచనలు, సలహాలు ఇవన్నీ ఒకే విభాగం సిబ్బంది పరిశీలిస్తూ వాటిని ఆయా పోలీస్ స్టేషన్లకు చేరవేసి, వాటి పురోగతిని పరిశీలిస్తుంటారు.



ఇన్వెస్టిగేషన్ అనాలసిస్

కేసుల దర్యాప్తుకు సంబంధించిన విశ్లేషణ, నేరస్తులకు ఏ కేసులో శిక్ష పడింది, ఏ కేసులో పడలేదు, అందుకు గల కారణాలు తదితర అంశాలను ఇక్కడ పరిశీలించి డాటాను ఒక చోటకు చేర్చి దర్యాప్తు అధికారులకు అందిస్తారు.



ట్రాఫిక్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్

నగరంలో ట్రాఫిక్ నిబంధనలను పాటించని వారిపై ఇప్పుడు పూర్తి స్థాయి సీసీ కెమెరాల నిఘా ఉంటుంది. నిబంధనలు పాటించని వారికి వెంటనే చలాన్ పడుతుంది. మరో పక్క ట్రాఫిక్ రద్దీ ఎక్కడుంది, రద్దీకి గల కారణాలను ఎప్పటికప్పు సీసీ కెమెరాల ద్వారా పరిశీలిస్తూ క్షేత్ర స్థాయి సిబ్బందికి ఇక్కడి నుంచి సూచనలు సలహాలు ఇస్తారు, దాంతో పాటు ట్రాఫిక్ అలర్ట్స్‌ను సోషల్‌మీడియా ద్వారా వాహనదారులకు చేరవేస్తారు, నగరంలోని అన్ని కూడళ్లలోని సీసీ కెమెరాలు, ప్రధాన రహదారులలోని కమ్యూనిటీ సీసీ కెమెరాలు ఈ కేంద్రానికి అనుసంధానమై ఉంటాయి. ముమ్మందు రాబోతున్న ఐటీఎంఎస్(ఇంటలిజెన్స్ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ సిస్టమ్), నెంబర్ ప్లేట్ రికగ్నైజేషన్ కెమెరాలు ఈ కేంద్రానికి అనుసంధానమై ఉంటాయి. ప్రతి అంశం ఇక్కడ నిక్షిప్తమై ఉంటుంది. కేసుల దర్యాప్తునకు ఇక్కడి నుంచి ఏదైనా సమాచారం కావాలంటే క్షణాలలో అందుతుంది.



సోషల్ మీడియా మానిటరింగ్ యూనిట్

ఇప్పుడు సోషల్‌మీడియా కీలక భూమిక పోషిస్తున్నది. దీనిపై నిరంతరం పోలీసుల నిఘా ఉంటుంది. ప్రజలను భయభ్రాంతులకు గురిచేయడం, పుకార్లు, అపోహలు ఇలా శాంతిభద్రతలకు విఘాతం కల్గించే అంశాలు దావానంలా సోషల్‌మీడియా ద్వారా వ్యాపిస్తుంటాయి. ఇలాంటి వాటిపై పోలీసుల నిఘా నిరంతరం ఉంటుంది. దాంతో పాటు సోషల్‌మీడియా ద్వారా పోలీసులకు వచ్చే ఫిర్యాదులు, సలహాలు, సూచనలు ఈ విభాగం పరిశీలిస్తుంది.





రోడ్డు ప్రమాదాలు

రోడ్డు ప్రమాదాలు ఎక్కడ జరుగుతున్నాయి, వాటి నివారణకు చర్యలు, ఎందుకు జరుగుతున్నాయి, ప్రమాదాల నివారణకు చర్యలు ప్రతి అంశానికి సంబంధించిన విశ్లేషణ ఇక్కడ జరుగుతుంది.

ఫేషియల్ రికగ్నైజేషన్ యూనిట్

పోలీసుల వద్ద దేశ వ్యాప్తంగా నేరస్తుల డాటా ఉంది. వారి ఫొటోలు డాటాబేస్‌లో నిక్షిప్తమయ్యాయి. ఫేషియల్ రికగ్నైజేషన్ కెమెరాలు ప్రతి ఒక్కరి ముఖాలను గుర్తిస్తాయి, పోలీసుల డాటాబేస్‌లో ఉన్న ఫొటోలతో పోల్చుకొని కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు సమాచారం ఇస్తాయి. నగరంలోకి వచ్చిపోయే ప్రధాన మార్గాలు, రద్దీ ప్రాంతాలలో ఎక్కువగా ఈ కెమెరాలను ఉపయోగిస్తారు. కెమెరాలలో డాటాబేస్‌లో ఉన్న నిందితుల ఫొటోలతో సరిపోలడం, దాదాపు అలాంటి ముఖ కవళికలు ఉన్నట్లు సాఫ్ట్‌వేర్ గుర్తిస్తే స్థానిక పోలీసులు అప్రమత్తమై నిందితులను పట్టుకుంటారు.



పెట్రోల్ వాహనాల ట్రాకింగ్ డాటా

క్షేత్రస్థాయిలో ఆయా పోలీస్‌స్టేషన్ల పరిధిలోని సెక్టార్ల వారీగా తిరిగే పెట్రోలింగ్ వాహనాలకు సంబంధించిన సమగ్ర సమాచారం, అవి ఏ సమయంలో ఎక్కడున్నాయి, ఎక్కడక్కెడ తిరగడంతో నేరాలు నివారణ అవుతున్నాయి.. ఎక్కడ తిరగకపోవడంతో నేరాలు జరుగుతున్నాయనే విషయాలను ఎప్పటికప్పుడు గమనించే సూక్ష్మ పరిశీలన ఇక్కడ ఉంటుంది.



సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ : వచ్చే ఏడాది డిసెంబర్‌నాటికి ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌లు కలిపి మొత్తం 22ప్రాజెక్టులను దశలవారీగా అందుబాటులోకి తేనున్నారు. ఈ మేరకు అధికారులకు లక్ష్యనిర్ధారణ చేసిన మంత్రి కేటీఆర్ ఆ వివరాలను బుధవారం ప్రకటించారు. ఇవి అందుబాటులోకి వస్తే నగరంలో చాలా వరకు ట్రాఫిక్ ఇబ్బందులు పరిష్కారమయ్యే అవకాశముంది.ట్రాఫిక్ సమస్యను శాశ్వతంగా పరిష్కరించే క్రమంలో భాగంగా ప్రభుత్వం జీహెచ్‌ఎంసీ ఆధ్వర్యంలో వ్యూహాత్మక రోడ్ల అభివృద్ధి పథకాన్ని(ఎస్ఆర్‌డీపీ)చేపట్టి నగర రోడ్లను సిగ్నల్ ఫ్రీ కారిడార్లుగా తీర్చిదిద్దుతున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా రూ. 3200కోట్లతో 19ప్రాంతాల్లో పనులు చేపట్టారు. ఇందులో మొట్టమొదటి ప్రాజెక్టైన అయ్యప్ప సొసైటీ జంక్షన్ అండర్‌పాస్ అందుబాటులోకి రాగా బుధవారం మంత్రి కేటీఆర్ ప్రారంభించారు. కాగా,మిగిలిన వాటితోపాటు కొత్తగా ప్రతిపాదిస్తున్న మరికొన్ని ఫ్లైఓవర్లను వచ్చే ఏడాది డిసెంబర్‌లోగా అందుబాటులోకి తేనున్నట్లు మంత్రి ప్రకటించారు. ఎటువంటి అవాంతరాలు రాకుండా అన్నీ సవ్యంగా సాగితే కింద పేర్కొన్న విధంగా 22ప్రాజెక్టులు అందుబాటులోకి వస్తాయని చెప్పవచ్చు. ప్రాజెక్టులు, వాటిని పూర్తిచేసేందుకు నిర్ధేశించిన లక్ష్యాలు ఇలా ఉన్నాయి.



ప్రారంభోత్సవంలో పాల్గొన్న మంత్రులు నాయిని నర్సింహారెడ్డి, కేటీఆర్, మహేందర్‌రెడ్డి, మేయర్ రామ్మోహన్

రెండేళ్లలో..

22 ఫ్లైఓవర్లు.. అండర్‌పాస్‌లు

ఎస్ఆర్‌డీపీ లక్ష్యాలను ప్రకటించిన మంత్రి కేటీఆర్

వీటితో ట్రాఫిక్ ఇక్కట్లకు స్వస్తి





వెస్ట్‌జోన్ పరిధిలో..

ఫ్లైఓవర్/అండర్‌పాస్	పూర్తి
మైండ్‌స్పేస్ అండర్‌పాస్	మార్చి-2018
మైండ్‌స్పేస్ ఫ్లైఓవర్	జూన్-2018
బయోడైవర్సిటీ ఫ్లైఓవర్	మార్చి-2019
రాజీవ్‌గాంధీ విగ్రహం ఫ్లైఓవర్	డిసెంబర్-2018

ఎల్బీ నగర్ కారిడార్ (రూ. 448కోట్లు)

ప్రాజెక్టు	పూర్తి
చింతలకుంట అండర్‌పాస్	మార్చి-2018
కామినేని ఎల్‌హెచ్‌ఎస్ ఫ్లైఓవర్	జూన్-2018
ఎల్బీనగర్ ఎల్‌హెచ్‌ఎస్ ఫ్లైఓవర్	సెప్టెంబర్-2018
ఎల్బీనగర్ ఎల్‌హెచ్‌ఎస్ అండర్‌పాస్	డిసెంబర్- 2018
బైరామల్‌గూడ ఎల్‌హెచ్‌ఎస్ ఫ్లైఓవర్	మార్చి-2019
ఎల్బీనగర్ ఆర్‌హెచ్‌ఎస్ ఫ్లైఓవర్	మార్చి-2019
కామినేని ఆర్‌హెచ్‌ఎస్ ఫ్లైఓవర్	మార్చి-2019

ప్రాజెక్టు	వ్యయం(కోట్లలో)	పూర్తి
దుర్గంచెరువు కేబుల్ బ్రిడ్జి	184	మార్చి-2019
రోడ్ నెం-45ఎలివేటెడ్ కారిడార్	150	మార్చి-2019
షేక్‌పేట్ ఎలివేటెడ్ కారిడార్	333	జూన్-2019
కొత్తగూడ గ్రేడ్ సెపరేటర్	265	జూన్- 2019
బాలానగర్ గ్రేడ్ సెపరేటర్	387	సెప్టెంబర్-2019
ఒవైసీ హాస్పిటల్-బహదూర్‌పుర	132	జూన్- 2019

మంజూరు కావాల్సిన రూ. 2900కోట్ల ప్రాజెక్టులు

ప్రాజెక్టు	వ్యయం(కోట్ల)	పూర్తి
ఇందిరాపార్కు-వీఎస్‌టీ ఎలివేటెడ్ కారిడార్	426	సెప్టెంబర్-2019
సైబర్‌టవర్స్ ఎలివేటెడ్ రోటరీ	225	సెప్టెంబర్-2019
శిల్పా లేఅవుట్-గచ్చిబౌలి ఫ్లైఓవర్	330	డిసెంబర్-2019
అంబర్‌పేట్ ఛే నెంబర్ ఫ్లైఓవర్	270	సెప్టెంబర్-2019
ఖాజాగూడ టన్నెల్, ఎలివేటెడ్ కారిడార్	1500	డిసెంబర్-2019

ఇంటింటికీ తిరిగి చెక్కులు పంపిణీ

అడ్డగుట్టలో కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన మంత్రి పద్మారావు

అడ్డగుట్ట : అడ్డగుట్ట డివిజన్ పరిధిలో మంజూరైన 13 కళ్యాణలక్ష్మి చెక్కులను, 1 బీమా చెక్కును తిరిగి బుధవారం మంత్రి పద్మారావు లబ్దిదారుల ఇళ్లకు వెళ్లి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రతి పేదవాడి ఇంట్లో జరిగే పెళ్లికి ప్రభుత్వ కానుకగా రూ. 75 వేల రూపాయలను అందించడం జరుగుతుందని, లబ్ధిదారులు ఎక్కడికి తిరగకుండా తామే స్వయంగా వారికి చెక్కులు అందిస్తున్నామన్నారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా కొత్త విధానానికి శ్రీకారం చుట్టిన ఘనత టిఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందని ఆయన అన్నారు. ఆరు నెలల క్రితం రోడ్డు ప్రమాదంలో చనిపోయిన టిఆర్ఎస్ కార్యకర్త నాగరాజు కుటుంబానికి 2 లక్షల బీమా చెక్కును ఆయన భార్య పద్మకు అందజేశారు.



మారేడ్‌పల్లి తహశీల్దార్ కార్యాలయం ఎదుట చెక్కు అందజేస్తున్న మంత్రి పద్మారావు

ఫుట్‌పాత్ ఆక్రమణలు తొలగిస్తేనే..

ట్రాఫిక్ ఇబ్బందులు తొలుగుతాయి

అమీర్‌పేట్ కార్పొరేటర్ ఎన్.శేషుకుమారి



బేగంపేట్ ప్లైవర్ కింద ఫుట్‌పాత్‌ను పరిశీలిస్తున్న కార్పొరేటర్ శేషుకుమారి

అమీర్‌పేట్, జనవరి 3 (నమస్తే తెలంగాణ) : ఎక్కడికక్కడ ఆటోల తిష్ఠతో బేగంపేట్ రైల్వేస్టేషన్‌కు చేరుకునే ప్రయాణికులకు చుక్కలు కనిపిస్తున్నాయి. చివరి నిమిషంలో స్టేషన్‌కు చేరుకుని రైలును అందుకుందామనుకునే ప్రయాణికులకు కంట్రీక్లబ్ నుంచి మొదలు స్టేషన్ ప్రాంగణం వరకు ఆటోల తిష్ఠ ప్రయాణికులకు రైలు అందుకోవడంలో అడుగడుగునా ఆటంకాలు సృష్టిస్తున్నాయి. ఇక్కడి అవాంతరాల వల్ల ప్రతి రోజూ కనీసం ఒకరిద్దరైనా.. చివరి క్షణాల్లో రైళ్ళను చేరుకోలేని పరిస్థితి నెలకొందనే వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. క్రమపద్ధతి లేని ఆటోల తిష్ఠ వల్ల ఇక్కడ ఏర్పడుతున్న ఇబ్బందులను అమీర్‌పేట్ కార్పొరేటర్ ఎన్.శేషుకుమారి జీహెచ్‌ఎంసీ అధికారులతో కలిసి పరిశీలించారు. బేగంపేట్ ప్లైవర్ కింద కంట్రీక్లబ్ వరకు ఉన్న ఫుట్‌పాత్‌ను పూర్తిగా తోపుడు బండ్లు ఆక్రమించుకున్నందు వల్ల ఇక్కడ.. స్టేషన్‌లో ప్రయాణీల కోసం వస్తున్న ఆటోలు రోడ్డుపైనే పార్కింగ్ చేయాల్సిన పరిస్థితి నెలకొంది. దీంతో ఈ స్టేషన్ జంక్షన్‌లో నిత్యం ట్రాఫిక్ ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. దీని ఫలితంగా పలువురు ప్రయాణికులు స్టేషన్‌లోకి చేరుకునేందుకు ఆటంకాలు ఏర్పడుతుండడం వల్ల చివరి నిమిషాల్లో రైళ్ళను అందుకోలేకపోతున్న వారి సంఖ్య రానురాను పెరుగుతోంది.

ఫుట్‌పాత్‌ను తీర్చిదిద్దితే.. పార్కింగ్‌కు స్థలం..

బేగంపేట్ ప్లైవర్ కింద విశాలమైన ఫుట్‌పాత్ ఉందని, దీనిని తోపుడు బండ్ల వారు పూర్తిగా ఆక్రమించుకోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని కార్పొరేటర్ శేషుకుమారి పేర్కొన్నారు. ఈ ఫుట్‌పాత్‌ను తగ్గించి వెనక్కు జరిపితే తోపుడు బండ్ల వ్యాపారులను పరిరక్షించడంతో పాటు ఆటో కూడా క్రమపద్ధతిగా పార్కింగ్ చేసుకునే వీలు కలుగుతుందని చెప్పారు. సమస్యను పరిష్కరించేందుకు జీహెచ్‌ఎంసీ టౌన్ ప్లానింగ్ అధికారి అజీజ్, ఏఈ మోహన్‌లు ఫుట్‌పాత్ పరిసరాలను పరిశీలించడం జరిగిందని, త్వరలోనే ఇందుకు సంబంధించి నిర్మాణ పనులను ప్రారంభించడం జరుగుతుందని చెప్పారు. ఈ పర్యటనలో కార్పొరేటర్ వెంట టీఆర్‌ఎస్ నాయకులు గుడిగె సత్యనారాయణ యాదవ్, నమ్మ నరేందర్‌రెడ్డి, శ్రీలక్ష్మి, గుడిగె శ్రీనివాస్ యాదవ్, కూతురు నర్సింహ పాల్గొన్నారు.

ఉజ్జయినీ మహంకాళి దేవాలయంలో ఆభరణాలు పరిశీలన



దేవాలయంలో అమ్మవారి ఆభరణాలను పరిశీలిస్తున్న దేవాదాయ శాఖ అధికారులు ఆలయ ధర్మకర్తలు

బేగంపేట జనవరి 3: సికింద్రాబాద్ ఉజ్జయినీ మహంకాళి దేవాలయంలో బుధవారం అమ్మవారి బంగారు వెండి ఆభరణాల పరిశీలన జరిగింది. ఈవో అన్నపూర్ణ, కార్పొరేటర్ అరుణగౌడ్,ప్రధాన అర్చకులు, ఆలయ ధర్మకర్తల మండలి, జ్యువెల్లరీ వెరిఫికేషన్ అధికారులు కలిసి ఆభరణాలను పరిశీలించారు. రాబోయే మహంకాళి బోనాల జాతర లోపు అమ్మవారి బంగారు అభరణాల చీర బంగారు బోనం తయారు చేయించాలని ధర్మకర్తల మండలి నిర్ణయించిందని ఈవో అన్నపూర్ణ తెలిపారు. దీనికోసం అమ్మవారికి రోజు వారి ఉత్సవాల్లో అలంకరించే అభరణాలను మినహాయించి మిగిలిన వాటితో అమ్మవారికి చీర, బంగారు బోనం తయారు చేయిస్తామని తెలిపారు. ఆలయంలో ఉండే బంగారు ఆభరణాలు సరిపోని పక్షంలో దాతల నుండి సేకరించి వీటిని తయారు చేయించనున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు మహేష్‌యాదవ్,మహేష్,పిల్లి సుశీల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి



నల్లగుట్టలో అధికారులకు ప్రజా సమస్యలను వివరిస్తున్న కార్పొరేటర్ అరుణగౌడ్

బేగంపేట జనవరి 3: డివిజన్ స్థాయిలో ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కారించాలని వివిధ శాఖల అధికారులకు రాంగోపాల్‌పేట కార్పొరేటర్ అరుణగౌడ్ సూచించారు. బుధవారం రాంగోపాల్‌పేట డివిజన్ నల్లగుట్ట ప్రాంతంలో జీహెచ్ఎంసీ, జలమండలి, విద్యుత్ తదితర శాఖల అధికారులతో కలిసి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ క్రమంలో బస్తీ ప్రజలు పలు సమస్యలను అధికారులకు విన్నవించారు. నల్లగుట్టలో బస్తీ వాసులు సూచించిన సమస్యలను తక్షణమే పరిష్కరించాలని అధికారులను కోరారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ అరుణగౌడ్ మాట్లాడుతూ.. నల్లగుట్టలో నెలకొని ఉన్న గుంతలను వెంటనే పూడ్చాలని అన్నారు. నీటి నిల్వలు ఉన్న ప్రాంతాలలో చదును చేయాలని, అలాగే వీధి దీపాలు లేని ప్రాంతాలలో వీధి దీపాలు ఏర్పాటు చేయాలని అధికారును ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అధికారులు సురేష్, రాజశేఖర్, శ్రీనివాస్, వినోద్, స్థానిక నాయకులు మునీర్, యాసీన్, సతీష్, ఆంజనేయులు,జనార్ధన్, కిరణ్ పాల్గొన్నారు.

దాతల సహాయం మరువలేనిది



కర్టన్లను సూపరింటెండెంట్‌కు అందజేస్తున్న డాక్టర్ నితేష్, బద్రి విశాల్ బజాజ్ తదితరులు

గాంధీ దవాఖాన, జనవరి 3: దాతల సహాయం ఎన్నటికి మర్చిపోలేనిదని సికింద్రాబాద్ గాంధీ దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ శ్రావణ్‌కుమార్ అన్నారు. గాంధీ దవాఖానలో పీజీ విద్యనభ్యసిస్తున్న డాక్టర్ నితేష్ తన నాయనమ్మకు ఆరోగ్యం క్షీణించి గాంధీ వైద్యశాలలో చికిత్స పొందుతూ ఆమె మరణించింది. దీంతో అన్నపూర్ణ జ్ఞాపకార్థం దవాఖానకు ఏదో చేయాలనే తపనతో బుధవారం రోగుల మంచాలకు అవసరమైన రూ.50వేల విలువైన పరదలను (కర్టన్లను), అత్యవసర లైట్లను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ శ్రావణ్‌కుమార్, అనస్థీషియా హెచ్ఓడీ డాక్టర్ వెంకటేశ్వర్లు హాజరయ్యారు. కాగా కర్టన్లను డాక్టర్ నితేష్ పెద్దనాన్న బద్రి విశాల్ బజాజ్ చేతుల మీదుగా సూపరింటెండెంట్ డాక్టర్ శ్రావణ్‌కుమార్‌కు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ.. సేవా భావంతో తన నానమ్మ జ్ఞాపకార్థం విలువైన వస్తువులను అందజేసిన నితేష్‌కు అతని పెద్దనాన్న బద్రి విశాల్‌ను తాను అభినందిస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సురేష్‌చందర్, డాక్టర్ శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

గాంధీ దవాఖానా లోగోతో తిరుగుతున్న ఆటో డ్రైవర్ పోలీసులకు అప్పగింత



ఆటో డ్రైవర్‌తో మాట్లాడుతున్న దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ శ్రావణ్‌కుమార్

గాంధీ దవాఖాన, జనవరి 3: ఆటోపై గాంధీ దవాఖానా లోగోతో తిరుగుతు అడ్డుపడుతున్న సెక్యూరిటీ గార్డులనే బెదిరిస్తున్న ఓ ఆటో డ్రైవర్‌ను బుధవారం సెక్యూరిటీ గార్డులు పట్టుకుని అతన్ని సూపరింటెండెంట్‌కు అప్పగించారు. దీంతో దవాఖాన లోగోను గమనించిన సూపరింటెండెంట్ వెంటనే అతన్ని పోలీసులకు అప్పగించాలని సెక్యూరిటీలకు సూచించడంతో ఆటో డ్రైవరును ఆటోను చిలకలగూడ పోలీసులకు అప్పగించారు. దీంతో పోలీసులు అతని వద్ద పూర్తి వివరాలను సేకరించి కేసు నమోదు చేసే పనిలో ఉన్నారు.

అభివృద్ధి పనులను ప్రారంభించనున్న మంత్రి తలసాని

బన్సీలాల్‌పేట్, జనవరి 3 : డివిజన్‌లో పలు అభివృద్ధి పనులను మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ప్రారంభించనున్నారని టీఆర్‌ఎస్ బన్సీలాల్‌పేట్ డివిజన్ అధ్యక్షుడు కే.లక్ష్మీపతి తెలిపారు. పద్మారావు నగర్‌లోని సాయిబాబా దేవాలయం సమీపంలో డైనేజీ పైప్‌లైన్, వెంకటాపురం కాలనీలో తాగునీటి పైప్‌లైన్, పంచశీల కాలనీలో బీటీ రోడ్డు, అభినవ నగర్ కాలనీలో డైనేజీ పైప్‌లైన్, బోయిగూడ రైల్వే బ్రిడ్జ్ వద్ద బీటీ రోడ్డు నిర్మాణ పనులను గురువారం ఉదయం స్థానిక కార్పొరేటర్‌తో కలసి మంత్రి ప్రారంభిస్తారని ఆయన తెలిపారు.

తెలంగాణ మైనార్టీ కమిషన్ సభ్యుడిగా సురిందర్‌సింగ్



అమీర్‌పేట్, జనవరి 3 (నమస్తే తెలంగాణ) : తెలంగాణరాష్ట్ర మైనార్టీ కమిషన్ సభ్యులుగా అమీర్‌పేట్ సీనియర్ టీఆర్‌ఎస్ నాయకులు సురిందర్‌సింగ్ నియమితులయ్యారు. ఈ మేరకు ప్రభుత్వ అధికారిక ఉత్తరువలు జారీ అయ్యాయి. అమీర్‌పేట్‌కు చెందిన సురిందర్‌సింగ్ టీఆర్‌ఎస్ స్థాపించిన నాటి నుండి క్రమశిక్షణ గల కార్యకర్తగా తన సేవలందిస్తున్నారు. తెలంగాణ ఉద్యమ కాలంలో పలు పర్యాయాలు పోలీసులచే అరెస్ట్ అవడమే కాకుండా పలు సందర్భాల్లో లాఠీ దెబ్బలు తిన్నారు. సిక్కు సోదరుల్లో ఉద్యమ స్పూర్తిని నింపడమే కాకుండా... పార్టీ పిలుపునిచ్చే ఎటువంటి కార్యక్రమంలో కూడా సిక్కుల భాగస్వామ్యం పెద్దయెత్తున ఉండేలా చేయడంలో సురిందర్‌సింగ్ చురుగ్గా పని వ్యవహరించారు. ఉద్యమ కాలం నుండి సీఎం కేసీఆర్‌కు వీరాభిమానిగా సురిందర్‌సింగ్‌కు సనత్‌నగర్ నియోజకవర్గంలో పేరుంది.



బల్కంపేట ఎల్లమ్మ అమ్మవారి దేవాలయం పాలక మండలి చైర్మన్ కొత్తపల్లి సాయిగౌడ్, ఈవో ఎం.వి శర్మలు బుధవారం ఉదయం మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్‌ను కలుసుకొని అమ్మవారి ప్రసాదాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మంత్రి తలసానికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మంత్రికి ఆలయ పాలక మండలి సభ్యులు నారాయణరాజు, అశోక్‌యాదవ్, బొడ్డు శ్రీనివాస్‌గౌడ్, మోతుకపల్లి రమేష్, తదితరులు మంత్రి తలసానికి శుభాకాంక్షలు తెలిపారు.

– అమీర్‌పేట్, నమస్తే తెలంగాణ

- 'మననగరం' కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులపై స్పందించిన ఐటీమంత్రి కేటీఆర్
- సమస్యల పరిష్కారానికి రూ.17.51 కోట్ల నిధులు మంజూరు
- టెండర్ల దశలో పనులు
- హర్షం వ్యక్తం చేస్తున్న సర్కిల్ వాసులు

ప్రజా సమస్యల పరిష్కారానికి గత ప్రభుత్వాలు ఎన్నో పథకాలను ఆర్భాటంగా ప్రవేశపెట్టి ఆరంభ శూరత్వంగా మార్చి పారిపోయాయి తప్ప.. ఆచరణలో పెట్టిన పాపానపోలేదు. కాని టీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి పథకం ప్రజల చెంతకు చేరుతుంది. గత నెల క్రితం ప్రజాసమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించేందుకు ఐటీమంత్రి కేటీఆర్ నిర్వహించిన మన నగరం కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తుంది. ఇటీవల కుత్బుల్లాపూర్‌లో నిర్వహించిన ప్రారంభ కార్యక్రమంలో నేరుగా ప్రజా సమస్యలను తెలుసుకున్న మంత్రి కేటీఆర్ నెలరోజుల్లోపే స్పందించి పరిష్కారానికి కోట్లాదిరూపాయల నిధులు మంజూరు చేశారు. అంతేకాకుండా నాణ్యతతో త్వరితగతిన పనులు పూర్తిచేయాలని అధికారులకు ఆదేశాలుసైతం జారీ చేయడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

హమారా షహర్‌తో..

గాజులరామారానికి మహర్దశ



ఖైసర్‌నగర్ వద్ద రూ.5 కోట్లతో నాలా విస్తరణ చేపడితే ముంపు సమస్య తీరనున్న ప్రాంతం (ఫైల్)

పేట్‌బషీరాబాద్, జనవరి 3 : రాష్ట్ర ఐటీ అండ్ పురపాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు ఆలోచనల నుంచి పుట్టుకొచ్చిన హమారా షహర్ కార్యక్రమంతో ప్రజల కష్టాలను తీరనున్నాయి. నగరవ్యాప్తంగా నిర్వహించనున్న ఈ మననగరం కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా మొట్టమొదటి సారిగా కుత్బుల్లాపూర్, గాజులరామారం సర్కిళ్ల పరిధిలోనే నిర్వహించడం జరిగింది. మంత్రి దృష్టికి వచ్చిన ఫిర్యాదులపై ఆయన స్పందించారు. ప్రజల వినతిపత్రాలను పరిశీలించి నెల రోజులు కాకముందే అత్యధిక నిధులను విడుదల చేసి సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. ఇందులో ప్రథమంగా గాజులరామారం సర్కిల్ పరిధిలోని ప్రజల విజ్ఞాపనలను పరిష్కరించేందుకు రూ.17 కోట్ల 51 లక్షల 50 వేలు మంజూరు చేయించారు. ప్రస్తుతం పనులు టెండర్ల దశలో ఉన్నాయి.

ప్రత్యేక నిధులతో మారనున్న కష్టాలు..

మననగరంలో వచ్చిన ఫిర్యాదులను పరిష్కరించేందుకు విడుదల చేసిన నిధులతో గాజులరామారం సర్కిల్ పరిధిలోని గాజులరామారం, జగద్గిరిగుట్ట, చింతల్, సూరారం డివిజన్‌లలో నెలకొన్న సమస్యలు పరిష్కారం కానున్నాయి. వెరసి గాజులరామారం సర్కిల్ రూపు రేఖలు మారనున్నాయి. ప్రధాన సమస్యలన్నీ లేకుండా చేస్తుండడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



గాజులరామారం డివిజన్‌లో పనులు, నిధుల వివరాలు..

- ఖైసర్‌నగర్ నుంచి రావినారాయణరెడ్డినగర్ ఫేజ్-1, మహదేవపురం మీదుగా పరికి చెరువులోకి వరద నీరు కలిపేందుకు భారీ వరదనీటి కాలువను నిర్మించనున్నారు. ఇందుకు గానూ రూ.5 కోట్లతో పనులు జరుగనున్నాయి. ఇప్పటి వరకు వర్షాకాలం వచ్చిందంటే చాలు పరిసర ప్రాంతాలకు చెందిన బస్తీలన్నీ వరదనీటి గండంలో కొట్టుమిట్టాడేవి. ఇక సమస్యకు చెక్ పెట్టినట్లే.
- గాజులరామారం డివిజన్ పరిధిలోని శ్రీరాంనగర్, మల్లారెడ్డినగర్, సాయిభగవాన్ రెసిడెన్సీ, గాజులరామారం గ్రామాలలో రూ.80 లక్షలతో అంతర్గత రహదారులు వేయనున్నారు.
- రావినారాయణరెడ్డినగర్‌లో రూ.1.59 కోట్లతో అంతర్గత రహదారులు వేయనున్నారు.
- ద్వారకానగర్, గాజులరామారం గ్రామం సరిహద్దులో రూ.50 లక్షలతో సీసీ రోడ్లు
- దేవేందర్‌నగర్ పోచమ్మగుడి, రూ.1.01 కోట్లతో అంతర్గత రహదారులు
- కైలాశ్‌హిల్స్‌కాలనీలో రూ.1.04 కోట్లతో భూగర్భ మురుగునీటి కాలువలు
- ఉషోదయకాలనీ ఫేజ్1, 2లలో రూ.50 లక్షలతో భూగర్భ డ్రైనేజీ పనులు
- మహదేవపురం, బాలయ్యనగర్‌లలో రూ.75 లక్షలతో సీసీ రోడ్లు
- మిథిలానగర్‌లో రూ. 1.20 కోట్లతో భూగర్భ డ్రైనేజీ పనులు
- కట్టమైసమ్మబస్తీ, దేవేందర్‌నగర్, పోచమ్మబస్తీ, శివసాయిహిల్స్, బతుకమ్మబండ, రావినారాయణరెడ్డినగర్ ఫేజ్-2లో రూ.1.45 కోట్లతో భూగర్భ డ్రైనేజీ పనులు

జగద్గిరిగుట్ట డివిజన్‌లో..

- శ్రీర్డీహిల్స్‌లో రూ.26.20 లక్షలతో సీసీ రోడ్లు, రూ.2 లక్షలతో భూగర్భ డ్రైనేజీ పనులకు
- న్యూరాజీవ్‌గాంధీనగర్‌లో రూ.9.9 లక్షలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ
- శ్రీర్డీహిల్స్‌లో రూ.9.35 లక్షలతో భూగర్భ డ్రైనేజీ పనులు
- బీరప్పనగర్‌లో భూగర్భ డ్రైనేజీ మరమ్మతులకు రూ.1.60 లక్షలు
- సోమయ్యనగర్ రూ.49.60 లక్షలతో డ్రైనేజీ నిర్మాణ పనులు
- శ్రీనివాసనగర్‌లో ఓపెన్ నాలా ప్రహరీకి రూ.17.90 లక్షలు

చింతల్ డివిజన్‌లో..

- చింతల్ సాయిబాబా ఆలయం సమీపంలో రూ.3.65 లక్షలతో భూగర్భ డ్రైనేజీ పనులు
- చింతల్ వాణి బుక్‌స్టాల్ నుంచి చంద్రానగర్‌లో రూ.14.35 లక్షలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ
- హెచ్ఎంటీ ఓపెన్ నాలా నుంచి ఎన్ఎల్‌బీనగర్ మీదుగా వివేకానందనగర్ వరకు రూ.12.95 లక్షలతో ప్రహరీ పనులు

సూరారం డివిజన్‌లో..

- షాపూర్‌నగర్‌లో నాలాలు, డ్రైనేజీ పైప్‌లైన్‌లలో పూడిక తీతలకు రూ.10 లక్షలు
- కళావతినగర్, షాపూర్‌నగర్‌లలో పూడిక తీతకు రూ.10 లక్షలు
- రాజీవ్‌గాంధీనగర్‌లోని హిందువులు, ముస్లింల శ్మశాన వాటికల అభివృద్ధికి రూ.1.50 కోట్లు
- శారదానగర్‌లో రూ.10 లక్షలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు

పనులు త్వరగా జరిగేలా చర్యలు



మన నగరంలో వచ్చిన ఫిర్యాదులపై ప్రత్యేక నిధులు మంజూరయ్యాయి. సర్కిల్ పరిధిలోని నాలుగు డివిజన్‌లలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు ఈనిధులు ఉపయోగపడుతాయి. ప్రస్తుతం టెండర్ల దశలో ఉన్నాయి. పనులను త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటాం.

మహేశ్వర్‌రెడ్డి, గాజులరామారం ఈఈ

ప్రజల భాగస్వామ్యంతోనే గ్రామాల అభివృద్ధి

కలెక్టరేట్‌లో నిర్వహించిన సమీక్షా సమావేశంలో కలెక్టర్ ఎంవీరెడ్డి



మేడ్చల్ కలెక్టరేట్ : ప్రజల భాగస్వామ్యంతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యపడుతుందని కలెక్టర్ ఎంవీరెడ్డి అన్నారు. ఈ మేరకు బుధవారం కలెక్టరేట్‌లో జరిగిన సమీక్షా సమావేశంలో అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలు స్వచ్ఛందగా కమిటీలను వేసుకొని అభివృద్ధి పనుల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అలాగే ప్రభుత్వ పథకాలైన మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ, డబుల్ బెడ్‌రూం ఇండ్లు, సంక్షేమ శాఖల పనితీరు తదితర అంశాలపై కలెక్టర్ సమీక్షించారు. నిబంధనల ప్రకారం డబుల్‌బెడ్‌రూం ఇండ్ల నిర్మాణాలను చేపట్టని కాంట్రాక్టర్లపై జరిమాన విధించడంతో పాటు వారిపై చర్యలు తీసుకోవాలని ఆర్‌అండ్‌బీ అధికారులను ఆదేశించారు. హరితాహారం కార్యక్రమాన్ని అన్ని ప్రభుత్వ శాఖలు విజయవంతం చేసేలా చర్యలు చేపట్టాని అన్నారు. రోడ్ల ఆక్రమణలపై చర్యలు తీసుకోవడంతో పాటు రోడ్లకు కిరువైపుల చెట్లను నాటాలని సూచించారు. జిల్లాలో భగీరథ ద్వారా 103గ్రామాల్లో నీటిని సరఫరా చేసేందుకు 'ఇంట్రా విలేజ్' పనులను పూర్తి చేసి నివేదికలు సమర్పించాలని డీపీఓ సురేష్‌మోహన్‌ను ఆదేశించారు. అదే విధంగా జిల్లాలో వసతి గృహాలు, ప్రభుత్వ సంస్థలు, పాఠశాలలు, గురుకులాలు, ఆసుపత్రులు, పశు వైద్యశాలలకు మిషన్ భగీరథ పథకం ద్వారా నీటి కనెక్షన్‌లను ఇవ్వాలని ఆదేశించారు. ఔటర్‌రింగు రోడ్డుకు ఇరువైపుల ఉన్న గ్రామాల్లో పారిశుధ్యం పనులను ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేయాలని ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులకు సూచించారు. 4వ దశ మిషన్‌కాకతీయ కింద జిల్లాలో 52 చెరువుల అభివృద్ధికి సంబంధించి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు.

'పది' ఫలితాలపై సమీక్ష..

'పది' ఫలితాల్లో గరుకులాలు, సంక్షేమ హాస్టల్స్‌లో వందశాతం ఫలితాలు సాధించే దిశగా అధికారులు చర్యలు చేపట్టాలని సంక్షేమ శాఖల అధికారులను కలెక్టర్ ఎంవీరెడ్డి అదేశించారు. ఈ సమావేశంలో డీపీఓ సురేష్‌మోహన్, డీఆర్డీఓ కౌటిల్య, సీపీఓ సౌమ్య, జిల్లా వైద్యాధికారి దాస్యా నాయక్ జిల్లా అధికారులు పాల్గొన్నారు.

షెటిల్ కోర్టును ప్రారంభం

నిరంతరం పని ఒత్తిడితో ఉండే ఉద్యోగులకు క్రీడలు మానసిక ప్రశాంతతను కలిగిస్తాయని కలెక్టర్ ఎంవీరెడ్డి అన్నారు. ఈ మేరకు బుధవారం కలెక్టరేట్‌లోని 'బీ' బ్లాక్ వద్ద జిల్లా టీఎన్‌జీఓ ఉద్యోగ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 'షెటిల్' కోర్టును ప్రారంభించారు. అనంతరం అదే బీ బ్లాక్ వద్ద ఉద్యోగుల కోసం ఏర్పాటు చేసిన ఆర్టీసీ బస్సు సర్వీసును కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీఎన్‌జీఓ సంఘం అధ్యక్షుడు రవిప్రకాష్, ప్రధాన కార్యదర్శి సంజీవరెడ్డి, జిల్లా వైద్యాధికారి దాస్యా నాయక్ పాల్గొన్నారు.



కూకట్‌పల్లి శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయ పునః నిర్మాణ పనులను చిన్నజీయర్ స్వామి బుధవారం పరిశీలించారు. ఆలయ కమిటీ చైర్మన్ ములుగు ఆనంద్ రావు ఆధ్వర్యంలో చిన్నజీయర్‌స్వామికి ఘన స్వాగతం పలికారు. కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ , ఆలయ కమిటీ సభ్యులు ఆంజనేయులు, నాయినేని కృష్ణారావు, సూర్యరావు, యాదగిరి పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భక్తి ప్రవచనాలు వినిపించారు.

– కూకట్‌పల్లి, నమస్తే తెలంగాణ

జాతీయ స్థాయి వాలీబాల్ పోటీలకు కొల్తూర్ విద్యార్థిని ఎంపిక

శామీర్‌పేట : జాతీయ స్థాయి ఎస్‌జీఎఫ్ బీచ్ వాలీబాల్ పోటీలకు కొల్తూర్ విద్యార్థిని ఎంపికైనట్లు స్కూల్ ప్రిన్సిపాల్ సత్యప్రసాద్, పీఈటీ సిద్దార్థ్ తెలిపారు. పోటీలకు వెళ్తున్న విద్యార్థినికి స్కూల్ యాజమాన్యం బుధవారం కిట్ అందజేసి వీడ్కోలు పలికారు. ముషీరాబాద్‌లో జరిగిన రాష్ట్ర పోటీల్లో గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థిని జాతీయ స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ బీచ్ వాలీబాల్ పోటీలకు ఎంపికైనట్లు వివరించారు. ఈ నెల 5 నుంచి 7వ తేది వరకు తమిళనాడులోని నాగిపట్నంలో జరుగనున్న పోటీల్లో విద్యార్థిని పాల్గొంటుందన్నారు.



విద్యార్థినికి కిట్ అందజేస్తున్న ప్రధానోపాధ్యాయుడు ఎల్.సత్యప్రసాద్

సంక్రాంతికి 3262 బస్సులు

- తెలంగాణతో పాటు ఏపీలోని అన్ని ప్రాంతాలకు అదనపు సర్వీసులు
- శివార్ల నుంచి 10 నుంచి 13 వరకు
- అడ్వాన్స్ రిజర్వేషన్ సౌకర్యం
- టీఎస్ఆర్టీసీ రంగారెడ్డి ఆర్ఎం యాదగిరి



వివరాలు వెల్లడిస్తున్న ఆర్ఎం యాదగిరి

సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ: సంక్రాంతి పండుగకు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ విస్తృత ఏర్పాట్లు చేసింది. పండుగకు నగరవాసులు పల్లెలకు వెళ్లేందుకు 3262 అదనపు బస్సులను ఏర్పాటు చేసింది. తెలంగాణలోని అన్ని ప్రాంతాలతో పాటు ఆంధ్రప్రదేశ్‌లోని ముఖ్య ప్రాంతాలకు నగరం నుంచి రెగ్యులర్ సర్వీస్‌లతో పాటు అదనపు సర్వీసులను నడుపనుంది. నగరంలోని ఎంజీబీఎస్, జేబీఎస్, దిల్‌సుఖ్‌నగర్ బస్‌స్టేషన్లతోపాటు జంటనగరాల్లోని శివారు ప్రాంతాలు, ముఖ్య కేంద్రాల నుంచి పండుగ వేళలో బస్సులను ఆపరేట్ చేసేందుకు నిర్ణయించింది. సీబీఎస్, ఉప్పల్ క్రాస్‌రోడ్డు, ఎల్బీనగర్, లింగంపల్లి, చందానగర్, ఇసీఐయల్, కేబీహెచ్‌బీ, ఎస్సార్‌నగర్, అమీర్‌పేట, టెలిఫోన్‌భవన్ ప్రాంతాలతోపాటు ఆధీకృత టికెట్ బుకింగ్ ఏజెంట్ల వద్ద నుంచి కూడా ప్రత్యేక బస్సులు నడుపేందుకు ఏర్పాట్లు చేశారు. పండుగ కోసం నడిపే అదనపు బస్సులు జనవరి 10వ తేదీ నుంచి 13వ తేదీ వరకు అందుబాటులో ఉంటాయి. ఈ విషయాలను ఎంజీబీఎస్‌లో బుధవారం జరిగిన మీడియా సమావేశంలో ఇతర అధికారులతో కలిసి రంగారెడ్డి రీజియన్ ఆర్ఎం ఈ. యాదగిరి వెల్లడించారు. 10న 487 బస్సులు,11న 840, 12న 1265, 13న 643 బస్సులు నడుపుతున్నట్లు ఆయన తెలిపారు. అదనపు బస్సల కోసం అడ్వాన్స్ రిజర్వేషన్ సౌకర్యాన్ని కూడా కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని ప్రయాణికులు వినియోగించుకోవాలని కోరారు.

తెలంగాణ, ఏపీ ప్రాంతాల వివరాలు ఇవే

తెలంగాణ రాష్ట్రంలోని వివిధ జిల్లాలకే కాకుండా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విజయవాడ, విజయనగరం, తెనాలి, గుంటూరు, గుడివాడ,రాజమండ్రి, కాకినాడ, రాజోలు, పోలవరం, మచిలీపట్నం, ఏలూరు, తాడేపల్లిగూడెం, తణుకు, విశాఖపట్నం, శ్రీకాకుళం, భీమవరం, నర్సాపురం, కర్నూలు, అనంతపురం, కడప, చిత్తూరు, ఒంగోలు, నెల్లూరు, తిరుపతి, ఉదయగిరి, కనిగిరి, కందుకూరు,పామూరు తదితర ప్రాంతాలకు నగరం నుంచి బస్సులు నడిపిస్తారు.

ఆపరేటింగ్ పాయింట్లు	తెలంగాణ ప్రాంతాలకు	ఏపీ రాష్ట్రంలోని ప్రాంతాలకు
ఎంజీబీఎస్	446	566
జేబీఎస్	664	—
సీబీఎస్	-	140
కేపీహెచ్‌బీ	49	312
ఉప్పల్ క్రాస్‌రోడ్డు	—-	369
ఎల్బీనగర్	382	334
మొత్తం	1910	1352

ఆపరేటింగ్ పాయింట్లు

జూబ్లీబస్ స్టేషన్, పికెట్ నుంచి.. కరీంనగర్,నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ జిల్లాల వైపు వెళ్లే బస్సులు నడుస్తాయి.
సీబీఎస్ హేంగర్ నుంచి.. కర్నూలు, అనంతపురం, కడప, చిత్తూరు, ఒంగోలు, మాచెర్ల, నెల్లూరు వైపు
ఉప్పల్ క్రాస్ రోడ్డు, ఉప్పల్ బస్‌స్టేషన్ నుంచి.. యాదగిరిగుట్ట, వరంగల్ వైపు
దిల్‌సుఖ్‌నగర్ బస్‌స్టేషన్ నుంచి.. మిర్యాలగూడ, నల్గొండ, కొదాడ, సూర్యపేట

వచ్చే నెలాఖరు నాటికి హడ్కో తాగునీటి పథకం పూర్తి

జలమండలి ఎండీ దానకిశోర్



సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ : వచ్చే నెలాఖరు నాటికి రూ.1900కోట్ల హడ్కో తాగునీటి పథకం పనులను పూర్తి చేయాలని, ప్రజలకు సమృద్ధిగా నీరందించాలని జలమండలి ఎండీ దానకిశోర్ ఉన్నతాధికారులను ఆదేశించారు. ఓఆర్ఆర్ గ్రామాలకు మంచినీటిని అందించే పథకం పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని చెప్పారు. బుధవారం ఖైరతాబాద్ సంస్థ ప్రధాన కార్యాలయంలో ప్రాజెక్టు విభాగం అధికారులు, పథకాల నిర్వహణ సంస్థలతో ఎండీ దానకిశోర్ సమీక్షించారు. హడ్కో, ఓఆర్ఆర్ ప్రాజెక్టులను వీలైనంత త్వరగా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఎండీ సూచించారు. ఓఆర్ఆర్ ప్రాజెక్టులో భాగంగా నిర్మించే రిజర్వాయర్లు, ఇన్‌లెట్, ఔట్‌లెట్ పైపులైన్ విస్తరణ పనులకు సంబంధించిన షెడ్యూల్‌ను సిద్ధం చేయాలని ఎండీ పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు ఎం. సత్యనారాయణ, ఎల్లాస్వామి, శ్రీధర్ బాబు, పి. రవి తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక చేయూత పథకాలను గ్రౌండ్ చేయాలి

ఇన్‌చార్జి జేసీ నిఖిల



సమావేశంలో పాల్గొన్న ఇన్‌చార్జి జేసీ నిఖిల

సిటీబ్యూరో: ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ శాఖల ద్వారా ఆర్థిక చేయూత పథకాల కింద 2014–15 సంవత్సరానికి సంబంధించి మిగిలిపోయిన యూనిట్లను వారం రోజుల్లోగా, అదే విధంగా 2015–16 సంవత్సరానికి సంబంధించి మిగిలిన యూనిట్లను 15 రోజుల్లోగా గ్రౌండింగ్(లబ్ధిదారులకు చేర్చడం) చేయాలని జిల్లా ఇన్‌చార్జి జాయింట్ కలెక్టర్ నిఖిల సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆర్థిక చేయూత (ఎకనామిక్ సపోర్టు స్కీం) పథకాల పురోగతిపై బుధవారం తన ఛాంబర్‌లో నిఖిల సమీక్షించారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా 2014–15 సంవత్సరానికి కేవలం 19 యూనిట్లు గ్రౌండింగ్‌కు మిగిలి ఉన్నాయని, బీసీ కార్పొరేషన్ ద్వారా ఎనిమిది మాత్రమే మిగిలి ఉన్నాయని అధికారులు జేసీ దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై స్పందించిన నిఖిల వారం రోజుల వ్యవధిలోగా గ్రౌండ్ చేసేందుకు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఇందులో ఏవైనా ఇబ్బందులుంటే ఎల్డీఎంను వ్యక్తిగతంగా సంప్రదించి పరిష్కరించుకోవాలన్నారు. ఎస్టీ కార్పొరేషన్ ద్వారా ఈ సంవత్సరం 236 యూనిట్లు లక్ష్యమవ్వగా 629 దరఖాస్తులు వచ్చాయని, వీటన్నింటిని గ్రౌండ్ చేసేందుకు చర్యలు తీసుకోవాలని జేసీ నిఖిల అన్నారు. లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ నాగేశ్వర రావు, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ హన్మంత్ నాయక్, బీసీ అభివృద్ధి శాఖ ఇన్‌ఛార్జి డీడీ మంజుల, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి రామేశ్వరీదేవి పాల్గొన్నారు. జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారులతో ఇండిమినిటి స్కీమ్ పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో కు టుంబ నియంత్రణ ఆపరేషన్‌లు చేయించుకునే వారికి ప్రభుత్వం నుంచే అందే స్కీమ్ పై ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన అవసరముందన్నారు. ప్రభుత్వ దవాఖానల్లో కుటుంబ నియంత్రణ (ట్యూబెక్టమీ, వెసెక్టమీ)ఆపరేషన్‌లు చేయించుకుని దురదృష్టవశాత్తు రోగులు మరణిస్తే ఇండిమినిటీ పథకం కింద బాధిత కుటుంబానికి రూ.2 లక్షలు, ఆపరేషన్ నిర్వహించిన వారం రోజుల తరువాత నుంచి నెల లోపు మరణిస్తే రూ.50వేలు, ఆపరేషన్ విఫలమైతే రూ.30వేలు, ఆపరేషన్ కారణంగా ఇతరాత్ర అనారోగ్య సమస్యలు ఏర్పడితే రూ.25వేల చొప్పున నష్టపరిహారం అందించే విధంగా ప్రభుత్వం నిబంధనలు రూపొందించిందన్నారు. ఈ మేరకు ఆయా జిల్లా కమిటీల ద్వారా సిఫారసు చేసే ప్రతిపాదనలను రాష్ట్రస్థాయి కమిటీలో ఆమోదించి, పరిహారాన్ని అందజేస్తామన్నారు. బాధితులకు ఎంతో ఉపయోగపడే ఈ పథకం గురించి అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని జేసీ జిల్లా వైద్యాధికారులకు సూ చించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్యాధికారి డా.పద్మజా, ఇతర అధికారులు డా.సరళ, డా. మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



జలమండలి ఔట్‌సోర్సింగ్ మీటర్ రీడర్లకు నగదు రహిత లావాదేవీలు, స్వైపింగ్ యంత్రాల వినియోగంపై బుధవారం ఖైరతాబాద్ సంస్థ ప్రధాన కార్యాలయంలో అధికారులు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. రెవెన్యూ ఓఎస్డీ ఆనంద్ స్వరూప్, ఓ అండ్ ఎం జీఎం, మీటర్ రీడర్లు పాల్గొన్నారు. -సిటీబ్యూరో

ఫిబ్రవరి 1 నుంచి ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు

సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ: ఫిబ్రవరి 1 నుంచి ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఇందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. హైదరాబాద్ జిల్లా పరిధిలో సుమారుగా 300 ఇంటర్ కళాశాలలున్నాయి. వీటిలో ప్రభుత్వ, ఎయిడెడ్ కళాశాలు 42, ప్రైవేట్ కళాశాలలు 258 ఉన్నాయి. ఈ కళాశాలలకు ప్రత్యేక అధికారులను కేటాయించనున్నారు. వారం రోజుల్లో ఈ ఏర్పాట్లపై అధికారిక ప్రకటన చేయనున్నట్లు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి జయప్రద బాయి తెలిపారు.

పలు పరీక్షా తేదీల ఖరారు

ఉస్మానియా యూనివర్సిటీ: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని పలు కోర్సుల పరీక్షా తేదీలను ఖరారు చేసినట్లు అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. బీ ఫార్మసీ సెమిస్టర్ పరీక్షలు, పీజీడీసీఏ పరీక్షలు ఈ నెల 18 నుంచి, మాస్టర్స్ డిగ్రీ ఇన్ హాస్పటల్ మేనేజ్‌మెంట్ (ఎండీహెచ్‌ఎం), ఎంబీఏ, ఎంబీఏ (ఈవినింగ్) సెమిస్టర్ పరీక్షలు 17 నుంచి నిర్వహించనున్నట్లు ప్రకటించారు. పూర్తి వివరాలను ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.in లో చూసుకోవచ్చని పేర్కొన్నారు.


ఓయూ డిగ్రీ సప్లమెంటరీ పరీక్షా ఫలితాల వెల్లడి

ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూ పరిధిలోని అన్ని డిగ్రీ కోర్సుల సప్లమెంటరీ పరీక్షల ఫలితాలను విడుదల చేసినట్లు అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. గత సెప్టెంబర్‌లో నిర్వహించిన ఈ పరీక్షల ఫలితాలను ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.in లో అందుబాటులో ఉంచినట్లు చెప్పారు.

డిగ్రీ పరీక్షా ఫీజు స్వీకరణ

ఉస్మానియా యూనివర్సిటీ: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని అన్ని డిగ్రీ కోర్సుల పరీక్షా ఫీజును స్వీకరించనున్నట్లు అధికారులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షా ఫీజును సంబంధిత కళాశాలల్లో 23వ తేదీ వరకు చెల్లించవచ్చని, రూ. 200 అపరాధ రుసుముతో 29వ తేదీ వరకు, రూ.500 అపరాధ రుసుముతో వచ్చే నెలా 6వ తేదీ వరకు చెల్లింవచ్చని పేర్కొన్నారు. పరీక్షను నిర్వహించే తేదీలను త్వరలోనే ప్రకటిస్తామని చెప్పారు. ఇతర వివరాలకు ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.in లో చూసుకోవచ్చని పేర్కొన్నారు.

ఎన్ఎస్ఎస్ వలంటీర్లకు అభినందనలు



ఎన్ఎస్ఎస్ వలంటీరిని అభినందిస్తున్న వైస్ చాన్సలర్ వేణుగోపాల్‌రెడ్డి

కేపీహెచ్‌బీ కాలనీ: జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) విభాగంలో కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన అత్యున్నత పురస్కారాలు అందుకున్న జేఎన్‌టీయూహెచ్ కళాశాల ఎన్ఎస్ఎస్ వలంటీర్లను వైస్ చాన్సలర్ ఎ.వేణుగోపాల్‌రెడ్డి అభినందించారు. 2016–17 సంవత్సరానికి గాను కేంద్ర క్రీడలు, యువజన సర్వీసుల శాఖ అందించిన ఎన్ఎస్ఎస్ అవార్డుల్లో జేఎన్‌టీయూహెచ్ రెండు పురస్కారాలు దక్కాయి. ఉత్తమ వలంటీర్లుగా ఏఈ లలిత ఆదిత్య, ఉత్తమ ప్రోగ్రాం ఆఫీసర్‌గా సి.మల్లేష్ ఎంపికయ్యారు. అదే విధంగా వర్సిటీ ఐఎస్‌టీ విభాగానికి చెందిన ఎ.ఉమాశంకర్‌కు జాతీయ యువ పురస్కారం అవార్డును అందించారు. ఈ సందర్భంగా వలంటీర్లను వైస్‌చాన్స్‌లర్ ఏ.వేణుగోపాల్‌రెడ్డి అభినందించారు. కార్యక్రమంలో జేఎన్‌టీయూహెచ్ ఎన్ఎస్ఎస్ కో–ఆర్డినేటర్ సమ్మూలాల్, కళాశాల ప్రోగ్రాం ఆఫీసర్ పి.ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛత కోసం 60 రోజుల కార్యప్రణాళిక

సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ: నగరాన్ని బహిరంగ మలవిసర్జన రహిత నగరంగా కేంద్ర స్వచ్ఛభారత్ మిషన్ ప్రకటించడంతో స్వచ్ఛ సర్వేక్షణ్–2018పై దృష్టి కేంద్రీకరించారు. ఇందులో భాగంగా నగరాన్ని అగ్రస్థానంలో నిలిపేందుకు 60 రోజుల కార్యప్రణాళికను జీహెచ్‌ఎంసీ ప్రకటించింది. గురువారం నుంచి రోజుకొక వినూత్న స్వచ్ఛ కార్యక్రమాన్ని నిర్వహించడంతో పాటు ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘాలు, కార్పొరేటర్లు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజాప్రతినిధులను కూడా భాగస్వాములను చేయాలని జీహెచ్‌ఎంసీ కమిషనర్ జనార్దన్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. చెత్తను తగలబెట్టకుండా చైతన్య కార్యక్రమాలు నిర్వహించడం, పబ్లిక్ టాయిలెట్లకు సూచిక బోర్డుల ఏర్పాటు, బస్‌స్టాప్‌లను పరిశుభ్రపర్చడం, స్వచ్ఛ దూత్‌లచే 'బొట్టు' కార్యక్రమం, స్వచ్ఛ ఆటో డ్రైవర్లపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించడం, ఫంక్షన్‌హాళ్లు, హాస్టళ్లలో కంపోస్ట్ యూనిట్ల ఏర్పాటు, పరిచయం కార్యక్రమం మళ్లీ ప్రవేశపెట్టడం, స్వచ్ఛ వార్, రన్, మారథాన్ల నిర్వహణ, తడిపొడి చెత్తను వేరుచేయడంపై ప్రముఖులతో భేటీ, వీక్లీ మార్కెట్లలో టాయిలెట్ల ఏర్పాటు, పిన్‌పాయింట్ ప్రోగ్రాంల ఏర్పాటు, చెత్త రిక్షాలను పెంచడంతో పాటు పాతవాటి స్థానంలో కొత్తవి ప్రవేశపెట్టడం తదితర అంశాలు ఇందులో ముఖ్యమైనవి.

MASS.. CLASS.. ALL CENTRES BLOCKBUSTER HIT... విజయవంతమైన 3వ వారం



సుదర్శన్ 35 MM A/C - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్
11.00, 2.15, 5.45, 9.15

Enjoy 4k Digital projection & Dolby atmos sound System

SVC మహలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట్ 11.00, 2.00, 6.00, 9.00 | SVC ఈశ్వర్ - అత్తాపూర్ 11.00, 2.00, 6.00, 9.00

SVC సంగీత - ఆర్.సి.పురం 11.00, 2.00, 6.00, 9.00 | శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 12.00, 3.00, 7.00, 10.00 | విశ్వనాథ్- కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45

SVC ప్రతిమా - కరీంనగర్
SVC దేవి - జనగాం
SVC రామకృష్ణ - షాద్‌నగర్
SVC నటరాజ్ - నల్గొండ

వరంగల్ జిల్లా
రాధిక - వరంగల్
అశోక- హన్మకొండ
లక్ష్మి - మహబూబాబాద్
భవాని - కాజీపేట్
తిరుమల - పాలకుర్తి
మోహన్ - కేసముద్రం
నారాయణ - హసన్‌పర్తి
లక్ష్మీ శ్రీనివాస - ములుగు ఘన్‌పూర్
జయశ్రీ - నర్సంపేట్
ఊర్వశి - భూపాలపల్లి
లక్ష్మి - మరిపెడ
తిరుమల- ములుగు
బాలాజీ- చేర్యాల్
వెంకటేశ్వర- ఏటూరునాగారం
సూర్యా కళామందిర్- నెక్కొండ
జయ డీలక్స్- పరకాల
రామకృష్ణ - తొర్రూర్
శ్రీలక్ష్మి - డోర్నకల్
సన్‌సినిమా- కమలాపురం
(ప్రారంభ చిత్రం)

ఖమ్మం జిల్లా
వినోద - ఖమ్మం
దుర్గ - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
సాయిబాలాజీ - సత్తుపల్లి
వెంకటేశ్వర - పాల్వంచ
సీతారామ - మణుగూరు
శ్రీ దుర్గ - బోనకల్
జగదాంబ - వెంకటాపురం
కళాంజలి - ఇల్లందు
శాంతి - మధిర
సాయి సుమన్ - అశ్వారావుపేట్
రఘు పిక్చర్ ప్యాలేస్ - చర్ల
వాసవి - వైరా
సాయిబాలాజీ - నేలకొండపల్లి
శివమ్ - సారపాక

కరీంనగర్ జిల్లా
తిరందాజ్ - కరీంనగర్
న్యూ అశోక - గోదావరిఖని
బాలాజీ - జగిత్యాల
విమల్ - సిరిసిల్ల
వెంకటేశ్వర ఎసి - హుస్నాబాద్
శ్రీనివాస - చొప్పదండి
వెంకటేశ్వర - కమాన్‌పూర్
శ్రీనివాస - పెద్దపల్లి
లక్ష్మి - మెట్‌పల్లి
లక్ష్మి - కోరుట్ల
అన్నపూర్ణ - హుజూరాబాద్
మురళి డీలక్స్- జమ్మికుంట
శ్రీ రాజ రాజేశ్వర- వేములవాడ
మహేశ్వరి- రాయికల్
సారథి పిక్చర్‌ప్యాలేస్- కమలాపూర్
అన్నపూర్ణ - ముల్కనూర్

నిజామాబాద్ జిల్లా
విజయ - నిజామాబాద్
ప్రియా 35ఎంఎం - కామారెడ్డి
వెంకటేశ్వర - బోధన్
మహేశ్వరి - బాన్సువాడ
వెంకటేశ్వర - ఆర్మూర్
వెంకటేశ్వర - పిట్లం
లక్ష్మి - ఎల్లారెడ్డి
వెంకటేశ్వర - దర్పల్లి
కృష్ణ - నందిపేట్
సుదర్శన్ - భీంగల్
పరమేశ్వర - బిచ్‌కుంద

మహబూబ్‌నగర్ జిల్లా
తిరుమల - మహబూబ్‌నగర్
శ్రీనివాస - వనపర్తి
శ్రీనివాస - గద్వాల్
బాబా 70 - నారాయణపేట్
శ్రీనివాస - జడ్చర్ల
రవి - నాగర్‌కర్నూల్
పరమేశ్వరి - కొత్తకోట
హైటెక్ - ఆత్మకూరు
నేషనల్ - కల్వకుర్తి
వెంకటేశ్వర - కొల్లాపూర్
వెంకట్రమణ - మక్తాల్
లక్ష్మి - కొస్గి
శివసాయి - ఐజా
శ్రీసాయిరాం - అచ్చంపేట్

నల్గొండ జిల్లా
వెంకటేశ్వర- మిర్యాలగూడ
2K ప్రొజెక్షన్‌తో ప్రారంభ చిత్రం
కిశోర్- సూర్యాపేట్
వెంకటేశ్వర - కోదాడ
వెంకటేశ్వర - పెబ్బేరు
తారసినిమా - మోత్కూర్
వెంకటేశ్వర - వలిగొండ
వెంకటేశ్వర - పెబ్బేరు
లక్ష్మి - యాదగిరిగుట్ట
వెంకటరమణ - నేరేడుచర్ల
భద్రాద్రి- భువనగిరి
శ్రీనివాస - చౌటుప్పల్
వెంకటేశ్వర - నకిరేకల్
శ్రీనివాస - హుజూర్‌నగర్
మనోజ్ - దేవరకొండ
సుజన - చిట్యాల
లక్ష్మి - మాల్
అచ్చిరెడ్డి - హాలియా
మల్లీశ్వరి - తిరుమలగిరి

ఆదిలాబాద్ జిల్లా
మహేశ్వరి - ఆదిలాబాద్
శ్రీనివాస - మంచిర్యాల
నారాయణ - నిర్మల్
బాలాజీ - బెల్లంపల్లి
వెంకటరమణ - కాగజ్‌నగర్
లక్ష్మి - ఖానాపూర్
తిరుమల-సి.సి.నస్పూర్
మహేశ్వరి - బాన్సువాడ
కమల- భైంసా

మెదక్ జిల్లా
సినీమ్యాక్స్ - మెదక్
సీతారామ - సిద్దిపేట
రుక్మిణి - సంగారెడ్డి
జ్యోతి - సదాశివపేట్
మహేశ్వరి - జహీరాబాద్
సంతోష్ - గజ్వేల్
శ్రీనివాస- దుబ్బాక
వెంకటేశ్వర - జోగిపేట్
సాయి డీలక్స్ - నర్సాపూర్
సాయిరాం - రామాయంపేట్
వెంకటేశ్వర - తూప్రాన్
సువర్ణ - నారాయణఖేడ్
లక్ష్మి - శంకరంపేట
పావని - వెల్దుర్తి

రంగారెడ్డి జిల్లా
సినీమ్యాక్స్ - వికారాబాద్
చంద్ర - తాండూరు
శారద - పరిగి
సాయిబాబా- శంకర్‌పల్లి
వెంకటేశ్వర - చేవెళ్ళ

రాయచూరు జిల్లా
పద్మనాభ - రాయచూర్
కనకదుర్గ - గంగావతి
కొడాలి సంగమేశ్వర-సింధనూర్
శివె - కొప్పల్
సవిత- దేసాయి క్యాంప్
అపర్ణ- మాన్వి
ఆనంద్- దేవదుర్గ్

PRASADS ఎన్.టి.ఆర్. గార్డెన్స్ 10.00, 12.45, 3.30, 4.45, 8.30, 11.00
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్ 10.00, 1.40, 4.15, 7.20, 10.40
INOX ఐనాక్స్ MP MALL - కాచిగూడ 9.30, 12.15, 4.30, 7.30, 10.30
PVR పివిఆర్ - బంజారాహిల్స్ 10.15, 7.45, 11.00PM
PVR పివిఆర్ ఇన్‌ఆర్బిట్‌మాల్-మాదాపూర్ 10.00, 1.05, 4.10, 7.15, 10.20
PVR పివిఆర్ -పంజాగుట్ట 10.05, 1.25, 4.20, 7.55, 10.50
PVR పివిఆర్ Forum Mall - కూకట్‌పల్లి 10.05, 11.05, 1.10, 4.50, 7.55, 10.30, 11.00
BIG CINEMAS బిగ్ సినిమాస్ - అమీర్‌పేట్ 11.30, 1.30, 7.45, 10.45PM
BIG CINEMAS బిగ్ సినిమాస్ - శామీర్‌పేట్ 10.00, 4.15, 7.30, 10.30PM
Cine Planet Multiplex సినీప్లానెట్ - కొంపల్లి 10.30, 1.20, 4.20, 7.20, 10.10
TIVOLI టివోలి - సికింద్రాబాద్ 1.50, 7.50, 10.40 PM
MULTIPLEX విజయలక్ష్మి కాంప్లెక్స్ - ఎల్.బి.నగర్ 11.00, 1.45,4.45, 7.45, 10.45PM
ASIAN GPR MULTIPLEX జిపిఆర్-కూకట్‌పల్లి 10.30, 4.30, 7.20, 10.20PM
Cinepolis సినీపోలిస్-కూకట్‌పల్లి 10.15, 1.50, 4.30, 7.15, 10.45
Cinepolis సినీపోలిస్-మల్కాజ్‌గిరి 9.45, 1.10, 3.55, 7.55, 10.15
ASIAN SHIVA GANGA శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.15, 2.00, 6.00PM
Cinepolis మంత్రామాల్ -అత్తాపూర్ 11.20, 1.20, 4.10, 7.50, 10.00
Cinetown సినీటౌన్ - మియాపూర్ 11.00, 6.00, 9.15PM
ASIAN LAXMIKALA CINEPRIDE లక్ష్మీకళ- మూసాపేట్ 11.30, 2.30, 6.30, 9.30 PM
ASIAN CINE SQUARE సినీ స్క్వేర్ - ఉప్పల్ 10.30, 1.40, 4.20, 7.30, 10.20PM
MIRAJ CINEMAS మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 1.30, 4.30, 7.30, 11.00PM
ASIAN RADHIKA రాధిక- కాప్రా 10.45, 1.40, 7.35, 10.15PM
ASIAN M CUBE - అత్తాపూర్ 10.45, 1.40, 4.20, 7.35, 10.10PM
T తాల్లూరి - ఇసిఐఎల్‌క్రాస్‌రోడ్స్ 11.00, 6.00, 9.15 PM
ASIAN SHAH SHAHENSHAH షా కాంప్లెక్స్ - హెచ్.ఎమ్.టి చింతల్ 2.15PM, 9.15 PM
ASIAN శ్రీదేవి మాల్ - హన్మకొండ
GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
ఎస్2 సినిమాస్ - వరంగల్

మంజు - సికింద్రాబాద్ 11.00, 2.00, 6.00, 9.00
మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.15, 2.15, 6.15, 9.15
శ్రీరాములు - మూసాపేట్ 11.30, 2.30, 6.30, 9.30
శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.15, 2.15, 6.15, 9.15
SVR'S శివశక్తి - కాప్రా 11.00, 2.00, 6.00, 9.00
భుజంగ - జీడిమెట్ల 11.00, 2.00, 6.00, 9.00
గోకుల్ - ఎర్రగడ్డ 11.15, 2.15, 6.15, 9.15
శ్రీలత - ఆర్.సి.పురం 11.15, 2.15, 6.15, 9.15
శ్రీకృష్ణ - ఉప్పల్ 11.15, 2.15, 6.15, 9.15
లక్ష్మి కళామందిర్ -అల్వాల్ 11.30, 2.30, 6.30, 9.30
సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.00, 2.00, 6.00, 9.00
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00, 2.00, 6.00, 9.00
పద్మావతి - కాచిగూడ 11.15, 2.15, 6.15, 9.15
సుష్మ - వనస్థలిపురం 11.15, 2.15, 6.15, 9.15
గెలాక్సీ - టోలిచౌకి 11.00, 2.00, 6.00, 9.00
సాయిరంగ - మియాపూర్ 11.00, 2.00, 6.00, 9.00
BR హైటెక్ - మాదాపూర్ 11.00, 2.00, 6.00, 9.00
భ్రమరాంభ - కూకట్‌పల్లి 11.30, 2.30, 6.30, 9.30
ASIAN స్వప్న 70 - కాటేదాన్ 11.15, 2.15, 9.00PM
సంతోష్ - ఇబ్రహీంపట్నం 11.00, 2.00, 6.00, 9.00
SV సినీపార్క్ - పటాన్‌చెరు 11.00, 2.00, 6.00, 9.00
వెంకటేశ్వర - మేడ్చల్ 11.00, 2.00, 6.00, 9.00
జగదాంబ - ఘట్‌కేసర్ 11.00, 2.00, 6.00, 9.00
గణేష్ - శంషాబాద్ 11.00, 2.00, 6.00, 9.00
వైజయంతి - నాచారం 11.00, 2.00, 6.00, 9.00
కృష్ణ సినిమా - నాగారం 11.00, 2.00, 6.00, 9.00
శివరంజని - ఇస్నాపూర్ 11.00, 2.00, 6.00, 9.00
జ్యోతి - ఐడిఎ బొల్లారం 11.00, 2.00, 6.00, 9.00
కృష్ణ సినిమా - అలియాబాద్ 11.00, 2.00, 6.00, 9.00

రేపటి నుండి
సూపర్- బాలాపూర్
కళ్యాణి మూవీ మ్యాక్స్ - బోయిన్‌పల్లి
విమల్- బాలానగర్
శ్రీదేవి- చిలకలగూడ
అంబ- మెహదీపట్నం

రివాల్వర్‌ను చోరీ చేసింది బాలుడే

- సీసీ కెమెరాల ఆధారంగా గుర్తింపు
- మైనర్ అరెస్టు.. తుపాకీ, బుల్లెట్‌లు స్వాధీనం
- నిర్లక్ష్యంగా వ్యవహరించిన యజమానిపై కూడా కేసు..!
- వివరాలు వెల్లడించిన టాస్క్‌ఫోర్స్ డీసీపీ రాధాకిషన్‌రావు


వివరాలు వెల్లడిస్తున్న టాస్క్‌ఫోర్స్ డీసీపీ రాధాకిషన్‌రావు

సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ/మారేడుపల్లి : డబ్బు చోరీ కోసం చూస్తున్న ఓ మైనర్‌కు తుపాకీ దొరికింది. దాన్ని ఇంట్లో దాచుకున్నాడు. సీసీ కెమెరాల ఆధారంగా టాస్క్‌ఫోర్స్ పోలీసులు బాలుడిని గుర్తించి అదుపులోకి తీసుకుని జువైనల్ హోంకు తరలించారు. టాస్క్‌ఫోర్స్ డీసీపీ రాధాకిషన్‌రావు కథనం ప్రకారం...గత ఏడాది డిసెంబర్ 24న ఓ ప్రైవేటు ఛానెల్‌లో పని చేస్తున్న ప్రతినిధి నూమాన్ ఒమర్ మాసబ్ ట్యాంక్ వద్ద ఓ హోటల్‌లో భోజనం చేసేందుకు లైసెన్స్ తుపాకీని కారు డాష్ బోర్డుపై పెట్టి తాళం వేయకుండానే వెళ్లాడు. తిరిగి వచ్చే సరికి తుపాకీ కనిపించకపోవడంతో సైఫాబాద్ పీఎస్‌లో ఫిర్యాదు చేశాడు. ఈ కేసుపై దర్యాప్తు చేపట్టిన మధ్య మండలం టాస్క్‌ఫోర్స్ పోలీసులు సీసీ కెమెరాల ద్వారా కారు వద్ద ఓ వ్యక్తి తచ్చాడుతున్నాడని గమనించారు. మసాబ్ ట్యాంక్ నుంచి మెహిదీపట్నం సంతోష్‌నగర్ కాలనీ వరకు దాదాపు 8 కిలోమీటర్ల మేర ఉన్న సీసీ కెమెరాలను పరిశీలించారు. చివరకు తుపాకీని దొంగిలించిన మైనర్ ఆచూకీని గుర్తించి బుధవారం అతన్ని అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద నుంచి తుపాకీ, 6 బుల్లెట్‌లను స్వాధీనం చేసుకున్నారు.

విచారణలో తుపాకీని దొంగిలించిన మైనర్ ఆ రోజు తన స్నేహితులతో కలిసి బైక్ మీద నెక్లెస్ రోడ్డుకు వెళ్లాడు. ఆ తర్వాత తిరిగి వస్తుండగా మసాబ్ ట్యాంక్ వద్ద బైక్‌లో పెట్రోల్ అయిపోయింది. పెట్రోల్ పోయించుకునేందుకు మైనర్ డబ్బు కోసం రోడ్డుపై పార్క్ చేసి ఉన్న కార్లను గమనిస్తున్నాడు. అదే సమయంలో నూమాన్ ఒమర్ కారు లాక్ చేయకుండా ఉన్న విషయాన్ని గమనించి డోర్ తెరిచి డబ్బులు ఉండే పర్సు కోసం వెదుకుతుండగా డాష్ బోర్డు మీద తోలుచర్మంతో తయారు చేసిన ప్యాకెట్ కనపడింది. దాన్ని తీసుకుని బయటికి వచ్చి చూడగా తుపాకీ ఉండడంతో దాన్ని ఇంట్లో దాచుకున్నాడు. ఆ మరుసటి రోజు స్నేహితులకు తుపాకీని చూపించి విషయాన్ని చెప్పాడు. ఇలా మైనర్ డబ్బులు ఉన్న పర్సుకోసం పోయి తుపాకీని దొంగిలించడంతో పోలీసులకు దొరికిపోయాడు. నిర్లక్ష్యంగా తుపాకీని కారులో పెట్టిన నూమాన్ ఒమర్‌పై కూడా చట్టపరంగా చర్యలు తీసుకునేందుకు న్యాయనిపుణుల సలహాను తీసుకుంటున్నట్లు డీసీపీ తెలిపారు. లైసెన్స్ తుపాకులను నిర్లక్ష్యంగా ఉంచడం కూడా చట్టపరంగా నేరమేనని పోలీసులు వివరించారు. ఈ కేసును తుదుపరి విచారణ కోసం సైఫాబాద్ పీఎస్‌కు అప్పగించారు. ఈ సమావేశంలో ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు, ఎస్‌ఐలు తిమ్మప్ప, వినోద్‌కుమార్, బి. కాంతరెడ్డి, సిబ్బంది ఉన్నారు.

ఆర్టీసీ డ్రైవర్, కండక్టర్‌పై దాడి.. టికెట్ డబ్బులతో పరార్


సీసీ కెమెరాల ఆధారంగా ముగ్గురు నిందితులు అరెస్టు


వివరాలను వెల్లడిస్తున్న అబిడ్స్ ఏసీపీ భిక్షంరెడ్డి

అబిడ్స్, నమస్తే తెలంగాణ : ఆర్టీసీ డ్రైవర్, కండక్టర్‌పై దాడి చేసి టికెట్ డబ్బులను లాక్కొని పరారైన ముగ్గురిని అబిడ్స్ పోలీసులు అరెస్ట్ చేశారు. బుధవారం పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏసీపీ భిక్షంరెడ్డి, ఇన్‌స్పెక్టర్ గంగారాం, అదనపు ఇన్‌స్పెక్టర్ మోహన్‌రావులతో కలిసి వివరాలను వెల్లడించారు. వేములవాడ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు గత నెల 28న తెల్లవారుజామున ఎంజీబీఎస్ నుంచి బయలుదేరి బషీర్‌బాగ్‌లోని నిజాం పీజీ న్యాయ కళాశాల మీదుగా వెళ్తున్నది. అదే సమయంలో వర్నా కారులో మద్యం సేవించి ప్రయాణిస్తున్న ముగ్గురు వ్యక్తులు బస్సును ఆపి మాపైకి బస్సును తీసుకువస్తావా అంటూ డ్రైవర్ రత్నాకర్‌రెడ్డిను చితకబాదారు. అలాగే కండక్టర్ జి.రవీందర్‌ను కొట్టి అతని వద్ద ఉన్న టికెట్‌ల డబ్బులు రూ.9,496లు లాక్కుని పరారయ్యారు. ఆర్టీసీ అధికారుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు. సీసీ ఫుటేజ్‌లను పరిశీలించగా జూబ్లీహిల్స్ రోడ్డు నెంబర్.36లో కారు నెంబర్ (ఏపీ26 పీ 9359)ను గుర్తించారు. కారు యజమాని మహ్మద్ ఇలియాస్‌ను అదుపులోకి తీసుకోగా .. కారును రాంకోఠికి చెందిన మహ్మద్ సర్ఫరాజుద్దీన్ ఖాన్, మల్లెపల్లికి చెందిన మహ్మద్ ముక్తదర్, సర్దార్‌బాగ్‌కు చెందిన షబ్బర్ హుస్సేన్‌లు తీసుకుపోయినట్లు తెలిపాడు. వెంటనే పోలీసులు ఈ ముగ్గురిని అరెస్ట్ చేశారు. వారి నుంచి టికెట్‌ల నగదు రూ.9496ను స్వాధీనం చేసుకున్నారు. నిందితులను పట్టుకునేందుకు దాదాపు 200 సీసీ కెమెరాల ఫుటేజ్‌లను పరిశీలించినట్లు ఏసీపీ తెలిపారు.

ట్రిపుల్ ఐటీ సీటు పేరుతో రూ.24లక్షల టోకరా

బాధితుడి ఫిర్యాదు... నిందితుడు అరెస్టు


నిందితుడు అలీఖాన్

బంజారాహిల్స్, (నమస్తే తెలంగాణ): వీఐపీలతో దిగిన ఫొటోలు.. మీడియాలో పనిచేస్తున్నానంటూ బిల్డప్.. ఎవరినైనా కన్విన్స్ చేయగల తెలివితేటలు... వీటినే పెట్టుబడిగా పెట్టి ట్రిపుల్ ఐటీలో సీటు ఇప్పిస్తానంటూ నమ్మించి రూ.24లక్షలు వసూలు చేసి మోసం చేసిన వ్యక్తిని బంజారాహిల్స్ పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసుల కథనం ప్రకారం..ఫిలింనగర్ రోడ్ నెం .82లోని ఆదిత్యా హిల్‌టాప్ అపార్ట్‌మెంట్స్‌లో నివాసం ఉంటున్న గోలి సత్యనారాయణమూర్తి కుమారుడు ధీరజ్ ట్రిపుల్ ఐటీలో సీటు కోసం ప్రయత్నిస్తున్నాడు. ఈ క్రమంలో ఎల్లారెడ్డిగూడ సమీపంలో నివాసం ఉంటున్న అలీఖాన్(40) పరిచయం అయ్యాడు. ఇతనిది వరంగల్ జిల్లా ములుగు ప్రాంతం. ఓ ఆన్‌లైన్ మీడియా చానెల్‌ను నడిపించిన అలీఖాన్ నష్టాలు రావడంతో దాన్ని మూసేశాడు. అప్పటినుంచి ఓ ప్రముఖ చానెల్‌లో పనిచేస్తున్నట్లు నమ్మిస్తూ .. తనకు పలువురు వీఐపీలతో పరిచయం ఉందని చెప్పాడు. ఈ క్రమంలో తన కొడుకు ధీరజ్‌కు ట్రిపుల్ ఐటీ సీటు ఇప్పించాలని తండ్రి సత్యనారాయణ మూర్తి అలీఖాన్‌ను కోరాడు. దీంతో రూ. 24లక్షలను తీసుకున్నాడు. అయితే నెలలు గడిచినా సీటు ఇప్పించడం లేదు. రూ. 4లక్షలు తిరిగి ఇచ్చి మిగిలిన డబ్బులు ఇవ్వకపోవడంతో బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. బుధవారం నిందితుడు అలీఖాన్‌ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

ఆర్టీసీ బస్సు ఢీకొని పాదచారుడు మృతి



సుల్తాన్‌బజార్ : నడుచుకుంటూ వెళ్తున్న పాదచారుడిని ఆర్టీసీ బస్సు ఢీ కొట్టడంతో తీవ్రగాయాలై అతను అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ సంఘటన బుధవారం రాత్రి అఫ్జల్‌గంజ్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్సై నాగరాజు కథనం ప్రకారం.. ఉప్పల్ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు కాచిగూడ నుంచి చాదర్‌ఘట్ వైపు వెళ్తున్నది. ఇదే సమయంలో చాదర్‌ఘాట్ సిగ్నల్ వద్ద రోడ్డు దాటుతున్న ఓ వ్యక్తిని (40) బస్సు ఢీ కొట్టడంతో అతనికి తీవ్రగాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు విచారణ జరుపగా మృతుడు మూసానగర్‌కు చెందిన రషీద్ అని తెలిసింది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించారు. బస్సుడ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు.

రైలునుంచి జారిపడి యువకుడు మృతి



తెలుగుయూనివర్సిటీ : గుర్తు తెలియని యువకుడు రైలు నుంచి జారి పడి మృతి చెందాడు. ఈ సంఘటన నాంపల్లి రైల్వే పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. రైల్వే పోలీసుల కథనం ప్రకారం... చందానగర్-లింగపల్లి రైల్వే స్టేషన్ల మధ్య బుధవారం ఉదయం గుర్తు తెలియని యువకుడు(25) రైలులోంచి జారిపడి తీవ్రగాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు మృతదేహన్ని ఉస్మానియా మార్చురీకి తరలించారు. మృతుడి ఒంటిపై బ్లూకలర్ షర్టు, తెలుపు రంగు బనియన్, బ్లాక్ రంగు జీన్‌ప్యాంట్ ధరించి ఉన్నాడని, షర్టు కాలర్‌పై ఎం. విష్ణు, బారన్‌గూడ టైలర్ అనే అక్షరాలతో కూడిన స్టిక్కర్ ఉందని పోలీసులు తెలిపారు.

మద్యం సేవించి పట్టుబడిన 30 మందిపై కేసులు

9 మందికి జైలు, జరిమానా

హైదర్‌నగర్ : లైసెన్సులు లేకపోవడంతోపాటు మద్యం తాగి వాహనాలు నడిపిన 30 మందిపై కేసులు నమోదు చేసినట్లు కూకట్‌పల్లి ట్రాఫిక్ సీఐ సత్తయ్య తెలిపారు. వీరిలో 9 మందికి మియాపూర్ న్యాయస్థానం కనిష్టం గా ఒక రోజు, గరిష్టంగా 5 రోజుల జైలు శిక్ష , అలాగే రూ. 38 వేల జరిమానా విధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. మద్యం సేవించి వాహనాలు నడిపి పట్టుబడితే జైలు శిక్ష తప్పదని హెచ్చరించారు. వాహనంతోపాటు విధిగా లైసెన్సు , సంబంధిత ధృవీకరణ పత్రాలను అందుబాటులో ఉంచుకోవాలని పేర్కొన్నారు.

నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి ప్లాట్లు ఆక్రమణ

నలుగురు వ్యక్తులపై కేసు నమోదు

ఘట్‌కేసర్ : నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి.. ప్లాట్లను ఆక్రమించిన వ్యక్తులపై ఘట్‌కేసర్ పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం... సికింద్రాబాద్ సీతాఫల్ మండికి చెందిన కేఎన్‌డీ ప్రసాదరావు తన తండ్రి కె.వెంకట వీర రాఘవరావు ఘట్‌కేసర్ గోకుల్‌నగర్‌లో ప్లాట్ల నెంబర్లు 65,66,79,80, 69 బై 1 లో 800 గజాల స్థలాన్ని కొనుగోలు చేసి కుటుంబ సభ్యుల పేరిట జీపీఏ చేశాడు. రాఘవరావు 2011లో చనిపోయాడు. ఇదే అదనుగా భావించిన ఎ.సత్తయ్య, టి. గోపాల్‌రెడ్డి, ఆర్. యాదగిరి, జి. శంకర్‌లు కలిసి చనిపోయిన వ్యక్తి తమకు జీపీఏ ఇచ్చాడని నకిలీ డాక్యుమెంట్లు సృష్టించారు. ఇటీవల కేఎన్‌డీ ప్రసాద్ ఆన్‌లైన్ ద్వారా ఈసీలు వెరిఫికేషన్ చేయగా తమ పేర్లకు బదులుగా చనిపోయిన తండ్రియే గోపాల్‌రెడ్డి తదితరులకు ఇటీవల జీపీఏ ఇచ్చినట్లు రికార్డులో ఉన్నది. దీంతో బాధితుడు తమ ఆస్తి విషయంలో నకిలీ డాక్యుమెంట్లు సృష్టించిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని నిందితులు సత్తయ్య, శంకర్‌తో పాటు మరో ఇద్దరిపై ఛీటింగ్ కేసు నమోదు చేశారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

‘వ్యవసాయమంటే’ సీఎంకు అమితమైన ప్రేమ

మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి

బేగంబజార్: సీఎం కేసీఆర్‌కు వ్యవసాయ శాఖ ఇష్టమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం బషీర్‌బాగ్‌లోని వ్యవసాయ శాఖ కమి షనర్ కార్యాలయ ఆవరణలో తెలంగాణ అగ్రి డాక్టర్స్ అసోసియేషన్ 2018 డైరీ, క్యాలెండర్, సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన టీజీఓ చైర్మన్, ఎమ్మెల్యే వి. శ్రీనివాస్‌గౌడ్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు, షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్, అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు రాములుతో కలిసి 2018 డైరీ,క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే బడ్జెట్‌లో వ్యవసాయ శాఖకు ప్రత్యేక బడ్జెట్ ప్రవేశపెట్టే విధంగా సీఎం కేసీఆర్‌తో చర్చించేందుకు కృషి చేస్తానన్నారు. టీజీవో చైర్మన్, ఎమ్మెల్యే వి. శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో అత్యధికంగా నిర్లక్ష్యానికి గురైన శాఖ వ్యవసాయ శాఖ అన్నారు. అన్ని అర్హతలు ఉన్న అధికారులకు పదోన్నతులలో, రిక్రూట్‌మెంట్లలో, ఉమ్మడి పాలనతో తీవ్ర అన్యాయం జరిగిందన్నారు.త్వరలోనే శాఖలోని అధికారులకు ఏఈవోలకు పదోన్నతులు లబించడమే కాకుండా ప్రత్యేక వాహనాలను అందించి రైతు వద్దకే అధికారి పాలన వ్యవస్థను తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తుం దన్నారు. సంఘం గౌరవ చైర్మన్ అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు మాట్లాడుతూ వ్యవసాయ శాఖలోని ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం అసోసియేషన్ పక్షాన నిరంతరం కృషి చేస్తామన్నారు. అనంతరం కవి, గాయకుడు గోరెటి వెంకన్న పాడిన పాటలకు సభాప్రాంగణంతో కరతాల ధ్వనులతో మారుమోగింది. షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్, మార్క్‌ఫెడ్ అధ్యక్షులు బాపురెడ్డి, వ్యవసాయ శాఖ ఏడీలు విజయకుమార్, నారీమణి, జెడీ బాలు, ఎలక్ట్రిసిటి ఎంప్లాయీస్ అసోసియేషన్ అధ్యక్షులు రమేష్, అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కె. రాములు, అధ్యక్షుడు జయంత్ ఘోష్, ప్రధాన కార్యదర్శి తిరుపతి, అసోసియేషన్ అధ్యక్షులు నిర్మల, కోశాధికారి మధుమోహన్ పాల్గొన్నారు.



డైరీ, క్యాలండర్‌ను ఆవిష్కరిసున్న మంత్రి పోచారం, ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్

సృజన జాతీయ నృత్యోత్సవాలు ప్రారంభం



తెలుగుయూనివర్సిటీ: పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో బుధవారం సాయంత్రం మూడు రోజుల పాటు కొనసాగే సృజన జాతీయ నృత్యో త్సవాలను శాసనమండలి చైర్మన్ స్వామిగౌడ్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మణ్, టీటీడీపీ నేత రమణ తదితరులు పాల్గొన్నారు. సృజన సాహిత్య, సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో జరుగుతున్న నృత్యోత్సవాలలో పి. రమ్యతేజ కూచిపూడి, మేఘన బృదం మట్కి, పవన్‌కుమార్ బృందం పేరిణి, సంధ్య పవన్ లాస్యం, క్రిష్ణమూర్తి యక్షగాణం, ప్రగతి బృందం గుమర్ అంశాలకు తమదైన శైలిలో నర్తించి నాట్యప్రియులను సమ్మోహనపరిచారు.



బంజారాహిల్స్, నమస్తే తెలంగాణ: తెలంగాణలో చిన్న సినిమాలకు ప్రోత్సాహం కల్పించేందుకు కావాల్సిన అన్ని చర్యలను తీసుకుం టున్నట్లు సీఎం కేసీఆర్ హామీ ఇచ్చారని తెలంగాణ ఫిలించాంబర్ అధ్యక్షుడు ప్రతాని రామకృష్ణగౌడ్ తెలిపారు. బుధవారం సీఎం కేసీఆర్‌ను కలిసిన ప్రతాని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి చిన్న సినిమాలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరారు.



నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో జరుగుతున్న నుమాయిష్‌లో సెట్విన్ స్టాల్‌ను ప్రారంభిస్తున్న మంత్రి పద్మారావు, సంస్థ చైర్మన్ మీర్ ఇనాయత్‌అలీబాక్రీ, మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ సయిద్‌అక్కర్ హుసేన్

హాకర్స్ సమస్యలు సీఎం దృష్టికి తీసుకెళ్తా



హాకర్స్‌కు గుర్తింపుకార్డులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే లక్ష్మణ్

చిక్కడపల్లి: న్యూస్ పేపర్స్ హాకర్స్‌ను కార్మికులుగా గుర్తించి ప్రభుత్వ పథకాలను వర్తింప చేయాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు,ఎమ్మెల్యే డాక్టర్ లక్ష్మణ్ అన్నారు. బుధవారం త్యాగరాయగాన సభలో చిక్కడపల్లి న్యూస్ పేపర్స్ హాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ లక్ష్మణ్ హాజరై మాట్లాడారు. సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి కార్మికులుగా గుర్తించి సంక్షేమ పథకాలు అమలు అయ్యేవిధంగా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ లేబర్ కమిషనర్ శ్రీనివాస్, మినిమం వెజెస్ బోర్డ్ మెంబర్ కృష్ణమూర్తి, బీజేపీ రాష్ట్ర నాయకులు గోపాల్,రేమేష్‌రాం, డివిజన్ అధ్యక్షుడు సాయిచంద్, హాకర్స్ అధ్యక్షుడు లక్ష్మణ్, నాయకులు పాండు, మల్లేశం, నాగరాజు, శ్రీధర్ పాల్గొన్నారు.



బడికెళ్ళాల్సిన ఓ చిన్నారి.....దుస్తుల మూటతో నడుచుకుంటూ వస్తూ అలసిపోయి రహదారి ఫుట్‌పాత్ పై ఇలా కొంతసేపు నిద్రలోకి జారుకుంది. గడ్డిఅన్నారం డివిజన్‌లోని తూర్పుజోనల్ కమిషనర్ కార్యాలయ రహదారిలో కన్పించిందీ దృశ్యం. –చంపాపేట



సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ: రాష్ట్ర పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు గోపిరెడ్డి, సైబరాబాద్, రాచకొండ పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు భద్రారెడ్డి, కృష్ణారెడ్డిలు బుధవారం రాచకొండ, సైబరాబాద్ పోలీసు కమిషనర్‌లు మహేష్‌భగవత్, సందీప్‌శాండిల్యలను కలిశారు. కానిస్టేబుల్‌ల పదోన్నతుల ప్రక్రియను వేగవంతం చేయాలని సీపీని కోరారు.



గ్రహ గమనాలు

గొల్లపెల్లి సంతోష్ కుమార్ శర్మ

మేషం : ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది. ఉదర లేదా ఛాతి సం బంధ సమస్యలు ఉండే అవకాశముంది. మీ కుటుంబసభ్యుల లేదా బంధువుల ఆరోగ్యం కూడా మీ ఆందోళనకు కారణమవుతుంది. నీరు, ఆహారం విషయంలోజాగ్రత్త అవసరం. మీ శత్రువుల విషయంలో కూడా జాగ్రత్త అవసరం.

వృషభం : ఆర్థికంగా చాలా అనుకూలంచే దినం. రావలసిన బకాయిలు రావటమే కాకుండా మీరు తీర్చవలసిన బాకీలు కూడా తీర్చగలుగుతారు. అనుకోని డబ్బు కానీ, చేపట్టిన పనిలో విజయం కానీ వరిస్తుంది. ఉద్యోగ విషయంలో శుభవార్త వింటారు. మిత్రులతో కలిసి విహారయాత్రకు వెళ్తారు.

మిథునం: చేపట్టిన పనులు వాయిదా పడటం కానీ, అనుకోని అడ్డంకులు రావటం కానీ జరగవచ్చు. ఇది తాత్కాలికమే కాబట్టి పట్టువదలక ప్రయత్నించండి. విజయం మీ స్వంత మవుతుంది. పని ఒత్తిడి కారణంగా అనారో గ్యానికి, మానసిక ఒత్తిడికి గురయ్యే అవకాశముంటుంది.

కర్కాటకం : దూరప్రదేశం నుంచి ఒకశుభవార్తవింటారు. మీరు చేసిన పనికి మంచి గుర్తింపు లభిస్తుంది. పైఅధికారుల నుంచి ప్రశంసలు అందుకుంటారు. బంధువులనుకలుసుకుంటారు. ఏ నిర్ణయమైనా ఆలోచించి తీసుకోవడం మంచిది

సింహం : ఆరోగ్యంవిషయంలో శ్రద్ధ అవసరం. నేత్ర సంబంధమైన సమస్యలుకానీ, ఎలర్జీబారిన కానీపడే అవకాశముంటుంది మానసికంగా ఏదో తెలియని ఒత్తిడిని ఫీల్‌అవు తారు. కుటుంబ సభ్యుల కోసం డబ్బు ఖర్చు చేస్తారు.

కన్య : ఆనందంగా, లాభదాయకంగాఉంటుంది. అనుకోని మిత్రులనుకలవటం, వారితో రోజును ఆనందంగా గడపటం చేస్తారు. అలాగే మీకుటుంబసభ్యులనుకలుసుకుంటారు. ఆర్థికంగా లాభిస్తుంది. పెట్టుబడుల నుంచి అనుకోని లాభంవస్తుంది.

తుల: వృత్తి పరంగా అనుకూలంగా ఉంటుంది. మీ కోరిక నెరవేరటం, లక్ష్యానికి చేరువవటం జరుగుతుంది. వాయిదా పడుతున్న పనులుపూర్తవుతాయి. ఉద్యోగ విషయంలో విదేశీయా నానికి సంబంధించిశుభవార్తవింటారు. మీప్రతిభకు గుర్తింపు లభిస్తుంది. మానసికంగా ఉత్సాహంగా ఉంటారు.

వృశ్చికం: ప్రయాణంచేసే అవకాశం ఉంటుంది. ఆరోగ్య విషయంలో జాగ్రత్తఅవసరం. ఉదర, ఛాతిసంబంధ రోగాల వలన ఇబ్బందిపడే అవకాశముంటుంది. నిద్రలేమి కారణంగా రోజంతా ఏదో తెలియని అసౌకర్యంగాఉంటుంది. మిత్రులతో కలిసి ఆధ్యాత్మిక క్షేత్ర దర్శనంచేసే అవకాశముంటుంది.

ధనుస్సు: మీసహోద్యోగులతో, పైఅధికారులతో కొంత సామరస్య పూర్వకంగాప్రవర్తించటం మంచిది. అనుకోని ఆవేశం కారణంగా వారితో గొడవ జరిగే అవకాశముంటుంది. ప్రయాణంలో అనవస రమైన చిక్కుల్లోఇరుక్కునే అవకాశముంటుంది. బంధువులతో మాట కారణంగా సమస్య వచ్చే అవకాశముంటుంది. తగిన విశ్రాంతి తీసుకో వటం మంచిది.

మకరం: వైవాహిక జీవితంలో అనుకూల మార్పులు చోటు చేసుకుంటాయి. జీవిత భాగస్వామితో ఉన్న సమస్యలు తొలగిపోతాయి. ఉద్యోగంలోఉన్నతికాని, అనుకూల మార్పు కాని చోటు చేసుకుంటుంది. వ్యాపార వ్యవహారాల్లో అనుకూల ఫలితాలు ఏర్పడతాయి. చర్చలకు అనుకూల దినం.

కుంభం : వృత్తివిషయంలో అనుకూల మార్పులు చోటు చేసుకుంటాయి. పదోన్నతి కొరకు లేదా నూతన ఉద్యోగం కొరకు ప్రయత్నిస్తున్న వారికి అనుకూల ఫలితాలుఉంటాయి. ఆర్థికస్థితి మెరుగ వుతుంది. చేపట్టిన పనులు పూర్తిచేస్తారు. వ్యాపార లావాదేవీలకు అంత అనుకూలం కాదు.

మీనం: ఆర్థికంగా కొంతసామాన్యంగాఉంటుంది. మీ ఆలోచనలు, సృజనాత్మతకతకు గుర్తిపులభిస్తుంది. మీసంతానంకు సంబంధించి ముఖ్యమైన పనులు పూర్తి చేయగలుగుతారు. మీ జీవిత భాగ స్వామికి వృత్తిలో ప్రమోషను లేదా అనుకూల మార్పు చోటు చేసుకుంటుంది. ఇతరులతో వ్యవహరించేప్పుడు జాగ్రత్త అవసరం.

సలహాలు సూచనల కోసం.. onlinejyotish.comని చూడండి

వెంగళ్‌రావునగర్‌లో స్వచ్ఛ సర్వేక్షణ్‌పై ప్రచారం

- ముగ్గులు వేసి ప్రచారం కల్పిస్తున్న జీహెచ్‌ఎంసీ సిబ్బంది

షేక్‌పేట, జనవరి 3 : ప్రభుత్వ లక్ష్యాన్ని ప్రజలందరు నెరవేర్చేందుకు నడుంబిగించాలని మున్సిపల్ శాఖ పరిసరాల పరిశుభ్రతపై ప్రచారం మొదలు పెట్టింది. గత నాలుగు రోజుల నుండి వెంగళ్‌రావునగన్ డివిజన్‌లోని తెలంగాణ జెన్‌కో కార్యాలయం, జీటీఎస్ కాలనీలతో పాటు ఆయా ప్రాంతాల్లో ప్రహరీ గోడలకు స్వచ్ఛ సర్వేక్షణ్‌పై అవగాహన కల్పించేందుకు గోడలపై స్లోగన్లు రాశారు. నూతన సంవత్సరంలో హైదరాబాద్ మహా నగరాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో చర్యలు చేపడుతూ నగర ప్రజలకు స్వచ్ఛతపై అవగాహన సమావేశాలు నిర్వహిస్తున్నారు. స్వచ్ఛతలో భాగంగా మున్సిపల్ కమిషనర్ ఆదేశాల మేరకు గోడలపై 'మనం మారుదాం, మన నగరాన్ని మారుద్దామని', బహిరంగా మల మూత్ర విసర్జన, సామాజిక నేరం అటూ గోడలపై స్లోగన్లు రాశారు. ఈ క్రమంలో మూత్ర విసర్జన చేసే ప్రాంతాల్లో రంగురంగుల ముగ్గులు వేస్తున్నారు. మరో పక్క నగర పారుశుధ్య శాఖ అధికారులు ప్రధాన చౌరస్తాల వద్ద పాదాచారులు బహిరంగంగా మూత్ర విసర్జిన చేయకుండా ' సీటీ లారి' తో పారుశుధ్య కార్మికులను ఏర్పాటు చేశారు. దేశంలోని హైదరాబాద్ మహానగరం యొక్క ప్రాముఖ్యతను పరిసరాల పరిశుభ్రతో తెలంగాణ రాష్ట్ర గొప్పతన్నాన్ని నిరుపించేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని మున్సిపల్ శాఖ విజ్ఞప్తి చేస్తుంది.

స్వచ్ఛతకై 10 సూత్రాలు ..

1. రోడ్డు మీద ఉమ్మివేయను, 2. నేను బహిరంగంగా మూత్ర విసర్జన చేయను. 3. మాంసం కొని దానిని టిఫిన్ బాక్సులో తీసుకెళ్లాను, ప్లాస్టిక్ బ్యాగ్ వాడను.4. కూరగాయలను కేవలం జూట్ బ్యాగులో లేదా క్లాత్ బ్యాగులోనే తీసుకొస్తాను, 5.పాన్ ఉమ్మిని బహిరంగ ప్రదేశంలో వేయను.6. సిగరేట్ ముక్కను బహిరంగ ప్రదేశంలో వేయను. 7.ఇంట్లో చెత్తను తడి, పొడిగా తప్పని సరిగా వేరుచేస్తాను. 8.తడి చెత్తతో ఎరువు తయారు చేస్తాను, చెత్తను బహిరంగ ప్రదేశంలో, నానాల్లో వేయను. 9. ఇల్లు నిర్మాణ వర్థాలను బహిరంగ ప్రదేశాల్లో వేయను. 11.నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడానికి కంకణ బద్దుడనై ఉంటాను.





జీటీఎస్‌కాలనీలో స్వచ్ఛ సర్వేక్షణపై అవగాహన కల్పించేందుకు గోడలపై రాసిన పరిశుభ్రత సూక్తులు

తడి పొడి చెత్తను వేరు చేయండి



ప్రజలు తడి పొడి చెత్తను వేరుచేసి పర్యావణాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి. చెత్తను చెత్త డబ్బాల్లో కాని, చెత్త తరలించే ఆటో ట్రాలీలో మాత్రమే వేయాలి. పరిసరాల పరిశుభ్రతపై అన్ని డివిజన్లతో పాటు కాలనీల్లో కూడా అవగాహన సమావేశాలు కల్పిస్తున్నాం. ఈ క్రమంలో కమిషనర్ ఆదేశాల మేరకు ఆయా ప్రాంతాల్లో గోడలపై పరిశుభ్రత సూచనలు చేస్తున్నాం.

–డీఎంసీ ఏ. రమేష్

స్వచ్ఛత అవగాహన కల్పిస్తున్నాం



స్వచ్ఛతపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాం, డివిజన్‌లోని పలు కాలనీ వెల్ఫేర్ కమిటీల ద్వారా కాలనీ ప్రజలకు స్వచ్ఛతపై అవగాహన సమావేశాలు నిర్వహిస్తూ ప్రతిజ్ఞలు చేయిస్తున్నాం. ఈ క్రమంలో డివిజన్‌లోని మున్సిపల్ యంత్రాంగం గోడలపై బహిరంగంగా మల విసర్జన, పరిసరాల పరిశుభ్రతపై గోడలపై రాతలు రాయడం మాకెంతో సంతోషంగా ఉంది.

– కిలారి మనోహర్, కార్పొరేటర్

దూర విద్య అడ్మిషన్లకు దరఖాస్తులు ఆహ్వానం

హిమాయత్‌నగర్,జనవరి3: ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో దూర విద్యలో డిగ్రీ, పీజీ కోర్సులలో చేరేందుకు అర్హులైన వారిని దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సింధూ డిగ్రీ కళాశాల స్టడీ సెంటర్ కో–ఆర్డినేట ర్ జె.వెంకటచలపతి బుధవారం ఒక ప్రకటలో తెలిపారు. ఎస్‌ఎస్‌సీ, ఇంటర్‌పాస్, ఫెయిలైన వారు డిగ్రీలో బీఏ,బీకాం, బీఎస్‌సీ,బీబీఏ కోర్సుల్లో చేరవచ్చని,డిగ్రీ పాసైన వారు పీజీలోని ఎంఏ,ఎంకాం,ఎంఎస్సీ,ఎంబీఏ, బీఎల్‌ఐఎస్‌సీ,ఎంఎల్‌ఐఎస్‌సీ వంటి కోర్సులో చేరేందుకు అడ్మిషన్లు తీసుకుంటున్నామని తెలిపారు. వివరాలకు 9908860079 నెంబర్‌ను సంప్రదించాలని కోరారు.

నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణకు హాజరు కావాలని లైబ్రరీ యూనియన్ అధ్యక్షుడు దేవేందర్, బుధవారం శాసన మండలి చైర్మన్ స్వామిగౌడ్‌కు పుష్పగుచ్ఛం ఇచ్చి ఆహ్వానం పలికారు. –ఖైరతాబాద్.



ప్రొ. సుజాతను దూషించిన వారిపై చర్యలు తీసుకోవాలి

ఖైరతాబాద్, జనవరి 3 : శాతవాహన యూనివర్సిటీ ప్రొఫెసర్ సూరేపల్లి సుజాతపై సామాజిక మాద్యంలో అసత్యపు ఆరోపణలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని మాజీ చీఫ్ సెక్రటరీ కాకి మాధవరావు, దళిత స్త్రీశక్తి కన్వీనర్ ఝాన్సీ, ఆఫీసర్స్ ఫోరం ప్రతినిధి సిద్దోజిలు డిమాండ్ చేశారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఇటీవల యూనివర్సిటీలో మనుధర్మశాస్త్రం పుస్తకాలను కొందరు విద్యార్థులు దగ్ధం చేయడం వెనుక ప్రొఫెసర్ సుజాత హస్తం ఉందని ఆరోపిస్తూ సోషల్ మీడియాలో కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు.

అగ్నిమాపక శాఖ ఫైర్‌మెన్‌కు సేవా పథకం

ఖైరతాబాద్, జనవరి 3 : అగ్నిమాపక శాఖలో అత్యవసర సమయాల్లో ప్రజల ప్రాణ రక్షణకు తన ప్రాణాలను పణ్ణంగా పెట్టి ఎందరినో అగ్నిప్రమాదాల నుంచి రక్షించే విధులు నిర్వహిస్తున్న సోమాజిగూడకు చెందిన పి. రాజుకు ప్రభుత్వం సేవా పతకం ప్రకటించింది. 1993 బ్యాచ్‌కు చెందిన రాజు సనత్‌నగర్‌లోని అగ్నిమాపక శాఖ కార్యాలయంలో ఫైర్‌మెన్‌గా పనిచేస్తున్నారు. సేవా పతకం రావటం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.



పి. రాజు ఫైర్‌మెన్

రోడ్ల నాణ్యతను పరిశీలించిన కార్పొరేటర్



రోడ్డు పనుల నాణ్యతను పరిశీలిస్తున్న సంజయ్, అధికారి సౌందర్య

ఎర్రగడ్డ, జనవరి 3(నమస్తే తెలంగాణ): యూసుఫ్‌గూడ డివిజన్‌లోని కమలాపురి కాలనీ, గ్రీన్ బావర్చి, అక్బర్ ఫామ్ తదితర ప్రాంతాల్లో రూ.18 లక్షలతో బీటీ రోడ్డు నిర్మాణం పనులు జరుగుతున్నాయి. బల్దియా అధికారి సౌందర్య, కార్పొరేటర్ సంజయ్‌గౌడ్, టీఆర్‌ఎస్ నేతలు బుధవారం పరిశీలించారు. పనులు త్వరగా పూర్తయ్యేలా చూడాలని అధికారికి సంజయ్ సూచించారు. డివిజన్‌లో మరిన్ని బీటీ, సీసీ రోడ్లకు గాను అంచనా వ్యయాలను తయారు చేశారని.. వెంటనే నిధులు మంజూరయ్యేలా చేయాలని పేర్కొన్నారు. డివిజన్ అధ్యక్షుడు బస్వరాజ్, వార్డుకమిటీ, ఏరియా సభ సభ్యులు, పార్టీ నేతలు పాల్గొన్నారు.

వర్గీకరణకు కేంద్రాన్ని ఒప్పించాల్సిన బాధ్యత బీజేపీదే

బంజారాహిల్స్,జనవరి 3(నమస్తే తెలంగాణ): ఎస్సీ వర్గీకరణ అంశంలో కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపేందుకు యత్నిస్తున్న తెలంగాణ సీఎం కేసీఆర్‌కు అపాయింట్‌మెంట్ ఇప్పించాల్సిన బాధ్యత రాష్ట్ర బీజేపీ నాయకులదే అని తెలంగాణ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఇటుక రాజు మాదిగ, యువసేన రాష్ట్ర అధ్యక్షుడు నల్లశివ మాదిగ అన్నారు.వర్గీకరణ అంశంలో తగు చర్యలు తీసుకునేలా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు డా.లక్ష్మణ్‌కు తెలంగాణ ఎమ్మార్పీఎస్ నేతలు బుధవారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఇటుకరాజు మాట్లాడుతూ..వర్గీకరణ కోసం ఇప్పటికే తెలంగాణ శాసనసభలో తీర్మాణం చేసి కేంద్రానికి పంపించారని,వర్గీకరణకు కట్టుబడి ఉన్నామని సీఎం కేసీఆర్ పలు మార్లు చెప్పిన విషయాన్ని కేంద్రం దృష్టికి తీసుకువెళ్లాలని కోరారు. దీనికి డా.లక్ష్మణ్ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ గడ్డ యాదయ్య, పెబ్బ జీవమాదిగ, ఉష ,కొమ్మల రాజు, ఇటుక గోపీ,జాన్సన్ తదితరులు పాల్గొన్నారు.



సనత్‌నగర్ డివిజన్ సుభాష్‌నగర్‌కు చెందిన సీనియర్ టీఆర్‌ఎస్ నాయకుడు శ్రీనివాస్ మృతి పార్టీకి తీరని లోటని మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ పేర్కొన్నారు. ఇటీవల మృతి చెందిన శ్రీనివాస్ దశదిన కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరై శ్రీనివాస్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. టీఆర్‌ఎస్ నాయకులు కోలన్ బాల్‌రెడ్డి, లక్ష్మీనారాయణ, జీహెచ్‌ఎంసీ వార్డు కమిటీ సభ్యులు పురుమాని మల్లారెడ్డి, మహ్మద్ షమీ పాల్గొన్నారు.

– అమీర్‌పేట్, నమస్తే తెలంగాణ



ఖైరతాబాద్ డివిజన్‌లోని బాలపురబస్తీలో బుధవారం జరిగిన సావిత్రిబాయి పూలే జయంతి వేడుకల్లో కార్పొరేటర్ పి. విజయా రెడ్డి స్థానిక మహిళా సంఘం నాయకులతో కలిసి పాల్గొని సావిత్రిబాయి పూలే చిత్రపటానికి నివాళులర్పించారు. –ఖైరతాబాద్



యూసుఫ్‌గూడలోని ఫెమికేర్ దవాఖాన ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన ఉచిత వైద్యశిబిరానికి మంచి స్పందన లభించింది. మొత్తం 342 మంది వైద్య పరీక్షలు చేయించుకోగా పలువురికి మందులను ఉచితంగా అందజేశారు. – ఎర్రగడ్డ

'నమస్తే' పాత్రికేయుడికి అరుణ్‌సాగర్ అవార్డు



గోల్నాక:తెలంగాణ మీడియా అందించే ప్రతిష్ఠాత్మక అరుణ్‌సాగర్ ఉత్తమ జర్నలిస్ట్ –2017 అవార్డును అంబర్‌పేట నియోజకవర్గ 'నమస్తే తెలంగాణ' పాత్రికేయుడు వర్కాల కిష్టయ్య కైవసం చేసుకున్నారు. 'మహానగరంలో మరణమూ.. నేరమేనా' అనే మానవీయ కథనానికి ప్రింట్ మీడియా విభాగంలో ప్రథమ బహుమతి లభించింది. తెలుగు విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో జరిగిన ఈ కార్యక్రమంలో మంత్రులు టి.హరీశ్‌రావు, తుమ్మల నాగేశ్వర్‌రావు నుంచి కిష్టయ్య అవార్డు అందుకున్నారు. ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్, మీడియా అకాడమీ చైర్మన్ అల్లంనారాయణ, 'నమస్తేతెలంగాణ' 'ఆంధ్రజ్యోతి', ఎడిటర్లు కట్టా శేఖర్‌రెడ్డి, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

'గాంధీ'లో ఆస్ట్రేలియా నర్సులకు శిక్షణ



ఆస్ట్రేలియా నర్సులతో దవాఖాన నర్సింగ్ సూపరింటెండెంట్ మంగమ్మ తదితరులు

గాంధీ దవాఖాన:మనదేశ వైద్యరంగంలో అమలు చేస్తున్న నూతన వైద్య పద్ధతులను అభ్యసించేందుకు ఆస్ట్రేలియా నర్సుల బృందం ఆరు నెలల పాటు సికింద్రాబాద్ గాంధీ దవాఖానలో స్టూడెంట్ ఎక్స్‌ఛేంజ్ ప్రోగ్రాం కింద శిక్షణ పొందనున్నారు. బుధవారం వైద్యశాలకు చేరుకున్న 19మంది నర్సులు ఈ మేరకు జాయినింగ్ రిపోర్టులను సూపరింటెండెంట్ డాక్టర్ శ్రావణ్‌కుమార్‌కు అందజేశారు. దీంతో డాక్టర్ శ్రావణ్‌కుమార్ వారికి ఎక్కడెక్కడా పోస్టింగ్ ఇవ్వాలో నర్సింగ్ సూపరింటెండెంట్ మంగమ్మను ఆదేశించారు. కాగా నేటి నుంచి ఆస్ట్రేలియా నర్సులు ఇక్కడి పద్ధతులను శస్త్ర చికిత్సలు నిర్వహించే తీరుతో పాటు రోగులకు అందిస్తున్న సేవలపై పూర్తి అధ్యయనం చేయనున్నారు.

తెలంగాణ సర్కార్ పేదల పక్షపాతి

అడ్డగుట్టలో ఇంటింటికీ తిరిగి కల్యాణలక్ష్మి చెక్కులను అందజేసిన మంత్రి పద్మారావు



చెక్కును అందజేస్తున్న మంత్రి పద్మారావు

అడ్డగుట్ట, జనవరి 3: ప్రజా సమస్యల పరిష్కారానికి టీఆర్ఎస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నదని రాష్ట్ర అబ్కారీ శాఖ మంత్రి టి. పద్మారావు అన్నారు. బుధవారం ఆయన అడ్డగుట్ట డివిజన్ పరిధిలో మంజూరైన 13 కల్యాణలక్ష్మి చెక్కులను, 1 బీమా చెక్కును లబ్ధిదారుల ఇంటింటికి తిరుగుతూ వారికి మంత్రి తానే స్వయంగా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... సీఎం కేసీఆర్ పేదోడి కష్టాలు, బాధలు తెలిసిన వ్యక్తి అని ఆయన అన్నారు. అందువలన తెలంగాణ ప్రభుత్వం తరుపున ప్రతి పేదవాడి ఇంట్లో జరిగే పెళ్లికి ప్రభుత్వ కానుకగా రూ. 75 వేలు అందించడం జరుగుతున్నదని ఆయన పేర్కొన్నారు. లబ్ధిదారులు ఎక్కడికి తిరగకుండా తామే స్వయంగా ఇంటింటికి తిరుగుతూ వారికి చెక్కుల రూపంలో డబ్బులను అందజేస్తూ గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా కొత్త విధానానికి శ్రీకారం చుట్టిన ఘనత టీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతున్నదని ఆయన అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలకు, పాలనకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని, ఇకపై కూడా ప్రజా సౌలభ్యం దృష్ట్యా మరిన్ని పథకాలను, పనులను చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం కార్యాచరణను రూపొందిస్తున్నదని ఆయన చెప్పుకొచ్చారు. అంతేకాకుండా చెక్కుల పంపిణీలో భాగంగా మంత్రి ఇంటింటికీ తిరుగుతూ ప్రజలను సమస్యలు, ప్రభుత్వ పనితీరును ఈ సందర్భంగా అడిగి తెలుసుకున్నారు. బుద్ధనగర్‌లో లోప్రెషర్ సమస్య ఉందని స్థానికులు మంత్రికి విన్నవించడంతో వెంటనే స్పందించిన మంత్రి పద్మారావు ఫోన్ ద్వారా జలమండలి ఏఈ రహణతో మాట్లాడి తక్షణమే సదరు సమస్యను పరిష్కరించాలని, అవసరమైతే నూతన పైపులైన్‌ల కోసం నిధులు కావాలన్న తాను మంజూరు చేయడానికి సిద్ధంగా ఉన్నానని మంత్రి హామీ ఇచ్చారు. ఆయా ప్రాంతాల సమస్యలపై ఎప్పటికప్పుడు సంబంధిత అధికారులతో, కార్పొరేటర్లతో సమీక్షా సమావేశాన్ని నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. దశలవారీగా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని, ఇప్పటికే డివిజన్‌లోని ప్రాంతాలవారీగా అభివృద్ధి పనులను చేపట్టామని, రానున్నకాలంలో మరిన్ని పనులకు శ్రీకారం చుడుతామని ఆయన పేర్కొన్నారు. ఆరు నెలల క్రితం రోడ్డు ప్రమాదంలో చనిపోయిన టీఆర్ఎస్ కార్యకర్త నాగరాజు కుటుంబానికి రూ.2 లక్షల బీమా చెక్కును ఆయన భార్య పద్మకు మంత్రి ఈ సందర్భంగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మారేడుపల్లి మండల తహసీల్దార్ సుగుణ, సిటీ లైబ్రరీ డైరెక్టర్ లింగాని శ్రీనివాస్, టీఆర్ఎస్ నాయకులు పాలకూర శ్రీనివాస్ గౌడ్, కైరంకొండ యాదగిరి, గణేష్, పెండెం మనోహర్, సత్తయ్య గౌడ్, హంసరాజు, నక్కమధు, పొన్నాల రాజు, ప్రవీణ్, చందర్, బాబు, వసంత, సునీత పాల్గొన్నారు.

అధికారులతో కలిసి డివిజన్‌లో కార్పొరేటర్ పర్యటన



షాబాద్‌గూడలో అధికారులతో కలసి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకుంటున్న కార్పొరేటర్ హేమ

సీతాపల్‌మండి, జనవరి3: సీతాఫల్‌మండి డివిజన్‌ను అన్ని రంగాల్లో ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు తమ వంతు కృషి చేస్తున్నామని డివిజన్ కార్పొరేటర్ హేమ అన్నారు. బుధవారం సీతాఫల్‌మండి డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో జీహెచ్‌ఎంసీ డీఈ పరమేష్, ఏఈ లౌక్య, జలమండలి శ్రీనివాస్‌నగర్ సెక్షన్ మేనేజర్ కృష్ణ, అధికారులతో కలసి పర్యటించారు. అక్కడి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ముందుగా షాబాద్‌గూడ, శ్రీనివాసనగర్, మోహన్‌రెడ్డినగర్, మహ్మద్‌గూడ తదితర ప్రాంతాల్లో అధికారులలో కలసి పాదయాత్ర చేపట్టారు. స్థానికులు పలు సమస్యలను వారి దృష్టికి తీసుకుపోయారు తాగు నీరు సరిపడా రావడం లేదని, పలు ప్రాంతాల్లో డ్రైనేజీ సమస్యలు తలెత్తుతున్నాయని అన్నారు. తమ దృష్టికి వచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరిస్తామన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా తన దృష్టికి తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో నాయకులు కరాటే.రాజు, గౌస్, జాకీర్, లంబు.కుమార్, శైలేందర్, రవీందర్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి నాయకుడు సాంబశివగౌడ్‌కు ఓయూ డాక్టరేట్



ఉస్మానియా యూనివర్సిటీ, జనవరి 3: విద్యార్థి నాయకుడు దేశగాని సాంబశివగౌడ్‌కు ఉస్మానియా యూనివర్సిటీ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విభాగంలో డాక్టరేట్ ప్రదానం చేశారు. ప్రొఫెసర్ భూపతిరావు సహకారంతో, డాక్టర్ బాలబ్రహ్మాచారి, డాక్టర్ శ్రీధర్‌రాజు సంయుక్త పర్యవేక్షణలో 'ఎంపవర్‌మెంట్ ఆఫ్ బ్యాక్‌వర్డ్ క్లాసెస్ – ఎ స్టడీ ఆఫ్ 73 కాన్‌స్టిట్యూషనల్ ఎమెండ్‌మెంట్ యాక్ట్ ఇన్ నల్గొండ డిస్ట్రిక్ట్' అనే అంశంపై పరిశోధన పూర్తి చేసి సమర్పించిన పరిశోధనా గ్రంథాన్ని పరిశీలించిన ఓయూ ఎగ్జామినేషన్ బ్రాంచి అధికారులు ఆయనకు పీహెచ్‌డీని అవార్డు చేస్తున్నట్లు ఒక ప్రకటన విడుదల చేశారు. ఐసీఎస్ఎస్ఆర్, ఐపీఈ సంయుక్త డాక్టోరల్ ఫెలోషిప్ అందుకున్న సాంబశివ వెనుకబడిన కులాల సాధికారతపై రూపొందించిన పరిశోధనా పత్రాలు అనేక జాతీయ, అంతర్జాతీయ జర్నల్స్‌లో ప్రచురితమయ్యాయి. తెలంగాణ ఉద్యమంలో ఓయూజేఏసీ నాయకుడిగా క్రియాశీలపాత్ర పోషించడంతో పాటు, అనేక సార్లు అరెస్టు అయ్యారు. బీసీల సాధికారత కోసం ప్రత్యక్షంగా అనేక ఉద్యమాలలో పాల్గొంటూ, బీసీలకు రాజకీయ రిజర్వేషన్ల సాధన కోసం బీసీ ఉద్యమ వేదికను స్థాపించారు.

'టీజీవీఎస్ 11వ వార్షికోత్సవ సభను జయప్రదం చేయండి'



వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న టీజీవీఎస్ నాయకులు

ఉస్మానియా యూనివర్సిటీ, జనవరి 3: తెలంగాణ గిరిజన విద్యార్థి సంఘం (టీజీవీఎస్) 11వ వార్షికోత్సవ సభను జయప్రదం చేయాలని టీజీవీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ ఎల్. నెహ్రూనాయక్ పిలుపునిచ్చారు. వార్షికోత్సవ సభకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ఆవరణలో బుధవారం ఆవిష్కరించారు. అనంతరం నెహ్రూనాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలో లంబాడీలను జరుగుతున్న దాడులను అరికట్టాలని విజ్ఞప్తి చేశారు. గిరిజనులకు తక్షణమే పది శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని, తండాలను గ్రామ పంచాయితీలుగా ప్రకటించాలని కోరారు. మైదాన ప్రాంతాల్లో ఉన్న లంబాడా తండాలకు ఏజెన్సీ హోదా కల్పించాలని అన్నారు. టీజీవీఎస్ ఏర్పడి 11 సంవత్సరాలు పూర్తైన సందర్భంగా బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్‌లో ఈ నెల 5న ఉదయం పదిగంటలకు సభను నిర్వహించనున్నట్లు తెలిపారు. సభకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి ఈటెల రాజేందర్, గిరిజన సంక్షేమశాఖ మంత్రి అజ్మీరా చందూలాల్, ఎంపీ సీతారాం నాయక్, ఎమ్మెల్సీ రాములు నాయక్, ఎమ్మెల్యే శంకర్‌నాయక్, రేఖానాయక్, గిరిజన ఉద్యోగ, ప్రజాసంఘాల నాయకులు హాజరవుతారని వివరించారు. తెలంగాణ ఉద్యమంలో తండాలను ఏకతాటిపైకి తీసుకురావడంలో టీజీవీఎస్ క్రియాశీల పాత్ర పోషించిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ చంద్రునాయక్, బాలునాయక్, టీజీవీఎస్ నాయకులు మధునాయక్, డాక్టర్ రవినాయక్, సురేశ్‌నాయక్, రవీందర్‌నాయక్, శ్రీనునాయక్, శంకర్‌నాయక్, రాజు, జగన్, లక్ష్మణ్, చరణ్, రాకేశ్, శివాజీ, మల్చూర్ నాయక్ పాల్గొన్నారు.



సికింద్రాబాద్, సీతాఫల్‌మండి: చిలకలగూడ మధురానగర్‌లో మారుతి సేవా సమితి ఆధ్వర్యంలో అయ్యప్ప పడిపూజను కన్నుల పండువగా జరిపారు. ఈ కార్యక్రమంలో మధురానగర్ కాలనీ రెసిడెట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు గుర్రం పవన్‌కుమార్ గౌడ్, చిలకలగూడ ఇన్‌స్పెక్టర్ కవేటి శ్రీనివాసులు, కార్పొరేటర్ హేమ, మహేశ్, జగదీష్, బాబారావు తదితరులు పాల్గొన్నారు.

ఉగాది కీర్తి పురస్కారాలకు దరఖాస్తులు ఆహ్వానం



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న సంస్థ నిర్వాహకులు

తార్నాక, జనవరి3: ఫెడరేషన్ ఆఫ్ ఎన్ఆర్ఐ కల్చరల్ అసోసియేషన్, కౌలాలంపూర్, మలేసియా ఎఫ్ఎన్‌సీఏ అంతర్జాతీయ శాఖ ఆధ్వర్యంలో ఉగాది కీర్తి పురస్కారాలకు ఆహ్వానిస్తున్నట్లు సంస్థ వ్యవస్థాపక అంతర్జాతీయ అధ్యక్షులు డా.మిరియాల జానకీరామ వరప్రసాద్ తెలిపారు. బుధవారం తార్నాక సంస్థ బ్రాంచ్ కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. శాఖా ఆధ్వర్యంలో ఉగాది పండుగను పురస్కరించుకొని ప్రవాస, నివాస ఉభయ తెలుగు రాష్ట్రాలలో ఉన్న ప్రతిభావంతులకు కీర్తిరత్న పురస్కార అవార్డులను ఇవ్వనున్నట్లు తెలిపారు. ప్రాంతీయ భేదం లేకుండా వివిధ రంగాలైన సామాజిక, వైద్య, విద్య, రాజకీయ, సాహిత్య, సంస్కృతిక, క్రీడా, శాస్త్రసాంకేతిక రంగాల్లో విశేష కృషి చేసిన అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు పూర్తి వివరాలతో కూడిన బయోడేటాతో పాటు ఫోటోను జత చేసి మార్చి 10లగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ అవార్డులను 'మార్చి 25న జెంటింగ్ ఇలాండ్స్ మలేసియా'లో ఇవ్వనున్నట్లు తెలిపారు. అధిక వివరాలకు 9100673074, 9666910480 నంబర్లను సంప్రదించాలని కోరారు. ఈ సమావేశంలో సంస్థ ఉపాధ్యక్షులు డా.సంఘిశెట్టి సత్యనారాయణ, డా.నర్సింహాగౌడ్, ఈ.గాలయ్య, డి.ఆనందం, ఆర్కె నేత, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ స్తంభాల ఏర్పాటుపై కార్పొరేటర్ పర్యటన



స్థానికులతో చర్చిస్తున్న కార్పొరేటర్ సరస్వతి

తార్నాక, జనవరి3: తార్నాక డివిజన్ పరిధిలోని మాణికేశ్వర్‌నగర్ ప్రాంతంలో విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయాలని స్థానికులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు బుధవారం స్థానిక కార్పొరేటర్ ఆలకుంట సరస్వతి పర్యటించారు. ఏఈ మధుసుధన్‌తో కలిసి స్థానికంగా ఇబ్బందులను పర్యవేక్షించారు. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు ఎక్కడెక్కడా విద్యుత్ స్తంభాలు అవసరమనే దానిపై చర్చించారు. గుర్తించిన ప్రాంతాల్లో వెంటనే విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేసి స్థానికుల ఇబ్బందులను అధిగమిచేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు ఆలకుంట హరి, ఓర్సు శేఖర్, ప్రశాంత్, స్థానికులు పాల్గొన్నారు.

గంగపుత్ర సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



వారాసిగూడలో గంగపుత్ర స్థానిక సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న సంఘం సభ్యులు

సీతాఫల్‌మండి, జనవరి3: వారాసిగూడ గంగపుత్ర స్థానిక సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన 2018 క్యాలెండర్‌ను సంఘం సభ్యులు బుధవారం సాయంత్రం ఆవిష్కరించారు. వారాసిగూడ సొసైటీ కార్యాలయంలో జరిగిన క్యాలెండర్ ఆవిష్కరణలో పలువురు సంఘ సభ్యులు పాల్గొన్నారు. కార్యక్రమంలో సంఘ సభ్యులు కర్మకొండ సత్యనారాయణ, కూర శంకర్, పాక మూర్తి, పూస ఈశ్వర్, కృష్ణమూర్తి, బాలయ్య, నరహరి, బలరాం, కంటె హరి, రాజు తదితరులు పాల్గొన్నారు.

కంటోన్మెంట్

ntnews.com nthyd.com

ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్‌కు అభినందనల వెల్లువ



ఎర్రోళ్ల శ్రీనివాస్‌కు పుష్పగుచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలుపుతున్న టీఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ఇటుక రాజు మాదిగ, బోయిన్‌పల్లి మార్కెట్ యార్డు డైరెక్టర్ శర్విన్, టీఎమ్మార్పీఎస్ నాయకులు

మారేడ్‌పల్లి, జనవరి 3: తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌గా నియమితులైన ఎర్రోళ్ల శ్రీనివాస్‌కు పలువురు టీఆర్ఎస్ నాయకులు అభినందనలు తెలిపారు. బుధవారం టిఎంఆర్పిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ఇటుక రాజు మాదిగ, బోయిన్‌పల్లి మార్కెట్ యార్డు డైరెక్టర్ శర్విన్‌లు చైర్మన్‌గా నియమితులైన ఎర్రోళ్ల శ్రీనివాస్‌కు పూలగుచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా కంటోన్మెంట్ టీఆర్ఎస్వీ మాజీ ఇన్‌చార్జి పెంటా శ్రీహరి, నాయకులు బి. మహేష్, సురేష్, రాజేష్, రమేష్ ఎర్రోళ్ల శ్రీనివాస్‌కు పూలగుచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.



ఎర్రోళ్ల శ్రీనివాస్‌ను శాలువాతో సత్కరిస్తున్న కంటోన్మెంట్ టీఆర్ఎస్వీ మాజీ ఇన్‌చార్జి పెంటా శ్రీహరి, నాయకులు

పేద విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేత



విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేస్తున్న బోర్డు సభ్యుడు లోక్‌నాథ్ తదితరులు

బొల్లారం, జనవరి 3: బొల్లారం అంబేద్కర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పెన్షన్‌పుర బస్తీలో పదో తరగతి చదువుచున్న పేద విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక బోర్డు సభ్యుడు లోక్‌నాథ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువులో ముందంజలో ఉండి లక్ష్యాన్ని చేధించాలని ఆయన అన్నారు. భావితరానికి బాటగా నిలిచి తల్లితండ్రులకు, సమాజానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. బోర్డు సభ్యుడు పెద్ద మొత్తంలో గ్రంథాలయానికి నిధులు కేటాయించి గ్రంథాలయ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. అనంతరం అసోసియేషన్ సభ్యులు బోర్డు సభ్యుడిని పూల మాలతో సత్కరించి కేకు కటింగ్ చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రెసిడెంట్ ఉదయ్ కిరణ్, జనరల్ సెక్రెటరీ ఉమేష్ రావు, డాక్టర్ శంకర్ రావు, అంబేద్కర్ శ్రీనివాస్, రామ్‌దాస్, సుందర్‌రావు, చిన్నా, అశోక్, సాయి, కుమార్, నాని, శ్యామ్, అనిల్, ఎచ్ఎన్, మనోజ్, విజయ్‌కుమార్, రవి తదితరులు పాల్గొన్నారు.

బోర్‌వెల్ పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే



బోర్‌వెల్ పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సాయన్న తదితరులు

బొల్లారం, జనవరి 3: నీటి ఎద్దడని నివారించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే సాయన్న తెలిపారు. తిరుమలగిరిలోని బస్తీ, కాలనీల్లో నీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని కంటోన్మెంట్ ఎమ్మెల్యే జి. సాయన్న అన్నారు. బుధవారం తిరుమలగిరి డైరీ ఫామ్ విలేజి ఎస్పీ కాలనీలో పవర్‌బోర్‌వెల్ పనులను 4 లక్షల 50 వేల రూపాయల వ్యయంతో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నీటి సమస్య పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని ఆయన తెలిపారు. నీటి ఎద్దడి సమస్య నివారణకు వివిధ నిధులతో పవర్‌బోర్ వెల్‌ను ఏర్పాటు చేయిస్తామన్నారు. స్థానిక సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అన్నారు. బస్తీలో బోర్, వాటర్ పైపులైన్‌ను ఏర్పాటు చేసి ప్రజలకు ఇబ్బందులేకుండా సమస్యల పరిష్కారానికి శాయశక్తులా పనిచేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ వార్డు 7 అధ్యక్షుడు కేబి శంకర్‌రావు, బోయిన్‌పల్లి మార్కెట్ డైరెక్టర్ ఆర్ వినీత, రుక్మయ్య, బస్తీ వాసులు పాల్గొన్నారు.

డ్రైనేజీ సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు



సంజీవయ్యనగర్ వీకర్ సెక్షన్ కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న బోర్డు ఉపాధ్యక్షుడు జె. రామకృష్ణ

మారేడ్‌పల్లి, జనవరి 3: సంజీవయ్య వీకర్ సెక్షన్ కాలనీలో డ్రైనేజీ సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని కంటోన్మెంట్ బోర్డు ఉపాధ్యక్షుడు జె. రామకృష్ణ తెలిపారు. బుధవారం ఐదో వార్డు సంజీవయ్య వీకర్ సెక్షన్ కాలనీలో రూ.2 లక్షల వ్యయంతో ఏర్పాటు చేయనున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా బోర్డు ఉపాధ్యక్షుడు జె. రామకృష్ణ మాట్లాడుతూ.. బస్తీ, కాలనీల్లో డ్రైనేజీ సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇటీవల బస్తీ వాసులు స్థానికంగా డ్రైనేజీ సమస్య ఉందని తమ దృష్టికి తీసుకురావడం జరిగిందని వెంటనే బోర్డు నిధులను మంజూరు చేసి పనులను ప్రారంభించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా వార్డు పరిధిలో లక్షల రూపాయల నిధులను వెచ్చించి సీసీ, బీటీ రోడ్లు, పార్కుల అభివృద్ధి, కమ్యూనిటీహాల్స్ ఏర్పాటు, తాగునీరు, డ్రైనేజీ పైప్ లైన్‌ను ఏర్పాటు చేసినట్లు ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు రాజయ్య, భూమయ్య, అనిల్, భాస్కర్, గురు తదితరులు పాల్గొన్నారు.

ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టిన వ్యక్తిపై దాడి

ముగ్గురు నిందితులు రిమాండ్



వివరాలు వెల్లడిస్తున్న నార్త్‌జోన్ డీసీపీ బి. సుమతి

మారేడ్‌పల్లి, జనవరి 3: ద్విచక్రవాహనాన్ని ఢీ కొట్టడడంతో.. ఓ వ్యక్తి పై దాడి చేసిన ముగ్గురు నిందితులను చిలకలగూడ పోలీసులు అరెస్టు చేసిన రిమాండ్‌కు తరలించారు. బుధవారం నార్త్ జోన్ డీసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వివరాలను గోపాలపురం ఏసీపీ శ్రీనివాసరావుతో కలిసి డీసీపీ బి. సుమతి వివరాలను వెల్లడించారు. సీతాఫల్‌మండి ప్రాంతానికి చెందిన జి. నరేష్ (28) ప్రైవేటు ఉద్యోగి. 2017 ఫిబ్రవరి 19వ తేదీన విధులు ముగించుకొని ఇంటికి వెళ్లే క్రమంలో నరేష్ చిలకలగూడ పెట్రోల్ బంక్‌లో వాహనంలో పెట్రోల్ పోయించుకొని.. వాహనంపై వెళ్తుండగా, స్థానికంగా ఉన్న లక్ష్మీ పాన్ షాప్ వద్దకు రాగానే నామాలగుండు ప్రాంతానికి చెందిన జి.వినయ్‌గౌడ్ (23), దిచక్రవాహనాన్ని ఢీ కొట్టారు. తన వాహనానికి జరిగిన నష్టానికి వెయ్యి రూపాయాలు చెల్లించాలని నరేష్‌ను వినయ్‌గౌడ్ డిమాండ్ చేశారు. వెంటనే నరేష్ క్షమాపణ కోరినప్పటికీ వినయ్‌గౌడ్ వినకుండా తన సోదరుడు జి.విక్రాంత్‌గౌడ్(24)కు ఫోన్‌చేసి తర్వగా రమ్మని చెప్పగా.. వారాసిగూడ ప్రాంతానికి చెందిన ఎ.వినయ్ కుమార్ (25)తో కలిసి సంఘటనా స్థలానికి చేరుకొని నరేష్‌ను చితకబాదారు. తీవ్ర గాయాలపాలైన నరేష్ చికిత్స నిమిత్తం దవాఖానాకు తరలించారు. దవాఖాన నుంచి కోలుకొని వచ్చిన నరేష్ చిలకలగూడ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. 100 కు సమాచారం అందించిన వ్యక్తి ఫోన్ నెంబర్ ఆధారంగా వివరాలు సేకరించి సమీపంలోని సీసీ కెమెరాల ఆధారంగా పలువురు అనుమానితులను అదుపులోకి తీసుకొని పోలీసులు విచారణ చేపట్టారు. సాంకేతిక ఆధారాల సహాయంతో చివరకు నింధితులను గుర్తించిన పోలీసులు దాడికి పాల్పడ్డ వినయ్ గౌడ్, విక్రాంత్‌గౌడ్, ఎ.వినయ్‌కుమార్‌లను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

ప్రత్యేక పూజలు

మారేడ్‌పల్లి, జనవరి : మహేంద్రాహిల్స్‌లోని రాజరాజేశ్వరి ఆలయంలో బుధవారం అయ్యప్ప స్వామి మహపడి పూజ జరిగింది. కంటోన్మెంట్ బోర్డు ఉపాధ్యక్షుడు జె. రామకృష్ణ అయప్ప స్వామి మహపడి పూజలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.



విద్యుత్ సరఫరా నిలిచిపోతే ఫిర్యాదు చేయాల్సిన నంబర్లు

మీ ప్రాంతంలో ఏమైనా విద్యుత్ సమస్యలున్నాయా.? తరచూ విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందా..? ఫ్యూజ్‌ల సమస్యలేమైనా ఉన్నాయా..? ఏ విధమైన సమస్యలున్నా.. ఈ కింద పేర్కొన్న ఫ్యూజ్ ఆఫ్ కాల్(ఎఫ్ఓసీ) ఫోన్ నెంబర్లకు కాల్ చేసి సమాచారం ఇవ్వండి. విద్యుత్ సిబ్బంది సకాలంలో మీ సమస్యను పరిష్కరిస్తారని బోయిన్‌పల్లి సెంట్రల్ బ్రేక్ డౌన్ ఏడీఈ నాగేశ్వర్‌రావు తెలియజేస్తున్నారు.

బోయిన్‌పల్లి ఎఫ్ఓసీ:040-23433464
ప్రాంతాలు: న్యూ బోయిన్‌పల్లి, మనోవికాస్‌నగర్, అంజయ్యనగర్, చిన్న తోకట్ట, బాపూజీనగర్,పాత బోయిన్‌పల్లి, హస్మత్‌పేట, దుబాయి గేట్, ఇందిరానగర్, స్వర్ణధామనగర్‌కాలనీ

ఫిరోజ్‌గూడ ఎఫ్ఓసీ:040-23433329
ప్రాంతాలు: ఫిరోజ్‌గూడ, గౌతమ్‌నగర్, తాడ్‌బండ్, సంచారపూరికాలనీ

బాలానగర్ ఎఫ్ఓసీ: 040-23433015
ఎస్‌బీపీఈఈ ఇండస్ట్రియల్ ప్రాంతాలు, శోభన కాలనీ,బాలానగర్ చేపల మార్కెట్, ఏబీఈఈ బాలానగర్, సీఈఈ బాలానగర్, పైపులైన్ రోడ్

ఐడీపీఎల్ ఎఫ్ఓసీ:040-23433075
ప్రాంతాలు: బీబీఆర్ ప్రధాన రోడ్డు, వినాయక్ నగర్, నవజీవన్‌నగర్, ప్రశాంత్‌నగర్, ఐడీపీ బాలానగర్, టీఈఈ బాలానగర్

ఆర్ఆర్‌నగర్ ఎఫ్ఓసీ:040-23431332
ప్రాంతాలు: గాంధీనగర్, ఏబీ కాలనీ, దిల్‌కుష్ నగర్, రంగారెడ్డి నగర్, ఐడీపీ కూకట్‌పల్లి, చింతల్

ఆర్‌పీ నిలయం ఎఫ్ఓసీ:040-23433551
పాత అల్వాల్, వెంకటపురం, జనప్రియ అపార్ట్‌మెంట్స్, యాదమ్మనగర్, డౌటన్‌బజార్, లయోలా కాలేజీ

బొల్లారం ఎఫ్ఓసీ:040-23433553
రిసాలాబజార్, సదర్‌బజార్, మచ్చబొల్లారం, సూర్యనగర్, ఎరుకుల బస్తీ, పాదర్ బాలయ్యనగర్, హకీంపేట ఏయిర్‌పోర్టు

లాల్‌బజార్ ఎఫ్ఓసీ-040-23433557
తిరుమలగిరి, లాల్‌బజార్, ఆర్టీసీ కాలనీ, భూదేవినగర్, ఏఓసీ సెంటర్, మిలటరీ దవాఖాన, ఏడబ్ల్యూహెచ్ఓ, గ్రీన్ ఫీల్డ్స్ కాలనీ, సుభాష్‌నగర్, కనాజీగూడ, గన్‌రాక్ పంప్‌హౌజ్, ఎసీఈఈ, పీ అండ్ టీ కాలనీ.

– కంటోన్మెంట్, నమస్తే తెలంగాణ

పుట్‌పాత్ ఆక్రమణలు తొలగిస్తేనే..

ట్రాఫిక్ ఇబ్బందులు తొలుగుతాయి

అమీర్‌పేట్ కార్పొరేటర్ ఎన్.శేషుకుమారి

అమీర్‌పేట్, జనవరి 3 (నమస్తే తెలంగాణ) : ఎక్కడికక్కడ ఆటోల తిష్ఠతో బేగంపేట్ రైల్వేస్టేషన్‌కు చేరుకునే ప్రయాణీకులకు చుక్కలు కనిపిస్తున్నాయి. చివరి నిమిషంలో స్టేషన్‌కు చేరుకుని రైలును అందుకుందామనుకునే ప్రయాణీకులకు కంట్రీక్లబ్ నుంచి మొదలు స్టేషన్ ప్రాంగణం వరకు ఆటోల తిష్ఠ ప్రయాణికులకు రైలు అందుకోవడంలో అడుగడుగునా ఆటంకాలు సృష్టిస్తున్నాయి. ఇక్కడి అవాంతరాల వల్ల ప్రతి రోజూ కనీసం ఒకరిద్దరైనా.. చివరి క్షణాల్లో రైళ్ళను చేరుకోలేని పరిస్థితి నెలకొందనే వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. క్రమపద్ధతి లేని ఆటోల తిష్ఠ వల్ల ఇక్కడ ఏర్పడుతున్న ఇబ్బందులను అమీర్‌పేట్ కార్పొరేటర్ ఎన్.శేషుకుమారి జీహెచ్‌ఎంసీ అధికారులతో కలిసి పరిశీలించారు. బేగంపేట్ ఫ్లైవర్ కింద కంట్రీక్లబ్ వరకు ఉన్న పుట్‌పాత్‌ను పూర్తిగా తోపుడు బండ్లు ఆక్రమించుకున్నందు వల్ల ఇక్కడ.. స్టేషన్‌లో ప్రయాణీల కోసం వస్తున్న ఆటోలు రోడ్డుపైనే పార్కింగ్ చేయాల్సిన పరిస్థితి నెలకొంది. దీంతో ఈ స్టేషన్ జంక్షన్‌లో నిత్యం ట్రాఫిక్ ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. దీని ఫలితంగా పలువురు ప్రయాణికులు స్టేషన్‌లోకి చేరుకునేందుకు ఆటంకాలు ఏర్పడుతుండడం వల్ల చివరి నిమిషాల్లో రైళ్ళను అందుకోలేకపోతున్న వారి సంఖ్య రానురాను పెరుగుతోంది.


బేగంపేట్ ఫ్లైవర్ కింద ఫుట్‌పాత్‌ను పరిశీలిస్తున్న కార్పొరేటర్ శేషుకుమారి

పుట్‌పాత్‌ను తీర్చిదిద్దితే.. పార్కింగ్‌కు స్థలం..

బేగంపేట్ ఫ్లైవర్ కింద విశాలమైన పుట్‌పాత్ ఉందని, దీనిని తోపుడు బండ్ల వారు పూర్తిగా ఆక్రమించుకోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని కార్పొరేటర్ శేషుకుమారి పేర్కొన్నారు. ఈ పుట్‌పాత్‌ను తగ్గించి వెనక్కు జరిపితే తోపుడు బండ్ల వ్యాపారులను పరిరక్షించడంతో పాటు ఆటో కూడా క్రమపద్ధతిగా పార్కింగ్ చేసుకునే వీలు కలుగుతుందని చెప్పారు. సమస్యను పరిష్కరించేందుకు జీహెచ్‌ఎంసీ టౌన్ ప్లానింగ్ అధికారి అజీజ్, ఏఈ మోహన్‌లు పుట్‌పాత్ పరిసరాలను పరిశీలించడం జరిగిందని, త్వరలోనే ఇందుకు సంబంధించి నిర్మాణ పనులను ప్రారంభించడం జరుగుతుందని చెప్పారు. ఈ పర్యటనలో కార్పొరేటర్ వెంట టీఆర్ఎస్ నాయకులు గుడిగె సత్యనారాయణ యాదవ్, నమ్మ నరేందర్‌రెడ్డి, శ్రీలక్ష్మి, గుడిగె శ్రీనివాస్ యాదవ్, కూతురు నర్సింహ పాల్గొన్నారు.

ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

బేగంపేట జనవరి 3: డివిజన్ స్థాయిలో ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కారించాలని వివిధ శాఖల అధికారులకు రాంగోపాల్‌పేట కార్పొరేటర్ అరుణగౌడ్ సూచించారు. బుధవారం రాంగోపాల్‌పేట డివిజన్ నల్లగుట్ట ప్రాంతంలో జీహెచ్‌ఎంసీ, జలమండలి, విద్యుత్ తదితర శాఖల అధికారులతో కలిసి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ క్రమంలో బస్తీ ప్రజలు పలు సమస్యలను అధికారులకు విన్నవించారు. నల్లగుట్టలో బస్తీ వాసులు సూచించిన సమస్యలను తక్షణమే పరిష్కరించాలని అధికారులను కోరారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ అరుణగౌడ్ మాట్లాడుతూ.. నల్లగుట్టలో నెలకొని ఉన్న గుంతలను వెంటనే పూడ్చాలని అన్నారు. నీటి నిల్వలు ఉన్న ప్రాంతాలలో చదును చేయాలని, అలాగే వీధి దీపాలు లేని ప్రాంతాలలో వీధి దీపాలు ఏర్పాటు చేయాలని అధికారును ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అధికారులు సురేష్, రాజశేఖర్, శ్రీనివాస్, వినోద్, స్థానిక నాయకులు మునీర్, యాసీన్, సతీష్, ఆంజనేయులు,జనార్ధన్, కిరణ్ పాల్గొన్నారు.


నల్లగుట్టలో అధికారులకు ప్రజా సమస్యలను వివరిస్తున్న కార్పొరేటర్ అరుణగౌడ్

అభివృద్ధి పనులను ప్రారంభించనున్న మంత్రి తలసాని

బన్సీలాల్‌పేట్, జనవరి 3 : డివిజన్‌లో పలు అభివృద్ధి పనులను మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ప్రారంభించనున్నారని టీఆర్ఎస్ బన్సీలాల్‌పేట్ డివిజన్ అధ్యక్షుడు కే.లక్ష్మీపతి తెలిపారు. పద్మారావు నగర్‌లోని సాయిబాబా దేవాలయం సమీపంలో డ్రైనేజీ పైప్‌లైన్, వెంకటాపురం కాలనీలో తాగునీటి పైప్‌లైన్, పంచశీల కాలనీలో బీటీ రోడ్డు, అభినవ నగర్ కాలనీలో డ్రైనేజీ పైప్‌లైన్, బోయిగూడ రైల్వే బ్రిడ్జ్ వద్ద బీటీ రోడ్డు నిర్మాణ పనులను గురువారం ఉదయం స్థానిక కార్పొరేటర్‌తో కలసి మంత్రి ప్రారంభిస్తారని ఆయన తెలిపారు.

దాతల సహాయం మరువలేనిది


కర్టన్లను సూపరింటెండెంట్‌కు అందజేస్తున్న డాక్టర్ నితేష్, బద్రి విశాల్ బజాజ్ తదితరులు

గాంధీ దవాఖాన, జనవరి 3: దాతల సహాయం ఎన్నటికి మర్చిపోలేనిదని సికింద్రాబాద్ గాంధీ దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ శ్రావణ్‌కుమార్ అన్నారు. గాంధీ దవాఖానలో పీజీ విద్యనభ్యసిస్తున్న డాక్టర్ నితేష్ తన నాయనమ్మకు ఆరోగ్యం క్షీణించి గాంధీ వైద్యశాలలో చికిత్స పొందుతూ ఆమె మరణించింది. దీంతో అన్నపూర్ణ జ్ఞాపకార్థం దవాఖానకు ఏదో చేయాలనే తపనతో బుధవారం రోగుల మంచాలకు అవసరమైన రూ.50వేల విలువైన పరదలను (కర్టన్లను), అత్యవసర లైట్లను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ శ్రావణ్‌కుమార్, అనస్థీషియా హెచ్ఓడీ డాక్టర్ వెంకటేశ్వర్లు హాజరయ్యారు. కాగా కర్టన్లను డాక్టర్ నితేష్ పెద్దనాన్న బద్రి విశాల్ బజాజ్ చేతుల మీదుగా సూపరింటెండెంట్ డాక్టర్ శ్రావణ్‌కుమార్‌కు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ.. సేవా భావంతో తన నానమ్మ జ్ఞాపకార్థం విలువైన వస్తువులను అందజేసిన నితేష్‌కు అతని పెద్దనాన్న బద్రి విశాల్‌ను తాను అభినందిస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సురేష్‌చందర్, డాక్టర్ శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

ఉజ్జయినీ మహంకాళి దేవాలయంలో ఆభరణాలు పరిశీలన


దేవాలయంలో అమ్మవారి ఆభరణాలను పరిశీలిస్తున్న దేవాదాయ శాఖ అధికారులు ఆలయ ధర్మకర్తలు

బేగంపేట జనవరి 3: సికింద్రాబాద్ ఉజ్జయినీ మహంకాళి దేవాలయంలో బుధవారం అమ్మవారి బంగారు వెండి ఆభరణాల పరిశీలన జరిగింది. ఈవో అన్నపూర్ణ, కార్పొరేటర్ అరుణగౌడ్,ప్రధాన అర్చకులు, ఆలయ ధర్మకర్తల మండలి, జ్యువెల్లరీ వెరిఫికేషన్ అధికారులు కలిసి ఆభరణాలను పరిశీలించారు. రాబోయే మహంకాళి బోనాల జాతర లోపు అమ్మవారి బంగారు అభరణాల చీర బంగారు బోనం తయారు చేయించాలని ధర్మకర్తల మండలి నిర్ణయించిందని ఈవో అన్నపూర్ణ తెలిపారు. దీనికోసం అమ్మవారికి రోజు వారి ఉత్సవాల్లో అలంకరించే అభరణాలను మినహాయించి మిగిలిన వాటితో అమ్మవారికి చీర, బంగారు బోనం తయారు చేయిస్తామని తెలిపారు. ఆలయంలో ఉండే బంగారు ఆభరణాలు సరిపోని పక్షంలో దాతల నుండి సేకరించి వీటిని తయారు చేయించనున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు మహేష్‌యాదవ్,మహేష్,పిల్లి సుశీల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

గాంధీ దవాఖానా లోగోతో తిరుగుతున్న ఆటో డ్రైవర్ పోలీసులకు అప్పగింత

గాంధీ దవాఖాన, జనవరి 3: ఆటోపై గాంధీ దవాఖానా లోగోతో తిరుగుతు అడ్డుపడుతున్న సెక్యూరిటీ గార్డులనే బెదిరిస్తున్న ఓ ఆటో డ్రైవర్‌ను బుధవారం సెక్యూరిటీ గార్డులు పట్టుకుని అతన్ని సూపరింటెండెంట్‌కు అప్పగించారు. దీంతో దవాఖాన లోగోను గమనించిన సూపరింటెండెంట్ వెంటనే అతన్ని పోలీసులకు అప్పగించాలని సెక్యూరిటీలకు సూచించడంతో ఆటో డ్రైవరును ఆటోను చిలకలగూడ పోలీసులకు అప్పగించారు. దీంతో పోలీసులు అతని వద్ద పూర్తి వివరాలను సేకరించి కేసు నమోదు చేసే పనిలో ఉన్నారు.


ఆటో డ్రైవర్‌తో మాట్లాడుతున్న దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ శ్రావణ్‌కుమార్

తెలంగాణ మైనార్టీ కమిషన్ సభ్యుడిగా సురిందర్‌సింగ్



అమీర్‌పేట్, జనవరి 3 (నమస్తే తెలంగాణ) : తెలంగాణరాష్ట్ర మైనార్టీ కమిషన్ సభ్యులుగా అమీర్‌పేట్ సీనియర్ టీఆర్ఎస్ నాయకులు సురిందర్‌సింగ్ నియమితులయ్యారు. ఈ మేరకు ప్రభుత్వ అధికారిక ఉత్తరువలు జారీ అయ్యాయి. అమీర్‌పేట్‌కు చెందిన సురిందర్‌సింగ్ టీఆర్ఎస్ స్థాపించిన నాటి నుండి క్రమశిక్షణ గల కార్యకర్తగా తన సేవలందిస్తున్నారు. తెలంగాణ ఉద్యమ కాలంలో పలు పర్యాయాలు పోలీసులచే అరెస్ట్ అవడమే కాకుండా పలు సందర్భాల్లో లాఠీ దెబ్బలు తిన్నారు. సిక్కు సోదరుల్లో ఉద్యమ స్ఫూర్తిని నింపడమే కాకుండా... పార్టీ పిలుపునిచ్చే ఎటువంటి కార్యక్రమంలో కూడా సిక్కుల భాగస్వామ్యం పెద్దయెత్తున ఉండేలా చేయడంలో సురిందర్‌సింగ్ చురుగ్గా పని వ్యవహరించారు. ఉద్యమ కాలం నుండి సీఎం కేసీఆర్‌కు వీరాభిమానిగా సురిందర్‌సింగ్‌కు సనత్‌నగర్ నియోజకవర్గంలో పేరుంది.



బల్కంపేట ఎల్లమ్మ అమ్మవారి దేవాలయం పాలక మండలి చైర్మన్ కొత్తపల్లి సాయిగౌడ్, ఈవో ఎం.వి శర్మలు బుధవారం ఉదయం మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్‌ను కలుసుకొని అమ్మవారి ప్రసాదాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మంత్రి తలసానికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మంత్రికి ఆలయ పాలక మండలి సభ్యులు నారాయణరాజు, అశోక్‌యాదవ్, బొడ్డు శ్రీనివాస్‌గౌడ్, మోతుకపల్లి రమేష్, తదితరులు మంత్రి తలసానికి శుభాకాంక్షలు తెలిపారు.

– అమీర్‌పేట్, నమస్తే తెలంగాణ

పరిసరాల పరిశుభ్రతకు అధికారుల చర్యలు

- ఎక్కడపడితే అక్కడ చెత్తవేస్తున్న రిక్షాలు, ఆటోల కట్టడికి చర్యలు
- అతిక్రమిస్తే డంపింగ్‌యార్డు వరకు ఆటోలోనే తరలింపజేస్తున్న అధికారులు

సికింద్రాబాద్, జనవరి2 (నమస్తేతెలంగాణ): జీహెచ్ఎంసీ సికింద్రాబాద్ సర్కిల్ పరిధిలోని ప్రాంతాలను పరిశుభ్రంగా మార్చడం కోసం అధికారులు కసరత్తు ప్రారంభించారు. ప్రజలకు సరైన అవగాహన కల్పించినప్పుడే అనుకున్న ఫలితాలు సాధిస్తామని అధికారులు భావించి వారిని చైతన్యం చేయాడానికి ప్రయత్నిస్తున్నారు. సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కె. రవికుమార్ ఆధ్వర్యంలో ఇందు కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు.

తోపుడు రిక్షాలు, ఆటో డ్రైవర్ల నిర్లక్ష్యం..

కొందరు ప్రజలు ఎక్కడపడితే అక్కడ చెత్తచెదారాన్ని వేస్తుండడంతో పాటు రిక్షాలు, ఆటో డ్రైవర్లు కూడా ఇష్టానుసారంగా వ్యవహరిస్తుండడంతో కొన్ని ప్రాంతాలలో అపరిశుభ్ర వాతావరణం ఏర్పడుతున్నది. జామై ఉస్మానియా, సీతాఫల్‌మండి సురేష్ థియేటర్, చిలకలగూడ మున్సిపల్ కాంప్లెక్స్, అడ్డగుట్ట, తార్నాక శ్మశానవాటిక, లాలాపేట్ ఫ్లైఓవర్‌వద్ద, మెట్టుగూడ తదితర ప్రాంతాలలో చెత్తకుండీలు ప్రధానంగా ఉండేవి, ఆయా ప్రాంతాలలో ఇప్పటికీ చెత్తను వేస్తున్నారు.

అధికారుల బృందం తీసుకుంటున్న చర్యలు..

ప్రజలు, చెత్తరిక్షాలు, చెత్త ఆటోదారులు చెత్తవేస్తున్న ప్రాంతాలను గుర్తించిన అధికారులు ఆయా ప్రాంతాలలో



చెత్తను వేయడానికి వచ్చిన రిక్షాను అడ్డుకున్న సిబ్బంది

చెత్తను వేయకుండా తగిన చర్యలు చేపట్టారు. చెత్త పడుతున్న ప్రాంతాలను గుర్తించిన అధికారులు ఆయా ప్రాంతాలలో ప్రత్యేక బృందాలు చర్యలు తీసుకుంటున్నారు. ప్రతిరోజు చెత్తపడే ప్రాంతాలలో బృందాలు నిలబడి చెత్తవేస్తున్న రిక్షాలను, ఆటోలపై చర్యలు తీసుకుంటున్నారు. ఎవరైనా ప్రజలు ద్విచక్ర వాహనాలపై వచ్చే వారిని నిలిపి వారిని కూడా చైతన్యం చేస్తున్నారు. రిక్షాలు, చెత్త ఆటోలకు చెత్తను తీసుకొనివచ్చి ఆయా ప్రాంతాలలో వేస్తున్నవారిపై చర్యలు చేపట్టారు. ఒకటి రెండు సార్లు హెచ్చరించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. ఆటోలను బ్లాక్ లిస్ట్‌లో పెట్టాలని నిర్ణయించారు. ఈ మేరకు వారిని కూడా చైతన్యం చేస్తున్నారు. అప్పటికప్పుడు ఆటోలకు శిక్షగా దూర ప్రాంతంలో ఉన్న డంపింగ్ యార్డు వరకు జీహెచ్ఎంసీ సిబ్బంది ఆటోలో కూర్చొని వాటిని డంపింగ్ యార్డు వరకు తీసుకువెళ్లడం వల్ల సమయం, ఆర్థికంగా ఇబ్బందులు కలిగితే మరోసారి ఇలాంటి తప్పులు చేయరని అధికారులు బావిస్తున్నారు.

అన్ని ప్రాంతాలు శుభ్రంగా మార్చుతాం



చెత్తను తరలించడంలో అధికారులు, సిబ్బంది తప్పులు చేస్తుంటే ప్రజలు ఎలా మారతారు.. అందుకని సిబ్బందిని కట్టడి చేయడం ద్వారా జనాల్లో మార్పు తీసుకురావడం కోసం ప్రయత్నాలు చేస్తున్నాం. ఇప్పుడిప్పుడు పరిస్థితులు చక్కబడుతున్నాయి. మరికొన్ని రోజులలో అన్ని ప్రాంతాలు పరిశుభ్రంగా మార్చుతాం.

– కె. రవికుమార్, డీఎంసీ సికింద్రాబాద్ సర్కిల్

అనుమానాస్పదస్థితిలో వ్యక్తి ఆత్మహత్య

అడ్డగుట్ట, జనవరి 3: అనుమానస్పదస్థితిలో ఓ వ్యక్తి సీలింగ్ ఫ్యాన్‌కు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన తుకారాంగేట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. మహేంద్రహిల్స్‌లోని రోడ్ నెం.4 ప్రాంతానికి చెందిన వి.ఎన్. రాజు(32) ప్రైవేట్ ఉద్యోగి. అయితే మంగళవారం రాత్రి ఇంట్లో ఎవరూలేని సమయంలో సీలింగ్ ఫ్యాన్‌కు ఉరేసుకున్నాడు. విషయం తెలుసుకున్న భార్య వెంటనే స్థానిక తుకారాంగేట్ పోలీసులకు సమాచారం అందజేశారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు చికిత్స నిమిత్తం రాజును గాంధీ ఆసుపత్రికి తరలించారు. అయితే మార్గమధ్యలో రాజు మృతిచెందినట్లు వైద్యులు తెలిపారని పోలీసులు చెప్పారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

దవాఖానగోడ నిర్మాణంపై స్థానికుల ఫిర్యాదు



దవాఖాన ప్రహరీ నిర్మాణం స్థలాన్ని పరిశీలిస్తున్న కార్పొరేటర్ సరస్వతి, అధికారులు

తార్నాక, జనవరి3: లాలాపేటలోని ప్రసూతి దవాఖాన ప్రహరీ నిర్మాణంలో పునపరిశీలించాలని కోరుతూ స్థానికులు కార్పొరేటర్ ఆలకుంట సరస్వతికి ఫిర్యాదు చేశారు. ఈ మేరకు బుధవారం ఆస్పత్రి గోడ నిర్మాణం చేసే ప్రదేశాన్ని సందర్శించి పరిశీలించారు. ఎన్నో ఏళ్లుగా నివాసం ఉంటున్న తమకు ఆస్పత్రి గోడ నిర్మాణంతో తమకు ఇబ్బందులు ఉంటామరి స్థానికులు కార్పొరేటర్ దృష్టికి తీసుకొచ్చారు. కొంత మేరకు తమకు స్థలాన్ని వదిలిపెట్టి గోడ నిర్మాణం చేపట్టాలని స్థానికులు పేర్కొన్నారు. దీంతో స్పందించిన కార్పొరేటర్ సమస్యను మంత్రి పద్మారావు దృష్టికి తీసుకెళ్లి స్థానికులకు న్యాయం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి ఇంచార్జీ డాక్టర్. చంద్రశేఖర్, పార్టీ శ్రేణులు ఆలకుంట హరి, ప్రశాంత్, మహేష్, ఓర్సు శేఖర్, సునీల్‌ముదిరాజ్, నాగేశ్వర్‌రావు, సంతు, స్థానికులు సాయియాదవ్ ఉన్నారు.



సికింద్రాబాద్: సావిత్రిబాయి పూలే జయంతిన పురస్కరించుకుని బౌద్ధనగర్ కమ్యునిటీహాల్‌లో పూలే చిత్రపటానకి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ ధనంజన గౌడ్ తదితరులు



సనత్‌నగర్ డివిజన్ సుభాష్‌నగర్‌కు చెందిన సీనియర్ టీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్ మృతి పార్టీకి తీరని లోటని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు. ఇటీవల మృతి చెందిన శ్రీనివాస్ దశదిన కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరై శ్రీనివాస్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ సీనియర్ నాయకులు కోలన్ బాల్‌రెడ్డి, లక్ష్మీనారాయణ, జీహెచ్ఎంసీ వార్డు కమిటీ సభ్యులు పురుమాని మల్లారెడ్డి, మహ్మద్ షమీ పాల్గొన్నారు.

– అమీర్‌పేట్, నమస్తే తెలంగాణ



ఉస్మానియా యూనివర్సిటీ: సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న తెలంగాణ బీసీ యువజన సంఘం నాయకులు



ఉస్మానియా యూనివర్సిటీ: పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎంబీసీ, డీఎన్‌టీ విద్యార్థి, యువజన సంఘం నేతలు



ఉస్మానియా యూనివర్సిటీ: ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థి నాయకులు



బన్సీలాల్‌పేట్ : బోలక్‌పూర్ పాఠశాలలో జరిగిన సావిత్రిబాయి జయంతి వేడుకలలో పాల్గొన్న ఎన్‌టీపీసీ డీజీఎమ్ రాజేందర్



గాంధీ దవాఖాన: పూలే జయంతి కార్యక్రమంలో పాల్గొన్న సూపరింటెండెంట్ శ్రావన్‌కుమార్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మంజుల తదితరులు



మారేడ్‌పల్లి, జనవరి 3: సికింద్రాబాద్ 31వ బస్టాండ్ వద్ద వర్షపు నీరు వెళ్లే నాలా నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని కోరుతూ.. టీడీపీ, సీపీఐ(ఎం) నాయకులు నిరసన వ్యక్తం చేశారు. నిరసన వ్యక్తం చేసిన వారిలో డివిజన్ టీడీపీ అధ్యక్షుడు బి. గౌరిశంకర్‌యాదవ్, సీపీఐ(ఎం) నాయకులు ఆర్. మల్లేష్, నాయకులు కే. వెంకటస్వామి, అప్పరావు, కెపి. శ్రీనివాస్, ఎస్.బాబా, మధు, యాదగిరి, సోషల్ వర్కర్ నందికంటి సాయి కుమార్‌లు ఉన్నారు.

ఓయూకు గత అకాడమిక్ పూర్వ వైభవం రావాలి: వీసీ ప్రొ. రామచంద్రం



ఓయూఈఎస్ఎఫ్ కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న ఓయూ వీసీ ప్రొఫెసర్ రామచంద్రం, ఇతర ప్రొఫెసర్లు

ఉస్మానియా యూనివర్సిటీ, జనవరి 3: ఉస్మానియా యూనివర్సిటీకి గత అకాడమిక్ పూర్వ వైభవం రావాలని వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ రామచంద్రం అన్నారు. ఓయూ ఎకానమిక్స్ విభాగంలో ఉస్మానియా యూనివర్సిటీ ఎకానమిక్స్ స్కాలర్స్ ఫోరం (ఓయూఈఎస్ఎఫ్)ను బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రామచంద్రం మాట్లాడుతూ పరిశోధక విద్యార్థులు చేస్తున్న ప్రయత్నాన్ని అభినందించారు. విద్యాపరంగా సంక్షభ సమయంలో ఓయూఈఎస్ఎఫ్ లాంటి సంస్థల ఆవిర్భావం అవసరమని అభిప్రాయపడ్డారు. ఇక్కడ చేసే సదస్సులు, చర్యల అనంతరం వచ్చిన ఆలోచనా ఫలితాలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాల నిర్మాణంలో ప్రధాన భూమిక కావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ రవీందర్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఆవిర్భవిస్తున్న ఓయూఈఎస్ఎఫ్ ఓయూ చరిత్రకు మలుపు కావాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. ప్రపంచ స్థాయి గుర్తింపు పొందిన ఆర్థిక వేత్తలను అందించిన ఈ విభాగం ఆ వెల్లువను కొనసాగించే విధంగా సదస్సులు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిపార్ట్‌మెంట్ హెడ్ ప్రొఫెసర్ వాసుదేవచారి, బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మెన్ ప్రొఫెసర్ నకులారెడ్డి, ప్రొఫెసర్లు నర్సింహరావు, రాములు, పరిశోధక విద్యార్థులు పాల్గొన్నారు.

మలక్‌పేట

పార్కుల అభివృద్ధికి చర్యలు



పార్కును పరిశీలిస్తున్న కార్పొరేటర్ సామ స్వప్నారెడ్డి

సైదాబాద్ (నమస్తే తెలంగాణ) : ఐఎస్ సదన్ డివిజన్ పరిధిలోని సుబ్రమణ్యంనగర్ కాలనీ పార్కులో కొనసాగుతున్న అభివృద్ధి పనులను బుధవారం డివిజన్ కార్పొరేటర్ సామ స్వప్నారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని కాలనీల్లో ఉన్న పార్కులను అభివృద్ధి చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సుబ్రణ్యంనగర్ కాలనీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి నెరేళ్ల ప్రసాదరావు, శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు.

కలుషిత నీటి సరఫరా నిర్మూలనకు చర్యలు

- కార్పొరేటర్ తీగల సునరితారెడ్డి



శ్రీపురం కాలనీలో కలుషితనీరు సరఫరా అవుతున్న పైపులైన్‌పై అడ్డంగా ఉన్న చెట్టును పరిశీలిస్తున్న కార్పొరేటర్ సునరితారెడ్డి, హార్టికల్చర్, వాటర్‌వర్క్స్ అధికారులు

మలక్‌పేట, జనవరి 3 : కలుషిత నీరు సరఫరా అవుతున్న కాలనీల్లో సత్వర చర్యలు చేపడుతున్నట్లు మూసారాంబాగ్ డివిజన్ కార్పొరేటర్ తీగల సునరితారెడ్డి తెలిపారు. శ్రీపురం కాలనీలో సరఫరా అవుతున్న తాగునీటి లైన్‌ను ఆమె హార్టికల్చర్ ఏడీ శ్రీనివాస్, ఏఈ సుబూర్, వాటర్‌వర్క్స్ ఏఈ కలీముద్దీన్‌లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తాగునీరు కలుషితమవుతున్న ప్రాంతాల్లో వెంటనే కొత్త లైన్ల నిర్మాణాన్ని చేపట్టాలని అధికారులకు సూచించారు. కలుషిత నీటితో ప్రజలు అనారోగ్యానికి గురయ్యే ప్రమాదం ఉన్నందున సత్వర పరిష్కారచర్యలు చేపట్టాలన్నారు. శ్రీపురం కాలనీలోని పైపులైన్‌పై ఉన్న చెట్టును తొలగించాలని ఉద్యానవన అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో, డివిజన్ టీఆర్ఎస్ నాయకులు తీగల అజిత్‌రెడ్డి, ధర్మేందర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు లూయిస్ బ్రెయిలీ 209వ జయంతి ఉత్సవాలు

మలక్‌పేట, జనవరి 3 : వికలాంగుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో గురువారం మలక్‌పేట నల్గొండ చౌరస్తాలోని వికలాంగుల కార్పొరేషన్ ఆవరణలో అంధుల అక్షర ప్రదాత డాక్టర్ లూయిస్ బ్రెయిలీ 209వ జయంతి రాష్ట్రస్థాయి ఉత్సవాలను నిర్వహించనునట్లు వికలాంగుల సంక్షేమశాఖ డైరెక్టర్ బి.శైలజ తెలిపారు. ఈ రాష్ట్ర స్థాయి జయంతి ఉత్సవాలకు మహిళా, శిశు, వికలాంగుల సంక్షేమశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు ముఖ్య అతిథిగా హాజరుకానున్నట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి దివ్యాంగుల జాతీయ ఉద్యానవన ంలోని డాక్టర్ లూయిస్ బ్రెయిలీ విగ్రహానికి నివాళులర్పించనున్నారని ఆమె తెలిపారు. ఉదయం పది గంటలకు ప్రారంభం కానున్న ఈ జయంతి ఉత్సవాల్లో వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ కేతిరెడ్డి వాసుదేవరెడ్డి, అధికారులు పాల్గొననున్నారని ఆమె తెలిపారు.



సెంట్రల్ పీస్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం రాత్రి అక్బర్‌బాగ్ డివిజన్ పరిధిలోని మలక్‌పేట దిల్‌ఖుష్ ఫంక్షన్‌హాల్‌లో ఈస్ట్‌జోన్ డీసీపీ శశిధర్ రాజ్, అడిషనల్ డీసీపీ గోవింద్‌రెడ్డి, మలక్‌పేట ఏసీపీ శివభాస్కర్‌లకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా వారిని సెంట్రల్ పీస్ కమిటీ జనరల్ సెక్రెటరీ గులాం సాధికుద్దీన్, ఈస్ట్ జోన్ సెంట్రల్ పీస్ కమిటీ అధ్యక్షుడు ఎస్. నారాయణరెడ్డిలు ఘనంగా సత్కరించారు. మలక్‌పేట, కాచిగూడ, సుల్తాన్‌బజార్ డివిజన్ల ఏసీపీలు, సైదాబాద్, మలక్‌పేట, చాదర్‌ఘాట్, కాచిగూడ, సుల్తాన్‌బజార్ పోలీస్ స్టేషన్ల ఇన్‌స్పెక్టర్లు, ఎస్ఐలు, ఈస్ట్ జోన్ ఫీస్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

– సైదాబాద్, నమస్తే తెలంగాణ

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

సైదాబాద్, జనవరి 3 (నమస్తే తెలంగాణ) : విద్యుత్ మరమ్మతుల కారణంగా గురువారం ఆస్మాన్‌ఘడ్ సబ్‌డివిజన్ పరిధిలో పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు సీబీడీఏడీఈ పాపయ్య ఒక ప్రకటనలో తెలిపారు. 33/11కేవీ యాకుత్‌పురా సబ్ స్టేషన్‌లోని అన్ని ఫీడర్ల పరిధిలో ఉదయం 10.00 నుంచి మధ్యాహ్నం 4 గంట వరకు గంగానగర్‌నాలా, బడాబజార్ రోడ్, రైయిన్ బజార్, రైయిన్ బజార్ పోలీస్ స్టేషన్, చంద్రనగర్, యాకుత్‌మహాల్ థియేటర్, గాలిబ్ హోటల్, స్వరాజ్‌జంగ్ దేవిడి, గౌస్ కేఫ్, యూనిక్ స్కూల్, ఇమ్లిబిన్, ముర్తుజానగర్, సదత్‌నగర్, సదన్‌నగర్ ఖబ్రస్తాన్, అండ పీటీ, చెల్మీకి మద్వా, హెస్సేన్ కోఠి, రహ్మాన్‌మియ్యా స్కూల్, రహ్మాన్ నగర్, సిద్ధిఖీ టాస్క్, సిద్ధిఖీనగర్, గౌసియా స్కూల్, ఖాన్‌నగర్, ఫైజల్ సిద్ధిఖీ, తలాబ్ మసీద్, భావనీనగర్, దోనెంబర్ గల్లీ, ఫతేషానగర్, మహ్మద్ నగర్ నాలా, మోహిన్ బాగ్, జావీద్‌నగర్, పీఎన్ నగర్, ముబారక్ దౌలా, కుమ్మవాడీ కాలనీ, అలీనగర్, అగ్రికల్చర్ ఏరియా, సమీనా దవాఖాన, జ్యోతి బాగ్, అలియాబాగ్, బియాబాని కమ్యూనిటీ హాల్, బాబా బాబుద్దీన్ దర్గా, సిద్ధిఖీ పీటీ, ఈది బజార్, సంతోష్‌నగర్ ఏసీపీ ఆఫీస్, గుమ్మాస్, జవహర్‌నగర్, పంజాబ్ నేషనల్ బ్యాంక్, హుస్సేన్ బాగ్, రాంచంద్రనగర్, బాబా బాబుద్దీన్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



సావిత్రిబాయి పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

చాదర్‌ఘాట్, జనవరి 3 : సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకుని మలక్‌పేటలోని కాలాడేరా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. అంతర్జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మందడి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ కుల, మతాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమ స్వరూపిణి అని కొనియాడారు. ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని సావిత్రిబాయి పూలే విశ్వసించారని, ఆ దిశగా స్త్రీ విద్యకు నడుంబిగించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మందడి వెంకట్‌రెడ్డి, మహిళా ఉపాధ్యాయురాలు అమ్మాజీ, జయలక్ష్మి, సుజాత, రేష్మ తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తి చేతిలోని రూ.30వేల నగదును లాక్కొని దుండగుల పరారీ

చాదర్‌ఘాట్, జనవరి 4 : ఇసుక లారీ లోడ్ వ్యాపార లావాదేవీలు జరుగుతున్న సమయంలో ఇద్దరు గుర్తుతెలియని దుండగలు బైక్‌పై వచ్చి రూ.30 వేల పై నగదును లెక్కిస్తున్న వ్యక్తి చేతిలోంచి లాక్కుని పరారైన సంఘటన చాదర్‌ఘాట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. భువనగిరి ప్రాంతానికి చెందిన ఇసుక వ్యాపారాలు యాదగిరి, వినయ్ ఇసుక లోడ్‌తో నగరానికి బుధవారం తెల్లవారుజామున వచ్చారు. కోఠిలోని రసూల్ అనే వ్యక్తికి ఇసుక డంప్ చేసేందుకు వారి మధ్య ఒప్పందం కుదిరింది. ఈ నేపథ్యంలో ఖాళీ చేసిన లారీని చాదర్‌ఘాట్‌లోని శ్రీ వేంకటేశ్వర కాంటా లో తూకం వేశారు. ఇసుక ధర చేసి లారీ డ్రైవింగ్ సీట్లో కూర్చున్న వినయ్‌కు యాదగిరి రూ.31,300 ఇస్తుండగా హఠాత్తుగా ద్విచక్ర వాహనంపై వచ్చిన ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు యాదగిరి చేతిలోని నగదును లాక్కుని పరారయ్యారు. దీంతో బాధితుల ఫిర్యాదు మేరకు చాదర్‌ఘాట్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

పూసలబస్తీలో మంచినీటి సమస్యను పరిష్కరిస్తా

సైదాబాద్, జనవరి 3 (నమస్తే తెలంగాణ) : సైదాబాద్ డివిజన్ పరిధిలోని పూసలబస్తీలో బుధవారం డివిజన్ కార్పొరేటర్ సింగిరెడ్డి స్వర్ణలతారెడ్డి జలమండలి అధికారులతో కలిసి పర్యటించారు. లో ప్రెషర్‌తో మంచినీరు సరఫరా, లీకేజీలను, మ్యాన్‌హోళ్లనుంచి పొంగిపొర్లుతున్న డ్రైనేజీ వ్యవస్థల ఆధునీకరణకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు ఆమె తెలిపారు. మ్యాన్‌హోళ్ల పైమూతలు లేకపోవడంతో ప్రజలకు కలుగుతున్న ఇబ్బందులను పరిష్కరించాలన్నారు. స్థానికంగా బస్తీవాసులు ఎదుర్కొంటున్న మంచినీటి, డ్రైనేజీ సమస్యలను అడిగి తెలుసుకుని వాటిని పరిష్కరించాల్సిందిగా ఆస్మాన్‌ఘడ్ జలమండలి వర్క్ ఇన్‌స్పెక్టర్ మనోహర్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పూసల సంఘం నాయకులు నల్లబోలు పవన్‌కుమార్, ముద్రకోళ్ల బాల్‌రాజ్, భాను ప్రసాద్, విక్రం, యాదమ్మ, ఉమా తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల భవిష్యత్‌ను తీర్చిదిద్దే గురువులు ఆరాధ్యులు



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ఎన్.మల్లేశం, ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్ సభ్యుడు సురేష్‌బాబు

మలక్‌పేట, జనవరి 3 : పిల్లల భవిష్యత్‌ను తీర్చిదిద్దే గురువులు ఆరాధ్యులని తెలంగాణ ప్రైవేట్ ఎంప్లాయీస్ జేఏసీ చైర్మన్ ఎన్.మల్లేశం అన్నారు. తెలంగాణ ప్రైవేట్ ఎంప్లాయీస్ జాయింట్ యాక్షన్ కమిటీ, ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్ల సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం దిల్‌సుఖ్‌నగర్‌లోని సాయిచైతన్య జూనియర్ కళాశాలలో నిర్వహించిన ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఎంతో గౌరవప్రదమైనదని అన్నారు. తల్లిదండ్రుల తర్వాత పిల్లల భవిష్యత్‌ను కోరుకునేది ఉపాధ్యాయులేనని, పిల్లల బంగారు భవిష్యత్‌కు బాటలు వేసేది కూడా ఉపాధ్యాయుడేనన్న విషయాన్ని ఉపాధ్యాయులు గుర్తెరగాలన్నారు. దేశానికి పట్టుకొమ్మలాంటి పిల్లలను తయారుచేసి సమాజాభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్న ఉపాధ్యాయ వృత్తిని అంకితభావంతో నిర్వహించాలని సూచించారు. పలువురు ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీపీఈ జేఏసీ అధ్యక్షుడు బడేసాబ్, బి.సైదులు, ప్రిన్సిపాల్ సురేష్‌బాబు, సభ్యులు చంద్రయ్య, నర్సింహ, ప్రసాద్‌బాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శబరి యాత్రకు బయలుదేరిన అయ్యప్పస్వాములు



ఇరుముడిలతో బయలుదేరిన అయ్యప్పస్వాములు

మాదన్నపేట, జనవరి 3 : మాదన్నపేట శ్రీ ఆంజనేయ ఆలయం నుంచి అయ్యప్ప స్వాములు 41 వ రోజుల దీక్షలు పూర్తి చేసుకొని ఇరుముడి కట్టుకొని స్వామి దర్శానార్థం బయలుదేరారు. పద్మారెడ్డి గురుస్వామి ఆధ్వర్యంలో మహా పడిపూజా కార్యక్రమం జరిగింది. పడిపూజా కార్యక్రమంలో భాగంగా స్వామివారికి పంచామృతాభిషేకం, నైవేధ్య సేవ, గణపతి, కుమారస్వామిల ప్రత్యేక పూజలు, భజన పాటలతో ఘనంగా నిర్వహించారు. భజన కీర్తనలు పలువురిని విశేషంగా ఆకర్షించాయి. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మనోహర్‌గౌడ్ స్వామి, విశ్వనాథ్ స్వామి, గోవింద్ స్వామి గజ్జి వినోద్, శశాంక్ తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ చౌరస్తాలో కొవ్వొత్తుల ర్యాలీ



సైదాబాద్ కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

సైదాబాద్ (నమస్తే తెలంగాణ) : సావిత్రి బాయి పూలే జయంతిని పురస్కరించుకుని బుధవారం రాత్రి సైదాబాద్ అంబేద్కర్ చౌరస్తాలో కొవ్వొత్తుల ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీమాస్ హైదరాబాద్ జిల్లా స్టీరింగ్ కమిటీ ప్రతినిధి అమిందాల మధన్‌బాబు ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా మధన్‌బాబు మాట్లాడుతూ కుల, మతాల విభేదాలకు అతీతంగా సమాజాన్ని చైతన్యవంతం చేసిన సావిత్రిబాయి పూలే స్త్రీ విముక్తి విద్యతోనే సాధ్యమని ప్రపంచానికి చాటిచెప్పారని అన్నారు. సావిత్రి బాయి పూలే జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని, జనవరి 3వ తేదీని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపాలని, ఆ రోజును సెలవు దినంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీమాస్ నాయకులు ఎం. బాలునాయక్, బి.రఘు, విజయ్, జంగయ్య, లక్ష్మి, శివమ్మ, లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

అంబర్‌పేట

ntnews.com nthyd.com

హలో.. నమస్తే

నియోజకవర్గ పరిధిలో అధికారులు స్పందించడం లేదా? మీ ప్రాంతంలో నిత్యం జరిగే సంఘటనలు సమస్యలు మా దృష్టికి తీసుకురండి. వాటి పరిష్కారానికి 'నమస్తే తెలంగాణ' చొరవ చూపుతుంది. మీరు ఫోన్ కానీ వాట్సప్ కానీ చేయాల్సిన మా నెంబర్లు.

బాగ్అంబర్‌పేట/నల్లకుంట	వర్కాల కృష్ణ	9391396698
గోల్నాక/అంబర్‌పేట	రమణరాజు	9949152838
కాచిగూడ	రమేష్	9390671601

త్వరలో ప్ర'జల' ఏటీఎం సెంటర్లు

-అంబర్‌పేట నియోజకవర్గంలో తీరనున్న తాగునీటి కష్టాలు



అంబర్‌పేట తహసీల్దార్ కార్యాలయం వద్ద ప్రారంభానికి సిద్ధమవుతున్న జీహెచ్ఎంసీ వాటర్ ఏటీఎం

గోల్నాక, జనవరి 3: పేద, మధ్య తరగతి వర్గాల ప్రజలకు అతి తక్కువ ధరలోనే స్వచ్ఛమైన, శుద్ధి చేసిన మినరల్స్‌తో కూడిన తాగు నీటిని అందించేందుకు గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో వాటర్ ఏటీఎంల బృహత్తర ప్రాజెక్టుకు మన జీహెచ్ఎంసీ వడివడిగా అడుగులు వేస్తోంది.. ఇందులో భాగంగా అంబర్‌పేట నియోజకవర్గం వ్యాప్తంగా అన్ని డివిజన్‌లలోని ప్రధాన రహదారుల్లో ఏర్పాటు చేస్తున్న వాటర్ ఏటీఎం సెంటర్లు సిద్ధమవుతున్నాయి.మరో వారం పది రోజుల్లో ఇవి ప్రజల దాహార్తి తీర్చేందుకు అందుబాటులోకి రానున్నాయి..

-అంబర్‌పేట నియోజకవర్గ వ్యాప్తంగా

అంబర్‌పేట నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న అంబర్‌పేట, బాగ్అంబర్‌పేట, గోల్నాక, నల్లకుంట, కాచిగూడ తదితర 5 డివిజన్లలో ముందుగా డివిజన్‌కు రెండు నుంచి ఐదు వరకు వాటర్ ఏటీఎంలు ఏర్పాటు చేస్తున్నారు. ఇది వరకే మన మహానగరంలో పలు ప్రాంతాల్లో ప్రయోగాత్మకంగా ఏర్పాటు చేసిన వాటర్ ఏటీఎంల సత్ఫలితాలిస్తున్నాయి..ఇవి అంబర్‌పేటలో అందుబాటులోకి వస్తే పేద, మధ్య తరగతి వర్గాల ప్రజల తాగునీటి కష్టాలకు మోక్షం లభించనుంది

24 గంటల పాటు నిరంతరాయంగా పని చేసే ఈ వాటర్ ఏటీఎంలలో 1 లీటర్ నుంచి 20 లీటర్లు వరకు మినరల్ వాటర్ లభించనుంది. ఈ వాటర్ ఏటీఎంలలో రూపాయి కాయిన్ వస్తే లీటరు, రెండు రూపాయల కాయిన్‌తో రెండు లీటర్లు, రూ.5తో 10లీటర్లు, రూ.10తో ఇరవై

లీటర్ నుంచి 20 లీటర్ల వరకు

లీటర్ల మినరల్ వాటర్ లభించనుంది. దీంతో పాటు ప్రీపెయిడ్ కార్డుతో కూడాకొనుగోలు చేసే అవకాశముంది. వాటర్ ఏటీఎంలను ప్రధానంగా పేద, మధ్య తరగతి వర్గాల ప్రజలు నివసించే ప్రాంతాలతో పాటు రద్దీగా ఉండే ప్రధాన రహదారుల్లో అందుబాటులో ఉంచేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

ఎనీటైం వాటర్‌తో ప్రయోజనాలు

వాటర్ ఏటీఎంల ద్వారా రూ.1కే లీటరు స్వచ్ఛమైన తాగునీరు పొందవచ్చు. ఎలాంటి బ్యాక్టీరియా ఆనవాళ్లు లేకుండా శరీరానికి హాని కలిగించే లోహాలను నీటిలో లేకుండా చేయడం ఈ ఏటీ ఎం ప్రత్యేకతగా చెప్పుకోవచ్చు. ఈ ఏటీఎంల ఏర్పాటుతో నీటి వృథాకు కూడా అరికట్టడంతో పాటు రూ.50నుంచి రూ.75 వేల తక్కువ ఖర్చుతో ఈ యంత్రాలను ఏర్పాటు చేయడం విశేషం. కాగా యంత్రాల్లో సహజసిద్ధంగా దొరికే మినరల్స్ ఉపయోగించడంతో నీటి నాణ్యతకు భరోసా ఉంది. ఈ వాటర్ ఏటీఎంల అందుబాటులోకి వస్తే అన్ని వర్గాల ప్రజలతో పాటు వివిధ పనుల మీద వచ్చే వారి తాగునీటి కష్టాలకు చెక్ పడనుంది.

తడి, పొడి చెత్తను వేరుచేయాలి

-కార్పొరేటర్ ఎక్కాల చైతన్య



తడి, పొడి చెత్త డబ్బాలను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ ఎక్కాల చైతన్య, ఏఎంఓహెచ్ హేమలత, కన్నా తదితరులు

కాచిగూడ,జనవరి 3: ప్రతి ఒక్కరూ ఇంటి నుంచే తడి , పొడి చెత్తలను వేరు చేసి చెత్తరిక్షాలలో వేసి పరిశుభ్రతను పాటించి స్వచ్ఛ సర్వేక్షణ్‌ను విజయవంతం చేయాలని కాచిగూడ కార్పొరేటర్ ఎక్కాల చైతన్యకన్నా పిలుపునిచ్చారు. స్థానికుల సహకారంతో డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో తడి, పొడి చెత్తలను వేరు వేరుగా వేయడానికి ఇన్‌చార్జి ఎక్కాల కన్నా సొంత వ్యయంతో బుధవారం 54 డబ్బాలను పంపిణీ చేయడానికి చెప్పల్‌బజార్‌లోని పార్టీ కార్యాలయంలో సిద్ధంగా ఉంచారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ ఎక్కాల చైతన్య మాట్లాడుతూ చెత్తను రోడ్లపై వేయకుండా చెత్తరిక్షాలలో వేసి పరిశుభ్రతను పాటించాలని ఆమె సూచించారు. స్వచ్ఛత విషయంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు.కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎక్కాల కన్నా, ఏఎంఓహెచ్ హేమలత, నాగేందర్ బాబ్జి, శేషు, కిట్టు, సదానందం,జ్ఞాని, కల్యాణ్, శివరాజ్, లావణ్య, సునీత, అంజమ్మ,ప్రియ తదితరులు పాల్గొన్నారు.

'స్వచ్ఛ' సర్వేక్షణ్‌లో హోటళ్ల నిర్వాహకులు భాగస్వాములు కావాలి

కార్పొరేటర్ కాలేరు పద్మావెంకటేశ్



మహారాణా ప్రతాప్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన చెత్తతో ఎరువుల తయారీ యూనిట్‌ను పరిశీలిస్తున్న కార్పొరేటర్ కాలేరు పద్మా

గోల్నాక, జనవరి 3: సంపూర్ణ 'స్వచ్ఛ' సర్వేక్షణ్ కార్యక్రమంలో హోటళ్లు, ఫంక్షన్‌హాళ్ల నిర్వాహకులు భాగస్వాములు కావాలని స్థానిక కార్పొరేటర్ కాలేరు పద్మా వెంకటేశ్ పిలుపునిచ్చారు. బుధవారం స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమంలో భాగంగా మహారాణాప్రతాప్ ఫంక్షన్ హాల్‌తో పాటు షెల్టన్ హోటల్ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వ్యర్థాలతో ఎరువులు తయారు చేసే కంపోస్ట్ యూనిట్ నిర్మాణ పనులను ఏఎంహెచ్‌వో హేమలత, క్షత్రియరాజ్‌పుత్ ట్రస్ట్ ప్రతినిధి బి.మోహన్‌సింగ్ తదితరులతో కలిసి ఆమె పర్యవేక్షించారు. తడి, పొడి చెత్త వేర్వేరు సేకరణతో గల ప్రయోజనాలను వివరించారు. ఫంక్షన్ హాళ్లతో పాటు హోటల్స్‌లో మిగిలిన వ్యర్థాలను ఒక చోటికి చేర్చి కంపోస్ట్ యూనిట్‌తో తయారు చేసిన ఎరువులతో పయోజనం చేకూరుతోందన్నారు. డివిజన్‌లోని అన్ని హోటళ్ల నిర్వాహులతో మాట్లాడి ముమ్మరంగా కంపోస్ట్ యూనిట్ల ఏర్పాటుకు కృషి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఏలు తార కరాజు, శ్రీధర్, ప్రవీణ్, శ్రీకాంత్, ఉమాదేవి, ధనలక్ష్మి, రాజ్యలక్ష్మి, పల్లవి, లక్ష్మి, భరత్‌రాజ్, నరేష్, జనార్ధన్, ఆర్‌కే బాబు, లింగంగౌడ్, బుచ్చిరెడ్డి, జగన్‌యాదవ్, వెంకులు, సంతోష్, విజయలక్ష్మి, విజయ తదితరులు పాల్గొన్నారు.



అంబర్‌పేట డివిజన్ టీఆర్ఎస్ పార్టీ రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్, కార్పొరేటర్ పులిజగన్, టీఆర్ఎస్ నేత కాలేరు వెంకటేశ్ తదితరులు.-గోల్నాక

'కేంద్ర సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి'



అంబర్‌పేట డివిజన్ బీజేపీ ఓబీసీ మోర్చా సమావేశంలో మాట్లాడుతున్న వినోద్‌యాదవ్

గోల్నాక: కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాని బీజేపీ ఓబీసీ మోర్చా నగర అధ్యక్షుడు వినోద్‌యాదవ్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. బుధవారం అంబర్‌పేట డివిజన్ బీజేపీ అధ్యక్షుడు నాగభూషణంచారి అధ్యక్షతన న్యూపటేల్‌నగర్‌లో నిర్వహించిన డివిజన్ ఓబీసీ మోర్చ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. రానున్న ఎన్నికలకు పార్టీ శ్రేణులు సన్నద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కెప్టెన్ కృష్ణాగౌడ్, మహేశ్, టి.కృష్ణ, యాదగిరి, సత్యనారాయణ, గణేష్, బ్రహ్మచారి పాల్గొన్నారు.

'సావిత్రిబాయి జయంతిని జాతీయ ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించాలి'



సావిత్రిబాయి పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బీసీ జాగృతి రాష్ట్ర అధ్యక్షుడు మురళీకృష్ణ తదితరులు

గోల్నాక/కాచిగూడ, జనవరి 3: క్రాంతిజ్యోతి సావిత్రీబాయి పూలే జయంతిని జాతీయ ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించాలని తెలంగాణ జాగృతి రాష్ట్ర అధ్యక్షుడు కె.మురళీకృష్ణ డిమాండ్ చేశారు. బుధవారం మహిళా సాధికారత కోసం తొలిసారిగా నిశ్శబ్ద విప్లవం చేసిన ప్రముఖ సంఘసేవకురాలు క్రాంతి జ్యోతి సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా అంబర్‌పేట అలీకేఫ్ చౌరస్తా వద్ద గల బీసీ జాగృతి కార్యాలయం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన హాజరై... సావిత్రిబాయి పూలే చిత్ర పఠానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మురళీ కృష్ణమాట్లాడుతూ..సావిత్రిపూలే తన భర్త మహాత్మా జ్యోతిరావు పూలే సహకారంతో మహిళలను జాగృతి పరిచారని అన్నారు. కార్యక్రమంలో బీసీ జాగృతి రాష్ట్ర నాయకులు బి.లింగంగౌడ్, సుదర్శన్, పి.యాదగిరి, పి.మహేష్, వేణుగోపాలచారి, పి.అంజయ్య, విజయ్, వెంకటేష్‌చారి తదితరులు పాల్గొన్నారు.

చెప్పల్‌బజార్‌లో ..

బీజేపీ ఓబీసీ మోర్చా నగర అధ్యక్షుడు సి.వినోద్‌యాదవ్ ఆధ్వర్యంలో బుధవారం చెప్పల్‌బజార్ కార్యాలయంలో సావిత్రిబాయ్ పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి దశరథలక్ష్మి, వెంకటేష్‌గౌడ్, ఎ.లక్ష్మణ్‌రావు, మహేష్ కుమార్, కె.ప్రసాద్, బి.కనకరాజు, కృష్ణగౌడ్, జనార్ధన్ జరీనా, భూపాల్ తదితరులు పాల్గొన్నారు.



సావిత్రిబాయి పూలే జయంతి వేడుకల్లో పాల్గొన్న వినోద్‌యాదవ్,దశరథలక్ష్మి తదితరులు



బతుకమ్మకుంట ప్రభుత్వ పాఠశాలలో..

ముషీరాబాద్

ntnews.com nthyd.com

హలో.. నమస్తే

HELLO NAMASTHE

నియోజకవర్గ పరిధిలో అధికారులు స్పందించడం లేదా? మీ ప్రాంతంలో నిత్యం జరిగే సంఘటనలు సమస్యలు మా దృష్టికి తీసుకురండి. వాటి పరిష్కారానికి 'నమస్తే తెలంగాణ' చొరవ చూపుతుంది. మీరు ఫోన్ కానీ వాట్సప్ కానీ చేయాల్సిన మా నెంబర్లు.

ముషీరాబాద్	శ్రీనివాస్	8096677484
రాంనగర్	మురళి	8125124912
చిక్కడపల్లి	గణేష్	9581445299
బషీర్‌బాగ్	వేణు	7793962464
కవాడిగూడ	విజయ్‌కుమార్	8919922014
దోమలగూడ	శ్రీధర్	9052789666

'మధువలకబోసే నీ చిలిపి కళ్ళు'

త్యాగరాయగానసభ: మల్లెల కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గానసభ ప్రధాన వేదికపై మధువలకబోసే నీ చిలిపి కళ్ళు-శీర్షికన సినీసంగీత విభావరి జరిగింది. కార్యక్రమంలో సినీనటుడు చలపతిరావుకు శోభన్‌బాబు జయంతిని పురస్కరించుకుని ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో దాత ఏ.విజయ్‌కుమార్ పాల్గొని టి.చలపతిరావును ఘనంగా సత్కరించారు.వర్ధమాన గాయనీ గాయకులచే సినీసంగీత విభావరిని నిర్వహించారు.

మానసికస్థితి సరిగా లేక మహిళ అదృశ్యం

దోమలగూడ: మానసికస్థితి సరిగ్గాలేని మహిళ అదృశ్యమైన సంఘటన ముషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది.దీనికి సంబంధించి ముషీరాబాద్ పోలీస్‌స్టేషన్ ఎస్సై రామారావు కథనం ప్రకారం ముషీరాబాద్ బాపూజీ నగర్‌కు చెందిన ఎన్.జయలక్ష్మి (31)భర్త కుమార్,పిల్లలతో కలిసి నివసిస్తుంది. గతనెల 31న రాత్రి 12:30 గంటలకు ఇంట్లో ఎవరికి చెప్పకుండా బయటకు వెళ్ళి తిరిగి రాలేదు.దీంతో తెలిసిన వారితో పాటు స్థానికంగా వెతికినా కుటుంబసభ్యులకు ఆచూకీ లభించలేదు. బుధవారం ముషీరాబాద్ పోలీసులను ఆశ్రయించిన జయలక్ష్మి తండ్రి లక్ష్మన్న కూతురు అదృశ్యమైనట్లు ఫిర్యాదు చేశారు.

టీఎస్ఆర్టీసీ అభివృద్ధిలో ప్రతీ ఒక్కరి కృషి

చైర్మన్ సోమారపు సత్యనారాయణ



నూతన సంవత్సరం సందర్భంగా బస్‌భవన్‌లో ఆర్టీసీ ఎండీతో కలిసి కేక్ చేస్తున్న చైర్మన్ సోమారపు సత్యనారాయణ తదితరులు

నమస్తే తెలంగాణ,సిటీ బ్యూరో:తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ(టీఎస్ఆర్టీసీ) అభివృద్ధిలో ప్రతీ ఒక్కరి కృషి ఉందని టీఎస్ఆర్టీసీ చైర్మన్ సోమారపు సత్యనారాయణ అభిప్రాయపడ్డారు. గత సంవత్సరంతో పోలిస్తే ఈ ఏడాది మరింత పురోభివృద్ధి సాధించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఆయన అభిలాషించారు. బుధవారం బస్‌భవన్‌లో ఆర్టీసీ ఎండీ రమణారావుతో కలిసి చైర్మన్ న్యూ ఇయర్ కేక్‌కట్‌చేసి ఉద్యోగులకు శుభాకాంక్షలు తెలిపారు. 2017లో కొన్ని డిపోలు లాభాల్లోకి వచ్చాయని , ప్రస్తుత సంవత్సరం ఇంకా కృషిచేస్తే డిపోలన్నీ లాభాల్లోకి వచ్చే అవకాశముందన్నారు. దీనికి అందరి సహకారం అవసరమన్నారు. ఆర్టీసీ ఎండీ రమణారావు మాట్లాడుతూ సంస్థ మరింత పుంజుకోవడానికి చర్యలు తీసుకుంటున్నట్లు స్పష్టం చేశారు. కొత్త ప్రణాళికలతో ముందుకు వెళ్తున్నామని తెలిపారు. కార్మికులు, ఉద్యోగులు మరింత వేగం అందుకుంటే సంస్థ పతాక స్థాయికి చేరుకుంటుందన్నారు. సమావేశంలో ఈడీ వేణు, ఎస్పీఆర్ఎం కిరణ్‌రెడ్డి పాల్గొన్నారు.

'చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలి'



సమావేశంలో మాట్లాడుతున్న బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎర్రసత్యనారాయణ తదితరులు

ముషీరాబాద్, జనవరి 3(నమస్తే తెలంగాణ): మహిళలకు చట్టసభలు, నామినేటెడ్ పదవులలో 33 శాతం రిజర్వేషన్లు కల్పించేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎర్ర సత్యనారాయణ విజ్ఞప్తి చేశారు. బుధవారం విద్యానగర్‌లోని బీసీ భవన్‌లో బీసీ మహిళా విభాగం ఆధ్వర్యంలో సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన సావిత్రిబాయి పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ప్రతిపాదిత పరిశీలిత మహిళా బిల్లులో 50 శాతం రిజర్వేషన్లు కలించాలన్నారు. బీసీ మహిళా సంక్షేమ సంఘం అధ్యక్షురాలు శారదాగౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మహిళా నేతలు రమ్య, లక్ష్మి, వెల్పుల బిక్షపతి, జీవిత, అంజి, అశోక్, రాంబావు, శివశంకర్, నరసింహారావు, పవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

'24 గంటల ఉచిత కరెంటు అద్భుతం'



రైతులతో మాట్లాడుతున్న పులిగారి గోవర్ధన్‌రెడ్డి

కవాడిగూడ, డిసెంబర్ 3: రాష్ట్రంలో రైతన్నలకు 24 గంటలు ఉచిత కరెంట్ అందించడం పట్ల దేశవ్యాప్తంగా ప్రతిఒక్కరూ సీఎం కేసీఆర్‌ను అభినందిస్తున్నారని, ఆయన తీసుకున్న 24 గంటల కరెంట్ సరఫరా నిర్ణయం చరిత్రాత్మకమని తెలంగాణ అడ్వకేట్ జేఏసీ కో- కన్వీనర్ పులిగారి గోవర్ధన్‌రెడ్డి అన్నారు. జనవరి 1 నుండి తెలంగాణ గ్రామాల్లో 24 గంటల కరెంట్ సరఫరా చేయడం పట్ల హర్షంవ్యక్తం చేస్తూ బుధవారం కవాడిగూడ డివిజన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన కొందరు రైతులతో కరెంట్ సరఫరా గురించి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మట్లాడుతూ రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ అందించడంతో ఎంతో ఆనందాన్నివ్యక్తం చేస్తున్నారని, ఈ ఘనత కేవలం కేసీఆర్‌కే సాధ్యమైందన్నారు.ఈ ఘనతకు దేశంలో ఎందరో నాయకులు అభినందిస్తున్నారని తెలిపారు.

రాష్ట్రానికి పెద్దకొడుకు 'సీఎం కేసీఆర్':హోంమంత్రి



కుట్టు మిషిన్లను పంపిణీ చేస్తున్న హోం మంత్రి నాయిని, కార్పొరేటర్ శ్రీనివాస్‌రెడ్డి, ఎన్ఆర్ఐలు జ్యోతిరెడ్డి, వెంకట్ తదితరులు

రాంనగర్,జనవరి 3: కేసీఆర్ తెలంగాణ ప్రజలకు పెద్ద కొడుకు లాంటివాడని, ప్రజల కష్టాలు తెలిసిన నాయకుడు కాబట్టే అధికారంలోకి వచ్చాక సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక కార్యచరణతో అభివృద్ధిలో సీఎం కేసీఆర్ ముందుకు వెళ్తున్నారని హోం మంత్రి నాయిని నర్సింహారెడ్డి అన్నారు. రాంనగర్ డివిజన్ ఎన్ఆర్ఐలు జ్యోతిరెడ్డి, వెంకట్ ఎక్క, లతచౌదరి,రాజేష్ ల సహకారంతో హరినగర్ మహిళలకు ఉచితంగా కుట్టు మిషిన్లను బుధవారం హోం మంత్రి నాయిని నర్సింహారెడ్డి, కార్పొరేటర్ శ్రీనివాస్‌రెడ్డి పంపిణీ చేశారు.అనంతరం నాయిని మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా రైతులకు ఉచితంగా 24 గంటల కరెంట్ సరఫరా చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి సీఎం కేసీఆర్ అని కొనియాడారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను పూర్తి స్థాయిలో అమలు చేస్తున్న ఘనత తెలంగాణ ప్రభుత్వానికే దక్కిందన్నారు. ఆమెరికా, విదేశాల్లో నివాసిస్తున్న వారు తెలుగు ప్రజల కోసం సేవ చేయడానికి ముందుకు రావడం అభినందనీయమన్నారు.ఎన్ఆర్ఐ జ్యోతి రెడ్డి మాట్లాడుతూ నేనుకూడా పేద కుటుంబం నుంచి వచ్చానని, కట్టుమిషన్ పై మహిళల దుస్తులు కుట్టి ఓ సాఫ్టవేర్ కంపెనీ పెట్టే స్థాయికి ఎదిగిన్నట్లు ఆమె తెలిపారు.కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రాంనగర్ డివిజన్ తో పాటు ముషీరాబాద్ నియోజకవర్గంలో కూడా ఎలాంటి సమస్యలు ఉన్న వాటిని పరిష్కరించేందుకు జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ ద్వారా నిధులు మంజూరు చేయిస్తానన్నారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు షర్ఫొద్దీన్, పెంటా రెడ్డి, వార్డు కమిటీ సభ్యులు ముదిగొండ మురళీ,సుభద్ర, లీలదేవి, లలిత,నాయకులు సిరిగిరి శ్యాంకుమార్, కొండమడుగు మధు, విజయకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మహిళల విద్యాప్రధాత 'సావిత్రీ బాయిపూలే'

నివాళులర్పించిన కార్పొరేటర్లు, నాయకులు,ప్రజాసంఘాలు



సావిత్రి బాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించిన మహిళా బీసీ సంఘం నాయకురాలు

చిక్కడపల్లి:బీసీ,ఎస్సీ.ఎస్టీ చైతన్య వేదిక ఆధ్వర్యంలో...

ముషీరాబాద్ నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల్లో బుధవారం సావిత్రిబాయిపూలే జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. విద్యావ్యాప్తి, మహిళల్లో చైతన్యం తీసుకురావడానికి సావిత్రి బాయి పూలే చేసిన సేవలను గుర్తు చేసుకున్న వివిధ పార్టీల నాయకులు, ప్రజా ప్రతినిధులు సావిత్రి బాయిపూలే చిత్ర పటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ముషీరాబాద్‌లో టీఆర్ఎస్ పార్టీ నాయకుడు బాబురావు ఆధ్వర్యంలో సావిత్రి బాయిపూలే జయంతి వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా సావిత్రి బాయిపూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడంతోపాటు మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు.

-ముషీరాబాద్/బషీర్‌బాగ్/చిక్కడపల్లి/గానసభ



సావిత్రీబాయి పూలే జయంతి సభలో ప్రసన్న..





ముషారాబాద్:సావిత్రి బాయిపూలే జయంతి సందర్భంగా అధ్యాపకురాలిని సత్కరిస్తున్న టీఆర్ఎస్ నేత బాబురావు

'పార్టీ బలోపేతానికి కృషి చేయాలి'



మంత్రి నాయిని నర్సింహారెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న శ్రీనివాస్ రావుయాదవ్

చిక్కడపల్లి,జనవరి3:పార్టీ బలోపేతానికి కృషి చేయాలని హోంమంత్రి నాయిని నర్సింహారెడ్డి నాయకులు,కార్యకర్తలకు పిలుపునిచ్చారు.శ్రీ లక్ష్మి గణపతి దేవాలయం చైర్మన్ బీఎన్ శ్రీనివాస్‌రావు యాదవ్ ఆధ్వర్యంలో బుధవారం హోంమంత్రి నాయిని నర్సింహారెడ్డిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాశం రవి,జీ.వై.గిరి,పున్న సత్యనారాయణ, చంద్రశేఖర్ యాదవ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

మహిళల ఎదుగుదలకు సర్కార్ కృషి

బీసీ కమిషన్ సభ్యుడు వకుళాభరణం కృష్ణమోహన్‌రావు



సావిత్రిబాయి పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న వకుళాభరణం కృష్ణమోహన్‌రావు,భాగ్యలక్ష్మి, దశరథలక్ష్మి శివకుమారి,ఎ.శ్రీనివాస్

కాచిగూడ,జనవరి 3: రాజకీయాలకు అతీతంగా తెలంగాణలోని మహిళలు ఆర్థికంగా ఎదగడానికి అనేక సంక్షేమ పథకాలను సీఎం కేసీఆర్ ప్రవేశపెడుతున్నాడని తెలంగాణ బీసీ కమిషన్ సీనియర్ సభ్యుడు డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు అన్నారు. ఓబీసీ మహిళా సమాఖ్య జాతీయ కమిటీ చైర్‌పర్సన్ మల్కెడికర్ భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో బుధవారం రాత్రి కాచిగూడ కార్యాలయంలో సావిత్రిబాయిపూలే 187వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన వకుళాభరణం, భాగ్యలక్ష్మీతో పాటు ప్రతినిధులు సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సావిత్రిబాయిపూలే మహిళల కోసం 58 పాఠశాలలు స్థాపించి చరిత్ర సృష్టిచ్చిందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి దశరథలక్ష్మి, అక్కెనపల్లి శ్రీనివాస్, శివకుమారి, పీబీ రాణీ, అక్కెనపల్లి మాధవి, రేణుక, ముకుంధ రాధ, అలివేలు, నవనీత,పద్మా, రమాదేవి, రవికుమార్ ముదిరాజ్, వెంకటేష్,మహేష్, మధుసూదన్‌గౌడ్ పాల్గొన్నారు.

ఉద్యోగులు కష్టపడితేనే..

గ్రంథాలయాలు అభివృద్ధి:చైర్‌పర్సన్ ప్రసన్న



గ్రంథాలయం చైర్‌పర్సన్ ప్రసన్నతో టీఎన్జీవో గ్రంథాలయ సెంట్రల్ ఫోరం ఉద్యోగ సంఘాల నేతలు, గ్రంథాలయ ఉద్యోగులు

త్యాగరాయగానసభ: ఉద్యోగుల సంక్షేమంతోనే గ్రంథాలయాల అభివృద్ధి సాధ్యమని హైదరాబాద్ గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ కే.ప్రసన్న అన్నారు. బుధవారం గ్రంథాలయ ఉద్యోగ సంఘాల నేతలు టీఎన్జీవో గ్రంథాలయ సెంట్రల్ ఉద్యోగుల ఫోరం ఉద్యోగులు మహేందర్, అయోధ్య, వేదకళతో పాటు సీసీఎల్ ఉద్యోగులు వెంకటేశ్వర్‌రెడ్డి, రాధా శాస్త్రి ప్రసన్నకు కలిసి ఉద్యోగుల సంక్షేమ అంశాలపై చర్చించారు. ప్రసన్న మాట్లాడుతూ ఉద్యోగుల సంక్షేమమే లక్ష్యంగా బాధ్యతలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వానికి, ఉద్యోగులకు మధ్యవారధిగా గ్రంథాలయాల పురోభివృద్ధికి చిత్తశుద్ధితో కృషిచేయనున్నట్లు ఆమె తెలిపారు.

'పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి'



వైద్య శిబిరంలో మందులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి తదితరులు

కాచిగూడ,డిసెంబర్ 3: పేద, మధ్య తరగతి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించినప్పుడే తగిన గుర్తింపు ఉంటుందని అంబర్‌పేట ఎమ్మెల్యే కిషన్ రెడ్డి అన్నారు. నల్లకుంట డివిజన్‌లోని గోల్నాక కూరగాయల మార్కెట్‌లో బుధవారం ఉచిత మెగా వైద్య శిభిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి ప్రారంభించి మాట్లాడుతూ పేద ప్రజల కోసం నియోజక వర్గంలో స్వచ్ఛంద సంస్థలు విరివిగా ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలని ఆయన కోరారు.ఈ వైద్య శిబిరంలో కంటి, దంత, బీపీ, షుగర్, తదితర పరీక్షలు దాదాపు 300 మందికి అనుభవజ్ఞులైన డాక్టర్ల చేత వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ప్రజల ఆరోగ్యాలను దృష్టిలో పెట్టుకొని పలు స్వచ్ఛంద సంస్థలు వైద్య శిబిరాలను నిర్వహించి వారి ఆరోగ్యాలను కాపాడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో శ్యామ్ రాజ్, డాక్టర్లు ఎంజిలా, ఉమాపతి,రుక్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



బాగ్‌అంబర్‌పేట డివిజన్ బీజేపీ కార్యవర్గ సమావేశం ఆ పార్టీ డివిజన్ అధ్యక్షుడు చుక్కా జగన్ అధ్యక్షతన బుధవారం కరీనా ఫంక్షన్‌హాల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి హాజరై.. మాట్లాడారు.వచ్చే ఎన్నికల లక్ష్యంగా పార్టీ శ్రేణులు ప్రణాళికా బద్ధంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఆపార్టీ నాయకులు బి.పద్మావెంకట్‌రెడ్డి, నీలకంఠంరాజు, సి.నర్సింగ్‌రావు, ఏడెల్లిఅజయ్‌కుమార్ పాల్గొన్నారు.-గోల్నాక

ఆంజనేయస్వామి దేవాలయం హుండీ లెక్కింపు



శ్రీ ఆంజనేయ స్వామి హుండీని లెక్కిస్తున్న సిబ్బంది

చిక్కడపల్లి,జనవరి3:చిక్కడపల్లి వివేక్‌నగర్ శ్రీఆజంనేయస్వామి దేవాలయంలో బుధవారం హుండీ లెక్కింపు కార్యక్రమం చేపట్టారు.దేవాదాయ శాఖ అధికారి మోహన్ రెడ్డి సమక్షంలో హుండీ లెక్కింపు కార్యక్రమం జరిగింది.దేవాలయం చైర్మన్ ఆకుల శ్రీనివాస్,ఈవో హేమంత్‌కుమార్ మాట్లాడుతూ 58 రోజులకుగాను రూ.4లక్షల 22వేలు ఆదాయం వచ్చినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో దర్మకర్తలు రాజశేఖర్, ప్రభుషా, వంశీ,ప్రభాకర్‌యాదవ్,బీ.మనోహర్,నరేష్‌రెడ్డి,రాజశేఖర్, వంశీ, సతమ్మ ,కే.రాములమ్మ,దయనంద్, రచ్చశ్రీనివాస్,కృష్ణమూర్తి పాల్గొన్నారు.

నేడు ప్రహరీ గోడ నిర్మాణ పనులు ప్రారంభం

చిక్కడపల్లి వివేక్‌నగర్ శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో బుధవారం ప్రహరీ గోడ నిర్మాణ పనులు ప్రారంభం అయ్యాయి.పాత ప్రహరీ గోడను కూల్చి అదే స్థానంలో కొత్త ప్రహరీ గోడ నిర్మిస్తున్నట్లు దేవాలయం చైర్మన్ ఆకుల శ్రీనివాస్,ఈవో హేమంత్‌కుమార్ తెలిపారు.

బస్తీలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

కార్పొరేటర్ ఎక్కాల చైతన్య



తడి,పొడి చెత్త డబ్బాలను పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ ఎక్కాల చైతన్యకన్నా తదితరులు

కాచిగూడ,జనవరి 3: వ్యాధులు ప్రబలకుండా ప్రతి వీధి, బస్తీలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని డివిజన్ ప్రజలకు కాచిగూడ కార్పొరేటర్ ఎక్కాల చైతన్యకన్నా సూచించారు. ప్రభుత్వం చేపట్టిన శుభ్రత, పరిశుభ్రత కార్యాక్రమంలో భాగంగా బుధవారం కాచిగూడ చెప్పల్‌బజార్‌లోని కార్యాలయంలో కార్పొరేటర్ డివిజన్ ప్రజలకు 500 చెత్తబుట్టలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బస్తీలోని స్థానికులు తడిచెత్తను ఒక డస్ట్‌బిన్‌లో..పొడి చెత్తను మరో డస్ట్‌బిన్‌లో వేసి శుభ్రత పాటించాలన్నారు. కార్యక్రమంలో ప్రకాష్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

శబరిమలకు బయలుదేరిన అయ్యప్ప స్వాములు



ఇరుముడితో శబరిమలకు బయలుదేరిన గురుస్వాములు సుదగాని లక్ష్మణ్‌గౌడ్, దూసరి శ్రీనివాస్‌గౌడ్, అయ్యప్పస్వాములు

కాచిగూడ,జనవరి 3: అయ్యప్ప నామస్మరణలతో రత్నానగర్ ప్రాంతమంతా భక్తి మయమయింది. నల్లకుంట డివిజన్ రత్నానగర ప్రాంతానికి చెందిన అయ్యప్ప స్వాములు బుధవారం శ్రీ శ్యామ్‌మందిర్‌లో ప్రత్యేక పూజలు నిర్వహించి ఇరుముడి కట్టుకుని శబరిమలైకు బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా గురుస్వాములు సుదగాని లక్ష్మణ్‌గౌడ్, దూసరి శ్రీనివాస్‌గౌడ్, గుట్ట శ్రీనివాస్, సతీష్‌చంద్ర, వెంకటేష్ గౌడ్, మహేష్ రాజు, రాజు, కార్తీక్, నవీన్, వంశీచందర్‌తో పాటు 20 మంది స్వాముల బృందంతో కలిసి వెళ్లారు.

ఎమ్మార్పీఎస్ రాజకీయ

శిక్షణా తరగతుల పోస్టర్ ఆవిష్కరణ



తహసీల్దార్ కార్యాలయం ఎదుట వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

గోల్నాక, జనవరి 3:ఈనెల 6నుంచి 7 వరకు రెండు రోజుల పాటు నల్లగొండజిల్లా నాగార్జున సాగర్‌లో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రెండు తెలుగు రాష్ట్రాల రాజకీయ శిక్షణా తరగుతులను విజయవంతం చేయాలని కోరుతూ మంగళవారం అంబర్‌పేట తహసీల్దార్ కార్యాలయం ముందు వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఎమ్మార్పీఎస్ నేతలు బివీ. రమణ, బట్టు దాస్‌రావ్‌మాదిగ, బి.నాగేశ్వర్‌రావు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

ఎల్ ఈడీ బల్బులు మాయం

కాచిగూడ,జనవరి 3: గదిలో దాచిపెట్టిన ఎల్‌ఈడీ బల్బులను గుర్తుతెలియని వ్యక్తులు దొంగిలించిన సంఘటన కాచిగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. డీఎస్సై శ్రీను కథనం ప్రకారం గోల్నాక డివిజన్‌లోని వివిధ ప్రాంతాల్లో విద్యుత్ స్తంభాలకు ఎల్‌ఈడీ బల్బులను అమర్చడానికి కాంట్రాక్టర్ మంగళవారం రాత్రి నెహ్రూనగర్‌లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని రూమ్‌లో 4 ఎల్‌ఈడీ బల్బులను పెట్టి వెళ్లిపోయాడు. బుధవారం వచ్చి చూసేసరికి అవి కన్పించలేదు.వెంటనే కాచిగూడ పోలీస్‌స్టేషన్‌లో సూపర్‌వైజర్ మన్సూర్ అహ్మద్ ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు డీఎస్సై శ్రీను తెలిపారు.

'ఎస్సీ వర్గీకరణను సాధించడానికి కృషిచేయాలి'

కాచిగూడ,జనవరి 3: ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధతను సాధించడానికి మాదిగలు ఒకే తాటిపై ఉంటూ మరో దండోరా ఉద్యమానికి సిద్ధం కావాలని ఎమ్మార్పీఎస్ జాతీయ పోలిట్ బ్యూరోసభ్యుడు ఎడవెల్లి యాదయ్య మాదిగ పిలుపునిచ్చారు. బుధవారం కాచిగూడలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ విషయంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వాలతో పాటు కేంద్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేకపోవడం వలనే మాదిగలు మరోసారి రోడ్డుపైకి వచ్చే దుస్థితి ఏర్పాడిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణలో మరింతగా ఎమ్మార్పీఎస్‌ను బలోపేతం చేయడానికి కమిటీలను వేసినట్లు ఆయన పేర్కొన్నారు. తెలంగాణలోని జిల్లాలోని మండల, గ్రామాలలో ఎమ్మార్పీఎస్ పార్టీని పటిష్ట పరిచేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. పార్లమెంట్ సమావేశల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశ పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. రెండు రాష్ట్రాల్లో వర్గీకరణ జరిగితేనే ఇరు రాష్ట్రాల మాదిగలకు న్యాయం జరుగనున్నట్లు తెలిపారు.

ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి

- నివాళులర్పించిన అధికారులు, ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు



అబిడ్స్ : సావిత్రిబాయి పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సాంఘిక సంక్షేమ వసతి గృహం విద్యార్థులు



అబిడ్స్ : బాబురెడ్డి నగర్‌లో నివాళులర్పిస్తున్న టీఆర్‌ఎస్ నాయకులు మనోహర్ గైక్వాడ్, రాజు, సోని, కె బాబురావు, డి శ్రీనివాస్, యు పాండు

అబిడ్స్, జనవరి 3 నమస్తే తెలంగాణ : సావిత్రి బాయి పూలే జయంతి సందర్భంగా మంగళ్‌హాట్ డివిజన్ పరిధిలోని బాబురెడ్డి నగర్‌లో ఆమె విగ్రహానికి టీఆర్‌ఎస్ నాయకులు మనోహర్ గైక్వాడ్, రాజు, సోని, కె. బాబురావు, డి.శ్రీనివాస్, యు.పాండు తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. టీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు ఆర్వీ మహేందర్‌కుమార్ సావిత్రిబాయి పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆర్వీ మహేందర్‌కుమార్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే గొప్ప సంఘ సంస్కర్త అని అన్నారు. ఆమె ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ పాటు పడాలని పిలుపునిచ్చారు.

ఎంజే మార్కెట్ సాంఘిక సంక్షేమ (ఎస్సీ) వసతి గృహంలో..

సావిత్రి బాయి పూలే జయంతిని పురస్కరించుకుని బుధవారం రాత్రి ఎంజే మార్కెట్ సాంఘిక సంక్షేమ (ఎస్సీ) వసతి గృహంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం విద్యార్థి ఇంటెనుక అరుణ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ కుల, మతాలకు అతీతంగా సమాజాన్ని చైతన్యవంతం చేసిన సావిత్రిబాయి పూలే స్త్రీ విముక్తి విద్యతోనే సాధ్యమని ప్రపంచానికి చాటి చెప్పారని అన్నారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ విద్యార్థులు రవీందర్, నరేందర్, నర్సింహా, శ్రీను బచ్చలకూర, సైదులు, రమేష్, మహేందర్, వెంకట్ పాల్గొన్నారు.

నిజాం కళాశాలలో..

బేగంబజార్ : మహిళలు, పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలు విద్యతోనే అభివృద్ధి చెందుతారనే దిశగా పాఠశాలలు ప్రారంభించిన తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని నిజాం కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సయ్యద్ రహమాన్, వైస్ ప్రిన్సిపాల్ బాలబ్రహ్మాచారిలు అన్నారు. బుధవారం కళాశాలలోని సమావేశ మందిరంలో విద్యార్థులు నిర్వహించిన సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన వారు ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు హిమబిందు, మురళీధర్, తిరుపతినాయక్, కళాశాల విద్యార్థులు పృథ్వీరాజ్, ప్రేమ్‌కుమార్, నరేష్, అజయ్, శృతి, దివ్య, చందనతో పాటు విద్యార్థినులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



అబిడ్స్ : సావిత్రిబాయి పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళర్పించిన టీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు ఆర్వీ మహేందర్‌కుమార్ తదితరులు



బేగంబజార్ : సావిత్రిబాయి పూలే చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పిస్తున్న వైస్ ప్రిన్సిపాల్ బాలబ్రహ్మాచారి, విద్యార్థులు

వర్గీకరణను వ్యతిరేకిస్తూ 6న కలెక్టర్లకు వినతిపత్రం అందజేస్తాం: జాతీయ మాలల ఐక్య వేదిక



సమావేశంలో మాట్లాడుతున్న ఆవుల బాలనాథం

సుల్తాన్‌బజార్, జనవరి 3 : ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ ఈ నెల 6న రాష్ట్రంలోని అన్ని జిల్లా ల కలెక్టర్‌లను కలిసి వినతిపత్రం అందజేయనున్నట్లు జాతీయ మాలల ఐక్య వేదిక అధ్యక్షుడు ఆ వుల బాలనాథం, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు బే రా బాలకిషన్‌లు పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం కోఠిలోని జాతీయ మాలల ఐక్య వేదిక కా ర్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణలో ప్రధాని నుంచి కింది స్థాయి నాయకులను రాష్ట్ర బీజేపీ నాయకులు కిషన్‌రెడ్డి తప్పుదోవ పట్టిస్తున్నారని, ఆయనను పార్టీ నుంచి బహిష్కరించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో సుమారు 30 లక్షల మంది మాలలు ఉండగా వారికి సరైన రాజకీయ గుర్తింపు దక్కడం లేదన్నారు. ఈ విషయంలో అన్ని పార్టీల్లో ఉన్న మాల ప్రజాప్రతినిధులు ఆయా పార్టీలపై ఒత్తిడి తేవాలని లేని పక్షంలో వారు పార్టీలను వదలాలని సూచించారు. రాబోయే ఎన్నికలలో మాలలకు ద్రోహం చేసే ఏ పార్టీకి తాము ఓట్లు వేయబోమన్నారు. మన ఓటు–మన సీటు నినాదంతో ముందుకు సాగుతామని వారు వివరించారు. మాలలు శాంతి కాముకులని, వారి అభ్యున్నతికి నిధులు కేటాయించాలని ముఖ్యమంత్రి కేసీఆర్‌కు వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ మాలల ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షురాలు జీ లక్ష్మిదేవి, రాష్ట్ర మాలల ఐక్య వేదిక యువత అధ్యక్షుడు మాదాసు అభినయ్, గ్రేటర్ యూత్ ప్రెసిడెంట్ కిషోర్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ డ్రైవర్‌తో వాగ్వాదానికి దిగిన ఆటో డ్రైవర్ రిమాండ్

బేగంబజార్, జనవరి 3 : నడిరోడ్డుపై ఆర్టీసీ డ్రైవర్‌తో వాగ్వాదానికి దిగి అసభ్య పదజాలంతో దూషించిన ఓ ఆటో డ్రైవర్‌పై బేగంబజార్ పోలీసులు కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. పోలీసుల కథనం ప్రకారం.. ఈనెల 1వ తేదీన మోజాం జాహి మార్కెట్ సిగ్నల్ సమీపంలో రోడ్డుపై వెళ్తున్న క్వాలిస్ వాహనం సడెన్ బ్రేక్ వేయడంతో దాని వెనకాల వస్తున్న ఆర్టీసీ బస్సు డ్రైవర్ కూడా సడెన్ బ్రేక్ వేశాడు. దీంతో బస్సు వెనకాల వస్తున్న ఆటో డ్రైవర్ ఆర్టీసీ బస్సును వెనకనుంచి ఢీకొట్టడంతో ఆటో స్వల్పంగా ధ్వంసమైంది. దీంతో ఆటో డ్రైవర్ అబ్దుల్ ఖలీల్ ఆర్టీసీ డ్రైవర్ సురేష్‌ను అసభ్య పదజాలంతో దూషించాడు. ఈ మేరకు సురేష్ పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేయడంతో ఆటో డ్రైవర్‌పై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు.



చాదర్‌ఘాట్ ప్రభుత్వ పాఠశాలలో డ్రైనేజీ పొంగుతుండడంతో జలమండలి సిబ్బందితో దగ్గరుండి మరమ్మతులు చేయిస్తున్న గన్‌ఫౌండ్రి కార్పొరేటర్ మమతా సంతోష్‌గుప్త – సుల్తాన్‌బజార్

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

సుల్తాన్‌బజార్, జనవరి 3 : విద్యుత్ ఫీడర్లలో మరమ్మతుల కారణంగా గురువారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనుందని అధికారులు తెలిపారు. ఈఎన్టీ దవాఖాన ఫీడర్ పరిధిలోని ఇంతియాజ్ కాంప్లెక్స్, బడీచౌడీ మెయిన్‌రోడ్, హరిమజీద్, ఎంసీహెచ్ బిల్డింగ్, సీబీఐ ఫీడర్ పరిధిలోని గుజరాతి గల్లీ, మిథిలా కాంప్లెక్స్, ట్రూప్‌బజార్, ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్, వైశ్యాబ్యాంక్, సాగర్‌ప్లాజా, రంగమహల్ ఫీడర్ పరిధిలోని ఉస్మానియా మెడికల్‌కాలేజ్, పోస్టల్ డిపార్ట్‌మెంట్ సర్వీస్, బసేరా హోటల్, ట్రూప్‌బజార్ ఫీడర్ పరిధిలోని రామకృష్ణా 35 ఎంఎం థియేటర్, ట్రూప్‌బజార్, రిలయన్స్ బిల్డింగ్, ఆర్ఎంకే కాంప్లెక్స్, సెంట్రల్ బ్యాంక్, జాంబాగ్ ఫీడర్ పరిధిలోని వసంత్‌విహార్, సెంట్రల్‌బ్యాంక్, మయూరి హోటల్, మహారాష్ట్ర బ్యాంక్,వీవీ ఫంక్షన్‌హాల్, జాంబాగ్, గురుద్వారా ఫీడర్‌పరిధిలోని పత్తర్‌కా మజీద్, గౌలిగూడ రామమందిరం, సంతోష్ మెడికల్‌హాల్, సంజయ్‌నగర్, సంజయ్‌నగర్‌బస్తీ, ఆర్టీసీ వర్క్‌షాప్, గోల్ బంగ్లా, గౌలిగూడ చమన్, ఫైర్‌స్టేషన్, గణేష్‌మందిరం, నందిని హోటల్, ఓల్డ్ సీబీఎస్, గౌలిగూడ, గురుద్వారా, టెలిఫోన్ ఎక్స్చేంజ్, జాంబాగ్, పూసలబస్తీ, ఉస్మాన్‌గంజ్, ట్రాన్స్‌పోర్ట్ ఏరియా, పూల మార్కెట్, కన్యాపాఠశాల, ముక్తియార్‌గంజ్, దర్గా తదితర ప్రాంతాల్లో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 3 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనుందని వారు తెలిపారు.



సుల్తాన్‌బజార్ : కేటీఆర్ ఫ్యాన్స్ అసోషియేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన 2018 నూతన సంవత్సరం క్యాలెండర్‌ను టీఆర్‌ఎస్ నాయకులు ఆర్వీ మహేందర్‌కుమార్ బుధవారం కోఠిలోని కార్యాలయంలో ముఖ్య అతిథిగా హాజరై ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వినయ్ పాల్గొన్నారు.



అబిడ్స్ : కిషన్‌బాగ్‌లోని శ్రీ కాశిబుగ్గ శ్రీ మురళీ మనోహర్ ఆలయానికి చెందిన క్యాలండర్‌ను ఆలయ ఆవరణలో ఆవిష్కరిస్తున్న మూసీరివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ప్రేమ్‌సింగ్ రాథోడ్ తదితరులు



అబిడ్స్ : తెలంగాణ వాణిజ్య పన్నుల శాఖ అబిడ్స్ డివిజన్ నూతన క్యాలండర్‌ను ఆవిష్కరించారు. అబిడ్స్ డివిజన్ డిప్యూటీ కమిషనర్ సీతాలక్ష్మి, తెలంగాణ వాణిజ్య పన్నుల శాఖ కేంద్ర సంఘం అసోసియేట్ అధ్యక్షుడు రహమత్ అలిలు ఆవిష్కరించారు. కార్యక్రమంలో అబిడ్స్ డివిజన్ అద్యక్షుడు వాసిఫ్ అలీ తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికీ తిరిగి ఓటరు జాబితా పరిశీలన

అబిడ్స్, జనవరి 3 నమస్తే తెలంగాణ : ఓటరు జాబితాలో పేర్లు గల్లంతైన వారిని గుర్తించేందుకు ఇంటింటికీ తిరిగి ఓటరు జాబితాను పరిశీలిస్తున్నట్లు టీఆర్‌ఎస్ నాయకుడు మనోహర్ గైక్వాడ్ పేర్కొన్నారు. మంగళ్‌హాట్ డివిజన్ పరిధిలోని గుఫానగర్‌లో ఆయన ఇంటింటికీ తిరిగి ఓటరు జాబితాను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ఓటరు జాబితాలో పేర్లు తొలగిపోయిన వారు తమ పేర్లను నమోదు చేయించుకోవాలని కోరారు.



గుఫానగర్‌లో ఓటరు జాబితాను పరిశీలిస్తున్న టీఆర్‌ఎస్ నాయకుడు మనోహర్ గైక్వాడ్

నాంపల్లి

సయ్యద్‌నగర్‌లో సీవరేజి లైన్ పనులు ప్రారంభం

అహ్మద్‌నగర్,జనవరి3: అహ్మద్‌నగర్ డివిజన్‌లో చేపడుతున్న పలు అభివృద్ధి పనులపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సయ్యద్‌నగర్‌లో రూ.5 లక్షలతో చేపట్టనున్న సీవరేజి లైన్ పనులను ఎమ్మెల్యే జాఫర్ మెరాజ్ హుస్సేన్ బుధవారం ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధి కోసం నిరతరం కృషి చేయనున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో ఏమైనా సమస్యలు ఉంటే తెలుపాలని స్థానికులకు సూచించారు.ఈ కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ కో-ఆప్షన్ సభ్యుడు మహమూద్ , కార్పొరేటర్ ఆయేషా రుబీనాలు పాల్గొన్నారు.

ఆశంఅలీ కాంపౌండ్‌లో

సీసీ రోడ్ల పనులు ప్రారంభం



సీసీ రోడ్డు పనులను పరిశీలిస్తున్న ఏఈ విటోబా

అహ్మద్‌నగర్,జనవరి3: అహ్మద్‌నగర్ డివిజన్‌లో జీహెచ్‌ఎంసీ అధికారులు చురుకుగా పలు అభివృద్ధి పనులు చేపడుతున్నారు. బుధవారం ఆశంఅలీ కాంపౌండ్‌లో రూ.2 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. ఇటీవల రూ.2.60 లక్షలతో పోచమ్మ బస్తీలో , రూ.5 లక్షలతో నెహ్రూ నగర్‌లో సీసీ రోడ్ల నిర్మాణం పూర్తిచేసిన అధికారులు బడాబజార్ ఆశంఅలీ కాంపౌండ్‌లో రూ.2 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టారు. అభివృద్ధి పనులను జీహెచ్‌ఎంసీ ఏఈ విటోబా తదితరులు పర్యవేక్షించారు.

మెహిదీపట్నంలో లోప్రెషర్

సమస్య పరిష్కారానికి చర్యలు



జాన్‌దార్ నగర్‌లో పర్యటిస్తున్న జలమండలి డీజీఎం సదానంద్,మెహిదీపట్నం డివిజన్ ఏరియాకమిటీ సభ్యులు

మెహిదీపట్నం జనవరి 3: ప్రజలకు మంచినీటి సమస్యలను పరిష్కరించడానికి జలమండలి అధికారులు చర్యలు తీసుకోవాలని నాంపల్లి నియోజకవర్గం జాఫర్‌మెరాజ్‌హుస్సేన్ ఆదేశించడంతో బుధవారం జలమండలి డీజీఎం సదానంద్ మెహిదీపట్నం డివిజన్ జాన్‌దార్‌నగర్‌లో పర్యటించారు.మెహిదీపట్నం కార్పొరేటర్ మాజిద్‌హుస్సేన్ సూచనలతో వార్డు కమిటీ సభ్యులు సమీఉల్లాచాంద్ ఈ సందర్భంగా నీటి సమస్యల గురించి వివరించారు.జాన్‌దార్‌నగర్‌లో లోప్రెషర్ సమస్యపై స్థానికులు ఆయనకు చేసిన ఫిర్యాదుతో డీజీఎం సదానంద్ఇక్కడ సమస్యలను పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటానని ఈసందర్భంగా హామీ ఇచ్చారు.

గోల్కొండ పోలీస్ స్టేషన్ పరిధిలో వ్యక్తి అదృశ్యం

మెహిదీపట్నం: ఇంట్లో నుంచి బయటకు వెళ్లిన ఓ వ్యక్తి అదృశ్యం అయిన సంఘటన గోల్కొండ పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం చోటుచేసుకుంది.షేక్‌పేట్ ఓయూ కాలనీలో నివసించే మాటూరి సిద్ధార్థ(40) సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా పని చేస్తున్నాడు.కొన్ని రోజులుగా ఆర్థిక సమస్యలతో బాధ పడుతున్న అతడు మంగళవారం ఇంట్లో నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు.దీంతో కుటుంబసభ్యులు బుధవారం గోల్కొండ పోలీస్ స్టేషన్‌లో సిద్ధార్థ అదృశ్యం అయినట్లు ఫిర్యాదు చేశారు.కేసు దర్యాప్తులో ఉంది.



సిద్ధార్థ(పాతఫొటో)

రెడ్‌క్రాస్ పాఠశాలకు

నిధులు మంజూరు

అదనపు గదులకు రూ. 67.50 లక్షలు



మాసబ్‌ట్యాంక్‌లోని రెడ్‌క్రాస్ బాలికల పాఠశాల

అహ్మద్‌నగర్,జనవరి3: అహ్మద్‌నగర్ డివిజన్ మాసబ్‌ట్యాంక్ రెడ్‌క్రాస్ బాలికల పాఠశాలలో అదనపు గదుల నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయి. ఈ పాఠశాలలో మొత్తం 7 అదనపు గదుల నిర్మాణానికి ప్రభుత్వం రూ.67.50 లక్షల నిధులు మంజూరు చేసింది. రెడ్‌క్రాస్ బాలికల పాఠశాలలో క్రమశిక్షణతో పాటు ప్రైవేటు పాఠశాలలతో పోటీపడి విద్యాభ్యాసం కొనసాగుతుండడంతో భారీఎత్తున వస్తున్న అడ్మిషన్లపై గతంలో ఇక్కడ పరిమితి విధించారు.
కాగా ఇటీవల తెలంగాణ ప్రభుత్వ హయాంలో ఈ పరిమితిని సడలించడంతో అడ్మిషన్లు పెరిగి ఒక్కో తరగతిలో 70-80 మందికి పైగా విద్యార్థినులు చదువుకుంటున్నారు. అంతేకాక ఇక్కడ పదవ తరగతిలో సైతం 90 శాతం ఫలితాలు వస్తుండడంతో ఉన్నత పాఠశాలలో కూడా అడ్మిషన్లు పెరిగిపోయాయి. దీనిని పరిగణనలోకి తీసుకున్న సర్వ శిక్షా అభియాన్ అధికారులు అదనపు తరగతి గదుల నిర్మాణానికి చేసిన ప్రతిపాదనలకు స్పందించిన ప్రభుత్వం గత విద్యాసంవత్సరం(2016-17)లో రెండు గదుల నిర్మాణానికి రూ.17. 50 లక్షలు , ఈ విద్యాసంవత్సరం(2017-18)లో మరో 5 అదనపు గదుల నిర్మాణానికి రూ.50 లక్షలు మంజూరు చేసినట్లు ఎస్‌ఎస్‌ఏ అసిస్టెంట్ ఇంజినీర్ యాకూబ్ తెలిపారు.గత విద్యా సంవత్సరంలో మంజూరైన 2 అదనపు గదులను పాఠశాల 2 వ అంతస్తులో నిర్మించేందుకు యోచిస్తున్న ఎస్ ఎస్ ఏ అధికారులు కొత్తగా మంజూరైన 5 గదుల నిర్మాణానికి పాఠశాలలో స్థలాన్వేషణ చేస్తున్నారు. కాగా మాసబ్‌ట్యాంక్‌లో 1999లో రెడ్‌క్రాస్ సొసైటీ సౌజన్యంతో ప్రభుత్వం ఏర్పాటుచేసిన ఈ పాఠశాలను 2006లో అదనపు భవనంతో విస్తరించగా సర్వ శిక్షా అభియాన్ అధికారులు తాజాగా మరో 7 గదుల నిర్మాణానికి ఏర్పాట్లు చేస్తున్నారు.

మౌలిక సదుపాయాల కల్పనకు కృషి

రెడిహిల్స్ డివిజన్ పర్యటనలో ఎమ్మెల్యే జాఫర్‌మెరాజ్ హుస్సేన్



రెడిహిల్స్ డివిజన్ చింతల్‌బస్తీలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే జాఫర్‌మెరాజ్‌హుస్సేన్, డిప్యూటీ కమిషనర్ డాక్టర్ తిప్పర్తి యాదయ్య తదితరులు

మెహిదీపట్నం జనవరి 3:ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడం కోసం జీహెచ్‌ఎంసీ అధికారులు ప్రణాళికాబద్ధంగా పని చేయాలని ఎమ్మెల్యే జాఫర్‌మెరాజ్ హుస్సేన్ అన్నారు.బుధవారం సాయంత్రం రెడిహిల్స్ డివిజన్ చింతల్‌బస్తీ ప్రాంతంలో ఎమ్మెల్యే సర్కిల్ -12 డిప్యూటీ కమిషనర్ డాక్టర్ తిప్పర్తి యాదయ్య,కార్పొరేటర్ ప్రతినిధి ఎండీ. సుభాన్ అధికారులతో కలిసి విస్తృతంగా పర్యటించారు.ఈ సందర్భంగా స్థానిక ప్రజలు బస్తీలో నెలకొని ఉన్న సమస్యల ను అధికారులకు ఏకరువు పెట్టారు.రోడ్లు అధ్వానంగా ఉన్నాయని,మంచి నీటి సమస్య తీవ్రంగా ఉందని,మ్యాన్‌హోల్‌లు పాడై ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని,వీధి దీపాలు సరిగా పని చేయడం లేదని,పారిశుద్ధ్య సిబ్బంది సరిగా విధులు నిర్వర్తించడంలేదని,మురుగు నీటి పారుదల అస్తవ్యస్తంగా ఉందన్నారు. స్పందించిన ఎమ్మెల్యే అధికారులకు ఈ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ప్రజల కోసం పని చేస్తున్నాం:డిప్యూటీ కమిషనర్

రెడిహిల్స్ డివిజన్ చింతల్ బస్తీలో పర్యటన సందర్భంగా ప్రజలు చేసిన ఫిర్యాదులకు డిప్యూటీ కమిషనర్ తిప్పర్తి యాదయ్య స్పందించారు.అభివృద్ధి విషయంలో తెలంగాణ ప్రభుత్వం ఎక్కడా రాజీ లేకుండా పని చేస్తుందన్నారు.అధికారులు ప్రజల కోసమే నిరంతరం పని చేస్తున్నారని సమస్యలను గుర్తించినందున వాటిని పరిష్కరించడానికి అభివృద్ధి పనులు చేపడుతామని తిప్పర్తి యాదయ్య పేర్కొన్నారు.

నేడు కరెంట్ ఉండని ప్రాంతాలు

మెహిదీపట్నం: విద్యుత్ లైన్‌లలో మరమ్మతుల కారణంగా ఆసిఫ్‌నగర్ విద్యుత్ సబ్‌డివిజన్ పరిధిలోని 11 కేవీ సాబేర్‌నగర్ ఫీడర్ బాలాజీనగర్,సత్యనారాయణ నగర్, మందులగూడ,ఉషోదయ కాలనీ,ప్రియాకాలనీ,నవోదయ కాలనీ,వివేక్‌నగర్,పూలమార్కెట్,గుడిమల్కాపూర్ ప్రాంతాలలో గురువారం ఉదయం9 నుంచి సాయంత్రం 5వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు మెహిదీపట్నం సీబీడీ అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు.

చికిత్స పొందుతూ

యాచకుడు మృతి



మృతిచెందిన రహమత్‌అలీ

మెహిదీపట్నం: అపస్మారక స్థితిలో ఉన్న ఓ యాచకుడిని చికిత్స నిమిత్తం ఉస్మానియా దవాఖానలో చేర్పించగా అతడు చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన హబీబ్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో బుధవారం చోటు చేసుకుంది.వివరాల్లోకి వెళితే ఆగాపుర వద్ద ఉన్న మసీదు బయట రహమత్ అలీ అనే వ్యక్తి డిసెంబర్ 27న అపస్మారక స్థితిలో ఉండగా పోలీసులు గుర్తించి అతడిని చికిత్స కోసం ఉస్మానియాకు తరలించారు. చికిత్స పొందుతూ బుధవారం మధ్యాహ్నం మృతి చెందారు.పోలీసులు కేసు దర్యాప్తుచేస్తున్నారు.

13 నుంచి కోవెల రంగనాయక స్వామి సంక్రాంతి ఉత్సవాలు



నానల్‌నగర్ కోవెల రంగనాయకస్వామి ఆలయం వద్ద సంక్రాంతి ఉత్సవాల కరపత్రం ఆవిష్కరిస్తున్న దృశ్యం

మెహిదీపట్నం జనవరి 3: చారిత్రాత్మక కోవెల రంగనాయక స్వామి ఆలయంలో ఈ నెల 13 నుంచి 15వరకు మూడు రోజుల పాటు సంక్రాంతి ఉత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ ప్రతినిధులు తెలిపారు.బుధవారం లంగర్‌హౌస్‌నానల్‌నగర్ కోవెల రంగనాయకస్వామి ఆలయం వద్ద సంక్రాంతి ఉత్సవాల కరపత్రం ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో దేవాదాయశాఖ ఈవో మహేందర్ రెడ్డి,ఆలయ కమిటీ ప్రతినిధులు నర్సింగ్‌రావు,విజయ్‌బాబు,ప్రభాకర్,జనార్దన్,ఎం.కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

హుమాయూన్‌నగర్‌లో వైట్‌టాపింగ్ రోడ్డు

పనులను పర్యవేక్షించిన అధికారులు

మెహిదీపట్నం జనవరి3:ప్రజలకు రవాణాలో ఇబ్బందులు తొలిగించడానికి జీహెచ్‌ఎంసీ ఇంజినీరింగ్ అధికారులు చురుకుగా పనిచేస్తున్నారు. బుధవారం మెహిదీపట్నం హుమాయూన్‌నగర్ రోడ్డులో డీఈ దేవేందర్ ఆదేశాలతో ఏఈ సిద్ధిఖీ వైట్‌ట్యాపింగ్ పనులను చేపట్టారు.ప్రభుత్వం వైట్‌ట్యాపింగ్ రోడ్ల నిర్మాణానికి చర్యలు తీసుకుంది. నాంపల్లి నియోజకవర్గంలో ఎమ్మెల్యే జాఫర్‌మెరాజ్‌హుస్సేన్ సూచనలతో ఈఈ కృష్ణ పర్యవేక్షణలో జీహెచ్‌ఎంసీ డీఈలు,ఏఈలు వైట్‌ట్యాపింగ్ పనులు చేపడుతున్నారు.

వైట్ ట్యాపింగ్ రోడ్లు బాగున్నాయి

మెహిదీపట్నం,హుమాయూన్‌నగర్ రోడ్డులో బుధవారం వైట్ ట్యాపింగ్ పనులను అధికారులు చేపట్టారు రు.అభివృద్ధి పనుల విషయంలో అధికారులు చురుకుగా పని చేసే సత్ఫలితాలు వస్తాయని మెహిదీపట్నం డివిజన్ కార్పొరేటర్ మాజిద్‌హుస్సేన్,విజయ్‌నగర్ కాలనీ కార్పొరేటర్ ప్రతినిధి జాఫర్‌ఖాన్ తెలిపారు.డివిజన్ అభివృద్ధికి కృషి చేయనున్నట్లు తెలిపారు.



హుమాయూన్‌నగర్ రోడ్డులో వైట్‌ట్యాపింగ్ పనులను పర్యవేక్షిస్తున్న జీహెచ్‌ఎంసీ ఏఈ సిద్ధిఖీ

పాదాచారుల వంతెన పనులపై పురోగతి

వివిధ విభాగాల అధికారులతో జోనల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి సమీక్షాసమావేశం



పాదచారుల వంతెన పనుల సమీక్ష సమావేశంలో పాల్గొన్న అధికారులు

చార్మినార్, జనవరి 3: ట్రాఫిక్ సమస్యతోపాటు అధికారులను పట్టిపీడిస్తున్న పార్కింగ్ సమస్యలను వీలైనంత వరకు పరిష్కరించాలని అధికారులు నిర్ణయం తీసుకున్నారు. చార్మినార్ సమీపంలోని ఆర్టీసీ బస్‌డిపోతోపాటు ప్రతిపాదిత ఖిల్వత్ పెన్షన్ కార్యాలయంలో తాత్కాలిక పార్కింగ్‌ను నిర్వహించాలని అధికారులు ప్రతిపాదించారు. అందుకు అనుగుణంగా వారంరోజుల్లోనే సంబంధిత పనులను చేపట్టాలని తీర్మాణించారు. బుధవారం జోనల్ కమిషనర్ కార్యాలయంలో వివిధ విభాగాల అధికారులతో చార్మినార్ పాదాచారుల పనులపై సమిక్షాసమావేశాన్ని నిర్వహించారు. అనంతరం జోనల్ కమిషనర్ మాట్లాడుతూ ప్రస్తుతం చార్మినార్ వద్ద చేపడుతున్న పాదాచారుల వంతెన పనులను త్వరలో మక్కా మసీదు వరకు నిర్వహించడానికి ఏర్పాట్లను జీహెచ్‌ఎంసీ ఆధ్వర్యంలో పూర్తి చేసినట్లు తెలిపారు. ట్రాఫిక్ అధికారుల అనుమతులు లభించిన వెంటనే ట్రాఫిక్ మళ్లింపును పూర్తి చేసి పనులు చేపట్టడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఇప్పటికే టెండర్ ప్రక్రియ పూర్తికావచ్చిందన్నారు. ట్రాఫిక్ పోలీసులు అనుమతులు జారీ చేయగానే పాదాచారుల వంతెన పనులను వేగవంతగా చేపట్టనున్నామని తెలిపారు.

వాహనాల పార్కింగ్ పనులు ప్రారంభం..

పాతనగరంలో గత కొన్ని సంవత్సరాలుగా పార్కింగ్ సమస్యలు తీవ్రస్థాయిలో ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. గతంలో జీహెచ్‌ఎంసీ ఆధ్వర్యంలో ఖిల్వత్ సమీపంలోని ఫెన్షన్ కార్యాలయంలో పార్కింగ్ కోసం బహుళ అంతస్తుల భవనాన్ని నిర్మించడానికి అధికారులు ప్రయత్నాలు చేశారు. అందుకు అనుగుణంగా అనేక డిజైన్లను తయారు చేశారు. కొన్ని డిజైన్‌లను ఫైనల్ చేసి భవనాన్ని నిర్మాణం చేపట్టడానికి టెండర్లను పిలిచారు.కాని ఆశించిన స్థాయిలో టెండర్లు రాకపోవడంతో ఆ ప్రతిపాదన అక్కడితో నిలిచి పోయింది. దీంతో జీహెచ్‌ఎంసీనే సొంత నిధులతోనే పార్కింగ్ భవనాలను నిర్మాణం చేయడానికి సమాయత్తం అవుతుంది. గతంలో జరిగిన ఉన్నతస్థాయి అధికారుల సమీక్షాసమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. అందులో భాగంగా చార్మినార్ సమీపంలో ప్రస్తుతం కొనసాగుతున్న ఆర్టీసీ భవనంతోపాటు ఖిల్వత్‌లోని ఫెన్షన్ కార్యలయాన్ని పార్కింగ్ కోసం సిద్ధం చేయాలని బుధవారం మరోమారు జరిగిన సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. ప్రస్తుతం ఆయా ప్రాంతాల్లోని భవనాలను నేల మట్టం చేసి త్వరలోనే తాత్కలిక పార్కింగ్ కేంద్రాలను కొనసాగిస్తామని తెలిపారు. ఈ బుధవారం జరిగిన సమీక్ష సమావేశంలో ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాస్‌తోపాటు జోనల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి, ట్రాఫిక్ అడిషనల్ కమిషనర్ తాజుద్దీన్, డీసీ అశోక్ సామ్రాట్, ట్రాఫిక్ ఏసీపీ నాగయ్య, ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

షాదీముబాకర్ చెక్కులు అందజేత



షాదీముబారక్ చెక్‌ను అందిస్తున్న ఇనాయత్ అలీ బాక్రీ, టీఆర్ఎస్ నాయకులు

చార్మినార్, జనవరి 3: మైనార్టీల జీవితాల్లో వెలుగులు నింపడానికి రాష్ట్ర ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని సెట్విన్ చైర్మన్ మీర్ ఇనాయత్ అలీ బాక్రీ తెలిపారు. బుధవారం ఆయన సెట్విన్ కార్యాలయంలో షాదీముబారక్ లబ్ధిదారులకు చెక్కులను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి మైనార్టీ జీవితాల్లో వెలుగులు నింపడానికి ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. అందులో భాగంగా ఆడపిల్లల వివాహాలకు అవసరమైన ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నారని తెలిపారు. ఆర్థికంగా నిలబడి కుటుంభాన్ని ఆర్థిక ఇబ్బందుల నుంచి తప్పించడానికి నిరుద్యోగ మైనార్టీ యువతకు వడ్డీ రహిత రుణాలను అందిస్తున్నారని తెలిపారు. మైనార్టీ వర్గీయులకు కావలసిన సౌకర్యాల కల్పనలో శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నారని తెలిపారు. అదే సమయంలో ఆర్థిక స్థోమత లేని మైనార్టీ వర్గీయుల ఇండ్లలో ఆనంధానుభూతులు నింపడానికి ఉపయుక్తమైన చర్యలకు శ్రీకారం చుట్టారని తెలిపారు. పాతనగరంలో ఎంతో మంది పేద ముస్లిం ఇండ్లలో అవివాహితుల వివాహాలు జరగడానికి సహకరించారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన షాదీముభారక్ పథకంలో వేలాది మందికి లబ్ధిచేకూరిందన్నారు. ఈ కార్యక్రమంలో కాలికబర్, నూర్‌ఖాన్ బజార్ ప్రాంతానికి చెందిన 5 కుటుంబాల లబ్ధిదారులకు షాదీముబారక్ పథకంలో మంజూరైన చెక్కులను అందించారు. ఈ కార్యక్రమంలో లాయక్ అలీ, అనిల్, రూపేష్ యాదవ్, షేక్ షర్ఫుద్దీన్, రజా అలీ, మల్లిఖార్జున్, మహ్మద్ ఇలియాస్ ఖురేషీ తదితరులు పాల్గొన్నారు.

అషూర్‌ఖానాల స్థలాలను పరిరక్షించాలని జోనల్ కమిషనర్‌కు టీఆర్ఎస్ నాయకుల వినతి



అషూర్‌ఖానాలను రక్షించాలని కోరుతూ వినతిపత్రం చూపిస్తున్న నాయకులు

చార్మినార్, జనవరి 3: పాతనగరంలోని అషూర్‌ఖానాలు అన్యాక్రాంతమవుతున్నాయని ఆవేధన వ్యక్తం చేస్తూ షియా వర్గీయులు ఎంతో పవిత్రంగా భావించే అషూర్‌ఖానాలను కబ్జదారుల నుండి పరిరక్షించాలని టిఆర్ఎస్ నాయకులు కోరుతున్నారు. హుస్సేనిఅలంలోని అషూర్‌ఖానాలపై కన్నెసిన కొందరు కబ్జదారులు ఏకంగా అషూర్‌ఖానా ప్రైవేట్ స్థలంలో ఉందని నకిలీ పత్రాలు సృష్టించి కబ్జాచేయడానికి ప్రయత్నిస్తున్నారని తెలిపారు. అషూర్‌ఖానాలో కొనసాగుతున్న అక్రమ నిర్మాణాలను వెంటనే నిలుపుదల చేయాలని కోరుతూ బుధవారం టిఆర్ఎస్ నాయకులు జోనల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డిని కలిసి వినతి పత్రం అందించారు. టీఆర్ఎస్ నాయకులు లాయక్ అలీతోపాటు అషూర్‌ఖానాల పరిరక్షణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

'కేసీఆర్ పాలన రాష్ట్రానికే గర్వకారణం'



చెక్కులను అందజేస్తున్న మాజీ కార్పొరేటర్ సమద్ బిన్ అబ్దాద్

చాంద్రాయణగుట్ట, జనవరి 3(నమస్తే తెలంగాణ): తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ చేపడుతున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలు ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తున్నాయని ఉప్పుగూడ డివిజన్ మజ్లిస్ మాజీ కార్పొరేటర్ సమద్ బిన్ అబ్దాద్ అన్నారు. బుధవారం అశోక్‌నగర్ కమ్యూనిటీహాలు కార్యాలయంలో అర్హులైన 23 మందికి కల్యాణ లక్ష్మి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ ముఖ్యమంత్రి తీసుకోని నిర్ణయాలను తీసుకుంటూ తెలంగాణను నెంబర్‌వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దడానికి కేసీఆర్ కృషి చేస్తున్నారన్నారు. నూతన సంవత్సర కానుకగా రైతులకు 24 గంటలు ఉచిత కరెంటును అందించడం రాష్ట్రానికే గర్వకారణమన్నారు. పేదింటి ఆడపిల్లల పెండ్లిల్ల కోసం రూ. 75 వేలను కల్యాణలక్ష్మి పథకంలో అందించడం సంతోషంగా ఉందన్నారు. బండ్లగూడ మండల పరిధిలో దరఖాస్తులు చేసుకున్న వారిలో 23 మందికి తన చేతుల మీదుగా చెక్కులను పంపిణీ చేయడం సంతోషాన్నిచ్చిందన్నారు. సంక్షేమ ఫలాలు ప్రజలకు అందేలా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బందితో పాటు మజ్లిస్ నాయకులు వరకాల నాగరాజు, కె.సురేశ్, సి.హెచ్. కృష్ణ, జ్ఞానేశ్వర్ తదితరలున్నారు.

క్యాలెండర్‌ను ఆవిష్కరణ



చార్మినార్: విద్యార్థులను ఉపాధ్యాయులే భావిభారత పౌరులుగా తీర్చిదిద్దాలని హోం మంత్రి నాయిని నర్సింహారెడ్డి తెలిపారు. బుధవారం తన నివాసంలో పాతనగరంలోని జామియా మొమిత్ పాఠశాల నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఫారుఖ్ హుస్సేన్, డాక్టర్ మౌలానా హఫీజ్ మహ్మద్ సాబేర్ పాషాఖాద్రీ, మహ్మద్ ఇలియాస్ ఖురేషీ పాల్గొన్నారు.

అంధవిద్యార్థులకు దుప్పట్లు పంపిణీ



లాల్‌దర్వాజలోని కేసీఆర్ సేవా మండలి ఆధ్వర్యంలో దారుషిఫాలోని ఆంధుల పాఠశాల విద్యార్థులకు నూతన సంవత్సరం సందర్భంగా దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సేవా మండలి అధ్యక్షుడు ఎ. మల్లికార్జునరావు మాట్లాడుతూ.. దుప్పట్లు చలికాలంలో విద్యార్థులకు ఉపయోగపడుతాయని ఉద్దేశ్యంతో పంపిణీ చేయడం జరిగిందన్నారు.

– చాంద్రాయణగుట్ట, జనవరి 3(నమస్తే తెలంగాణ)

ఘనంగా సావిత్రీబాయిపూలే జయంతి

చాంద్రాయణగుట్ట, జనవరి 3(నమస్తే తెలంగాణ): దేశంలోనే మహిళల చదువుల కోసం పాఠశాలను ప్రారంభించి చైతన్య పరిచిన సావిత్రీబాయి పూలే 187వ జయంతిని పాతనగరంలో ఘనంగా జరుపుకొన్నారు. బుధవారం చాంద్రాయణగుట్ట ఇందిరానగర్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రాజు ముదిరాజ్ ఆధ్వర్యంలో సావిత్రిభాయిపూలే చిత్రపటానికి పూలమాల వేసి విద్యార్థులు, ఉపాధ్యాయులు అనురాధాగౌడ్, మాధవిలతో పాటు పలువురు ఘనంగా నివాళుర్పించారు. జంగమ్మెట్ డివిజన్ టీమాస్ ఫోరం ఆధ్వర్యంలో సావిత్రిభాయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. లాల్‌దర్వాజ వెంకట్‌రావు స్మారకోన్నత పాఠశాలలో యువజన కాంగ్రెస్ హైదరాబాద్ మహిళా ఉపాధ్యక్షురాలు ఎస్. శైలజ ఆధ్వర్యంలో సావిత్రిభాయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సావిత్రిభాయిపులే అడుగుజాడల్లో నడిచి మహిళా విద్యాభివృద్ధి కోసం కృషి చేయాలన్నారు.



జంగమ్మెట్‌లో టీమాస్ ఫోరం ఆధ్వర్యంలో..



ఇందిరానగర్ ప్రభుత్వ పాఠశాలలో..

సీసీ కెమెరాల నీడలో టప్పాచబుత్రా

○ 900 పైచిలుకు.. 600 కెమెరాలకు జియో ట్యాగింగ్ పూర్తి

○ మరిన్ని కెమెరాల ఏర్పాటుకు చర్యలు : ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్



కార్వాన్, జనవరి 3: ఆసిఫ్‌నగర్ డివిజన్ పరిధిలోని టప్పాచబుత్రా పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రధాన రహదారులతో పాటు అన్ని కాలనీలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసేందుకు ఇన్‌స్పెక్టర్ సిహెచ్ చంద్రశేఖర్ పాటు పడుతున్నారు. ఇప్పటికే పలు ప్రాంతాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసిన **పోలీసులు** మిగిలిన ప్రాంతాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసేందుకు ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారు. సీసీ కెమెరాల ఏర్పాటుతో దొంగతనాలను నివారించడంతో పాటు భద్రత ఉంటుందని ప్రజలలో అవగాహన కల్పించేందుకు పోలీసులు ప్రయత్నాలు చేస్తున్నారు. బస్తీలు, కాలనీలలో చీమ చిటుక్కుమన్నా ఇట్లే తెలుసుకునేందుకు ఈ సీసీ కెమెరాలు ఎంతో దోహద పడుతున్నాయి. ఇప్పటి వరకు పలు ప్రాంతాలలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల ద్వారా పోలీసులు అనేక కేసులను చేధించారు. అంతే కాకుండా నగరంలో చోటు చేసుకున్న అనేక కేసులను పోలీసులు సీసీ కెమెరాల పుటేజ్‌ల ఆధారంగా చేధించిన విషయం విదితమే. ఐతే ప్రభుత్వ పరంగా అనేక ప్రధాన మార్గాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసిన టప్పాచబుత్రా పోలీసులు స్థానికంగా ఉన్న జిర్రా వ్యాపారుల ద్వారా కూడా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకున్నారు. దీంతో పాటు బస్తీలు, కాలనీలలో కూడా సమావేశాలను ఏర్పాటు చేసి అంతా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు చేపడుతున్నారు. పోలీస్ శాఖ ప్రవేశ పెట్టిన నేను సైతం కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని ప్రచారం చేస్తున్నారు. రక్షణలో భాగంగా ప్రతి పౌరుడు యూనిఫాం లేని పోలీసుగా మారేందుకు కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని ప్రచారాన్ని చేపడుతున్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని మహేష్ నగర్ కాలనీలో కూడా సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని పోలీసులు చేసిన విజ్ఞప్తి మేరకు కాలనీ అసోసియేషన్ హయ్యర్ రిజల్యూషన్‌తో కూడిన సీసీ కెమెరాలను ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చారు. త్వరలోనే సీసీ కెమెరాలను ఏర్పాటు చేసేందుకు కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు పనులను ప్రారంభించనున్నారు.

ఫలిస్తున్న పోలీసుల ప్రయత్నాలు..

నేను సైతం కార్యక్రమంలో భాగంగా అందరు సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని టప్పాచబుత్రా పోలీసులు చేస్తున్న ప్రయత్నాలు ఫలిస్తున్నాయి. పోలీసుల సూచనల మేరకు బస్తీలు, కాలనీలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకునేందుకు ముందుకు వస్తున్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని సీసీ కెమెరాలపై నిఘా ఉంచేందుకు గాను పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానం చేయాలని పోలీసులు కోరుతున్నారు.

టప్పాచబుత్రా పోలీస్ స్టేషన్ పరిధిలో ఇప్పటికే తొమ్మిది వందల పైచిలుకు సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగింది. అందులో 612 సీసీ కెమెరాలకు జియో ట్యాగింగ్ జరిగింది, మిగిలిన వాటికి కూడా జియో

నేరాల నియంత్రణకు కృషి : సీఐ సీహెచ్.చంద్రశేఖర్



ట్యాగింగ్ చేయనున్నాం. మరిన్ని సీసీ కెమెరాలను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం. ప్రజలు కూడా నేను సైతంలో భాగంగా తమ నివాసాలు, వ్యాపార, వాణిజ్యసముదాయాల ముందు సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని అవగాహన కల్పిస్తున్నాం.

ఘనంగా సావిత్రీబాయి పూలే జయంతి



సావిత్రీబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న సుధారాణి, సత్యనారాయణ, అలేఖ్య తదితరులు

తెలుగుయూనివర్సిటీ, జనవరి 3: మహిళల అభివృద్ధి విద్యతోనే సాధ్యమని 1848లోనే గుర్తించి విద్యావశ్యకతకు ప్రత్యేకంగా పాఠశాలను స్థాపించిన సావిత్రీబాయిపూలే దేశంలో తొలి ఉపాధ్యాయురాలుగా గుర్తింపు పొందారని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ఆచార్యులు, అకాడమిక్ సెల్ డైరక్టర్ ఇ.సుధారాణి పేర్కొన్నారు. సామాజిక ఉద్యమకారిణి సావిత్రిబాయిపూలే 188వ జయంతి నాంపల్లిలో గల పొట్టిశ్రీరాములు తెలుగువిశ్వవిద్యాలయం సమావేశమందిరంలో బుధవారం జరిగింది. సావిత్రిబాయిపూలే జయంతిని ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకోవాలని ఆమె సూచించారు. కనీసం మహిళాఉపాధ్యాయదినోత్సవంగానైనా జరిపేల ప్రభుత్వం కృషి చేయాలని సుధారాణి కోరారు. తెలుగువర్సిటీ ఉపకులపతి ఆచార్య ఎస్వీ సత్యనారాయణ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే స్థాపించిన సత్యశోధక్ సమాజ్ భారత సమాజంలో పెనుమార్పులు రావడానికి దోహదపడిందని, ఆమె ఆశయాలను కొనసాగించేల ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. సమాజానికి సావిత్రీబాయిపూలే స్ఫూర్తిదాతగా నిలిచారని తెలుగువర్సిటీ ఇంచార్జి రిజిస్ట్రార్ అలేఖ్య పేర్కొన్నారు.విశ్వవిద్యాలయం ఎస్సీ, ఎస్టీ సెల్ అధ్యక్షులు నూనె వెంకటయ్యతో పాటు అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

కార్వాన్‌లో..



శారదానగర్ చౌరస్తాలోని మహాత్మాజ్యోతిరావ్‌పులే విగ్రహం వద్ద సావిత్రి బాయిపూలేకు నివాళులర్పిస్తున్న బీసీ ఐక్యవేదిక నాయకులు



మెహిదీపట్నం: క్రిస్మస్‌కు తెలంగాణ ప్రభుత్వం అందచేసిన కానుకలను లబ్దిదారులకు అందరికీ అందేలా కార్వాన్ నియోజకవర్గం ఎమ్మెల్యే కౌసర్‌మొయినుద్దీన్ కృషి చేయడంతో బుధవారం టోలిచౌకి ఎమ్మెల్యే కార్యాలయంలో ఆయన వివిధ ప్రాంతాల చర్చిల పాస్టర్లు ఘనంగా సన్మానించారు.



శాంతిభద్రతలను కాపాడటంలో ఇటీవల సీసీ కెమెరాల పాత్ర పెరిగిందని వీటిని ప్రతి ఒక్కరూ ఏర్పాటు చేసుకోవాలని హబీబ్‌నగర్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ పరవస్తు మధుకర్‌స్వామి అన్నారు. బుధవారం సాయంత్రం పోలీస్ స్టేషన్‌లో ఆయన వ్యాపారులతో సీసీ కెమెరాల ఏర్పాటుపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. – మెహిదీపట్నం

కమ్యూనిటీహాల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన



జియాగూడ, జనవరి 3: జియాగూడ డివిజన్ రంగనాథ్‌నగర్‌లో కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు బుధవారం డివిజన్ కార్పొరేటర్ మిత్రకృష్ణ, జీహెచ్‌ఎంసీ 13 ఏఈ శ్రీనివాస్‌లు శంకుస్థాపన చేశారు. జీహెచ్‌ఎంసీ ద్వారా 8లక్షల నిధులతో ఈ పనులను పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రంగనాథ్‌నగర్ వెల్ఫేర్ సొసైటీ ప్రతినిధులు శంకర్, సత్యనారాయణ, రంగనాథస్వామి దేవాలయ ప్రధాన అర్చకులు శేషాచార్యులు, టీఆర్‌ఎస్ నాయకులు అత్తాపూర్ రాజేశ్, ముకుందరావు, సాయికన్న తదితరులు పాల్గొన్నారు.

పురానాపూల్ చౌరస్తాలో త్వరలో ట్రాఫిక్ సిగ్నల్ ఏర్పాటు



పురానాపూల్ చౌరస్తాలో ట్రాఫిక్ సిగ్నల్ ఏర్పాటు కోసం గోషామహల్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, జియాగూడ డివిజన్ కార్పొరేటర్ మిత్రకృష్ణలు సర్వే నిర్వహించారు. అనంతరం కార్పొరేటర్ మిత్రకృష్ణ త్వరలో పురానాపూల్ చౌరస్తాలో ప్రయాణికులకు ట్రాఫిక్ ఇబ్బందులను తొలగించేందుకు నూతన సిగ్నల్స్, జీబ్రా క్రాసింగ్ లైన్ తదితర వంటి వాటిని ఏర్పాటు చేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో టీఆర్‌ఎస్ నాయకులు అత్తాపూర్ రాజేష్, మనోజ్, జహంగీర్, ట్రాఫిక్ పోలీసులు పాల్గొన్నారు.

మంచినీటి పైప్‌లైన్ పనులు ప్రారంభం



మంచినీటి పైప్‌లైన్ నిర్మాణ పనులు ప్రారంభిస్తున్న కార్పొరేటర్ బంగారి ప్రకాశ్

కార్వాన్, జనవరి 3: గుడిమల్కాపూర్ డివిజన్‌లోని భోజగుట్టలోని గుడిసెవాసులకు డబుల్ బెడ్‌రూంలు నిర్మిస్తున్న నేపథ్యంలో ఖాళీ చేసిన గుడిసెవాసులకు పక్కనే ఉన్న ఖాళీ స్థలంలో ప్రత్యామ్నయ వసతులు కల్పిస్తున్నారు. ఈ క్రమంలో స్థానికులకు మంచినీటి సౌకర్యం కోసం నూతన పైప్‌లైన్ నిర్మాణ పనులను కాఱ్పొరేటర్ బంగారి ప్రకాశ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భోజగుట్టలో అత్యధికంగా రాష్ట్రంలోనే 1824 డబుల్ బెడ్‌రూంలను 13 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించడం జరుగుతుందని అన్నారు. కాగా ప్రస్తుతం ఇక్కడ గుడిసెలు వేసుకొని నివసిస్తున్న వారికి పక్కనే ఉన్న ఖాళీ స్థలంలో గుడిసెలు నిర్మించి వారికి ప్రత్యామ్నయ వసతులు కల్పించడం జరుగుతుందని అన్నారు. మరికొద్ది రోజుల్లో ఇండ్ల నిర్మాణం ప్రారంభం అవుతుందని త్వరలోనే పూర్తి చేసి అర్హులైన లబ్ధి దారులకు అందజేయడం జరుగుతుందని బంగారి ప్రకాష్ తెలిపారు. ప్రజలకు మంచినీరు, విద్యుత్, డ్రైనేజీ వ్యవస్థ వంటి మౌలిక సదుపాయాల్లో సమస్యలు రాకుండా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ ఏఈ విష్ణువర్ధన్ రెడ్డి తో పాటు టీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.



గౌడ కులస్థుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పురానాపూల్ పూలేకోనె సొసైటీ అధ్యక్షుడు నవీన్‌గౌడ్‌కు వినతి పత్రం ఇస్తున్న వేణుగౌడ్ తదితరులు. – కార్వాన్











ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి కృషి

- సుచిత్ర రోడ్డువిస్తరణ పనులను వేగంగా పూర్తిచేయాలి
- చింతల్-పద్మానగర్ రింగురోడ్డు వరకు రహదారి విస్తరణకు ప్రణాళికలు రూపొందించాలి : ఎమ్మెల్యే కేపీ వివేకానంద్


ట్రాఫిక్ అధికారులతో సమావేశమైన ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

పేట్‌బషీరాబాద్, జనవరి 3 : ట్రాఫిక్ సమస్యలేకుండా చేసేందుకు కృషి చేస్తానని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. నియోజకవర్గం పరిధిలో పెరుగుతున్న జనాభాతో ఎదురవుతున్న ట్రాఫిక్ సమస్యను అధిగమించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రణాళికలపై ఆయన ట్రాఫిక్ పోలీసులతో కుత్బుల్లాపూర్‌లోని ఆయన నివాసం వద్ద సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనాభా రోజు రోజుకు రెండింతలు అవుతుండడంతో సుచిత్ర, ఐడీపీఎల్, షాపూర్‌నగర్ కూడళ్లలో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడుతుదన్నారు. జీడిమెట్ల డివిజన్ పరిధిలోని సుచిత్ర (44వ నంబర్ జాతీయ రహదారి) వద్ద జరుగుతున్న విస్తరణ పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. అదే విధంగా సుచిత్ర రోడ్డులోని బ్రిడ్జి విస్తరణ పనులు జరుగనున్న నేపథ్యంలో ట్రాఫిక్ సమస్యను అధిగమించేందుకు తాత్కాలిక రోడ్డును వేయించామన్నారు. పనులు వేగంగా జరిపించాలని అధికారులకు సూచించారు. అదే విధంగా ఐడీపీఎల్ చౌరస్తాలో నుంచి పద్మానగర్ ఫేజ్-1 మీదుగా పద్మానగర్ రింగు రోడ్డు, చింతల్ ఫాంతూశ్ నుంచి శ్రీనివాసనగర్, ప్రసూనగర్ మీదుగా పద్మానగర్ రింగు రోడ్డు వరకు ఉదయం, సాయంత్రం సమయాల్లో ట్రాఫిక్ చిక్కులు తప్పడంలేదన్నారు. ఈ రహదారుల విస్తరణకు ప్రణాళికలు రూపొందించి సమస్య పరిష్కారంలో భాగస్వాములుకావాలని ఆదేశించారు. ఇదిలా ఉండగా ప్రధాన రహదారులు, చౌరస్తాలో యువత వాహనాలపై అతివేగంగా వెళ్తున్నారని, దీంతో ప్రమాదాలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. అభివృద్ధి పనుల నాణ్యతలో రాజీ పడకుండా గడువులోగా పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో బాలానగర్ ట్రాఫిక్ ఏసీపీ వినోద్, సీఐలు రాములు, అశోక్, సత్యనారాయణ, ఎస్సై శ్రీనివాస్, జీహెచ్ఎంసీ (టీఅండ్‌టీ) ఈఈఎం వెంకట్‌రెడ్డి, డిప్యూటీ ఈఈ కె.అరవింద్, ఏఈ సతీశ్, కుత్బుల్లాపూర్ సర్కిల్ డిప్యూటీ ఈఈ లాల్‌సింగ్, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

సుభాష్‌నగర్ డివిజన్‌కు

పట్టణ ఆరోగ్యకేంద్రం మంజూరు

జీడిమెట్ల, జనవరి 3 : కుత్బుల్లాపూర్ సర్కిల్ సుభాష్‌నగర్ డివిజన్‌కు పట్టణ ఆరోగ్యకేంద్రం మంజూరైనట్లు స్థానిక ఎమ్మెల్యే కే.పీ. వివేకానంద్ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ సుభాష్‌నగర్ డివిజన్ గ్రేటర్ పరిధిలోనే అతి పెద్ద ప్రాంతం కావడంతో నిరుపేదలకు మెరుగైన వైద్యసేవలను అందించేందుకు గాను సుభాష్‌నగర్‌లో పట్టణ ఆరోగ్యకేంద్రం ఏర్పాటు చేసేందుకు సంబంధిత అధికారులు చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. వారం రోజుల్లోగా పట్టణ ఆరోగ్యకేంద్రం ఏర్పాటు కోసం 600 అడుగుల విస్తీర్ణంలో ఉండే భవణాన్ని అద్దెకు తీసుకోనున్నట్లు తెలిపారు. దీంతో సుభాష్‌నగర్ బస్తీవాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

నేటి నుండి పింఛన్‌దారుల రీ వెరిఫికేషన్

కుత్బుల్లాపూర్, జనవరి 3 : ఈ నెల 4వ తేది నుంచి ఆసరా పెన్షన్ తీసుకుంటున్న లబ్ధిదారుల రీ వెరిఫికేషన్ చేయబడుతుందని కుత్బుల్లాపూర్ జంట సర్కిళ్ల ఉప కమిషనర్లు సుదాంశ్, విజయ్‌కుమార్‌లు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కుత్బుల్లాపూర్ జంట సర్కిళ్ల పరిధిలో ఆసరా పెన్షన్ తీసుకుంటున్న వృద్ధాప్య, వితంతు, వికలాంగుల పెన్షన్ లబ్ధిదారులు తమ ఆధార్‌కార్డులో ఉన్నచిరునామాలో ఉండి ఒరిజినల్ ఆధార్ కార్డు, బ్యాంక్ పాస్ బుక్, ఓటరు కార్డు, ఫొటో గుర్తింపు గల ధ్రువ పత్రాలను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. ఇందుకు లబ్ధిదారులు సహకరించాలని కోరారు.

















తొలగించిన ఓట్లను పరిశీలించాలి : కూన



డీసీ సుధాంశ్‌కు వినతిపత్రం అందజేస్తున్న మాజీఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్, తదితరులు

కుత్బుల్లాపూర్, జనవరి 3 : తొలంగించబడిన నిజమైన ఓట్లను వెంటనే ఓటరు జాబితాలో నమోదు చేయించాలని కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ అన్నారు. ఓటరు జాబితాలో జరిగిన అవకతవకలపై నిరసనగా బుధవారం కుత్బుల్లాపూర్ సర్కిల్ ఉప కమిషనర్ సుధాంశ్‌కు వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో గతంలో 7.014.000 లక్షల ఓటర్లు ఉండేవని తెలిపారు. బీఎల్ఓలు, అధికారులు ఇంటింటికి తిరుగకుండా తమ ఇష్టానుసారంగా ఓట్లను తొలగించడం జరిగిందన్నారు. ఈ విషయంపై కేంద్ర ఎన్నికల కమిషనర్‌కు ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. ఓటర్ లిస్టుల నుంచి ఓట్లు తొలగించడానికి కారణాలు తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు డి.శ్రావణ్‌కుమార్, మున్సిపల్ మాజీ చైర్మన్ టి.లక్ష్మారెడ్డి, నాయకులు బండి శ్యాంగౌడ్, పూలమ్మ, భాస్కర్‌గౌడ్, గుబ్బల లక్ష్మీనారాయణ, ఎండీ.ఖాజా, మల్లారెడ్డి, షాకీర్, బుచ్చిరెడ్డి, కట్టా కుమార్, బండి శ్రీను, రమేష్‌గౌడ్, గడ్డం రాజేందర్‌రెడ్డి, సూర్యప్రభ, ఆర్.లక్ష్మి, అరుణారెడ్డి, యాము సాగర్ పాల్గొన్నారు.



కుత్బుల్లాపూర్ : తెలంగాణ రాష్ట్ర మైనార్టీ కమిషన్ చైర్మన్‌గా నియమితులైన రిటైర్డ్ చీఫ్ ఇంజినీర్ మహమ్మద్ ఖమ్రుద్దీన్‌కు పుష్ప గుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేస్తున్న చింతల్ డివిజన్ టీఆర్ఎస్ అధ్యక్షులు మహ్మద్ రఫీ తదితరులు

యూత్ కాంగ్రెస్ నాయకుడిపై కేసు నమోదు

కూకట్‌పల్లి, జనవరి 3 (నమస్తే తెలంగాణ) : వాట్సప్‌లో కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుపై అభ్యంతరకమైన మెసేజ్‌లు పంపుతున్నాడన్న ఫిర్యదుతో మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం యూత్‌కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ఎండీ. మోయిజ్‌పై కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదయింది. కూకట్‌పల్లి ఎమ్మెల్యే అనుచరుడు రాధ కృష్ణా ఇచ్చిన ఫిర్యాదు మేరకు కూకట్‌పల్లి పోలీసులు మోయిజ్‌తో పాటు మెసేజ్‌ను ఫార్వర్డ్ చేసిన కృష్ణా అనే వ్యక్తిపై ఐటీ ఆక్ట్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సీఐ పవన్‌కు అభినందనలు



దుండిగల్, జనవరి 3(నమస్తే తెలంగాణ) : దుండిగల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో మూడేళ్ళ పాటు ఎస్సైగా సేవలందించిన పవన్‌కు సీఐ పదోన్నతి లభించిన విషయం విదితమే. ఈనేపథ్యంలో బుధవారం సూరారం డివిజన్ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు, టీఆర్ఎస్ నేత మన్నె ముత్యాలుముదిరాజ్ ఆధ్వర్యంలో పలువురు ముదిరాజ్ కులస్తులు పవన్‌ను కలిసి అభినందించారు. ఈసందర్భంగా శాలువా, పూలబొకేతో సత్కరించారు.





















సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలతో నివాళులర్పిస్తున్న ఆర్.డి.విల్సన్, బలరామ్ నాయక్, సమ్మూలాల్ తదితరులు



జేఎన్‌టీయూహెచ్ వర్సిటీలో సావిత్రిబాయి పూలేకు నివాళులర్పిస్తున్న టీఆర్‌ఎస్వీ అధ్యక్షుడు ఓడపల్లి, రవినాయక్, వినయ్ తదితరులు

సావిత్రిబాయి ఫూలే సేవలు మరువలేనివి

కేపీహెచ్‌బీ కాలనీ, జనవరి 3 : సతీసహగమనం, బాల్య వివాహాల రద్దు, వితంతువుల పునర్వివాహం, కులాంతర వివాహాలు, సమాజంలో ఉన్న కట్టుబాట్లు, స్త్రీల హక్కులు, మహిళల చదువులపై సావిత్రిబాయి పూలే చేసిన పోరాటాలు మరువలేనివని ఏపీ ఫార్మర్ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ఆర్.డి.విల్సన్ అన్నారు. బుధవారం జేఎన్‌టీయూహెచ్ వర్సిటీలో సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహం వద్ద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఏపీ ఫార్మర్ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ఆర్.డి.విల్సన్, జేఎన్‌టీయూహెచ్ ఎస్సీ, ఎస్టీసెల్ ఆఫీసర్ బలరామ్ నాయక్, ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ సమ్మూలాల్, ప్రొఫెసర్ రూప్‌సింగ్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళల హక్కుల కోసం పోరాడిన సావిత్రిబాయి పూలే సేవలను నేటితరం మహిళలు స్ఫూర్తిగా తీసుకుని రాణించాలన్నారు. జనవరి 3వ తేదీన ఉపాధ్యాయ దినోత్సవంగా నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో స్వేరోస్ రాష్ట్ర అధికార ప్రతినిధి బొట్ల భిక్షపతి, శ్రీనివాస్, గోవర్దన్, రమేష్, ప్రశాంత్, అర్జున్, సంధ్య, అఖిల, ప్రశాంతి, తదితరులు పాల్గొన్నారు.

జేఎన్‌టీయూహెచ్ టీఆర్‌ఎస్వీ ఆధ్వర్యంలో..

జేఎన్‌టీయూహెచ్ టీఆర్‌ఎస్వీ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బుధవారం వర్సిటీలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జేఎన్‌టీయూహెచ్ టీఆర్‌ఎస్వీ అధ్యక్షుడు ఓడపల్లి మధు, రవినాయక్, వినయ్, ఊత్కూరి సాయి, సంతోష్, సౌమ్య, శ్రీవిధ్య, మేఘన, స్వాతి, కవిత తదితరులు పాల్గొన్నారు.



బాలానగర్‌లో పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ కాండూరి

సమస్యలు పరిష్కరించడానికి కృషి: కార్పొరేటర్

కూకట్‌పల్లి, జనవరి3(నమస్తే తెలంగాణ): బాలానగర్ డివిజన్‌లో సమస్యలు లేకుండా పరిష్కరించడానికి తగిన చర్యలు తీసుకుంటున్నామని కార్పొరేటర్ కాండూరి నరేంద్రాచార్య అన్నారు. డివిజన్ పరిధిలోని గీతానగర్, వినాయకనగర్, సాయినగర్ కాలనీలలో జరుగుతున్న రోడ్డు పనులను కార్పొరేటర్ అధికారులతో కలిసి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ పనులలో నాణ్యతా ప్రమాణాలు పాటించేల చర్యలు తీసుకోవాలని, అధికారులు ఎప్పటికప్పుడు పనులను పర్యవేక్షిస్తూ ఉండాలని ఆదేశించారు. డివిజన్‌లో సమస్యలు లేకుండా పరిష్కరించడమే ధ్యేయంగా అభివృద్ధి పనులను చేపట్టడం జరుగుతుందని, ఇప్పటికే డివిజన్ పరిధిలో చాలా వరకు పనులు పూర్తయ్యాయని అన్నారు. వినాయక్‌నగర్, రాజు కాలనీలోలలో డ్రైనేజీ పనులు పూర్తి అయిన వెంటనే రోడ్డు పనులను ప్రారంభిస్తామని, నవజీవన్‌నగర్‌లో రోడ్డు పనులు పూర్తయ్యాయని అన్నారు. ఏఈ రషీద్, వర్క్ ఇన్‌స్పెక్టర్ రాములు, వార్డు కమిటీ సభ్యులు వి. సులోచనారెడ్డి, జె. చంద్రపాల్, ఆర్. శ్రీనివాస్ ముదిరాజ్, బి. నాగేందర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు మంచి అలవాట్లు నేర్పించాలి: కార్పొరేటర్

కూకట్‌పల్లి: విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మంచి అలవాట్లను నేర్పించాలని ఫతేనగర్ డివిజన్ కార్పొరేటర్ పండాల సతీష్‌గౌడ్ అన్నారు. డివిజన్ పరిధి సమతానగర్‌లోని సేయింట్ అగత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో కార్పొరేటర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యతతో కూడిన విద్యతో పాటు మంచి అలవాట్లను నేర్పించాలని, విద్యార్థులలో చిన్ననాటి నుంచి సేవా భావం పెంపొందేలా చూడాలని అన్నారు. అదే విధంగా విద్యతో పాటు క్రీడలు తదితర అంశాలపై దృష్టి సారించాలని అన్నారు. అనంతరం పాఠశాల ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను కార్పొరేటర్ ఆవిష్కరించారు. సేయింట్ అగత పాఠశాల కరస్పాండెంట్ రాజు, పంచశీల పాఠశాల చైర్మన్ శ్రీనివాస్, వార్డు కమిటీ సభ్యులు నర్సింహా, కన్నయ్య, రాజేందర్, క్రిష్ణా, పి. సాయినాథ్ గౌడ్, సురేందర్ నాయుడు, రామకృష్ణా పటేల్, వెంకటేశ్వర్‌రావు పాల్గొన్నారు.



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న కార్పొరేటర్ పండాల సతీష్‌గౌడ్

అల్లాపూర్ సమగ్రాభివృద్ధికి కృషి: కార్పొరేటర్

కూకట్‌పల్లి: అల్లాపూర్ డివిజన్ సమగ్రాభివృద్ధికి కృషి చేస్తానని కార్పొరేటర్ సబీహా బేగం అన్నారు. డివిజన్ పరిధిలోని సఫ్దర్‌నగర్‌లో బుధవారం కార్పొరేటర్ పర్యటించారు. కాలనీలో డ్రైనేజీ పైప్‌లైన్ పగిలి డ్రైనేజీ నీరు రోడ్డుపై పారుతుందని కాలనీ వాసులు కార్పొరేటర్‌కు ఫిర్యాదు చేయడంతో స్పందించిన కార్పొరేటర్ సఫ్దర్‌నగర్‌ను సందర్శించి సమస్యను పరిశీలించారు. జలమండలి అధికారులకు సమాచారం అందించి సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. అనంతరం తులసినగర్‌లో పర్యటించి కాలనీలో నెలకొని ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాలనీలో జరుగుతున్న భూగర్భ డ్రైనేజీ పైప్‌లైన్ పనులను పరిశీలించారు. కార్యక్రమంలో సఫ్దర్‌నగర్ అధ్యక్షుడు హమీద్, తులసినగర్ అధ్యక్షుడు సాంబయ్యగౌడ్, సభ్యులు సలీమ్, మొహ్మద్, సుల్తానాబేగం, వినాయకరావు, సూర్యచంద్ర, కిషన్‌సింగ్, పరంరెడ్డి, రమేష్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.



సఫ్దర్‌నగర్ సమస్యను పరిశీలిస్తున్న కార్పొరేటర్ సబీహా బేగం

ఉచిత శిక్షణాతరగతులను సద్వినియోగం చేసుకోవాలి: ప్రిన్సిపాల్

కేపీహెచ్‌బీ కాలనీ, జనవరి 3 : పోటీ ప్రపంచంలో ఉద్యోగం సాధించాలంటే కష్టపడి చదవాలని, ఉచిత శిక్షణాతరగతులను సద్వినియోగం చేసుకోవాలని జేఎన్‌టీయూహెచ్ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఎ.గోవర్దన్ అన్నారు. బుధవారం జేఎన్‌టీయూహెచ్ వర్సిటీలో పీఐయూ-కార్డ్ అండ్ ఎస్సీ, ఎస్టీసెల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ (సివిల్) ఉద్యోగాల కోసం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులకు ఉచిత కోచింగ్‌ను కళాశాల ప్రిన్సిపాల్ ఎ.గోవర్దన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు వచ్చిన ప్రతీ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని, విజ్ఞానం, నైపున్యాలను పెంపొందించుకుంటేనే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని తెలిపారు. క్రమశిక్షణతో చదివి ఉద్యోగాలు పొందాలని సూచించారు. ప్రోగ్రామ్ కో-ఆర్డినేటర్ సమ్మూలాల్ మాట్లాడుతూ కళాశాలల్లో చదువుకునే విద్యార్థులు 300 మంది దరఖాస్తు చేసుకోగా రిజర్వేషన్ల ఆధారంగా 80 మందిని ఎంపిక చేసి ఉచిత శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈనెల 30 వరకు ఉచిత శిక్షణాతరగతులు కొనసాగుతాయని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌రావు, రామ్మోహన్‌రావు, ప్రొఫెసర్ డీన్‌కుమార్, ఎస్సీ, ఎస్టీసెల్ కో-ఆర్డినేటర్ ఎ.బలరామ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



ఉచిత శిక్షణాతగతుల ప్రారంభోత్సవంలో పాల్గొన్న ప్రిన్సిపాల్ ఎ.గోవర్దన్, కో-ఆర్డినేటర్ సమ్మూలాల్, బలరామ్ నాయక్, శ్రీనివాస్‌రావు, విద్యార్థులు




హైదర్‌నగర్ డివిజన్ సద్గురు స్కూల్ ఆఫ్ ఆర్ట్స్ విద్యార్థులు తెలంగాణ మోర్నమెంట్స్‌పై రూపొందించిన చిత్రాలతో తయారు చేసిన నూతన సంవత్సర టేబుల్ క్యాలెండర్‌ను తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ అధ్యక్షుడు, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కేవీ రమణాచార్యులు బుధవారం ఆవిష్కరించారు. సద్గురు స్కూల్ ఆఫ్ ఆర్ట్స్ సంస్థ నిర్వహకులు సత్యవోలు రాంబాబు తదితరులు పాల్గొన్నారు. **- హైదర్‌నగర్**



జేఎన్‌టీయూహెచ్ వర్సిటీలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను వర్సిటీ వైస్ చాన్సలర్ ఏ.వేణుగోపాల్‌రెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో వర్సిటీ వివిధ విభాగాల అధిపతులు, టీచింగ్, నాన్-టీచింగ్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు పాల్గొన్నారు. **- కేపీహెచ్‌బీ కాలనీ**



కేపీహెచ్‌బీ కాలనీ 2వ రోడ్డులోని వీరాంజనేయ, నీలకంఠేశ్వరస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో రూపొందించిన సంవత్సర క్యాలెండర్‌ను కార్పొరేటర్ పన్నాల కావ్యారెడ్డి ఆవిష్కరించారు. వార్డు కమిటీ సభ్యులు తులసిరెడ్డి, శ్రీలత, ఏరియా కమిటీ సభ్యులు ఎం.శ్రీను, రాజిరెడ్డి, దేవాలయం కమిటీ సభ్యులు పాల్గొన్నారు. **- కేపీహెచ్‌బీ కాలనీ**



కూకట్‌పల్లి టీఆర్‌ఎస్ నాయకుడు కత్తుల సోమనాథ్ ఆధ్వర్యంతో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను కూకట్‌పల్లి సీనియర్ టీఆర్‌ఎస్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర్‌రావు బుధవారం ఆవిష్కరించారు. మేకల రమేష్, బొట్టు విష్ణు, పరిటాల శ్రీనివాస్, నూతనకంటి రమేష్, భాస్కర్‌గౌడ్, శ్రీకాంత్ యాదవ్, మనోజ్ యాదవ్, కళ్యాన్ తదితరులు పాల్గొన్నారు. **- కూకట్‌పల్లి**

అలరించిన చిన్నారుల ప్రదర్శనలు

హైదర్‌నగర్, జనవరి 3: వివేకానందనగర్ డివిజన్ పరిధిలోని న్యూ ఎరా పాఠశాల సిల్వర్ జుబ్లీ వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంసృతిక ప్రదర్శనలు ఉపాధ్యాయులను, తల్లిదండ్రులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఆయా పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను యాజమాన్యం అభినందించింది. ఈ కార్యక్రమంలో నిర్వహకులు శివకుమారి, సిబ్బంది పాల్గొన్నారు.



చిన్నారులను అభినందిస్తున్న పాఠశాల ప్రతినిధులు

కుత్బుల్లాపూర్

అధికారుల నిర్లక్ష్యం, అవగాహన లోపం, కాంట్రాక్టర్ల అవినీతి కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలోని చర్మాస్ కంపెనీ వద్ద నాలాపై నిర్మిస్తున్న తాత్కాలిక బ్రిడ్జిని చూస్తే ఇట్టే అర్థమవుతుంది. నామ్‌కే వాస్తేగా నాలాలో పైపులు వేసి బంకమట్టితో పూడ్చేసి చేతులు దులుపుకున్నారు. వీరి నిర్లక్ష్యానికి నిత్యం వేలాది వాహనాలు తిరిగే ఈ ప్రధాన రోడ్డులో భారీ వాహనాలకు అనుమతి ఉండదని పేర్కొంటున్నారు. ఏ సమయంలోనైనా కూలిపోయే బ్రిడ్జిని ఎందుకోసం, ఎవరి జేబులు నింపేందుకు నిర్మిస్తున్నారని, ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

ప్రమాదపుటంచులో..
తాత్కాలిక బ్రిడ్జి


చర్మాస్ వద్ద నాణ్యత లేకుండా నిర్మించిన బ్రిడ్జి


ఇబ్బందులు పడుతూ వెళ్తున్న వాహనదారులు

నాలాలో పూడిక తీయకుండానే పైపులు..
వాటిపై బంకమట్టి
భారీ వాహనాలు తిరిగితే
పైపులు దిగబడే అవకాశం
ప్రయాణికులకు పొంచిఉన్న ప్రమాదం
అధికారుల తీరుపై ప్రజల ఆగ్రహం

పేట్‌బషీరాబాద్, జనవరి 3 : కుత్బుల్లాపూర్ సర్కిల్ కార్యాలయం నుంచి జయరాంనగర్ మీదుగా సుచిత్ర వెళ్లే రోడ్డులో ఉన్న బ్రిడ్జి విస్తరణ పనులపై ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. బ్రిడ్జిని నిర్మించే ముందు వాహనదారులు వెళ్లేందుకు తాత్కాలిక రోడ్డు వేయాలని అధికారులు నిర్ణయం తీసుకున్నారు. ఇందుకుగానూ లక్షలాది రూపాయలు వెచ్చించారు. నూతన బ్రిడ్జి పూర్తయ్యేందుకు కనీసం 6 నెలలు పడుతుందని వాహనదారులు రాకపోకల నిమిత్తం ప్రత్యామ్నాయంగా పక్కనే మరో రోడ్డును వేస్తున్నారు. అయితే ఇక్కడే అధికారుల నిర్లక్ష్యం, అవగాహన లోపం, కాంట్రాక్టర్ల అవినీతి భయటపడింది. నాలాలో నామ్‌కే వాస్తేగా పైపులను వేశారు. అంతేకాకుండా నాలా పక్కనే ఉన్న బంకమట్టిని పోసి పూడ్చేశారు. పైపుల ప్రాంతంలో మోతాదుకు తక్కువగా సిమెంట్‌ను ఉపయోగించి కట్టడంతో కూలిపోయేలా మారిందని, భారీ వాహనాలు వస్తే కూలిపెను ప్రమాదం జరిగే అవకాశముందని వాహనదారులు అభిప్రాయపడుతున్నారు. వాహనాలు వెళ్లేందుకు వేస్తున్న ఈ రోడ్డుతో ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించే అవకాశముందని ట్రాఫిక్ పోలీసులు తెలిపినా జీహెచ్ఎంసీ అధికారులు పట్టించుకోవడంలేదనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. రోడ్డుపై వాహనాలు వెళ్లేలా కాకుండా కేవలం మందమైన డస్ట్‌ను పోయడం వల్ల అదుపు తప్పి ప్రమాదం సంభవించే అవకాశముందని అధికారులే పేర్కొంటున్నారు.

భారీ వాహనాలను అనుమతించం : ఈఈ రాజ్‌కుమార్

ఈవిషయంపై సర్కిల్ ఈఈ రాజ్‌కుమార్‌ను వివరణ కోరగా... అది తాత్కాలిక బ్రిడ్జి మాత్రమేన్నారు. భారీ వాహనాలకు అనుమతిలేదని, త్వరగా పనులు పూర్తయ్యేలా ముందుకు వెళ్తున్నామన్నారు.

కొనసాగుతున్న రిడ్జ్ యజమానుల రిలే దీక్షలు

బిల్డర్ స్పందించకుంటే చర్యలు తప్పవు : ఎమ్మెల్యే వివేకానంద్



దీక్షా శిబిరంలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

కుత్బుల్లాపూర్ : రిడ్జ్ టవర్ ప్లాట్ ఓనరుల దీక్షలకు బిల్డర్ అయూష్ వర్ధన్ డబ్రివాల్ తక్షణమే దిగిరావాలంటూ కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ హెచ్చరికలు జారీ చేశారు. కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలోని రిడ్జ్ టవర్స్ ప్లాట్స్ ఓనర్స్ అసోసియేషన్ ప్రతినిధులు బిల్డర్ అక్రమ చర్యలను నిరసిస్తూ అపార్టుమెంట్(రిడ్జ్ టవర్స్) ఎదురుగా నిరవధికంగా చేపట్టిన రిలే నిరాహార దీక్షా శిబిరాన్ని బుధవారం సందర్శించారు. 8 రోజులుగా దీక్షలు కొనసాగుతున్నప్పటికీ బిల్డర్ స్పందించక పోవడంపై ఎమ్మెల్యే స్పందిస్తూ ప్లాట్స్ యజమానులకు న్యాయం జరిగేల కృషి చేస్తానన్నారు. బిల్డర్ అనారోగ్య రిత్యా కాలయాపన జరుగుతున్న విషయం విధితమే అయినప్పటికీ అనవసర కాలయాపనకు పాల్పడితే సహించేదిలేదని హెచ్చరించారు.

పర్యవేక్షించిన సిటీ ప్లానర్ అధికారులు

కుత్బుల్లాపూర్ సిటీ ప్లానర్ శ్రీనివాస రావు తన సిబ్బందితో దీక్షా శిబిరాన్ని సందర్శించి పర్యవేక్షించారు. బిల్డర్ తీరు సరియైంది కాదని, త్వరలోనే అతనిపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ విషయమై గ్రేటర్ సిటీ సూపరింటెండెంట్ ప్లానర్‌కు వివరిస్తానని తెలిపారు. రిడ్జ్ యజమానులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. గురువారం మహానగర సిటీ ప్లానర్ దీక్షా శిబిరాన్ని సందర్శించనున్నారని ఆయన తెలిపారు. బిల్డర్ స్పందించేంత వరకు దీక్షా శిభిరం వద్దనే వంటావార్పు కొసాగిస్తామని ప్లాట్స్ ఓనర్స్ ప్రకటించారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఎస్.రవికుమార్, కె..జనార్దన్‌రెడ్డి, జాయింట్ సెక్రటరీ జలందర్‌రెడ్డి, కె.వినూత, కుమారి, రమణి సదాశివ, నాగలలిత శ్రీధర్, రామకృష్ణ, పద్మ, ధనలక్ష్మి, జయంతి, ప్రమీల, ఉమాదేవి, రాజకుమారి తదితరులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్నాం

దుండిగల్, జనవరి 3 (నమస్తే తెలంగాణ) : గండిమైసమ్మ-దుండిగల్ మండలం, డీ.పోచంపల్లి పంచాయతీ గ్రామసభ బుధవారం జరిగింది. గ్రామసర్పంచ్ రాముగౌడ్ అధ్యక్షతన జరిగిన ఈసమావేశంలో పలు అభివృద్ధి పనులకు తీర్మానాలు చేశారు. ప్రధానంగా గండిమైసమ్మ చౌరస్తాలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం, గ్రామపంచాయతీ భవనానికి రంగులు, మరమ్మతులు చేయడం, డ్వాక్రాభవన నిర్మాణం, గ్రామ పరిధిలోని చెరువుల అలుగుల రిపేర్లు, కుడికుంట అలుగు బ్రిడ్జి నిర్మాణం, మేడ్చల్ రోడ్డు నుండి నర్సాపూర్ రోడ్డు వరకు సీసీ రోడ్డు నిర్మాణం, సాయిపూజకాలనీలో కరెంటు స్తంబాలు, మినీట్యాంకుల నిర్మాణం, వివిధ కాలనీలలో ఎల్ఈడీలైట్ల ఏర్పాటు వంటి అభివృద్ధి పనులకు తీర్మానాలు చేశారు. అనంతరం సర్పంచ్ రాముగౌడ్ మాట్లాడుతూ గ్రామంలో నెలకొన్న సమస్యలను త్వరితంగా పరిష్కరించి గ్రామాభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ నరేందర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి గోవిందరావు, ఎంపీటీసీ సభ్యులు, వార్డుసభ్యులు పాల్గొన్నారు.

మల్లంపేటలో...

గండిమైసమ్మ-దుండిగల్ మండలం మల్లంపేట గ్రామసభ బుధవారం సర్పంచ్ అర్కల అనంతస్వామి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి హాజరైన గ్రామస్తులు వారు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా గ్రామ పరిధిలోని రెండు శ్మశానవాటికల చుట్టూ ప్రహరీ నిర్మాణం, వివిధ కాలనీలలో సీసీరోడ్ల నిర్మాణం, భూగర్భడ్రైనేజీ నిర్మాణం, ఇందిరమ్మకాలనీలో వాటర్ పైపులైన్ పనులు చేపట్టడం, ఎల్ఈడీ లైట్ల ఏర్పాటు వంటి అభివృద్ధి పనులపై తీర్మానాలు చేశారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో నెలకొన్న సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజ్‌కుమార్, ఎంపీటీసీ సభ్యులు, వార్డుసభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

బౌరంపేటలో...

గండిమైసమ్మ-దుండిగల్ మండలం, బౌరంపేట పంచాయతీ జనరల్‌బాడీ మీటింగ్ బుధవారం సర్పంచ్ కొమ్ము మంగమ్మ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనులతో పాటు చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై పాలకవర్గం సభ్యులు చర్చించారు. అనంతరం పలు అభివృద్ధి పనులకు తీర్మానాలు చేశారు. ప్రధానంగా గ్రామ పరిధిలో సీసీ కెమెరాల ఏర్పాటుతో పాటు సీవరేజ్‌ట్రీట్‌మెంట్ ప్లాంట్ నిర్మాణం వంటి తదితర అంశాలపై తీర్మానాలు చేశారు. అదే విధంగా గ్రామంలో కొనసాగుతున్న డంపింగ్‌యార్డు, పార్కుల అభివృద్ధి పనులను పరిశీలించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పర్వతాలు, ఎంపీటీసీ సభ్యులు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.


పాలకవర్గం సభ్యులతో సమావేశంలో సర్పంచ్ మంగమ్మ

గాజులరామారంలో పర్యటించిన విజిలెన్స్ అధికారులు



పేట్‌బషీరాబాద్, జనవరి 3 : గాజులరామారం సర్కిల్ పరిధిలోని పలు ప్రాంతాల్లో విజిలెన్స్ సీఐ రాఘువేంద్ర, విజిలెన్స్ తహశీల్దార్ విజయ్‌కుమార్‌లు బుధవారం సాయంత్రం పర్యటించారు. ఖైసర్‌నగర్ సర్వేనెంబర్ 342, దేవేందర్‌నగర్ సర్వేనెంబర్ 329/1లో పర్యటించి స్థానికులు ఎంతకాలం నుంచి ఉంటున్నారు.. పట్టాలు ఉన్నాయా..? అనే విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా ఖాళీ స్థలాల గూర్చి రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ సుధాకర్, వీఆర్వో రజినీకాంత్‌ల ద్వారా తెలుసుకుని రికార్డులను పరిశీలించారు. ఎలాంటి అవకతవకలు జరుగలేదని వెనుదిరిగి వెళ్లారు.

సమయపాలన పాటించని
గాజులరామారం సర్కిల్ సిబ్బంది

పేట్‌బషీరాబాద్, జనవరి 3 : గాజులరామారం సర్కిల్ కార్యాలయంలో సిబ్బంది సమయపాలన పాటించకపోవడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రధానంగా ఇన్‌వార్డ్ సెక్షన్ సిబ్బంది ఆడిందే ఆట.. పాడిందే పాటగా మారిందని పలువురు ఆరోపిస్తున్నారు. ఉదయం 11:30 గం.లకు కూడా రాని సిబ్బంది సాయంత్రం 4:45 గం. అయిందంటే చాలు సమయం అయిపోయిందని, మధ్యాహ్నం సమయంలో 2 గం.లకు వెళితే భోజన సమయమని నిర్లక్ష్యపు సమాధానం ఇస్తున్నట్లు తెలుపుతున్నారు. అధికారులు స్పందించి సిబ్బంది తీరులో మార్పు తీసుకు రావాలని ప్రజలు ఆశిస్తున్నారు.

నేడు వేంకటేశ్వర స్వామి దేవస్థానం లడ్డూవేలం

జగద్గిరిగుట్ట, జనవరి 3 : ఈనెల 21 నుంచి 25వ తేది వరకు నిర్వహించనున్న జగద్గిరిగుట్ట శ్రీలక్ష్మీవేంకటేశ్వరస్వామి 47వ బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని గురువారం ఆలయం ప్రాంగణంలో లడ్డూ, కొబ్బరికాయల అమ్మకాలపై వేలం పాట నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వహణ అధికారి ఆంజనేయులు బుధవారం తెలిపారు. వేలం పాటలో పాల్గొనే వ్యక్తులు 10 వేల రూపాయల చొప్పున డిపాజిట్ చేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు.



కుత్బుల్లాపూర్ : రంగారెడ్డినగర డివిజన్ నందానగర్‌లో లార్డ్ వేల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంగన్‌వాడి కేంద్రాలకు చాపలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల్లో గర్భిణులు, చిన్నారులకు పౌష్టికాహారం అందజేయాలన్నారు. కార్యక్రమంలో వెంకటేశ్వర్‌రావు, మహేందర్‌రెడ్డి, అంగన్‌వాడి టీచర్స్ స్వర్ణలత, లలిత, నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.

సమన్వయంతో పనిచేసి ఇబ్బందులు తీర్చాలి

సమీక్షా సమావేశంలో మేయర్ బొంతు



కాప్రా సర్కిల్ కార్యాలయ సమావేశంలో మాట్లాడుతున్న మేయర్ బొంతు రామ్మోహన్

కాప్రా, జనవరి 3: అన్నివిభాగాల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని నగర మేయర్ బొంతు రామ్మోహన్ అన్నారు. బుధవారం కాప్రా సర్కిల్ కార్యాలయంలో సర్కిల్ ఇన్‌చార్జి డీసీ డాక్టర్ యాదగిరిరావు, ఇంజినీరింగ్, టౌన్‌ప్లానింగ్, ఎలక్ట్రికల్, రెవెన్యూ, శానిటేషన్, యూసీడీ విభాగంతో పాటు ట్రాఫిక్ పోలీస్, హెచ్ఎండీఏ, జలమండలి, రెవెన్యూ విభాగాల అధికారులతో కన్వెర్జెన్సీ సమావేశం నిర్వహించారు. మేయర్ మాట్లాడుతూ ఆయా డివిజన్లలో జరుగుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. టెండరు కాని పనులకు వెంటనే టెండరు ప్రక్రియ చేపట్టి పూర్తిచేయాలని అన్నారు. ఏ సమస్యలున్నా పరస్పరం సమన్వయంతో పనిచేయాలన్నారు. ముఖ్యంగా జలమండలి ఆధ్వర్యంలో చేపట్టిన పైపులైను పనులను సమస్యలు తలెత్తకుండా త్వరితగతిన పూర్తిచేయాలని ఆదేశించారు. సర్కిల్ పరిధిలోని జంక్షన్ల అభివృద్ధి కోసం కార్యాచరణను సిద్ధం చేయాలని ట్రాఫిక్, టౌన్‌ప్లానింగ్ విభాగం, ఇంజినీరింగ్ అధికారులకు సూచించారు. సర్కిల్‌లో సమస్యాత్మక స్థలాలకు సంబంధించి వివాదాలు వెంటనే పరిష్కరించాలనీ, కోర్టు కేసులు ఉన్నవాటి విషయంలో తగిన చర్యలు తీసుకోవాలన్నారు.

నగరాన్ని ఓడీఎఫ్‌గా ప్రకటించడం సంతోషకరం..

నగరాన్ని బహిరంగ మలమూత్ర విసర్జన రహిత నగరంగా స్వచ్ఛభారత్ మిషన్ ఎన్నుకున్న విషయాన్ని ప్రస్తావిస్తూ, ఇది నగరవాసులకు సంతోషకరమైన విషయమన్నారు. సహకరించిన నగర ప్రజలు, అధికారుల కృషిని అభినందనీయమన్నారు. సమావేశంలో పాల్గొన్న కార్పొరేటర్లు స్వర్ణరాజు, పి.పావనిరెడ్డి, గొల్లూరి అంజయ్య, దేవేందర్‌రెడ్డి వారి డివిజన్లకు సంబంధించిన సమస్యలను ప్రస్తావించగా, ఆయా సమస్యలపై తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను మేయర్ ఆదేశించారు. సర్కిల్ పరిధిలో మల్లాపూర్, చర్లపల్లి, శాంతివనం శ్మశానవాటికల కార్యాన్ సర్వే పూర్తి చేయాలని అన్నారు. యూజీడీ, సీసీ, బీటీ రోడ్ల పనులను సకాలంలో పూర్తి చేయాలన్నారు. సమావేశంలో సర్కిల్ ఇన్‌చార్జి డీసీ డాక్టర్ యాదగిరిరావు, ఈఈ కోటేశ్వర్‌రావు, టౌన్‌ప్లానింగ్ ఏసీపీ మైఖేల్, ఏఎంఓహెచ్ డాక్టర్ మైత్రేయ, జలమండలి అధికారులు కిరణ్‌కుమార్, అమరేందర్‌రెడ్డి, కృష్ణ, ఆర్డీఓ హన్మంతరెడ్డి, ఇరిగేషన్ ఎస్ఈ శేఖర్‌రెడ్డి, ఈఈ కృష్ణారావు, డీఈఈ నందకిషోర్, ట్రాఫిక్ సీఐ ప్రభాకర్‌రెడ్డి, కాప్రా తహసీల్దార్ గౌతమ్‌కుమార్, ఎలక్ట్రికల్ డీఈఈ రవీంద్ర, హౌజింగ్ డీఈఈ నాయక్, ఇంకా ఏఈఈలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

నెల రోజుల సెలవుపై వెళ్లిన కాప్రా డీసీ

కాప్రా, జనవరి 3: కాప్రా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ పంకజ సెలవుపై వెళ్లారు. జనవరి 30 వరకు డీసీ సెలవులో ఉన్నట్టు సర్కిల్ వర్గాలు తెలిపాయి. డీసీ సెలవు నేపథ్యంలో ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ డాక్టర్ యాదగిరిరావు కాప్రా సర్కిల్‌కు ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించారు.

ఎలివేటెడ్ కారిడార్‌పై సమీక్షా సమావేశం

ఉప్పల్, జనవరి 3 (నమస్తే తెలంగాణ): ఎలివేటెడ్ కారిడార్ మార్కింగ్ పనుల సందర్భంగా ఉప్పల్‌లోని ప్రధాన రోడ్లలోని ప్రాంతాలను ఎమ్మెల్యే ప్రభాకర్ బుధవారం పరిశీలించారు. అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎలక్ట్రికల్‌సబ్‌స్టేషన్, బస్టాండ్, సులబ్‌కాంప్లెక్స్ ప్రాంతాల్లో స్థలాలను పరిశీలించారు. కారిడార్ పనులను సత్వరం పూర్తిచేసి, ప్రజా సమస్యలు తీరుస్తామని చెప్పారు. కార్యక్రమంలో శ్రీనివాస్, మెప్రా, మౌనిక, రాజలింగం, క్రిష్ణారావు, అపూర్వ, సాయికుమార్ పాల్గొన్నారు.

డివిజన్‌లో విద్యుత్ సమస్యలు తలెత్తకుండా చర్యలు

కార్పొరేటర్ పావనిరెడ్డి



అపార్ట్‌మెంట్ వాసులతో సమావేశమైన కార్పొరేటర్ పావనిరెడ్డి

చర్లపల్లి, జనవరి 3: డివిజన్ పరిధిలో విద్యుత్ సమస్యలు తలెత్తకుండా అదనంగా విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని డివిజన్ కార్పొరేటర్ పావనీమణి పాల్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం డివిజన్‌లోని పల్లె ప్యారడైజ్ ఎక్స్‌టెన్షన్ 5ఎలిమెంట్స్ అపార్ట్‌మెంట్‌ను సర్కిల్ అధికారులతో కలిసి సందర్శించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆమె మాట్లాడుతూ డివిజన్‌లో విద్యుత్ హెచ్చుతగ్గుల సమస్యను పరిష్కరించేందుకు ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేయడంతో పాటు అవసరమైన ప్రాంతాల్లో అదనంగా విద్యుత్ స్తంభాలను ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కోరారు. అదేవిధంగా పల్లె ప్యారడైజ్ వద్ద రహదారి నిర్మాణం పనులు చేపట్టనున్నామని, ముఖ్యంగా డివిజన్ పరిధిలో చేపట్టిన పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. వివిధ కాలనీలలో ప్రధాన రహదారులతో పాటు అంతర్గత రోడ్ల వెంబడి వీధిదీపాలను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. అనంతరం అపార్ట్‌మెంట్ వాసులతో సమావేశమై, స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ డీఈ బాలకృష్ణ, ఏఈ సంతోష్‌రెడ్డి, నాయకులు మణిపాల్‌రెడ్డి, మల్లేష్, సాయి, సందీప్, నవీన్, సుధాకర్, లక్ష్మీ, వసంత, మూర్తి, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

కార్మికులను సంఘటితం చేయాలి: ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ప్రభాకర్

ఉప్పల్, జనవరి 3 (నమస్తే తెలంగాణ): భారతీయ మజ్దూర్ మోర్చ ఉప్పల్ నియోజకవర్గ సమావేశం నియోజకవర్గ కన్వీనర్ గోనె అంజయ్య అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్.ప్రభాకర్ హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మిక ప్రయోజనాల కోసం కృషిచేస్తామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే సంక్షేమ పథకాలు కార్మికులకు అందేలా చూస్తామన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి తమవంతు తోడ్పాటు అందిస్తామని తెలిపారు. త్వరలోనే పూర్తిస్థాయి కమిటీలు వేస్తామని మోర్చ ప్రతినిధులు తెలిపారు. నియోజకవర్గస్థాయిలో మజ్దూర్ మోర్చాను బలోపేతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మజ్దూర్‌మోర్చ రాష్ట్ర నాయకులు ధర్మారెడ్డి, మర్రేని ఫణిందర్, కొండల్‌రావు, శివ, నారాయణ, వెంకటేష్, సాయి, సతీష్, శ్రీనివాస్, ఆదామ్, తదితరులు పాల్గొన్నారు.

సమావేశానికి రావాలని డిప్యూటీ సీఎంకు ఆహ్వానం

ఉప్పల్, జనవరి 3 (నమస్తే తెలంగాణ): తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మహ్మద్ అలీని బుధవారం నియోజకవర్గ ఇన్‌చార్జి బేతి సుభాష్‌రెడ్డి ఆధ్వర్యంలో మైనార్టీ నేతలు కలిశారు. వారు మాట్లాడుతూ జనవరి 10న జరిగే టీఆర్ఎస్ పార్టీలో చేరిక సమావేశానికి హాజరుకావాలని కోరారు. ఉప్పల్‌లో భారీ సంఖ్యలో కార్మికులు టీఆర్ఎస్‌లో చేరుతున్నారని తెలిపారు. టీఆర్ఎస్ పార్టీ చేరిక సభకు ఏర్పాట్లు ఘనంగా చేపడుతున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో బేతి సుభాష్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్ ఖాజామోహినుద్దీన్, ఎన్ఆర్‌బీ బేరింగ్స్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు మహ్మద్ ఇక్బాల్ అహ్మద్‌ఖాన్, ఎండీ సాబేర్‌పాషా, మహ్మద్ జహంగీర్, ముగ్దుమ్ హుస్సేన్, రహమాన్, జనుంపల్లి వెంకటేశ్వర్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి సమస్యల పరిష్కారానికి సీఎం కృషి



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న మేయర్ రామ్మోహన్, తదితరులు

చర్లపల్లి, జనవరి 3: విద్యార్థి సమస్యలను పరిష్కరించేందుకు సీఎం కృషి చేస్తున్నారని మేయర్ బొంతు రామ్మోహన్ అన్నారు. టీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకుడు బాబు గంగపుత్ర ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్‌ను బుధవారం మేయర్ ఆవిష్కరించారు. విద్యార్థుల సమస్యలను పరిష్కరించడంలో టీఆర్ఎస్వీ ముందుండాలని, ప్రభుత్వం వారి సంక్షేమానికి పలు పథకాలను ప్రవేశపెట్టడంతో పాటు పేద విద్యార్థులకు గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేసిందన్నారు. కార్యక్రమంలో నాయకులు సందీప్, శివగౌడ్, ధర్మచారి, వేణుగౌడ్, భరత్ ముదిరాజ్, శివకుమార్, శ్రీకాంత్, కరుణ్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల అభివృద్ధికి సీఎం కృషి: 'తాడూరి'



నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంబీసీ చైర్మన్, తదితరులు

చర్లపల్లి, జనవరి 3: తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆలయాలను అభివృద్ధి చేసేందుకు సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని ఎంబీసీ చైర్మన్ తాడూరి శ్రీనివాస్ అన్నారు. బుధవారం ఏఎస్‌రావునగర్ డివిజన్ సహస్ర లింగేశ్వరాలయంలో నిర్వహించిన పూజల్లో ఉప్పల్ టీఆర్ఎస్ ఇన్‌చార్జి బేతి సుభాష్‌రెడ్డి, కార్పొరేటర్ పావనీమణిపాల్‌రెడ్డితో కలిసి నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు మణిపాల్‌రెడ్డి, ఆలయ చైర్మన్ జ్ఞానేశ్వర్, నాయకులు కొత్త అంజిరెడ్డి, కాసం మహిపాల్‌రెడ్డి, రమాదేవిలతో పాటు పూజారులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

ఎప్పటికప్పుడు సమస్యలను పరిష్కరిస్తా

కాప్రా డివిజన్ కార్పొరేటర్ స్వర్ణరాజు



అమ్ముగూడ శ్మశానవాటిక ఫ్లోరింగ్ పనులకు శంకుస్థాపన చేస్తున్న కార్పొరేటర్ స్వర్ణరాజు

కాప్రా, జనవరి 3: కాప్రా డివిజన్ పరిధిలోని కాలనీల్లోని సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ, డివిజన్ సమగ్రాభివృద్ధికి కృషిచేస్తానని ఆ డివిజన్ కార్పొరేటర్ స్వర్ణరాజు శివమణి అన్నారు. బుధవారం అమ్ముగూడలో రూ.35 లక్షలతో చేపట్టే సీసీ రోడ్డు, శ్మశానవాటిక ఫ్లోరింగ్ పనుల ప్రారంభోత్సవానికి కార్పొరేటర్ ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా స్వర్ణరాజు మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని ప్రధానమైన శ్మశానవాటికల్లో ఉన్న సమస్యలను గుర్తించడం జరిగిందన్నారు. వాటి పరిష్కారం కోసం తగిన కృషి చేస్తానని పేర్కొన్నారు. ప్రస్తుతం బీటీ, సీసీ రోడ్డు పనులు ముమ్మరంగా జరుగుతున్నాయని అన్నారు. అవి పూర్తయితే రోడ్ల సమస్యలు ఉండవని అన్నారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ రాష్ట్రమైనారిటీ నాయకుడు ఎంకె బద్రుద్దీన్, ఎన్.మహేష్, కొండల్‌గౌడ్, గిల్బర్ట్, శ్రీకాంత్, కొప్పులకుమార్, అలీ, బబ్లూ, విచేందర్, శ్రవణ్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

వివక్షతను ప్రశ్నించిన ధీరవనిత సావిత్రిబాయి

- సావిత్రిబాయి జయంతి కార్యక్రమంలో పలువురు నేతలు
- నియోజకవర్గంలో పలు ప్రాంతాల్లో నివాళులర్పించిన నాయకులు
- చదువుల తల్లి సావిత్రిబాయి: 'తాడూరి'

ఉప్పల్, చర్లపల్లి, జనవరి 3 (నమస్తే తెలంగాణ) : ఉప్పల్ నియోజకవర్గంలో సావిత్రిబాయి పూలే జయంతి కార్యక్రమాలు బుధవారం నిర్వహించారు. వివిధ ప్రాంతాలలో సావిత్రిబాయి చిత్రపటం ఏర్పాటు చేసి ఘనంగా నివాళులర్పించారు. ఆమె జయంతిని ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. నాచారం, చర్లపల్లి, ఉప్పల్, పలుప్రాంతాల్లో కార్యక్రమాలు చేపట్టారు.

నాచారం అంబేద్కర్ విగ్రహం ఆవరణలో హరిబాబు ఆధ్వర్యంలో సావిత్రిబాయి చిత్రపటానికి నివాళులర్పించారు. కార్పొరేటర్ శాంతి, సాయిజెన్‌శేఖర్, మేడల మల్లికార్జున్‌గౌడ్, నర్సింహా, రామకృష్ణ, ఈశ్వర్, అంజి, బుచ్చిగౌడ్, చంద్రశేఖర్, గ్యార కిరణ్, సంతోష్‌రాజు, యాదగిరి, మధు, కిరణ్ పాల్గొన్నారు.

అఖిల భారత విద్యార్థి సమాఖ్య, అఖిల భారత యువజన సమాఖ్య ఉప్పల్ నియోజకవర్గ సమితి సంయుక్తంగా ఉప్పల్ ప్రభుత్వ పాఠశాలలో సావిత్రిబాయి జయంతి నిర్వహించారు. ఆమె జీవితచరిత్రపై వ్యాసరచన పోటీ నిర్వహించి, బహుమతులు అందజేశారు. కె.ధర్మేంద్ర, టి.సత్యప్రసాద్, హెచ్‌ఎం సుధాకర్, టీచర్లు జగన్నాథ్, నిర్మల, శివాజీ, రాధిక, జ్యోతి, ప్రేమ్‌కుమార్, నేతలు సాయినాథ్, స్టీవెన్, దుర్గాప్రసాద్, మహేష్, శివకుమార్, అరవింద్ పాల్గొన్నారు.

తెలంగాణ సామాజిక ప్రజాసంఘాల ఐక్యవేదిక టీమాస్ ఆధ్వర్యంలో చిలుకానగర్ అంబేద్కర్–జగ్జీవన్‌రామ్ చౌరస్తాలో సావిత్రిబాయి జయంతి నిర్వహించారు. డా.అంతగల్ల అశోక్, స్వామి, సాయిలు, లక్ష్మణ్, రాజుగౌడ్, అంజయ రాములు, వెంకన్న, పద్మ, బలరాం, చోటమియా, అశోక్‌చారి, లక్ష్మీనారాయణ, చలపతి, నర్సింగ్‌రావు, రాంచందర్ పాల్గొన్నారు.

సావిత్రిబాయిని ఆదర్శంగా తీసుకోవాలని కాప్రా మండలం జన విజ్ఞాన వేదిక అధ్యక్ష, కార్యదర్శులు తోట రామారావు, పట్టల నాగరాజులు అన్నారు. కుషాయిగూడ ప్రభుత్వ పాఠశాలలో సావిత్రిబాయి చిత్రపటానికి నివాళులర్పించి పోస్టర్‌ను జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ ఆవిష్కరించారు. హెచ్‌ఎం రామిరెడ్డి, టీచర్లు రంగారెడ్డి, సాధన, మంజుల, రజిత, వనజ, రాజ్యలక్ష్మి, రమాదేవి, స్వరాజ్యలక్ష్మి, మాధవిలహా, గీత, సురేందర్‌రెడ్డి, బసవపున్నయ్య, దుర్గాచారి పాల్గొన్నారు.

ఈసీఐఎల్ చౌరస్తాలో ఏఐఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి చిత్రపటానికి నివాళులర్పించారు. మహిళలకు విద్యను అందించేందుకు ఆమె తీవ్రంగా కృషి చేశారని మేడ్చల్ జిల్లా ఏఐవైఎఫ్ అధ్యక్షుడు సత్యప్రసాద్, ఏఐఎస్‌ఎఫ్ ఈసీఐఎల్ కార్యదర్శి దుర్గాప్రసాద్ అన్నారు. కార్యక్రమంలో సుమతి, అర్చన, మానస, మహేశ్, రజనీ, భవిత, శాంతి, సృజన తదితరులు పాల్గొన్నారు.

రామంతాపూర్: రామంతాపూర్ వెంకట్‌రెడ్డినగర్‌లో టీఆర్‌ఎస్వీ నేత అనంతశివప్రసాద్, గణేశ్, సంధీప్, జాన్, భరత్, శ్రావణ్ నివాళులర్పించారు.

చదువుల తల్లి సావిత్రిబాయి పూలే అని ఎంబీసీ చైర్మన్ తాడూరి శ్రీనివాస్ కొనియాడారు. రాంరెడ్డినగర్‌లో బుధవారం ఆమె చిత్రపటానికి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావుపూలె దంపతులు సమాజానికి చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. మాజీ రాజ్యసభ సభ్యురాలు గుండు సుధారాణి, , వైస్‌ప్రిన్సిపల్ వెంకటేష్, గడ్డం వెంకట్‌సాయి, ధనలక్ష్మీ, మెట్టుధన్‌రాజ్, చంద్రకాంత్ పాల్గొన్నారు.


మహిళా ఉపాధ్యాయురాలిని సన్మానిస్తున్న తాడూరిశ్రీనివాస్



సావిత్రిబాయికి నివాళులర్పిస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు


కుషాయిగూడ పాఠశాలలో పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ప్రతినిధులు

కుమ్మర్ల సమ్మేళనం పోస్టర్ ఆవిష్కరణ


పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న తాడూరి శ్రీనివాస్, నాయకులు

కాప్రా, జనవరి 3: ఈ నెల 7న నిర్వహించనున్న కుమ్మర్ల (శాలివాహన) ఆత్మీయ సమ్మేళనం పోస్టర్‌ను ఎంబీసీ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ తాడూరి శ్రీనివాస్ బుధవారం ఆయన నివాసంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉస్మానియా కుమ్మరి విద్యార్థి విభాగం నాయకులు శ్రీనివాస్, శంకర్, విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.



అర్చక, పురోహితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని తెలంగాణ అర్చక సమాఖ్య రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గంగు ఉపేంద్రశర్మ అన్నారు. హబ్సిగూడ రామాలయంలో తెలంగాణ అర్చక సమాఖ్య ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు గట్టు శ్రీనివాస్‌శర్మ అధ్యక్షతన సమాఖ్య నూతన డైరీని బుధవారం ఆవిష్కరించారు. అర్చక సంక్షేమానికి నిధులు కేటాయించిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. సీఎం కేసీఆర్ హామిలను ఉద్యోగులు, అధికారులు నెరవేర్చాలన్నారు. కార్యక్రమంలో భాస్కరభట్ల రామశర్మ, మంగేశ్‌శర్మ, పెన్నా మోహన్‌శర్మ, గిరిప్రసాద్, మధుసూదన్‌శర్మ, తదితరులు పాల్గొన్నారు. **- ఉప్పల్, నమస్తే తెలంగాణ**

కమ్యూనిటీ హాలు నిర్మించాలని వినతి


కార్పొరేటర్‌కు వినతిపత్రం అందజేస్తున్న కాలనీవాసులు

మల్లాపూర్, జనవరి 3: తమ కాలనీల అవసరాల నిమిత్తం కమ్యూనిటీ హాలు, వాకింగ్ ట్రాక్‌లను ఏర్పాటు చేయాలని బుధవారం మీర్‌పేట్ డివిజన్ పరిధిలోని ఎన్టీర్‌నగర్, శాంతినగర్, న్యూ నర్సింహానగర్, జయశంకర్‌కాలనీల ప్రజలు కార్పొరేటర్ గొల్లూరి అంజయ్యకు వినతిపత్రం ఇచ్చారు. బండవావి వద్ద ఉన్న ప్రభుత్వ స్థలంలో కమ్యూనిటీహాలును ఏర్పాటు చేస్తే ఎంతో మేలు జరుగుతుందని పేర్కొన్నారు. అధికారులతో మాట్లాడి కమ్యూనిటీహాలు, వాకింగ్‌ట్రాక్ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటానన్నారు. కార్యక్రమంలో కాలనీవాసులు బీరప్ప, మురుగన్, రాములు, వాసు, టీఆర్‌ఎస్ డివిజన్ అధ్యక్షుడు వంజరి ప్రవీణ్, శ్రావన్‌కుమార్‌గౌడ్, రంగు ప్రసాద్గౌడ్, రమేష్, అలివేలు, తదితరులు పాల్గొన్నారు.

కల్వకుంట్ల సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శిగా వేద్‌వ్రత్


వేద్‌వ్రత్

అల్వాల్, జనవరి3: కల్వకుంట్ల సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శిగా అల్వాల్‌కు చెందిన వేద్‌వ్రత్‌ను నియమించారు. బుధవారం సికింద్రబాద్ రాష్ట్ర కార్యాలయంలో అధ్యక్షుడు అతహరొద్దీన్ నియమాకపత్రం అందచేశారు. వేద్‌వ్రత్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలన్ని అట్టడుగు వర్గాలకు తోడ్పునందిస్తాయని తెలిపారు. రైతులకు 24గంటలు ఉచిత విద్యుత్ ఇవ్వడం గొప్పవిషయమన్నారు. కార్యక్రమంలో ఆర్. నందు, బోయిని విశ్వనాథ్, వి. ఆనంద్‌కుమార్, అర్జున్, ఆరెల్లి మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

చర్లపల్లి కేంద్ర కారాగారాన్ని సందర్శించిన జైళ్ల శాఖ ఐజీ


కేక్ కట్ చేస్తున్న జైళ్ల శాఖ ఐజీ నర్సింహ, చిత్రంలో జైలు అధికారులు

చర్లపల్లి, జనవరి 3: చర్లపల్లి కేంద్ర కారాగారంను బుధవారం తెలంగాణ జైళ్ల శాఖ ఐజీ ఆకుల నర్సింహ సందర్శించారు. పలు బ్యారక్‌లను పరిశీలించి ఖైదీల సమస్యలను తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఖైదీల సంక్షేమానికి చేపట్టిన పలు సంస్కరణల వివరాలు, అమలు తీరును జైలు పర్యవేక్షణాధికారి ఎంఆర్ భాస్కర్ ఆయనకు వివరించారు. ఖైదీలు క్షమాభిక్ష అంశాన్ని ఖైదీలు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఈ విషయంపై ప్రభుత్వానికి నివేదిక అందజేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. అనంతరం ఖైదీలతో కలిసి నూతన సంవత్సరం వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో జైలు ఉప పర్యవేక్షణాధికారి చింతల దశరథం, జైలర్లు, డిప్యూటీ జైలర్లు, వార్డెన్లు, ఖైదీలు పాల్గొన్నారు.



సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని బుధవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సావిత్రిభాయి అవార్డులను ప్రదానం చేశారు. సామాజిక సేవల్లో చురుకుగా పాల్గొన్న హెచ్‌బీకాలనీకి చెందిన డాక్టర్ ప్రియాంకకు బీసీ కమిషన్ చైర్మన్ బీఎస్ రాములు, కరీంనగర్ జడ్పీ చైర్మన్ తుల ఉమ ఆవార్డును ప్రధానం చేశారు. **- మల్లాపూర్**

పారిశుధ్య పనులు పర్యవేక్షించిన డీసీ

ఉప్పల్, జనవరి 3 (నమస్తే తెలంగాణ): ఉప్పల్ సర్కిల్ పరిధిలోని పలు ప్రాంతాలలో పారిశుధ్య పనులను బుధవారం ఉప్పల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ డా.ఎన్.యాదగిరిరావు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిబ్బంది పరిసరాల పరిశుభ్రతలో నిర్లక్ష్యం చేయవద్దన్నారు. స్వచ్ఛ సర్వేక్షణ్‌లో భాగంగా పనులు సాఫీగా జరిగేలా చూడాలన్నారు. పరిసరాల మెరుగుకోసం కాలనీవాసులను భాగస్వామ్యం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జవాన్లు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆట స్థలాల్లో నిర్మాణాలు చేపట్టవద్దని డీసీకి వినతి



డీసీ యాదగిరిరావుకు వినతి పత్రం ఇస్తున్న ఏఐఎస్‌ఎఫ్ నాయకులు

మల్లాపూర్, జనవరి 3: ఓల్డ్ మల్లాపూర్‌లోని ప్రభుత్వ పాఠశాల ఆటస్థలంలో ఎలాంటి నిర్మాణాలు చేపట్టవద్దని బుధవారం కాప్రా సర్కిల్ ఇన్‌చార్జి డీసీ యాదగిరిరావుకు ఏఐఎస్‌ఎఫ్ నాయకులు వినతిపత్రం ఇచ్చారు. విద్యార్థుల ఆటస్థలంలో ఈ మధ్య వార్డు కార్యాలయం కోసం శంకుస్థాపన చేశారని.. ఆటస్థలాల్లో నిర్మాణాలు చేపట్టవద్దని కోర్టు, ప్రభుత్వ ఆదేశాలు ఉన్నప్పటికి నిర్మాణాలు చేయడం విరుద్ధమని నాయకులు వినతిపత్రంలో పేర్కొన్నారు.

మహాసభలను జయప్రదం చేయాలి

ఉప్పల్, జనవరి 3 (నమస్తే తెలంగాణ): తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ ఉప్పల్ చిలుకానగర్‌లో బుధవారం పోస్టర్‌ను ఆవిష్కరించారు. సీఐటీయూ మేడ్చల్ జిల్లా సహాయ కార్యదర్శి వెంకన్న మాట్లాడుతూ కార్మికులను క్రమబద్ధీకరించాలని, కనీస వేతనం అమలు చేయాలని కోరారు. కార్మిక సమస్యల పరిష్కారానికి పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దస్వామి, విమల, రాము, స్వామి, సుశీల, తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తిపై దాడి.. హత్యాయత్నం కేసు నమోదు

మల్లాపూర్, జనవరి 3: డబ్బుల విషయంలో గొడవ జరిగిన సంఘటనలో వ్యక్తిపై కేసు నమోదైన సంఘటన కుషాయిగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. నేతాజీనగర్‌లో నివాసి నారాయణ, గోకుల్‌నగర్‌కు చెందిన శేషయ్య వద్ద ఏడాది క్రితం రూ.లక్ష అప్పుగా తీసుకున్నాడు. మంగళవారం రాత్రి శేషయ్య తన కొడుకు రామకృష్ణతో కలిసి నారాయణ ఇంటికి వెళ్లి తనకు ఇచ్చే డబ్బులు కావాలని అడిగాడు. దీంతో ఇద్దరి మధ్య ఘర్షణ జరిగింది. శేషయ్య తన వద్ద ఉన్న పెట్రోల్ బాటిల్‌తో నారాయణ మీదకు వెళ్లాడు దీంతో నారాయణతో పాటు శేషయ్యపై పెట్రోలు పడింది. వెంటనే అక్కడి నుంచి నారాయణ పరారై కుషాయిగూడ పోలీస్‌స్టేషన్‌లో పెట్రోల్‌తో తనపై దాడి చేశాడంటూ ఫిర్యాదు చేశాడు. పోలీసులు శేషయ్యను అదుపులోకి తీసుకొని ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ, హత్యాయత్నం కింద కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఉత్తమ ఫలితాల కోసం నిర్విరామ కృషి

- ప్రభుత్వ డిగ్రీ విద్యార్థులకు అన్ని వసతులు
- కంప్యూటర్ ల్యాబ్‌లతో పరిపూర్ణ శిక్షణ
- రూ.5లక్షలతో సీసీ కెమెరాల ఏర్పాటు



బీకాం విద్యార్థులకు బోధిస్తున్న అధ్యాపకురాలు



కంప్యూటర్ ల్యాబ్‌లో శిక్షణ పొందుతున్న విద్యార్థులు

వినాయక్‌నగర్, జనవరి 3: డిగ్రీ కాలేజీ విద్యార్థుల ఉత్తమ ఫలితాలు రాబట్టేందుకు లెక్చరర్లు నిర్విరామ కృషి చేస్తున్నారు. వినాయక్‌నగర్ డివిజన్ వాజ్‌పేయినగర్‌లోని మల్కాజిగిరి ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో విద్యార్థుల చదువులను ప్రత్యక్షంగా సామర్థ్యాలను పరిశీలిస్తున్నారు. విద్యార్థుల ప్రవర్తను పరిశీలించడానికి రూ.5లక్షలతో సీసీకెమెరాలను కొన్ని నెలల కిందట ఏర్పాటు చేశారు. 2013లో ప్రారంభమైన డిగ్రీ కాలేజీలో బీఏ, బీఎస్సీ, బీకాం కోర్సులు ఉన్నాయి. ప్రస్తుతం 324మంది విద్యార్థులు చదువుతున్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీరాములు కార్యాలయంలో సీసీకెమెరాల మానిటరింగ్ విధానాన్ని ఏర్పాటు చేశారు. విద్యార్థులు తరగతిగదిలో చదువుతున్న తీరును మానిటర్‌లో పరిశీలిస్తున్నారు. తరగతికి వెళ్లకుండా బయట తిరుగుతున్న విద్యార్థులను గుర్తించడానికి కాలేజీ ఆవరణంలో రెండు సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. ఉత్తమ ఫలితాలు సాధించడానికి లెక్చరర్లు తమవంతు కృషిచేస్తున్నారు. విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా బుక్స్‌ను అందచేశారు. వీటితో పాటు లైబ్రరీలో రెఫరెన్స్ బుక్స్ అందుబాటులో ఉన్నాయి. ఇప్పటికే చాలా వరకు సిలబస్ పూర్తిచేశారు. మిగిలిన సిలబస్ పూర్తిచేసి పరీక్షలు నిర్వహించనున్నారు. వీరికి ప్రభుత్వం స్కాలర్ షిప్‌లను మంజూరు చేస్తుంది. 2013లో డిగ్రీ కాలేజీలో చేరిన విద్యార్థులు గత సంవత్సరం వార్షిక పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించారు. రానున్న వార్షిక పరీక్షల కోసం ఇప్పటి నుంచి విద్యార్థులు సిద్ధపడుతున్నారు.

ఉత్తమ ఫలితాలు సాధించడానికి కృషి



డిగ్రీ వార్షిక పరీక్షలో ఉత్తమ ఫలితాలు సాధించడానికి కృషి చేస్తున్నాం. ప్రభుత్వం విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలను అందచేసింది. వీరికి స్కార్‌షిప్‌లు మంజూరు చేస్తున్నారు. సీఎం కేసీఆర్ విద్యారంగానికి కోట్లాది రూపాయలు మంజూరు చేస్తున్నారు. పోటీ ప్రపంచంలో విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించడానికి కృషిచేస్తున్నాం. విద్యార్థుల చదువుల తీరును సీసీ కెమెరాలో పరిశీలిస్తున్నాం. దీంతో విద్యార్థుల్లో మంచి మార్పువచ్చింది. వార్షిక పరీక్షల కోసం ఇప్పటి నుంచి విద్యార్థులకు కౌన్సిలింగ్ ఇస్తున్నాం. కాలేజీలో విద్యార్థులకు అన్ని సౌకర్యాలు ఉన్నాయి. దీంతో ప్రతి సంవత్సరం విద్యార్థుల సంఖ్య పెరుగుతుంది.

- ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీరాములు

దళితుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

ఎమ్మెల్సీ మైనంపల్లి హన్మంతరావు



ఎమ్మెల్సీ మైనంపల్లి హన్మంతరావుకు షెడ్యూల్డ్ కులాల సమస్యలను వివరిస్తున్న దళిత ఐక్యవేదిక సభ్యులు

గౌతంనగర్, జనవరి3: దళితలు సంక్షేమానికి టీఆర్ఎస్ ప్రభుత్వం నిరంతరం కృషిచేస్తుందని ఎమ్మెల్సీ మైనంపల్లి హన్మంతరావు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర దళిత ఐక్యవేదిక మల్కాజిగిరి కమిటీ సభ్యులు బుధవారం ఎమ్మెల్సీ మైనంపల్లి హన్మంతరావును కలిసి ఎస్సీలకు ప్రభుత్వం అందించే పథకాలు సక్రమంగా చేరేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మైనంపల్లి మాట్లాడుతూ దళితులు ఆర్థికంగా ఎదగడానికి ప్రభుత్వ పథకాలు అందిరికి అందుతున్నాయన్నారు. స్వయం ఉపాధి కోసం యువత ముందుకు వస్తే వెంటనే ఎస్సీ కార్పొరేషన్ కింద రుణాలను మంజూరు చేయిస్తామని తెలిపారు. దళితులు అన్ని రంగాల్లో రాణించేందుకు తనవంతు కృషిచేస్తామని తెలిపారు. సీఎం కేసీఆర్ ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఏర్పాటు చేశారని తెలిపారు. ఎమ్మెల్సీ మైనంపల్లిని కలిసిన వారిలో మైత్రినాథ్, భిక్షపతి, విజయ్‌కుమార్, నర్సింగ్, కూనల్, జగపతి, శివ, సందీప్, నవీన్ తదితరులు ఉన్నారు.

సీసీరోడ్డు పనులను ప్రారంభించిన కార్పొరేటర్



అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ జగదీష్‌గౌడ్

మల్కాజిగిరి, జనవరి3 (నమస్తే తెలంగాణ): మల్కాజిగిరి సర్కిల్ ఎల్‌బీనగర్, భగత్‌సింగ్‌నగర్‌లో బుధవారం సీసీరోడ్డు పనులను కార్పొరేటర్ నిరుగొండ జగదీష్‌గౌడ్ ప్రారంభించారు. సీసీ నిర్మాణానికి రూ.30 లక్షలు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు రూ.10లక్షలుమంజూరైనట్లు పేర్కొన్నారు. కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్‌లోని ప్రతికాలనీలో సీసీరో నిర్మాణానికి కృషి చేస్తున్నట్లు చెప్పారు. యూజీడీ నిర్మాణాలు చివరి దశకు చేరడంతో డ్రైనేజీ సమస్య పరిష్కారం అవుతుందన్నారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు మోహన్‌రెడ్డి, వార్డుసభ్యులు గణేశ్, ప్రవీణ్‌గౌడ్, పిఎస్, శ్రీనివాస్, సంజయ్, కోటేశ్వ, సులోచన, గంగాధర్, కృష్ణ, గంగాధర్‌గౌడ్, ఈశ్వర్‌గౌడ్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

స్త్రీలకు విద్యనందించిన ఘనత సావిత్రిబాయి పూలేదే

గౌతంనగర్, జనవరి 3: బలహీనవర్గాలకు విద్యను అందించిన మొట్టమొదటి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని మానవ హక్కుల సంస్థ ప్రెస్ సెక్రటరీ కే రామ్మోహన్ పేర్కొన్నారు. పే బ్యాక్ సొసైటీ అధ్వర్యంలో గౌతంనగర్ డివిజన్ హనుమాన్‌నగర్‌లో బుధవారం సావిత్రిబాయి పూలే జయంతి నిర్వహించారు. లిల్లీ మోడల్ స్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది వేడుకలో పాల్గొన్నారు. విజయ్‌కుమార్, బీఎస్పీ నాయకులు రాజయ్యల అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. సావిత్రిబాయి జీవిత చరిత్రను వివరించారు. మొట్టమొదట పాఠశాలలను స్థాపించి బాలికలకు విద్యను అందించిందని, బాల్యవివాహాలకు వ్యతిరేకంగా పోరాటం చేసిన గొప్ప ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి అని తెలిపారు. సమాజంలో దురాచారాలను రూపుమాపుమాపేందుకు కృషిచేశారని అన్నారు. మహిళా విద్యకోసం హక్కుల కోసం పోరాటం చేసిన సావిత్రిబాయిని ప్రజలు మరిచిపోరని అన్నారు. కార్యక్రమంలో మల్లికార్జుననగర్ ఫ్రెండ్స్ అసోసియేషన్ సభ్యులు, సీనియర్ సిటిజన్లు పాల్గొన్నారు.



మల్కాజిగిరిలోని జడ్పీ స్కూల్‌లో సావిత్రిబాయి జయంతి కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు



హనుమాన్‌పేట్‌లో సావిత్రిబాయి జయంతిలో పాల్గొన్న విద్యార్థులు, ప్రతినిధులు

సావిత్రిబాయి పూలే చిరస్మరణీయురాలు

మల్కాజిగిరి, (నమస్తే తెలంగాణ): సావిత్రిబాయి పూలే చిరస్మరణీయురాలని మల్కాజిగిరి పీఆర్‌టీయూ అధ్యక్షుడు రామేశ్వర్‌గౌడ్ అన్నారు. బుధవారం ఉదయం మల్కాజిగిరిలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో మొదటి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు సుధారాణి, ఉపాధ్యాయులు ఆశరాణి, శ్రీలత, విమల, బాలాజీ, శ్రీనివాస్‌బాబు పాల్గొన్నారు.

కంచ ఐలయ్య కేసుపై హైకోర్టు స్టే

వినాయక్‌నగర్, జనవరి 3: మల్కాజిగిరి కోర్టులో ప్రొఫెసర్ కంచ ఐలయ్య కేసుపై హైకోర్టు స్టే ఇచ్చింది. బుధవారం ఉదయం వినాయక్‌నగర్ డివిజన్‌లోని మల్కాజిగిరి కోర్టులో ప్రొఫెసర్ కంచ ఐలయ్య రచించిన పుస్తకంపై ఒక వర్గం వారి మనోభా వాలు దెబ్బతినేలా ఉన్నాయని గత ఏడాది నవంబరులో కేసు నమోదైన విషయం విధితమే. దీనిపై న్యాయమూర్తి గత డిసెంబర్ 12న మల్కాజిగిరి కోర్టుకు హాజరు కావాలని కంచ ఐలయ్యకు సమన్లు జారీ చేశారు. అయితే దీనిపై ప్రొఫెసర్ కంచ ఐలయ్య హైకోర్టులో నుంచి స్టేతీసుకు వచ్చారు. అయితే కేసు జనవరి 3కు వాయిదా వేశారు. దీనిపై ఆయన హైకోర్టు నుంచి స్టేతీసుకు వచ్చినట్లు ఆయన లాయర్లు తెలిపారు. కేసును న్యాయమూర్తి జనవరి 29కి వాయిదా వేసినట్లు లాయర్లు తెలిపారు.

గౌతంనగర్ డివిజన్ అభివృద్ధికి కృషి: కార్పొరేటర్ శిరీషాజితేందర్‌రెడ్డి

గౌతంనగర్, జనవరి 3: గౌతంనగర్ డివిజన్ అభివృద్ధికి నిరంతరం కృషిచేస్తామని కార్పొరేటర్ శిరీషాజితేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం డివిజన్ పరిధిలోని దయానంద్‌నగర్, ఉత్తంనగర్, జ్యోతినగర్, హనుమాన్‌పేట్, సాయినగర్ తదితర ప్రాంతాలలో పర్యటించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ రోడ్లు, డ్రైనేజీ సమస్యలను గుర్తించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శిరీషాజితేందర్‌రెడ్డి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రారంభించిన తాగునీటి పథకం పనులు జరుగుతున్నాయని తెలిపారు. ఇందులో భాగంగా నీటిసరఫరా కోసం పైపులైన్ల పనులు పూర్తి అయిన ప్రాంతాలలో రోడ్ల మరమ్మతులు చేపట్టామనిత తెలిపారు. గోపాల్‌నగర్ నుంచి మల్లికార్జుననగర్ వరకు రూ.50లక్షలతో సీసీ రోడ్డు పనులు పూర్తి చేశామని తెలిపారు. నీటి సరఫరా, డ్రైనేజీ పనులు పూర్తి చేసిన కాలనీలలో రోడ్డు నిర్మాణ పనుల కోసం టెండర్లు పిలిచారని త్వరలోనే ఈ పనులు పూర్తి చేస్తామని అన్నారు. సఫిల్‌గూడ రైల్వే గేటు నుంచి జ్యోతినగర్ వరకు ఉన్న ప్రధాన రోడ్డుతో పాటు అంతర్గత రోడ్ల పనులను రూ.2కోట్లతో పూర్తి చేశామని తెలిపారు.ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు ఆర్.జితేందర్‌రెడ్డి డివిజన్ అధ్యక్షులు లక్ష్మణ్‌రావు, వార్డు సభ్యులు లక్ష్మణ్, లయన్ కే.హన్మంతరావు, రాజు, సుభాష్, శ్రీనివాస్, భాగ్యలక్ష్మి తదితరులు ఉన్నారు.



దయానంద్‌నగర్‌లో పర్యటిస్తున్న కార్పొరేటర్ శిరీషాజితేందర్‌రెడ్డి, వార్డు సభ్యులు

మహిళల మనుసు దోస్తున్న కళా సిల్క్ ఎగ్జిబిషన్



శారీ డిజైన్లను పరిశీలిస్తున్న కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్‌రెడ్డి

అల్వాల్, జనవరి 3: ఓల్డ్‌అల్వాల్ లయోల కాలేజీ రోడ్డులో స్పెషల్ డిజైనర్ హ్యాండ్లూమ్ అండ్ హ్యాండిక్రాఫ్ట్ హస్తకళాప్రదర్శనలో వివిధరకాల వస్త్రాలు ఆకట్టుకుంటున్నాయి, బెంగాలీ కాటన్ శారీస్, జైపూర్ స్టోన్ జ్యూవెలరీలు కొండపల్లి బొమ్మలు, లెదర్ బ్యాగులు, అన్నిరకాల వస్తువులు చేతి అల్లికలు వస్తువులు అందరిని ఆకట్టుకుట్టున్నాయి. బుధవారం అల్వాల్ కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్‌రెడ్డి సందర్శించి ఎగ్జిబిషన్‌లో వెలిసిన దుకాణాలను పరిశీలించి వస్తువులు కొనుగోలు చేశారు.

రోడ్లపై పారుతున్న డ్రైనేజీ నీరు



మల్కాజిగిరి డివిజన్ న్యూవిద్యానగర్ కాలనీలో రోడ్డుపై పారుతున్న డ్రైనేజీ నీరు

మల్కాజిగిరి, జనవరి 3(నమస్తే తెలంగాణ): మల్కాజిగిరి డివిజన్ న్యూ విద్యానగర్‌లో వారం రోజులుగా కాలనీ రోడ్లపై డ్రైనేజీ నీరు పారుతున్నా పారిశుద్ధ్యకార్మికులు, అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు. డ్రైనేజీ నీటితో దుర్వాసన వస్తుందని దీంతో వ్యాధుల బారినపడి దవాఖానాల పాలవుతున్నారు.రెండు నెలల క్రితం న్యూవిద్యానగర్ కాలనీలో శిథిలావస్థకు చేరిన పాత డ్రైనేజీకాలువల స్థానంలో రూ.10లక్షలతో కొత్తగా పెద్ద డ్రైనేజీ పైపులు వేశారు. అయితే ఇండ్ల నుంచి ఉన్న కనెక్షలను కొత్తవాటికి అనుసంధానం చేయాలి. కొన్ని ఇండ్ల యజమానుల నుంచి డబ్బుతీసుకుని కనెక్షన్‌లు ఇచ్చారు. కొన్ని ఇండ్లను వదిలేశారు. అయితే పాత డ్రైనేజీకాలువ పూడుకుపోవడంతో డ్రైనేజీ మురికి నీరు కాలనీలో పారుతుంది. ఇదే విషయాన్ని అధికారులకు ఫిర్యాదుచేసినా పట్టించుకోవడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి శాశ్వతంగా అన్ని ఇండ్లకు డ్రైనేజీకాలువ పనులు పూర్తిచేయాలనికాలనీవాసులు కోరుతున్నారు.

రోడ్లకు మరమ్మతులు

గౌతంనగర్: మౌలాలి డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో రోడ్ల మరమ్మతులను మల్కాజిగిరి ఇంజినీరింగ్ విభాగం సిబ్బంది చేపట్టారు. ఈ సందర్భంగా టీఆర్ఎస్ నాయకుడు అమీనొద్దీన్ షఫీనగర్ రోడ్డు మరమ్మతులను బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చందబాగ్‌లో డ్రైనేజీ సగం వరకు పూర్తి అయిందిని మిగతా పనులను త్వరలోనే చేపడుతామని తెలిపారు. షఫీనగర్, భరత్‌నగర్, సాదుల్లానగర్, ఓల్డ్ మౌలాలి, గాంధీనగర్‌లలో రోడ్ల మరమ్మతులు చేశామని తెలిపారు. భరత్‌నగర్ ఓపెన్‌నాలా పనులు చివరి దశలో ఉన్నాయని తెలిపారు.



షఫీనగర్‌లో రోడ్డు మరమ్మతులను పరిశీలిస్తున్న టీఆర్ఎస్ నాయకులు అమీనొద్దీన్

గ్రామసభల్లో సమస్యల వెల్లువ



నాగారంలో జరిగిన గ్రామసభలో మాట్లాడుతున్న సర్పంచ్ చంద్రారెడ్డి

మేడ్చల్ కలెక్టరేట్: నాగారం,దమ్మాయిగూడ గ్రామాల్లో బుధవారం నిర్వహించిన గ్రామసభల్లో పలు కాలనీల నుంచి సమావేశానికి హాజరైన కాలనీవాసులు రోడ్లు,తాగునీరు,అంతర్గత మురికి కాలువలు,పన్నుల పెంపుపై అధికారులు,సర్పంచులను ప్రశ్నించారు.గ్రామాభివృద్ధిలో ప్రజలందరు భాగస్వాములు కావాలని సర్పంచులు కౌకుట్ల చంద్రారెడ్డి,పాండాల అనురాధగౌడ్ లు కోరారు.దమ్మాయిగూడలో జరిగిన గ్రామసభలో ప్లాస్టిక్‌ను పూర్తిగా నిషేధించాలని ఏకగ్రీవ తీర్మానం చేశారు.కార్యక్రమంలో ఉప సర్పంచులు బిజ్జ శ్రీనివాస్‌గౌడ్,ఆర్ కార్తీక్‌గౌడ్,కార్యదర్శులు ఎన్ వెంకట్ రెడ్డి,ఉపేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు డ్రాయింగ్ పోటీలు

మల్లాపూర్: విద్యార్థులకు వివిధ రంగాల్లో పోటీలు నిర్వహించడం పట్ల వారి నైపుణ్యతను తెలుసుకోవచ్చని డాక్టర్ లయన్ వైఎం. ధార్ అన్నారు. మీర్‌పేట్ డివిజన్ తిరుమలనగర్ ప్రభుత్వ పాఠశాలలో లయన్స్ క్లబ్ ఆఫ్ తిరుమలనగర్ వారు విద్యార్థులకు నిర్వహించిన డ్రాయింగ్ పోటీల కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కాంపిటీషన్‌లో గెలుపొందిన వారికి ఆయన బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు ఎండీ. రఫీక్, కృష్ణమూర్తి, నాగన్న, కృష్ణారెడ్డి, కృష్ణమోహన్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నర్సింగ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూముల్లో సూచిక బోర్డుల ఏర్పాటు

శామీర్‌పేట: నకిలీ పత్రాలతో ప్రభుత్వ భూములను ఆక్రమించాలని ప్రయత్నిస్తే సహించేది లేదని చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకొంటామని ఆర్‌ఐ సందీప్‌రెడ్డి హెచ్చరించారు. మండలంలోని తూంకుం ట గ్రామ రెవెన్యూ పరిధిలోని భూముల్లో రెవెన్యూ సూచిక బోర్డులను బుధవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆర్‌ఐ మాట్లాడుతూ ప్రభుత్వ భూముల పరిరక్షణకు సూచిక బోర్డులు ఏర్పాటు చేశామన్నారు. తూంకుంట గ్రామ రెవెన్యూ పరిధిలోని 7(1.34), 81(11. 19), 82(0.25), 83(0.18), 84-ఏ(1.00), 85(1.13), 86(4.03), 87(4.39), 6(1.30), 175(11.03) భూముల్లో కొందరు అక్రమార్కులు నకిలీ పత్రాలు సృష్టించి ఆక్రమించే ప్రయత్నాలు చేస్తున్నారని తెలిపారు. జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు సదరు భూములు ప్రభుత్వ భూములుగా సూచిక బోర్డులను ఏర్పా టు చేశామన్నారు. సదరు భూములను ప్రజలు కొనుగోలు చేసి మోసపోకూడదని గ్రామ ప్రజలకు తెలియజేశారు. ఈ సూచిక బోర్డులను తొలగించిన వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకొంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో వీఆర్వో యాదగిరి, అసిస్టెంట్ సర్వేయర్ నర్సింలు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



తూంకుంట గ్రామంలోని ప్రభుత్వ భూముల్లో సూచిక బోర్డులు ఏర్పాటు చేస్తున్న ఆర్‌ఐ సందీప్‌రెడ్డి

జీసస్ వే ఇంటర్నేషనల్

పాఠశాలపై చర్య తీసుకోవాలి

ఘట్‌కేసర్: జీసస్ వే ఇంటర్నేషనల్ పాఠశాల యాజమాన్యంపై చర్య తీసుకోవాలని కోరుతూ రాజీవ్ గృహకల్ప కాలనీకి చెందిన టీఆర్ఎస్ మండల నాయకుడు సారగల్ల రమేష్ బుధవారం కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు.మండలంలోని ఘనాపూర్ పరిధిలోని జీసస్ వే ఇంటర్నేషనల్ పాఠశాల యాజమాన్యం ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతి లేకుండానే హాస్టల్ ఏర్పాటు చేసి విద్యార్థులకు మత బోధనలు చేస్తుందని ఆరోపిస్తూ అట్టి పాఠశాలపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

మోసగించిన వ్యక్తిపై కేసు

ఘట్‌కేసర్: ప్లాటు కొనుగోలు చేసి బ్యాలెన్సు డబ్బులు ఇవ్వకుండా మోసగిచ్చిన వ్యక్తిపై కేసు నమోదు చేసిన సంఘటన ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో బుధవారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం....నగరంలోని తార్నాకకు చెందిన ఎండీ. అజీం కొండాపూర్‌లోని సిలికాన్ సిటీలో సర్వేనంబరు 212లో ప్లాటునంబరు 217లో 215 గజాలలో నిర్మాణం చేసిన ఇల్లు ఉంది. ఇల్లును అజీజ్ వి. సారంగపాణి అనే వ్యక్తికి 32 లక్షల 25వేలకు విక్రయించాడు. ఇందులో 29 లక్షల 90 వేల 954 రూపాయలు ఇచ్చాడు. మిగతా బ్యాలెన్స్ తర్వాత ఇస్తానని తెలుపగా ఇంటిని రిజిస్ట్రేషన్ చేశాడు. మిగతా బ్యాలన్సు ఒక లక్షా 59 వేల 732 రూపాయలు ఇవ్వాలని అడుగగా ఇవ్వకుండా వాయిదాలు వేస్తున్నాడని పోలీసులకు తెలిపారు. పలుమార్లు అడిగితే బెదిరిస్తున్నాడని ఫిర్యాదుతో తెలిపాడు. దీంతో ప్లాటు కొనుగోలు చేసిన సారంగపాణిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఘట్‌కేసర్ పోలీసులు తెలిపారు.

మత్తులో ఇంట్లో దూరిన వ్యక్తి అరెస్టు

గౌతంనగర్: మద్యం మత్తులో ఇంటోకి దూరి మహిళ పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన వ్యక్తిని అరెస్టుచేసిన సంఘటన మల్కాజిగిరి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం... ఇందిరానెహ్రూనగర్‌కు చెందిన సురేష్(40) మద్యం తాగి మంగళవారం రాత్రి మల్కాజిగిరి ప్రాంతానికి చెందిన ఓ ఇంటో దూరి మహిళపట్ల అసభ్యకరంగా ప్రవర్తించాడు. ఆమె బంధువులు మల్కాజిగిరి పోలీస్‌స్టేషన్‌లో సమాచారం అందించిన వెంటనే సురేష్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

గుండెపోటుతో పత్రికా విలేకరి మృతి

ఘట్‌కేసర్: ఘట్‌కేసర్ సాక్షి మండల రిపోర్టర్ కామ్రేకార్ శ్రీనివాస్ (44) బుధవారం రాత్రి గుండెపోటుతో మృతి చెందాడు. మండల రిపోర్టర్‌గా పనిచేస్తున్న శ్రీనివాస్ రాత్రి వార్తలు పంపుతుండగా గుండెలో నొప్పి వచ్చింది. వెంటనే స్థానికుల సహాయంతో అంబులెన్స్‌లో ఉప్పల్‌లోని ఆదిత్యా ఆస్పత్రికి తరలించగా మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. మృతుడికి భార్య, ఒక కొడుకు ఉన్నారు. మృతుడిది సొంత గ్రామం అవుషాపూర్. 20 సంవత్సరాలుగా ఆయా పత్రికల్లో మండల రిపోర్టరగా పనిచేశాడు. మండలంలో సీనియర్ రిపోర్టర్ చనిపోవడంతో జర్నలిస్టు సంఘాలు, స్థానిక నాయకులు సంతాపం వ్యక్తం చేశారు.



కె. శ్రీనివాస్.(ఫైల్)

మీర్‌పేట్ డివిజన్ ఏరియా కమిటీ సభ్యుడిగా రఘునాథ్‌రెడ్డి

మల్లాపూర్ మీర్‌పేట్ డివిజన్ ఏరియా కమిటీ సభ్యునిగా పి. రఘునాథ్ రెడ్డి నియమితుల య్యారు. ఈ సందర్భంగా బుధవారం వార్డు కార్యాలయంలో కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య చేతుల మీదుగా రఘునాథ్‌రెడ్డి నియామక పత్రాన్ని తీసుకున్నారు. అంజయ్య మాట్లాడుతూ టీఆర్ఎస్ పార్టీ క్రమశిక్షణ పార్టీ అని గ్రూపు రాజకీయాలకు తావివ్వకుండా ప్రతి ఒక్కరూ ఐకమత్యంతో ముం దుకు వెళ్లూ పార్టీ అభ్యున్నతికి కృషి చేయాలని అన్నారు. రఘునాథ్‌రెడ్డి మాట్లాడుతూ నాపై నమ్మకంతో పదవి ఇచ్చినందుకు వమ్ము చేయకుండా పార్టీ కార్యకర్తలను నాయకులతో సమన్వయంగా పనిచేసి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియ చేస్తూ పార్టీకి కట్టుబడి పనిచేస్తానన్నారు. అనంతరం అంజయ్యను ఆయన సన్మానించి మిఠాయి తినిపించారు. డివిజన్ టీఆర్ఎస్ అధ్యక్షుడు వంజరి ప్రవీణ్, రాజుపెరిక, శ్రీవాణి, పాల్గొన్నారు.



అంజయ్యకు మిఠాయి తినిపిస్తున్న రఘునాథ్‌రెడ్డి



మల్కాజిగిరి,(నమస్తే తెలంగాణ): గౌతంనగర్ డివిజన్ పరిధి యాదవనగర్‌లోని మల్కాజిగిరి ముదిరాజ్‌భవన్‌లో నూతన సంవత్సర క్యాలెండర్‌ను టీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వికే.మహేష్‌ముదిరాజ్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ నర్సింగ్‌రావు, పిట్లమోహన్‌రాజు, మదిరాజ్‌సంఘ గ్రేటర్ ఉపాధ్యక్షులు శోభన్‌బాబు ముదిరాజ్, యాదగిరి,రాందాస్‌సంతోష్,నర్సింగ్, కృష్ణ, లక్ష్మి, నారాయణ, వెంకట్, గణేశ్ ఉన్నారు.



జవహర్‌నగర్: జవహర్‌నగర్ గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి పర్చేందుకు మరిన్ని నిధులు మంజూరు చేయాలని మేడ్చల్ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డిని బుధవారం జవహర్‌నగర్ గ్రామ సర్పంచ్ గడ్డమీది మల్లేష్, మండల టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రెడ్డిశెట్టి శ్రీనివాస్‌లు పాలక మండలి సభ్యులు, పార్టీ నాయకులతో పాటు కలిసి సమస్యలను విన్నవించారు.

సావిత్రీబాయి పూలే నేటి తరానికి ఆదర్శం



నివాళులర్పిస్తున్న మన్సూరాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల విఠల్‌రెడ్డి



మాట్లాడుతున్న తెలంగాణ జాగృతి కన్వీనర్ ఆవుల సురేందర్

మన్సూరాబాద్: భారతదేశపు మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయిని సావిత్రీబాయి పూలే జీవిత చరిత్రను నేటి తరానికి తెలియజేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఎల్బీనగర్ నియోజకవర్గం టీఆర్‌ఎస్ ఇన్‌చార్జి ముద్దగౌని రామ్మోహన్‌గౌడ్ అన్నారు. సావిత్రీబాయి పూలే జయంతిని పురస్కరించుకుని మన్సూరాబాద్ డివిజన్ పరిధి సహారస్టేట్స్‌కాలనీ సమీపంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జ్యోతిరావుపూలే మహజన సంఘం నాయకులు మేడిగ శ్రీధర్, శనిగారపు స్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చెరుకు సంగీత, లింగోజిగూడెం కార్పొరేటర్ ముద్రబోయిన శ్రీనివాసరావు, వార్డు కమిటీ సభ్యులు ప్రమీల, సంతోష్, రామకృష్ణ, మద్దూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నివాళులర్పించిన కొప్పుల విఠల్‌రెడ్డి

సహారస్టేట్స్‌కాలనీ సమీపంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి స్టాండింగ్ కమిటీ సభ్యుడు, మన్సూరాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల విఠల్‌రెడ్డి హాజరై సావిత్రీబాయి పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలకు విద్యాబుద్ధులు నేర్పి వారి హక్కుల సాధన కోసం పాటుపడిన మహనీయురాలు సావిత్రీబాయి పూలే అని తెలిపారు. మన్సూరాబాద్ డివిజన్ టీఆర్‌ఎస్ అధ్యక్షుడు చుక్కమెట్టు శ్రీకాంత్‌రెడ్డి, గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ టంగుటూరి నాగరాజు, టీఆర్‌ఎస్ మాజీ అధ్యక్షుడు పోచబోయిన జగదీష్‌యాదవ్, వార్డు కమిటీ సభ్యులు కె. ఆనంద్‌యాదవ్, వల్లబ్ అరుణ్‌బాబుయాదవ్, ఏరియా కమిటీ సభ్యులు టి. మోహన్‌రెడ్డి, ఎం. నర్సింహారెడ్డి, నాంపల్లి బాల్‌రాజ్, నాయకులు చంద్రమోహన్, చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో ...

ఎల్బీనగర్ నియోజకవర్గం తెలంగాణ జాగృతి కన్వీనర్ ఆవుల సురేందర్‌యాదవ్ ఆధ్వర్యంలో సావిత్రీబాయి పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కోకన్వీనర్ రంగేశ్వరి, కొత్తపేట డివిజన్ కన్వీనర్ రంజిత్‌రెడ్డి, కోకన్వీనర్ సాయినాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు మేకపోతుల నరేందర్‌గౌడ్, బీసీ యూత్ వింగ్ అధ్యక్షుడు ముద్దగౌని సతీష్‌కుమార్‌గౌడ్‌ల ఆధ్వర్యంలో అంబేద్కర్, పూలే జాతర ర్యాలీకి మన్సూరాబాద్‌లో స్వాగతం పలికారు.

మొక్కలకు నీళ్లు పోయండి



నీళ్లు పడుతున్న కార్పొరేటర్ పద్మానాయక్

హస్తినాపురం,జనవరి 3: హరితహారం కార్యక్రమంలో డివిజన్ వ్యాప్తంగా నాటిన మొక్కలకు నీళ్లు పోయాలని కార్పొరేటర్ పద్మానాయక్ పిలుపునిచ్చారు. బుధవారం జెడ్‌పీ రోడ్డులో నాటిన మొక్కలకు ఆమె నీళ్లుపోశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. చెట్లకు నీరు పోయడానికి నీటి కొరత ఉన్న కాలనీల ప్రజలు తమకు తెలియజేస్తే వాటర్ ట్యాంకర్లు పంపిస్తామన్నారు. అదేవిధంగా ఈస్ట్ జోనల్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాస్‌రెడ్డికి, బదిలీ అయిన ఈఈ శంకర్‌నాయక్‌లను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎల్‌బీనగర్ టీఆర్‌ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కాయితి రవీందర్‌రెడ్డి, లింగంపల్లి భిక్షపతి ముదిరాజ్, సయ్యద్‌పాషా, గోపాల్, నగేష్, తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న శ్రీధర్, తదితరులు

మన్సూరాబాద్, జనవరి 3: ఎల్బీనగర్, నాగోల్ డివిజన్ బండ్లగూడలోని జీఎస్‌ఐ కాంప్లెక్స్‌లో బుధవారం ఏ ర్పాటు చేసిన కార్యక్రమంలో జీఎస్‌ఐ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను జీఎస్‌ఐ ఏడీజీ, హెచ్‌ఓడీ ఎం. శ్రీధర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎం. శ్రీధర్ మాట్లాడుతూ ఉద్యోగులు కొత్త సంవత్సరంలో మరింతగా ఉత్సాహవంతంగా పనిచేస్తూ సంస్థ అభివృద్ధికి పాటుపడాలని సూచించారు. ఆల్ ఇండియా జీఎస్‌ఐ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శి ఎస్ అర్జున్‌ప్రసాద్ మాట్లాడుతూ జీఎస్‌ఐ సంస్థలో ఖాళీగా ఉన్న డీఆర్ ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని కోరారు. జీఎస్‌ఐ డిప్యూటీ డీజీలు కె. ప్రేమ్‌చంద్, సీహెచ్ వెంకటేశ్వర్‌రావు, అసోసియేషన్ చైర్మన్ మహేష్, సంయుక్తకార్యదర్శులు మధిర సత్యనారాయణ, చక్రేశ్వర్, కోశాధికారి బి. శ్రీనివాసరావు, సభ్యులు మేఘరాజ్, శివశంకర్, ఆనంద్‌కుమార్, మల్లేష్, గోఖలే, అజయ్‌కుమార్, దుర్గారావు, కె. నరేందర్, ఎస్‌ఎస్ కామేశ్వర్, ఎల్. శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

విద్యా వ్యవస్థ పటిష్ఠతకు సర్కార్ కృషి



నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ లక్ష్మీప్రసన్న

వనస్థలిపురం, జనవరి 3 : రాష్ట్రంలో ప్రభుత్వ విద్యావ్యవస్థను పటిష్ఠం చేసేందుకు సర్కార్ కృషి చేస్తుందని బీఎన్‌రెడ్డినగర్ కార్పొరేటర్ ముద్దగౌని లక్ష్మీప్రసన్న అన్నారు. ఎన్జీవోస్ కాలనీలోని ప్రభుత్వ పాఠశాలలో సావిత్రీబాయి పూలే జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. దేశంలో మహిళా విద్యకోసం ఎంతో కృషి చేసిన మహనీయురాలు సావిత్రీబాయి పూలే అన్నారు. పేద, మధ్య తరగతి విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అనంతరం విద్యార్థులకు పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాగృతి ఎల్బీనగర్ మహిళా అధ్యక్షురాలు సరస్వతి, ఉపాధ్యాయులు జానిపాషా, శివరంజని, రోహిణి, ముద్దగౌని మనీష్‌గౌడ్, మార్తమ్మ, లక్ష్మి, సత్తమ్మ పాల్గొన్నారు.

ఐదు ఇండ్లల్లో చోరీకి విఫల యత్నం

వనస్థలిపురం, జనవరి 3 : నగర శివారులో దొంగలు బీభత్సం సృష్టించారు. తాళం వేసిఉన్న ఐదు ఇండ్ల తాళాలు పగులగొట్టి చోరీలకు యత్నించారు. కాగా ఒక ఇంట్లో మాత్రం కారు, తులంన్నర బంగారంతో ఉడాయించారు. మరో రెండు ఇళ్లలో చోరీ జరగలేదు. భయభ్రాంతులకు గురిచేసిన ఈ సంఘటన వనస్థలిపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో బుధవారం రాత్రి చో టు చేసుకుంది. పోలీసుల స్థానికుల కథనం ప్రకారం. స్థా నికంగా నివాసముండే సోమేశ్వరరావు, కృష్ణమోహన్, ఎకే. ఖాన్, కిషోర్, వెంకటేశ్వర్లు ఇండ్లకు తాళాలను గుర్తించిన దుండగులు చోరీకి వ్యూహరచన చేశారు. సోమేశ్వర్‌రావు ఇంట్లో ఉన్న తులంన్నర బంగారంతోపాటు, అక్కడే ఉన్న కారు తాళాలను తీసుకుని కారులో ఉడాయించారు. ఉదయం గమనించిన స్థానికులు వనస్థలిపురం పోలీసులకు సమాచాంర అదించడంతో సంఘటనా స్థలానికి వెళ్లిన పోలీసులు చోరీ జరిగిన తీరును పరిశీలించారు. ఈ మేరకు బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి



పైప్‌లైన్ పనులకు శంకుస్థాపన చేస్తున్న కార్పొరేటర్ భవానీ ప్రవీణ్‌కుమార్

చంపాపేట, జనవరి 3: డివిజన్‌లోని తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని గడ్డిఅన్నారం డివిజన్ కార్పొరేటర్ భవానీ ప్రవీణ్‌కుమార్ అన్నారు. హడ్కో నిధులతో నిర్మాణం చేయనున్న తాగు నీటి పైప్ లైన్ నిర్మాణ పనులకు టీఆర్‌ఎస్ ఎల్బీనగర్ ఇన్‌చార్జి ముద్దగౌని రామ్మోహన్ గౌడ్‌తో కలిసి కార్పొరేటర్ భవానీ ప్రవీణ్‌కుమార్ బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ డివిజన్‌లోని అన్ని కాలనీల్లో లో ప్రెషర్ సమస్య తీర్చడంతో పాటు సరిపడా తాగు నీరు అందించడానికి కృషి చేస్తానని అన్నారు. నగరాన్ని అన్ని విధాల అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుందని అన్నారు. ఎల్బీనగర్ టీఆర్‌ఎస్ ఇన్‌చార్జి ముద్దగౌని రామ్మోహన్‌గౌడ్ మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం ప్రవేశపెట్టని విధంగా టీఆర్‌ఎస్ ప్రభుత్వ హయంలో అనేక సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలకు సాగు నీరు, తాగు నీరు అందించడానికి మిషన్‌భగీరథ, మిషన్ కాకతీయ చేపట్టామన్నారు. కార్యక్రమంలో స్థానిక టీఆర్‌ఎస్ నాయకులు రమేశ్‌ముదిరాజ్, ప్రేమ్‌నాథ్‌గౌడ్, ఆనంద్‌గౌడ్, బాలగౌడ్, విజయమ్మ, బాలసముద్రం, సత్యం, రవి, విజయలక్ష్మి, అరుణ, శైలజ, సుజాత, సంయుక్త, వాణి, శ్రీనివాస్, ఆంజనేయులు, కాలనీ ప్రతినిధులు అనంతరెడ్డి, సీతరాంరెడ్డి, గోపాల్, జనార్దన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

డివిజన్ అభివృద్ధికి సహకరించండి

వనస్థలిపురం, జనవరి 3 : బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ అభివృద్ధికి అధికారులు సహకరించాలని కార్పొరేటర్ లక్ష్మీప్రసన్న కోరారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన జీహెచ్‌ఎంసీ జోనల్ కమిషనర్ శ్రీనివాసరెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తమ డివిజన్ శివారులో ఉన్నందున అభివృద్ధి చేయాల్సింది చాలా ఉందన్నారు. పెండింగ్‌లో ఉన్న ఫైళ్లను పరిశీలించిన నిధులు మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అధికారుల సహకారంతో ఇప్పటికే ఎన్నో కార్యక్రమాలు చేపట్టామన్నారు. ఈ సంవత్సరంలో మరింత వేగవంతం చేస్తామన్నారు.



శ్రీనివాస్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న కార్పొరేటర్ లక్ష్మీప్రసన్న

వైజ్ఞానిక ప్రదర్శనలు నైపుణ్యాన్ని పెంపొందిస్తాయి



విద్యార్థులను అభినందిస్తున్న కార్పొరేటర్ సామ తిరుమలరెడ్డి

హయత్‌నగర్, జనవరి 3 : వైజ్ఞానిక ప్రదర్శనలు విద్యార్థుల నైపుణ్యాన్ని పెంపొందిస్తాయని కార్పొరేటర్ సామ తిరుమలరెడ్డి అన్నారు. బుధవారం డివిజన్ పరిధి మజ్దూర్ కాలనీలోని సాయి చైతన్య స్కూల్‌లో ఏర్పాటు చేసిన సైన్స్ ఫెయిర్‌ను కార్పొరేటర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. విద్యార్థులు ప్రదర్శించిన పలు ఎగ్జిబిట్స్‌ను పరిశీలించిన ఆయన వాటి గురించి అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడానికి ఇలాంటి వైజ్ఞానిక ప్రదర్శనలు ఎంతోగానో ఉపయోగపడుతాయన్నారు. లక్ష్యం ఉంటేనే భవిష్యత్తులో రాణిస్తారన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించేలా పాఠశాల యాజమాన్యం చొరవ తీసుకోవాలన్నారు.

వృద్ధుడి అదృశ్యం



నర్సింహ (ఫైల్)

మన్సూరాబాద్, జనవరి 3: కిరాణషాపు కంటూ ఇంటి నుంచి బయలుదేరి వెళ్లిన ఓ వృద్ధుడు అదృశ్యమైన సంఘటన ఎల్బీనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం ఎల్బీనగర్, ఎన్టీఆర్‌నగర్ ఫేజ్-3కి చెందిన బోయపల్లి నర్సింహ (72) ఈనెల 1న మధ్యాహ్నం కిరాణషాపు కంటూ ఇంటి నుంచి బయలుదేరి వెళ్లి తిరిగి రాలేదు. వృద్ధుడి ఆచూకీ కోసం పరిసర ప్రాంతాలతో పాటు బంధువులు, మిత్రుల ఇండ్లల్లో వెతికినా జాడ తెలియరాలేదు. వృద్ధుడి బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎల్బీనగర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఎల్‌బీనగర్

ntnews.com nthyd.com

కాలనీలకు టీఆర్ఎస్ ప్రభుత్వంలో మహర్దశ

హస్తినాపురం,జనవరి 3: ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలోని టీఆర్ఎస్ ప్రభుత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మాస్, అత్యంత వెనుకబడిన కాలనీలకు, గ్రామాలకు మహర్దశ వచ్చిందని లింగోజిగూడ కార్పొరేటర్ ముద్రబోయిన శ్రీనివాసరావు పేర్కొన్నారు. బుధవారం డివిజన్‌లోని మాస్ కాలనీలో రూ.6లక్షల వ్యయంతో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ లైన్‌ను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో 7దశాబ్దాలుగా అభివృద్ధికి నోచుకోని ఎన్నో కాలనీలు, గ్రామాలు తెలంగాణ రాష్ట్రం అవతరించిన 3 సంవత్సరాల్లోనే అన్ని రంగాల్లో అత్యంత అభివృద్ధిచెంది అక్కడి ప్రజలే నమ్మశక్యం కాని విధంగా అవతరించాయన్నారు. ముఖ్యంగా నూతన సంవత్సర కానుకగా రైతులకు 'పవర్' పుల్(24గంటలు)గా అందిస్తుండడంతో రైతులు వ్యవసాయాన్ని సంబురంగా చేస్తూ ఉత్పత్తులను గణనీయంగా పెంచే అవకాశం ఏర్పడిందన్నారు. ఈ మహత్తరమైన ఘట్టాన్ని జీర్ణించుకోలేని టీ కాంగ్రెస్ నాయకులు రైతులకు అందిస్తున్న 24గంటల విద్యుత్‌ను కూడా వ్యతిరేకించడం వారి దౌర్భాగ్య పరిస్థితికి నిదర్శనమన్నారు. ఇలాంటి నాయకులు మరో జన్మలో కూడా ప్రజల విశ్వాసాన్ని పొందలేరని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు కందికంటి శ్రీధర్‌గౌడ్, వార్డు కమిటీ, ఏరియా కమిటీ సభ్యులు, నాయకులు వన్నపొల్ల పార్వతి, కుమార్, శ్రీధర్, సుశీల, సరళ, ఇంద్రాజీ, నీలకంఠం, రాంబాబు, శోభారాణి పాల్గొన్నారు.


భూమిపూజ చేస్తున్న కార్పొరేటర్ ముద్రబోయిన శ్రీనివాసరావు

సిరియా అనాథ ఆశ్రమంలో తనిఖీలు

వనస్థలిపురం, జనవరి 3 : అక్రమంగా నడుస్తున్న అనాథాశమాలపై అధికారులు కొరఢా ఝులిపిస్తున్నారు. బుధవారం వనస్థలిపురంలోని సిరియా అనాథాశ్రమంలో తనిఖీలు నిర్వహించిన అధికారులు నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్నారని నిర్ధారించి, విద్యార్థులను స్టేట్ హోమ్‌కు తరలించారు. జిల్లా బాలల పరిరక్షణ అధికారి దేవేంద్రచారి వివరాల ప్రకారం. వనస్థలిపురం ఫేజ్4 కాలనీలో ఉన్న సిరియా అనాథాశ్రమంలో బుధవారం ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. కాగా ప్రభుత్వం అనుమతిగాని, లైసెన్స్ గాని లేకుండా ఆశ్రమం నిర్వహిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. సరైన సౌకర్యాలు కూడా కల్పించడం లేదని తమ దృష్టికి వచ్చినట్లు తెలిపారు. నిర్వాహకులపై కేసు నమోదు చేయడంతోపాటు, ఆశ్రమంపై తీసుకునే చర్యలపై ఉన్నతాధికారులకు సిఫారసు చేశామన్నారు. కాగా ఆశ్రమంలో అక్రమాలు జరుగుతున్నాయని తమ దృష్టికి వచ్చినట్లు బాలల హక్కుల సంఘం గౌరవ అధ్యక్షుడు అచ్యుతరావు ఆరోపించారు. గతంలో పలు సంఘటనలు చోటు చేసుకున్నాయని, పూర్తి విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.


విద్యార్థులను హోమ్‌కు తరలిస్తున్న అధికారులు

ఎస్సీ వసతి గృహంలో ఆకస్మిక తనిఖీ

హయత్‌నగర్, జనవరి 3 : హయత్‌నగర్‌లోని ఎస్సీ బాలికల వసతి గృహాన్ని కార్పొరేటర్ సామ తిరుమల రెడ్డి బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. వసతి గృహంలో ఉన్న సౌకర్యాల పై కార్పొరేటర్ విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. భోజనం, నిత్యావసర సరుకులతో పాటు ఆరోగ్య సమస్యల పై వార్డెన్ తీసుకుంటున్న చర్యల పై ఆరా తీశారు. పరిశుభ్రతతో పాటు మరుగుదొడ్లు, తలుపులు, లైట్లు సరిగ్గా పని చేయడంలేదని తెలుసుకున్న కార్పొరేటర్ జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. అలాగే హయత్‌నగర్ పాత రోడ్డుకు ఇరు పక్కల ఉన్న మట్టి కుప్పలను జేసీబీ సహాయంతో కార్పొరేటర్ తొలగింప చేశారు.


సమస్యలు తెలుసుకుంటున్న కార్పొరేటర్


చైతన్యపురి డివిజన్‌లో సావిత్రీబాయి పూలే జయంతి వేడుకల్లో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం యూత్ వింగ్ అధ్యక్షుడు ముద్దగోని సతీష్‌కుమార్‌గౌడ్, మట్ట రాజు యాదవ్, కమలాకర్, అఖిల్, హరీష్, తదితరులు. **- హస్తినాపురం**


ఎల్‌బీనగర్ మున్సిపాలిటీలో ఈఈగా పనిచేసి బదిలీ అయిన శంకర్‌నాయక్‌కు కానుకలిచ్చి వీడ్కోలు పలుకుతున్న హస్తినాపురం కార్పొరేటర్ పద్మానాయక్, తదితరులు.
- హస్తినాపురం.


ఈస్ట్ జోన్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన పి.శ్రీనివాస్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న లింగోజిగూడ కార్పొరేటర్ ముద్రబోయిన శ్రీనివాసరావు, చిత్రంలో ఎల్ బీనగర్ డిప్యూటీ కమిషనర్ కాండూరి విజయకృష్ణ, నాయకులు శ్రీధర్, ఇంద్రాజీ, కుమార్, అహ్మద్‌బాయ్, తదితరులు ఉన్నారు. **- హస్తినాపురం.**

ఘనంగా సావిత్రీబాయి పూలే జయంతి


నివాళులర్పిస్తున్న నాయకులు

హయత్‌నగర్, జనవరి 3 : సావిత్రీ బాయి పూలే జయంతి వేడుకలను తెలంగాణ రాష్ట్ర జై భీమ్ సేనా అధ్యక్షుడు టి.ధన్‌రాజ్ ఆధ్వర్యంలో బుధవారం హయత్‌నగర్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంఈవో హీర్యానాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ధన్‌రాజ్ మాట్లాడుతూ దళిత బహుజనులకు పాఠశాలలు పెట్టి చదువు నేర్పిన మహాతల్లి సావిత్రీబాయి పూలే అని కొనియాడారు. చదువుతోనే అజ్ఞానాన్ని తరిమికొట్టవచ్చు అని పీడిత ప్రజలకు విజ్ఞానాన్ని పంచేందుకు నడుం కట్టిన ధీర వనిత అన్నారు. సావిత్రీ బాయి పూలే ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేసి ఆమె భర్త అడుగు జాడల్లో పయనించి దళితోద్ధరణకు కదలాలని అన్నారు. దళిత బహుజనుల అభివృద్ధి కోసం కృషి చేసిన మహానాయకురాలు సావిత్రీ అన్నారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు కోదండ సత్యనారాయణ, గోరంటి యాదయ్య, దేవ ముత్యాలు, కడారి పెంటయ్య, దంజనాయక్, గోవర్ధన్‌నాయక్, కర్రన్న, జంగయ్య, ఇజ్రాయెల్, నరేందర్, దయాకర్ పాల్గొన్నారు.

మాధవికి
సావిత్రీ బాయిపూలే అవార్డు అందజేత


బీసీ కమిషన్ చైర్మన్ బీఎస్ రాములు చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న మాధవి

మన్సూరాబాద్, జనవరి 3: నగరంలోని సుందరయ్య కళాభవన్‌లో బుధవారం సావిత్రీబాయి పూలే ఉమెన్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సావిత్రీబాయి పూలే జయంతిని నిర్వహించారు. సావిత్రీబాయి పూలే ఉమెన్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షురాలు బెల్లం మాధవి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమం సందర్భంగా గతంలో వివిధ సేవా కార్యక్రమాల్లో పాల్గొన్న పలువురికి సావిత్రీబాయి పూలే అవార్డులను అందజేసి సన్మానించారు. ఈ సందర్భంగా మన్సూరాబాద్ సరస్వతీనగర్‌కాలనీకి చెందిన లలిత భజన మండలి సభ్యురాలు చిలుకూరి మాధవికి సావిత్రీబాయి పూలే అవార్డును అందజేశారు. టీఎస్ బీసీ కమిషన్ చైర్మన్ బీఎస్ రాములు చేతుల మీదుగా సావిత్రీబాయి పూలే అవార్డును చిలుకూరి మాధవి అందుకున్నారు.

ఏరియా దవాఖాన సూపరింటెండెంట్‌గా నాగభూషణం



వనస్థలిపురం, జనవరి 3 : వనస్థలిపురం ఏరియా దవాఖాన సూపరింటెండెంట్‌గా డాక్టర్ నాగభూషణం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ గతంలో పనిచేసిన డాక్టర్ నాగవర్ధన్‌బాబు పదోన్నతిపై గోల్కొండ దవాఖానకు వెళ్లారు. దీంతో ఆయనను సూపరింటెండెంట్‌గా నియమిస్తూ వైద్యశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ప్రజలకు వైద్యసేవలు మరింత మెరుగుగా అందించేందుకు చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా కార్పొరేటర్ లక్ష్మీప్రసన్న ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

తెలంగాణ ప్రభుత్వంలోనే అభివృద్ధి సాధ్యం

- జల్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలో రూ. 27.5 లక్షలతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే
- టీఆర్‌ఎస్ పాలనలో అన్ని వర్గాల ప్రజల అభివృద్ధికి పెద్దపీట
- డ్వాక్రా సంఘాలకు చెక్కులు పంపిణీ



జల్‌పల్లిలో శ్మశానవాటిక ప్రహరీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే కృష్ణారెడ్డి. చిత్రంలో చైర్మన్ సామనర్సింహాగౌడ్, ఎంపీపీ విక్రంరెడ్డి తదితరులు

పహాడీషరీఫ్, జనవరి 3: తెలంగాణ ప్రభుత్వంలోనే అభివృద్ధి సాధ్యమని మహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి అన్నారు. బుధవారం ఎమ్మెల్యే సరూర్‌నగర్ మండల ఎంపీపీ తీగల విక్రంరెడ్డి, వైస్ ఎంపీపీ ఉమర్ ఖాన్, బడంగ్‌పేట నగరపంచాయతీ చైర్మన్ సామ నర్సింహ్మా గౌడ్ కలిసి జల్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలోని జలపల్లిలో రజకుల శ్మశానవాటిక ప్రహరీ నిర్మాణానికి రూ. 13 లక్షలతో, శ్రీరాం కాలనీలో రూ.7 లక్షల నిధులతో అంతర్గత డ్రైనేజీ పనులకు శంకుస్థాపన, శ్రీరాం కాలనీ బస్‌స్టాప్ వద్ద కమ్యూనిటీ మరుగుదొడ్ల నిర్మాణాన్ని ప్రారంభోత్సవం చేశారు. అనంతరం జల్‌పల్లిలోని మరాఠా భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో డ్వాక్రా మహిళా సంఘాల గ్రూపు సభ్యులకు రూ. 10లక్షల చెక్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వచ్ఛ సర్వేక్షణ్‌లో భాగంగా తడి చెత్త ఆకుపచ్చ బుట్టలలో, పొడి చెత్త కోసం నీలంరంగు బుట్టలలో వేసి పురపాలక సంఘం ఆటోలలో అందించి స్వచ్ఛతకు సహకరించాలన్నారు. జల్‌పల్లి సిటీజన్ బడ్డీ యాప్‌ను గూగుల్ ప్లేస్టోర్ నుంచి డౌన్‌లోడ్ చేసుకొని చెత్త ఎక్కడ కనిపించినా ఫొటో తీసి అందులో ఫిర్యాదు చేయవచ్చన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన అనంతరం ముఖ్యమంత్రి కేసీఆర్ అభివృద్ధిలో రూపురేఖలు మార్చినట్లు ఆయన తెలిపారు. గతంలో ఎప్పుడు లేని విధంగా తెలంగాణ ప్రభుత్వంలో ఇప్పటి వరకు జల్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలో కోట్లాది రూపాయలతో పలు అభివృద్ధి పనులు చేస్తున్నామన్నారు. తెలంగాణ ప్రభుత్వం బీదవారి కోసం పలు సంక్షేమ పథకాలు అమలు జరుగుతున్నాయన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉందని, టీఆర్‌ఎస్ ప్రభుత్వ పాలనలో ప్రజలందరూ అభివృద్ధి బాట పట్టారని అన్నారు. ఏ కాలనీలోనైనా డ్రైనేజీ తదితర సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకొని రావాలని ప్రజలను కోరారు. రాబోయే రోజుల్లో ప్రభుత్వం నుండి ప్రత్యేక నిధులు తీసుకొచ్చి మున్సిపాలిటీలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానన్నారు. అనంతరం సరూర్‌నగర్ మండల ఎంపీపీ మాట్లాడుతూ కోట్లాది రూపాయలతో మిషన్ భగీరథ పనుల బాగంగా ట్యాంకుల నిర్మాణం ప్రారంభమైందన్నారు. త్వరలోనే ఇంటింటికి మంచినీరు సరఫరా అవుతుందన్నారు. తెలంగాణ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకోసం సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టారన్నారు. అన్ని వర్గాల ప్రజలను ఆదుకుంటున్న ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ అని ఈ సందర్భంగా తెలిపారు. స్మశాన వాటిక ప్రహరీ శంకుస్థాపన సందర్భంగా రజక సంఘం తరుపున 75 కుటుంబాలు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీఆర్‌ఎస్ మహిళా అధ్యక్షురాలు తీగల అనితా రెడ్డి, జల్‌పల్లి మున్సిపాలిటీ కమిషనర్ సాబేర్ అలీ, మేనేజర్ సుదర్శన్, ఏఈ కిష్టయ్య, శానిటరీ ఇన్‌స్పెక్టర్ మోయిన్ బాబా, టీఆర్‌ఎస్ నాయకులు సుధాకర్‌గౌడ్, శ్రీనివాస్, ఇక్బాల్ బిన్ ఖలీఫా, పవన్‌కుమార్ యాదవ్, పద్మ, గౌస్, ఫిరోజ్, నయూమ్ ఖాన్, అలీ, ఇర్ఫాన్, బురాఖత్ అలీ, మగ్దూమ్ పటేల్, రజక సంఘం సభ్యులు రాపోలు సత్యనారాయణ, గాలయ్య, శ్రీనివాస్, గౌడ్ సంఘం సభ్యులు నర్సింగ్‌రావు, శేఖర్, క్రిష్ణ, అంజయ్య, రాము, సిద్దు, స్వచ్ఛ సర్వేక్షణ్ కోఆర్డినేటర్ విజయేందర్ పాల్గొన్నారు.



శ్రీరాం కాలనీలో డ్రైనేజీ నిర్మాణ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే కృష్ణారెడ్డి

ఘనంగా సావిత్రిభాయి పూలే జయంతి



బాలాపూర్‌చౌరస్తాలో సావిత్రీబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న బీఎస్‌పీ నాయకులు. - బడంగ్‌పేట



స్వేరోస్ ఆధ్వర్యంలో బాలాపూర్ ఉన్నత పాఠశాల్లో సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తున్న దృశ్యం. - బడంగ్‌పేట



బాలాపూర్ మండలం జల్‌పల్లి ప్రభుత్వ పాఠశాల్లో సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు దానయ్య, శివకుమార్, మహేష్, సత్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. - పహాడీషరీఫ్

గాలికుంటు వ్యాధి నివారణ టీకాలపై రైతులు శ్రద్ధ చూపాలి : డా.శ్రావణ్‌కుమార్



ఘట్టుపల్లిలో గేదెలకు టీకాలు వేసిన అనంతరం డా.శ్రావణ్‌కుమార్

మహేశ్వరం, జనవరి 3: పశువుల సంరక్షణ కోసం ప్రభుత్వం తోడ్పడుతుందని, ఇందులో భాగంగానే ఉచితంగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయిస్తుందని తుక్కుగూడ పశువైద్యాధికారి రాపోల్ శ్రావణ్‌కుమార్ తెలిపారు. బుధవారం మండలంలోని మహేశ్వరంలోని కావలోనిబాయితండ, ఘట్టుపలి, మంఖాల్ గ్రామాలలో గేదెలకు, ఆవులకు టీకాలు వేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాడిపరిశ్రమ రైతులకు గాలికుంటు వ్యాధిపై అవగాహన కల్గిఉండాలన్నారు.ప్రభుత్వం చేపడుతున్న గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు పశువులకు ఇప్పించడంలో రైతులు శ్రద్ధ చూపాలన్నారు. వాటిలో మహేశ్వరంలో ఆవులు 460, గేదెలు 1056 టీకాలు వేశామన్నారు. ఇందులో ఎస్సీ 8, ఎస్టీ 1, ఇతర కులాలకు చెందిన 93 రైతుల పశువులకు టీకాలు ఇప్పించారు. ఈ కార్యక్రమంలో ఘట్టుపల్లి గ్రామ సర్పంచ్ కొరుప్రోల్ రాకేశ్‌రెడ్డి, పశువైద్య సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

విద్యార్థులను అన్ని రంగాల్లో ఆదుకుంటున్న ప్రభుత్వం

మధ్యాహ్న భోజన తనిఖీ చేసిన లేమూరు సర్పంచ్ గణేష్



జిల్లా పరిషత్ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న సర్పంచ్

కందుకూరు, జనవరి3: ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థులను అన్ని రంగాల్లో ప్రభుత్వం ఆదుకుంటున్నట్లు లేమూరు సర్పంచ్ ఢిల్లీ గణేశ్ తెలిపారు. బుధవారం ఆయన జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఉపాధ్యాయుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని పెడుతున్నారని అని ప్రశ్నించారు. ఈ విషయంలో సక్రమంగా విద్యార్థులకు భోజనం పెట్టాలని పేర్కొన్నారు. పేద విద్యార్థులకు విద్యార్థులకు ప్రభుత్వం సన్నబియ్యంతో మధ్యాహ్న భోజనం పెడుతున్నట్లు తెలిపారు. విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న వసతులను సద్వినియోగం చేసుకొని మంచిగా విద్యాను అభ్యసించాలని కోరారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు అరుంధతి, మండల యుటీఎఫ్ అధ్యక్షుడు కల్లేశ్, ఉపాధ్యాయులు వెంకటేశ్, సత్యనారాయణ, నాయకులు పాండుగౌడ్ పాల్గొన్నారు.

ఈ నెల 6న జిల్లా స్థాయి క్రీడా పోటీలు

కందుకూరు, జనవరి 3 : ఈ నెల 6వ తేదీన నెహ్రూ యువకేంద్రం ఆధ్వర్యంలో జిల్లా స్థాయి క్రీడా పోటీలను నిర్వహిస్తున్నట్లు మండల వాలంటీరు సామ సురేందర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా వ్యాప్తంగా బ్లాక్ లేవల్‌లో నిర్వహించిన కబడ్డీ, వాలీబాల్, ఖోఖో, రన్నింగ్, పోటీల్లో విజయం సాధించిన జట్లకు ఫైనల్ పోటీలను నిర్వహిస్తామని చెప్పారు.ఈ పోటీలను మండల పరిధిలోని నేదునూరు నేదునూరు ప్రభుత్వ మోడల్ స్కూల్ ప్రాంగణంలో నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ పోటీలను ప్రారంభించడానికి నెహ్రూ యువకేంద్రం జాతీయ వైస్ చైర్మన్ సామ శేఖర్‌జీ, మహేశ్వరం ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డిలు వస్తున్నట్లు తెలిపారు. అందుకోసం ఆయా బ్లాక్ లేవల్‌లో నిర్వహించిన పోటీల్లో విజయం సాధించిన జట్లు సకాలంలో పాల్గొనాలని ఆయన కోరారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ యువకుడు మృతి

కందుకూరు, జనవరి 3 : రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ యువకుడు మృతి చెందాడు. కందుకూరు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వివరాలు ఈ విధంగా ఉన్నాయి. కందుకూరు మండల పరిధిలోని నేదునూరు గ్రామానికి చెందిన కల్యాణ్‌కర్ క్రిష్ణ కుమారుడు భరత్ (19) గత నెల 31న నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవడానికి కందుకూరు మండల కేంద్రానికి వచ్చి కేక్ తీసుకొని వెళ్లడం కోసం అదే గ్రామానికి చెందిన తన మిత్రుడు మదన్‌లాల్‌ను స్కూటర్‌పై వస్తుండగా గ్రామ సమీపంలో గల మునుగుల లింగారెడ్డి వ్యవసాయ పొలం వద్ద మలుపు తిరుగుతుండగా కందుకూరు నుంచి సీబీజెడ్‌పై భిక్షపతి, భార్గవ్ నేదునూరు వస్తుండగా బైక్ స్కూటర్‌ను ఎదురుగా ఢీ కొట్టడంతో నలుగురికి గాయాలయ్యాయి. వీరిని చికిత్స నిమిత్త నగరంలోని ఓ దవాఖానకు తరలించగా భరత్ చికిత్స పొందుతూ రాత్రి మృతి చెందాడు. మృతుని బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కందుకూరు పోలీస్ స్టేషన్ ఎస్సై ప్రభాకర్ శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియ దవాఖానకు తరలించి కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



మృతి చెందిన యువకుడు భరత్

మహేశ్వరం

పరిసరాల పరిశుభ్రత పాటించాలి

మీర్‌పేట మున్సిపాలిటీ కమిషనర్ వసంత

బడంగ్‌పేట, జనవరి 3 (నమస్తే తెలంగాణ): ప్రభుత్వం చేపడుతున్న స్వచ్ఛసర్వేక్షణ్‌ను విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరు సహకరించాలని మీర్‌పేట మున్సిపల్ కమిషనర వసంత అన్నారు. బుధవారం స్వచ్ఛసర్వేక్షణ్‌లో భాగంగా మీర్‌పేట తిరుమల హిల్స్ కాలనీలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా జీవిస్తారని అన్నారు. ఇంటి పరిసర ప్రాంతాలతో పాటు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం మన బాధ్యత అన్నారు. ఎవరు కూడ బహిరంగంగా మలమూత్రాలు విసర్జన చేయకూడదన్నారు. స్చచ్ఛ సర్వేక్షణ్‌లో మంచి ర్యాంకు వచ్చే విధంగా ప్రతి ఒక్కరు తోడ్పాటు అందించాలన్నారు.

జిల్లెల్‌గూడలో ప్రభుత్వ పాఠశాల్లో..

స్వచ్ఛసర్వేక్షణ్‌లో ముందుండే విధంగా ప్రతి ఒక్కరం పాటుపడాలని జల్లెల్‌గూడ మున్సిపల్ కమిషనర్ శ్రీహరి అన్నారు. బుధవారం జల్లెగూడ ప్రభుత్వ పాఠశాల్లో స్వచ్ఛసర్వేక్షణ్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా మున్సిపాలిటీ బండ్లలోనే వేసే విధంగా ఇంటి వద్ద తల్లిదండ్రులకు స్వచ్ఛత గురించి విద్యార్థులు తెలియజేయాలన్నారు. ప్రజలకు అందుబాటులో కమ్యూనిటీ మరుగుదొడ్లు నిర్మించడం జరిగిందన్నారు. బహిరంగా మల మూత్ర విసర్జన చేయకూడదన్నారు. చెత్త లేకుండా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. వందశాతం స్వచ్ఛత ర్యాంకులు సాధించే విధంగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లెల్‌గూడ మున్సిపల్ మేనేజర్ చంద్రశేఖర్, దుర్గాప్రసాద్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



తిరుమలహిల్స్‌లో మాట్లాడుతున్న మీర్‌పేట కమిషనర్ వసంత

ఆటో స్టాండ్‌లో నిలుపుతున్న ఆటోలకు ఛలాన్లు రాయవద్దని వినతి



ట్రాఫిక్ సీఐని కలిసి వినతిపత్రం అందజేస్తున్న ఏఐటీయూసీ నాయకులు

ఆర్కేపురం, జనవరి 3 : ఆటో స్టాండ్‌లో నిలుపుతున్న ఆటోలకు ట్రాఫిక్ పోలీసులు ఫొటోలు తీసి ఛలాన్లు రాయడం వల్ల ఆటో డ్రైవర్లు చాలన్లు కట్టలేక ఇబ్బందులు పడుతున్నారని ఏఐటీయూసీ ఎల్‌బీనగర్ రింగ్‌రోడ్డు స్టాండ్ అధ్యక్షులు ఎ.యాదయ్య అన్నారు. ఆటో స్టాండ్‌లో నిలుపుతున్న ఆటోలకు చల్లాను రాస్తున్నారని బుధవారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ట్రాఫిక్ సీఐ నాగమల్లును కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా యాదయ్య మాట్లాడుతూ ఆటో స్టాండ్‌లో నిలుపుతున్న ఆటోలకు ట్రాఫిక్ పోలీసులు ఫొటోలు తీసి చాలన్లు రాస్తున్నారని తెలిపారు. ఉదయం నుంచి రాత్రి వరకు ఆటో నడుపుతే రూ.300 వస్తాయని, ట్రాఫిక్ పోలీసులు చాలను రాయడంతో వచ్చిన డబ్బులు వాటికి సరిపోతున్నాయని తెలిపారు. ఇదే విషయంపై ట్రాఫిక్ సీఐని కలిసి వినతి పత్రం అందజేశామని అందుకు సీఐ త్వరలోనే సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పినట్లు యాదయ్య తెలిపారు. కార్యక్రమంలో నాయకులు పాండురంగాచారి, నర్సింహ, పూజారి శ్రీను, జంగయ్య ఉన్నారు.



సావిత్రీబాయి పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కస్తూర్బా పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు. – కందుకూరు



తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యుడిగా నియమించబడిన బోయిళ్ళ విద్యాసాగర్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలుపుతున్న టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వీరమళ్ళ రామ్ నర్సింహాగౌడ్. ఆర్కేపురం, జనవరి 3)

రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యునిగా జిల్లాలోని ముచ్చింతల గ్రామానికి చెందిన చిలకమర్రి నర్సింహను నియమించడం అభినందనీయమని టీఆర్ఎస్ నాయకుడు ఎంఏ సమీర్ తెలిపారు. బుధవారం ఆయన నివాసంలో కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. మార్కెట్ కమిటీ డైరెక్టర్ డి. అశోక్, కృష్ణ ఉన్నారు. (మహేశ్వరం)



'క్రీడలు యువతలో స్నేహభావాన్ని పెంపొందిస్తాయి'

అబ్దుల్లాపూర్‌మెట్, జనవరి 3 : గ్రామీణ ప్రాంత యువకుల్లో స్నేహ భావాన్ని పెంపొందించేందుకు క్రీడలు ఎంతగానో దోహదపడుతాయని కేసీఆర్ పౌండేషన్ చైర్మన్, టీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కంచర్ల చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. అబ్దుల్లాపూర్‌మెట్ మండలం లష్కర్‌గూడ గ్రామ యువతకు కేసీఆర్ పౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం ఆయన క్రికెట్ కిట్‌ను అందజేశారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లోని యువత, విద్యార్థులు చదువు, ఇతర పనులతో పాటు క్రీడలకు కూడా కొంత సమయాన్ని కెటాయించాలన్నారు. తెలంగాణ ప్రభుత్వం క్రీడలకు అత్యంత ప్రాధాన్యతనిస్తుందని తెలిపారు. క్రీడలు శారీరక, మానసిక ధృడత్వానికి దోహదం చేస్తాయన్నారు. క్రీడాకారులను ప్రోత్సహించేందుకు కేసీఆర్ పౌండేషన్ ఆధ్వర్యంలో మండల స్థాయి క్రీడా పోటీలు నిర్వహించేందుకు కృషి చేస్తామన్నారు. యువతతో పాటు బాలికలు కూడ క్రీడల్లో పాల్గొనేందుకు ముందుకు వస్తే వారికి అసరమయ్యే సామాగ్రిని అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ సీనియర్ నాయకులు మూల కిరణ్‌కుమార్‌గౌడ్, అంతటి ధనంజయ్యగౌడ్, యువజన నాయకులు సీక సాయికుమార్‌గౌడ్, ఉప్పు రాములు, కిషన్, ఏసూరి శేఖర్, శ్రీనివాస్, మురళీ, సాయియాదవ్, శ్రీకాంత్‌రెడ్డి, వంశీ, నర్సింహ, హేమేందర్, యువకులు తదితరులు పాల్గొన్నారు.



లష్కర్‌గూడ యువతకు క్రికెట్‌కిట్ అందజేస్తున్న టీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కంచర్ల చంద్రశేఖర్‌రెడ్డి

శబరిమలకు బయలుదేరిన అయ్యప్ప మాలధారులు



అబ్దుల్లాపూర్‌మెట్, జనవరి3 : అయ్యప్ప సామి మాలాధరణ వేసిన దీక్షలు చేసి బుధవారం శబరియాత్రకు బయలుదేరారు. అబ్దుల్లాపూర్‌మెట్ మండల కేంద్రంలోని తోర్రునూరి ప్రవీణ్‌గురుస్వామి, గోవింద్ గురుస్వాముల ఆధ్వర్యంలో 70 మంది స్వాములు ఇరుముడులు కట్టుకొని అయ్యప్ప నామస్మరణతో శబరియాత్రయులు బయలుదేరారు. అయ్యప్ప స్వాములు భజనలు, భక్తి గీతాలతో ఆ ప్రాంతం హక్తి పారవశ్యంలో మునిగిపోయింది. స్వాములను శబరియాత్రకు సాగనంప్పేందుకు స్వాముల కుటుంబ సభ్యులు, బంధువుల కే చోటికి చేరడంతో పండుగ వాతావరణం నెలకొంది. శబరియాత్రకు వెళ్ళిన వారిలో గురుస్వాములు సుధాకర్, శ్రీకాంత్, కిషోర్, ఎల్లమయ్య, సతీశ్, శ్రీరాములు, శ్రీశైలం, స్వాములు బాల్‌రాజ్, గిరి, రాజుతో పాటు 70 మంది స్వామి మాలధారులు ఉన్నారు.

కందుకూరు, జనవరి 3 : మండల కేంద్రంలో ఘనంగా అయ్యప్ప స్వామి పడిపూజను నిర్వహించారు. బుధవారం సీతారామ శాస్త్రీ కళ్యాణ మండపంలో అయ్యప్ప స్వాములు పూజలను నిర్వహించిన అనంతరం అయ్యప్ప మాళలు ధరించి 41రోజుల పాటు నిష్టతో పూజలు నిర్వహించిన అయ్యప్పలకు గురుస్వాములు రఘుమారెడ్డి, జెన్నయ్యలు ఇరుముడి కట్టారు.ఈ సందర్భంగా అయ్యప్ప నామ స్మరనాలతో మర్మోగాయి. భారీ సెట్టింగ్‌లతో 18పడిమెట్లను ఏర్పాటు చేసి విభిన్నరకాల పుష్పాలతో పూజాప్రాంగనాన్ని అలంకరించారు. వేద మంత్రోచ్చరణలనడుమ గురుస్వాములు పూజల అనంతరం తీర్థప్రసాదాలను భక్తులు స్వీకరించారు.పూజ కార్యక్రమాల అనంతరం అయ్యప్పలు ప్రత్యేక బస్సులో శబరికి బయలు దేరారు.కార్యక్రమంలో మండల కేంద్రంలోని అయ్యప్పలు వారి బందువులు, వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.



ఇబ్రహీంపట్నం



పెద్దఅంబర్‌పేట నగర పంచాయతీ పరిధిలోని ప్రాథమిక పాఠశాలలో సావిత్రీబాయిపూలే జయంతి వేడుకలను నగర పంచాయతీ చైర్‌పర్సన్ ధనలక్ష్మి అధ్యక్షతన బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపధ్యాయులు పాండురంగం, ఉపాధ్యాయులు శంకరయ్య, సుందరయ్య, కేధారినాథ్, గోవింద్ రాజ్, శ్రీలత, కౌన్సిలర్ ఎట్టమ్మ తదితరులు పాల్గొన్నారు. – పెద్దఅంబర్‌పేట

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలని వినతి



మండల విద్యాధికారికి వినతిపత్రం అందజేస్తున్న పీఆర్‌టీయూ నాయకులు

కందుకూరు, జనవరి 3 : ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని మండల పీఆర్‌టీయు అధ్యక్షుడు కే రాంభూపాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎన్ తిరుమలేష్ కోరారు. బుధవారం మండల విద్యాధికారి మద్దుల వేణుగోపాల్‌రెడ్డికి ఆ సంఘం రాష్ట్ర బాద్యులు డేవిడ్, గుండ్ర రవీందర్ రెడ్డి,రమేష్, జంగయ్య, ఐలయ్య, గోపాల్‌లతో వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మండలంలో ఉన్న పాఠశాలల సమ్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకవెళ్లి త్వరలో పరిష్కరించాలని కోరారు. మండలానికి మంజూరైన విద్యావాలంటీర్ల ఖాళీలను భర్తీ చేసి వచ్చే విద్యాసంవత్సరానికి గాను ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదును పెంచాలని కోరారు. అదే విధంగా వేసవిలో ఎండీఎం విధులు నిర్వహించిన ఉపాధ్యాలకు సర్వీసు రిజిష్టర్‌లను ఎప్పటికప్పుడు నమోదు చేయాలని ఆయనను కోరారు. ఇంతకు ముందు మండలంలో పని చేసి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు సకలజనుల సమ్మె ఈఐఎస్ ధ్రువీకరణ పత్రాలను ఇవ్వాలని ఆయన కోరారు.ఉపాధ్యాయులను పరిష్కరించినట్లయితే తమ విధులను సక్రమంగా నిర్వహించి ప్రభుత్వ బడులను బలోపేతం చేయడానికి తమ వంతు కృషి చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో మండల పిఆర్‌టీయు సంఘం నాయకులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దేవునికుంట చెరువు అభివృద్ధి

రూ.111 కోట్లతో సందరీకణ పనులు

ఫెన్సింగ్, వాకింగ్ ట్రాక్ పనులు పూర్తి

చెరువు కట్టపై ల్యాండ్ స్కేపింగ్, గ్రీనరీ, లైట్ల ఏర్పాటు

ఆహ్లాదకరంగా చెరువు అభివృద్ధి


దేవునికుంట చెరువు

శేరిలింగంపల్లి, జనవరి 3 : గోపన్‌పల్లి దేవునికుంట చెరువు అభివృద్ధి, సుందరీకరణ పనులు కొనసాగుతన్నాయి. గచ్చిబౌలి డివిజన్‌లో స్థానికంగా ప్రాముఖ్యత కలిగిన ఈ చెరువు సందరీకరణ పనులు జోరుగా సాగుతున్నాయి. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నగరంలో చెరువుల పరిరక్షణ, సందరీకరణ పనులు చేపడుతున్న నేపథ్యంలో ఈ చెరువును అభివృద్ధి దిశగా తీర్చిదిద్దేందుకు అధికారులు ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు. ఇరిగేషన్ శాఖ ఆధ్వర్యంలో ఈ విశాలమైన చెరువును అందంగా, ఆహ్లాదకరంగా అభివృద్ధి చేసి స్థానికులకు అందుబాటులోకి తీసుకువచ్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. గోపన్‌పల్లి సర్వేనెంబర్ 23,24లతో పాటు కొంత ప్రైవేటు స్థలాల్లో 16 ఎకరాలు విస్తరించిన ఎప్‌టీఎల్ పరిధిలో చెరువును అభివృద్ధి చేస్తున్నారు. ఇందులో భాగంగా అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయి.

రూ.111 కోట్లతో సందరీకరణ..

చెరువు సందరీకరణ రూ.111 కోట్ల వ్యయంతో చేపడుతున్నారు. దీనిని మొత్తం నాలుగు దశల్లో అభివృద్ధి చేసేందుకు అధికారులు పనులు ప్రారంభించారు. మొదటి దశలో 28 లక్షలతో చెరువు చుట్టూ ఫెన్సింగ్‌ను ఏర్పాటు చేశారు. 85 శాతం ఫెన్సింగ్ పనులు పూర్తవ్వగా 15 శాతం కోర్డు వివాదాల నేపథ్యంలో ఇంకా ఫెన్సింగ్ ఏర్పాటు చేయాల్సి ఉంది. రెండో దశలో 35 లక్షలతో వాకింగ్ ట్రాక్‌ను నిర్మిస్తున్నారు. మూడో దశలో 45 లక్షలతో జీహెచ్‌ఎంసీ అర్బన్ బయోడైవర్సిటీ అధికారులు లాండ్ స్కేపింగ్ పనులు చేపట్టనున్నారు. నాలుగో దశలో 3 లక్షలతో చెరువు చుట్టూ లైట్స్‌ను ఏర్పాటు చేసే సందరీకణ పనులు చేపట్టనున్నారు. గోపన్‌పల్లి పరిసర ప్రాంతాల వారికి ఆహ్లాదకరంగా అందుబాటులోకి తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నారు. ప్రస్తుతం చెరువు అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయి.


వాకింగ్ ట్రాక్‌ను ఏర్పాటు చేస్తున్న దృశ్యం

పనులు కొనసాగుతున్నాయి



గోపన్‌పల్లి దేవునికుంట (నెడ్ల కుంట)ను అన్ని హంగులతో ఆహ్లాదకరంగా సందరీకరించి అందుబాటులోకి తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నాం. మొత్తం నాలుగు దశల్లో రూ.111 కోట్లతో అభివృద్ధి చేసేందుకు పనులు జరుగుతున్నాయి. ప్రస్తుతం ఫెన్సింగ్‌తో పాటు వాకింగ్ ట్రాక్ పనులు దాదాపు పూర్తయ్యాయి. లైటింగ్, లాండ్‌స్కేపింగ్ పనులు చేపట్టాల్సి ఉంది. చెరువును అభివృద్ధి చేసి ఆహ్లాదకరంగా తీర్చిదిద్దుతున్నాం. **– నాగరాజు, ఇరిగేషన్ ఏఈ**

చెరువులను ఆహ్లాదకరంగా తీర్చిదిద్దుతున్నాం



చెరువులను పరిరక్షించడంతో పాటు సుందరీకరించి అందంగా, ఆహ్లాదకరంగా మార్చడానికి తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుంది. ఇందులో బాగంగా గచ్చిబౌలి డివిజన్‌లోని గోపన్‌పల్లి దేవునికుంట చెరువును అభివృద్ధి చేసి ఆహ్లాదకరంగా తీర్చిదిద్దుతాం. చెరువును పూర్తిస్థాయిలో సౌకర్యవంతమైన చెరువుగా ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చేందుకు పనులు జరుగుతున్నాయి.

– కొమిరిశెట్టి సాయిబాబా, గచ్చిబౌలి కార్పొరేటర్

సమస్యల పరిష్కారానికి చర్యలు : హమీద్ పటేల్


గుల్షన్‌నగర్ కాలనీ వాసులతో చర్చిస్తున్న కార్పొరేటర్ హమీద్ పటేల్

కొండాపూర్, జనవరి 3 : కొండాపూర్ డివిజన్ పరిధిలోని సమస్యల పరిష్కార దిశగా చర్యలు చేపడుతున్నట్లు డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ అన్నారు. బుధవారం ఆయన డివిజన్ పరిధిలోని గచ్చిబౌలి, గుల్షన్‌నగర్‌లలో స్థానికులతో కలిసి పర్యటించారు. ఇందులో భాగంగా కాలనీల్లోని సమస్యలను స్థానికులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా డ్రైనేజీ, సీసీ రోడ్లతో పాటు శానిటేషన్ ఇబ్బందులు ఎదురవుతున్నట్లు కార్పొరేటర్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై వెంటనే స్పందించిన కార్పొరేటర్ డ్రైనేజీ, రోడ్ల సమస్యలను వెంటనే పరిష్కరించేలా సంబంధిత శాఖ అధికారులతో చర్చించి తగు చర్యలు తీసుకుంటామన్నారు. రోడ్లపై ఎక్కడ పడితే అక్కడ చెత్తను పారబోస్తే శానిటేషన్ సమస్యలు ఏర్పడుతాయని, ఇండ్లలోని చెత్తను చెత్త ఆటోలలో మాత్రమే పారవేయాల్సిందిగా స్థానికులకు సూచించారు. కొండాపూర్ డివిజన్ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇందులో భాగంగానే ప్రతి కాలనీలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కరీం, సలీముద్దీన్, జునైద్, రహమాన్, వాలీద్దీన్, కమరుద్దీన్, ఫీరోజ్ తదితరులు పాల్గొన్నారు.

హైటెక్‌సిటీలో ఉచిత వైద్య శిబిరం


వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యుడు

కొండాపూర్, జనవరి 3 : ఉద్యోగులు పని ఒత్తిళ్లతో ఆరోగ్యం పట్ల అశ్రద్ధ వహించవద్దని డాక్టర్ శేఖర్ అన్నారు. బుధవారం హైటెక్‌సిటీ సైబర్‌గేట్ వే లోని కోనీ సంస్థలో మ్యాక్స్‌క్యూర్ దవాఖాన ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా సంస్థ ఉద్యోగులకు బీపీ, షుగర్, హృదయ సంబంధిత పరీక్షలతో పాటు మహిళలకు ప్రత్యేకంగా క్యాల్షియం, ఎముకల ధృఢత్వ పరీక్షలను నిర్వహించారు. నిత్యం విధులతో బిజి బిజీగా ఉండే ఉద్యోగులు తమ ఆరోగ్యం పట్ల అశ్రద్ధ వహించవద్దని వైద్యులు సూచించారు. సుమారు 150 మంది ఉద్యోగులకు వైద్య పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రంగారావు, రవికుమార్, ఉద్యోగులు పాల్గొన్నారు.

కార్పొరేటర్‌ను కలిసిన శాంతిసరోవర్ సభ్యులు


కార్పొరేటర్ సాయిబాబాకు క్యాలెండర్‌ను అందజేస్తున్న సరోవర్ సభ్యులు

శేరిలింగంపల్లి, జనవరి 3 : గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబాను ఈశ్వరీయ విద్యాలయం శాంతిసరోవర్ సభ్యులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. బ్రహ్మకుమారీస్ సంస్థ తరుపున నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి కొత్త సంవత్సర క్యాలెండర్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో శాంతిసరోవర్ సభ్యులు వసంత, తులసి, రాంగోపాల్, శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.


అథ్లెట్స్‌కు వీడ్కోలు పలుకుతున్న కొండా విజయ్‌కుమార్

స్టేట్ మీట్‌కు పయనమైన మాస్టర్ అథ్లెట్స్

చందానగర్, జనవరి 3 (నమస్తే తెలంగాణ) : మంచిర్యాలలో జరుగనున్న మాస్టర్ అథ్లెటిక్స్ స్టేట్ మీట్‌కు శేరిలింగంపల్లి నుంచి క్రీడాకారులు తరలివెళ్లారు. వారికి మాస్టర్స్ అథ్లెటిక్స్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కొండా విజయకుమార్ లింగంపల్లి రైల్వేస్టేషన్‌లో బుధవారం వీడ్కోలు పలికారు. స్టేట్ మీట్‌కు తరలిన వారిలో వివిధ పతాకాలు సాధించిన సీనియర్ అథ్లెట్స్ శ్రీనివాసులు, అరావలి, సుజాత, నూనె సురేందర్, విజయకుమారి, సూర్యనారాయణ, పెంటయ్య, శ్రీలత, సత్యవాణి, శ్రీదేవి, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

టీఎస్‌యూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

చందానగర్, జనవరి 3 (నమస్తే తెలంగాణ) : టీఎస్‌యూటీఎఫ్ శేరిలింగంపల్లి మండల కాల్యెండర్‌ను మండల విద్యాధికారి రాంచందర్‌రావు బుధవారం ఆవిష్కరించారు. ఎంఈఓ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ మండల అధ్యక్షుడు గొడుగు శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు చిరంజీవి, వీరయ్య, బ్రహ్మచారి, సోనీబాయి, విజయలక్ష్మి, బాలరాజ్, భాస్కర్, కాశయ్య, సాయినాథ్, గోపాల్‌రెడ్డి, ఆనంద్, పాండ్య, అనిత తదితరులు పాల్గొన్నారు.


క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంఈఓ రాంచందర్‌రావు, గొడుగు శ్రీనివాస్

శేరిలింగంపల్లి

ntnews.com nthyd.com

కొండాపూర్‌లో రోడ్డు మరమ్మతు పనులు ప్రారంభం



రోడ్డు మరమ్మతు పనులను పరిశీలిస్తున్న ఏఈ శ్రీనివాస్, వార్డు మెంబర్ జంగంగౌడ్

కొండాపూర్, జనవరి 3 : కొండాపూర్ డివిజన్ పరిధిలోని కొండాపూర్‌లో రోడ్ల మరమ్మతుల పనులు బుధవారం ప్రారంభించారు. పాడైన రోడ్ల మరమ్మతుల కోసం 49.5 లక్షల నిధులను జీహెచ్ఎంసీ మంజూరు చేయగా, కొండాపూర్, ప్రశాంత్‌నగర్ కాలనీలో 600 మీటర్ల మేర మరమ్మతులు సాగించనున్నట్లు కొండాపూర్ ఏఈ శ్రీనివాస్ తెలిపారు. మరమ్మతులను నాణ్యతతో పూర్తి చేసి ప్రజల ఇబ్బందులు తొలగించే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. రోడ్లపై ఏర్పడిన గుంతలు, ప్యాచ్ వర్కులను సకాలంలో పూర్తి చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. దీంతో పాటుగా రోడ్డు మధ్యలో పాడైన మ్యాన్‌హోల్‌లను సైతం రిపేర్ చేయిస్తున్నట్లు తెలిపారు. రోడ్డు మరమ్మతు పనులను వర్క్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్, వార్డు మెంబర్ రక్తపు జంగంగౌడ్ తదితరులు పరిశీలించారు.

గచ్చిబౌలి డివిజన్‌లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన నేడు

శేరిలింగంపల్లి, జనవరి 3 : గచ్చిబౌలి డివిజన్ పరిధిలో పలు అభివృద్ధి పనులకు గురువారం శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ శంకుస్థాపన చేస్తారని కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా ఒక ప్రకటనలో తెలిపారు. డివిజన్‌లోని రాయదుర్గం రేణుక ఎల్లమ్మ దేవాలయం సమీపంలో మంచినీటి పైపులైన్ల నిర్మాణ పనులకు, సీసీ రోడ్డు మరమత్తు పనులకు శంకుస్థాపన చేయనున్నట్టు పేర్కొన్నారు.

సర్వే నెం.100లో ఆక్రమణలపై జనం కోసం ఫిర్యాదు





ఫిర్యాదులో పేర్కొన్న సర్వే నెం.100లో కొనసాగుతున్న ఆక్రమణలు

చందానగర్, జనవరి 3 (నమస్తే తెలంగాణ) : మియాపూర్ సర్వేనెంబర్ 100లో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై వెంటనే చర్యలు తీసుకోవాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్, రాజేంద్రనగర్ ఆర్డీవో, శేరిలింగంపల్లి తహసీల్దార్లకు జనం కోసం స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు కసిరెడ్డి భాస్కర్‌రెడ్డి ఫిర్యాదు చేశారు. రెవెన్యూ అధికారుల పూర్తి సహకారంతోనే సర్వే నెంబర్ 100లోని ఖాళీ స్థలాల్లో యథేచ్ఛగా నిర్మాణాలు సాగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. స్థానికుడు నారాయణరెడ్డి అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేక పోగా బ్రోకర్లచే ఫోన్లు చేయించి వత్తిడి తెస్తున్నారని అన్నారు. సదరు అక్రమాలపై విచారణ చేపట్టి బాధ్యులైన అధికారులపై, ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలని కసిరెడ్డి డిమాండ్ చేశారు.

చందానగర్ సర్కిల్‌లో 'మన నగరం'

- మంత్రి కేటీఆర్ ప్రతిష్ఠాత్మక కార్యక్రమానికి రంగం సిద్ధం
- అంబేద్కర్ కల్యాణ మండపంలో అవగాహన సమావేశం
- హాజరైన ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్లు, జోనల్, ఉప కమిషనర్లు



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గాంధీ, వేదికపై జడ్సీ హరిచందన, డీసీ వెంకన్న, కార్పొరేటర్లు బొబ్బ నవతారెడ్డి, మేకారమేష్ తదితరులు


చందానగర్, జనవరి 3 (నమస్తే తెలంగాణ) : ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని వెంటనే పరిష్కరించడమే లక్ష్యంగా మంత్రి కేటీఆర్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'మన నగరం' కార్యక్రమానికి చందానగర్ సర్కిల్ వేదిక కానుంది. చందానగర్ సర్కిల్ పరిధిలోని జేపీఎన్‌నగర్ విశ్వనాథ్ గార్డెన్స్‌లో ఈ నెల 6వ తేదీన మన నగరం కార్యక్రమం నిర్వహించనున్నారు. చందానగర్, మియాపూర్, హాఫీజ్‌పేట్, మాదాపూర్ డివజన్లకు చెందిన సమ్యలపై ఈ కార్యక్రమంలో చర్చించనున్నారు. ఈ నేపథ్యంలో బుధవారం చందానగర్ అంబేద్కర్ కల్యాణ మండపంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. స్థానిక శాసనసభ్యులు ఆరెకపూడి గాంధీ, వెస్ట్‌జోన్ కమిషనర్ హరిచందన, చందానగర్ సర్కిల్ ఉపకమిషనర్ తేజావత్ వెంకన్న, కార్పొరేటర్లు బొబ్బ నవతారెడ్డి, మేకారమేష్, ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. సర్కిల్ పరిధిలోని కాలనీ సంక్షేమ సంఘాల ప్రముఖులు, స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. స్థానికంగా నెలకొన్న సమస్యలను, దీర్ఘకాలికంగా అభివృద్ధికి నోచుకోని పరిస్థితులను ప్రజాప్రతినిధులు, అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ మంత్రి కేటీఆర్ చేపట్టిన మననగరం కార్యక్రమం అద్వితీయమని, ఈ సమావేశంతో స్థానికంగా అభివృద్ధి జోరందుకుంటుందని అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం అభివృద్ధికి మంత్రి కేటీఆర్ పెద్ద పీట వేస్తున్నారని, పెండింగ్‌లో ఉన్న సమ్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లి త్వరితగతిన పరిష్కారమయ్యేలా చూస్తానని అన్నారు. కార్పొరేటర్లు బొబ్బనవతారెడ్డి, మేకా రమేష్‌లు తమ డివిజన్లలోని పరిస్థితులు వివరించారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ ఈఈ వెంకటేశ్వర్లు, ప్రాజెక్ట్ అధికారి వత్సలాదేవి, డీఈఈలు శ్రీనివాస్, మణిపాల్, ఏఈలు రాజ్యలక్ష్మి, స్రవంతి, జలమండలి మేనేజర్లు సుబ్రహ్మణ్యరాజు, నాగప్రియతో పాటు వివిధ విభాగాల అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న స్థానికులు

నిరంతర సేవలో నిఘానేత్రాలు : ఎమ్మెల్యే గాంధీ

- సుభాష్ చంద్రబోస్‌నగర్‌లో సీసీ కెమెరాలు ఏర్పాటు



సుభాష్‌చంద్రబోస్ నగర్‌లో సీసీ కెమెరాలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్ జగదీశ్వర్‌గౌడ్

మాదాపూర్, జనవరి 3 : ఒక్క సీసీ కెమెరా వంద మంది సైనికులతో సమానమని మాదాపూర్ కార్పొరేటర్ స్థానిక ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ పేర్కొన్నారు. బుధవారం మాదాపూర్ డివిజన్ పరిధిలోని సుభాష్ చంద్రబోస్ నగర్‌లో రూ.2.20 లక్షల వ్యయంతో 12 సీసీ కెమెరాలను న్యూ హాఫీజ్‌పేట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కార్పొరేటర్ వి. జగదీశ్వర్‌గౌడ్, మియాపూర్ సీఐ హరిశ్చంద్రారెడ్డిలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాలనీ అభివృద్ధికి ఎల్లవేలలా కృషి చేస్తానన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటు కీలకమైందని, దొంగలను పట్టుకునేందుకు నిరంతర నిఘాలో సీసీ కెమెరాలు పనిచేస్తుందన్నారు. కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. మహిళల రక్షణకు, దొంగతనాలను అరికట్టేందుకు ఎంతోగానో ఉపయోగపడుతుందన్నారు. సుభాష్ చంద్రబోస్‌నగర్ కాలనీ ప్రతినిధులను ఆదర్శంగా తీసుకొని ఇతర కాలనీ సభ్యులు కూడా నిఘా నేత్రాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. కాలనీలో ఏదైన నేరాలు జరిగినప్పుడు దొంగలను గుర్తించడానికి సులువుగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సుమన్, నాయకులు ఉప్పలపాటి శ్రీకాంత్, నార్నె శ్రీనివాస్, సాంబశివరావు, రహమాన్, బృందారావు, ఖాదర్, కృష్ణయాదవ్, సాజిద్ తదితరులు పాల్గొన్నారు.

డ్రైనేజీ సమస్య పరిష్కరించండి

శేరిలింగంపల్లి, జనవరి 3 : శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని శ్రీరాంనగర్ కాలనీ సీ బ్లాక్‌లో రోడ్లపై డ్రైనేజీ పారుతుండడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాలనీలోకి వచ్చే 40ఫీట్ల రహదారిలోని మ్యాన్‌హోల్ నుంచి మురుగు బయటకు పొంగి ప్రధాన రహదారి వరకు పారుతుండడంతో వాహనదారులతో పాటు పాదచారులు రోడ్డుపై వెళ్లడం సవాలుగా మారింది. రోడ్డుపై మురుగు పారుతుండడంతో తీవ్ర దుర్వాసన వస్తుంది. దీంతో రోడ్డు పక్కన వ్యాపారస్తులు సైతం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయంపై ఇది వరకే సంబంధిత శానిటేషన్ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గత నాలుగు రోజులుగా డ్రైనేజీ రోడ్డుపై పారుతున్నా పట్టించుకోలేనంత బిజీగా ఉన్నారంటూ స్థానికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.



శ్రీరాంనగర్ సీ బ్లాక్ నుంచి మెయిన్ రోడ్డుపైకి వచ్చిన చేరిన డ్రైనేజీ మురుగు నీరు